శ్రీ ఆర్. రామలింగరాజు :- ఈ మధ్యనే, కొంతకాలము క్రిందటనే ఏర్పాటు చేశారు.

శ్రీ డి. వెంకటేశం :- కొంతకాలం అంటే ఎంతకాలం క్రిందట? ఎప్పుడు ఎప్పాయింట్ చేశారు? వారు ఎవరెవరు? వారు దానికి సంబంధించి తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ఆ వివరాలు లేవు. ఎప్పాయింట్ చేశారని మాత్రం ఇన్ఫర్మేషన్ వచ్చింది. వారుచర్య తీసుకుంటున్నారని కూడా తెలియజేశారు.

శ్రీ సి. వి. కె. రావు :- ఈ సమాధానములో పెట్టిన కాగితంపై ఎవరూ సంతకం చేయనక్కరలేదా? పూరికే తెల్ల కాగితాలుగా వున్నాయి. కన్సర్న్డ్ ఆఫీసర్ సంతకం పెట్టాలికదా,

శ్రీ ఆర్. రామలింగరాజు :- అది ఎలా జరిగిందో నాకు తెలియదు.

శ్రీ కే. షణ్ముఖస్వామి :- దేవాలయాలభూములకు సంబంధించి ఇప్పుడు చట్టం వచ్చింది కాబట్టి, దాని ననుసరించి కమిటీలను ఫారమ్ చేసి, వాటి ద్వారా కౌల్లకు యిచ్చే పరిస్థితి వున్నది. దానిదృష్ట్యా, ఇప్పుడు వున్న కౌలుదార్లను అందరినీ రద్దుచేసి, కమిటీస్ ఫార్మ్ అయిన తరువాత, క్రొత్తగా యిచ్చే స్థితి వున్నదా? ఆవిధంగా ఆలోచించే ఉద్దేశమేమైనా వున్నదా?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం, నిబంధనలకు లోబడి వున్నవారిని కంటిన్యూ చేయాలి.

శ్రీ డి. వెంకటేశం :- మంత్రిగారు వారి సమాధానంలో కమిటీని [illegible]

చేసినట్లుగాను. వారు యాక్షన్ తీసుకున్నట్లుగాను ఇన్ఫర్మేషన్ వున్నది అన్నారు. ఇప్పుడు జరుగుతున్న వేలంపాటలో కనీసం రీజనబుల్ రెంటుకు అక్కడవున్న ఆసామికే కౌలుకు యివ్వాలని వున్నది. అలాంటప్పుడు, ఏదయినా ఎక్కువడబ్బు దేవాలయానికి వచ్చేటట్లుగా వుంటే, అటువంటి దానిని ప్రభుత్వం కన్సిడర్ చేసి, యితర పార్టీస్‌కు యిచ్చే ఆలోచన ఏమైనా వుందా?

శ్రీ ఆర్. రామలింగరాజు :- తప్పకుండా చేస్తాం.

## THEFT IN T.T.D. TREASURY

333-

*115 (2537) Q.-Sarvasri T. C. Rajan, R. Mahananda, G. Subba Naidu (Kavali) and S. Vemayya :- Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether the attention of the Government has been drawn to a report in the Indian Express (Bangalore) of the 3rd June, 1970, regarding big theft of about 3 (three) lakhs in currency notes and coins found missing in T.T.D. Treasury ;

(b) if so, the reaction of the Government in this regard ; and

(c) who is responsible for this ?

(Sri R. Ramalinga Raju :)

(a) Yes, Sir.

(b) Sri R. Venkataramaiah was treasurer of the T.T.D. Treasury and he took charge on 27-4-1966. When he was transferred as Traffic Manager, T.T.D. on 22-4-68 he did not hand over charge to his successor immediately and he was delaying. This led to suspicion. On 13-6-69, his successor reported shortages in respect of the following items :-

| | | Rs. As. P. |
|---|---|---|
| 1. | Soiled Notes | 1,61,267 - 0 - 0 |
| 2. | Hali Notes & coins | 2,763 - 6 - 0 |
| 3. | Queen Edward George | 5,802 - 6 - 0 |
| 4. | Tegada Salaki | 2,008 - 0 - 0 |
| 5. | George IV Rs. | 3,698 - 8 - 0 |
| | George VI Rs. | 9,522 - 8 - 0 |
| | -do- | 9,667 - 8 - 0 |
| 6 | Nickel Coins | 87,703 - 5 - 6 |
| | | Kgs. Gr. Mg. |
| 7. | Copper Vessels | 4,076 - 049 - 756 |
| 8. | Vessels | 1,765 - 958 - 750 |

Immediately the Executive Officer placed Sri R. Venkataramaiah under suspension and order a special audit of the accounts of the Treasury for the period during which he was incharge. He has not allowed to retire. Charges have been framed against Sri R. Venkataramaiah and his successor. This enquiry is pending for want of the certified copy of the Audit Report.

ఎ) అవునండి.

బి) ఆర్. వెంకట్రామయ్యగారు.

తిరుమల తిరుపతి దేవస్థానపు ఖజానాకు కోశాధికారిగా వుండెడివారు. వారు 27-4-68వ తేదీన ఛార్జి తీసుకొనినారు. వారిని ట్రాఫిక్ మేనేజర్‌గా 22-4-68 వ తేదీన ట్రాన్స్ ఫర్ చేయగా, వారు వెంటనే ఛార్జి అప్పగించక జాప్యం చేసినారు. ఇది అనుమానమునకు దారితీసినది. 19-6-69 వ తేదీన, అతని తరువాత వచ్చిన ఉద్యోగి ఖజానాలో యీ క్రింద తెలిపిన విధంగా నోట్లు, వగైరాలు తక్కువగా వున్నట్లుగా రిపోర్టు పంపించినారు. దానివివరం ఏమిటంటే - పాతనోట్లు - లక్ష 61 వెయ్యి 25 రూపాయిలు హాఫ్ నోట్లు - రు. 2,763లు: క్వీన్ ఎడ్వర్డు - రు. 6,802 లు: తేగని సుళేఖి, రు. 2,830లు, అంటే వెండిపావలాలు.

శ్రీ సి. వి. కె. రావు :- అది ఏభాషండీ ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- అది దేవభాష.

(నవ్వులు)

నాలుగవ జార్జి ముద్రగల రూపాయలు 3,898 రు.లు. ఆరవ జార్జి ముద్రగల అర్ధరూపాయలు 9,622-8-0. నికెల్ నాణెములు 87,709.5.6. రాగిపాత్రలు కిలోగ్రాములు 4,076. పాత్రలు 1765. వెంటనే ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారు శ్రీ వెంకట్రామయ్యను సస్పెన్షనులో పెట్టి అతను కోశాధికారిగావున్న కాలపు లెక్కలను ప్రత్యేకమైన ఆడిట్ చేయమని ఆదేశించిరి. వారిని రిటైరుకూడా కానివ్వలేదు. శ్రీ వెంకటరామయ్యమీదనూ అతని తరువాత వచ్చిన ఉద్యోగిపైననూ ఛార్జీలు మోపబడినవి. సర్టిఫైడ్ ఆడిట్ రిపోర్టు యింక చేరకపోవుటచేత ఛార్జి పెట్టబడినది. దర్యాప్తు పూర్తి కాలేదు.

సి. మాజీ కోశాధికారి శ్రీ ఆర్. వెంకట్రామయ్యగారు యీ లోటుకు బాధ్యులు.

శ్రీ పి. సుబ్బయ్య :- వారు దేవభాషలో చెబితే మానవులకు అర్థంకాలేదనుకోండి. కానీ, యిది దాదాపు 3 లక్షలకుపైగా వున్నట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితులలో ఆడిట్ రిపోర్టు రాలేదని ఆయనపైన ఏమి చర్యకూడా తీసుకోలేదంటున్నారు. పెండింగులో పెట్టారు. తిరిగి ఆ సొమ్ము రాబట్టడానికి ఏ చర్యలు తీసుకున్నారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- వారిమీద ప్రాసెక్యూషను చర్యలుకూడా తీసుకోవలసిందని గవర్నమెంటు యిన్‌స్ట్రక్షన్సు యిచ్చింది. వారినుంచి తిరిగి రాబట్టడానికి తగిన ఆధారం ఏమివుందో ఎంక్వయిరీ చేశారు. దావా చేయడానికికూడా సిద్ధంగా వున్నారు.

శ్రీ ఎ. మాధవరావు :- ఎడ్వర్డుకాయిన్ అంటే 61 రూపాయలవుతుంది. ఇన్వెస్టిగేషనుచేసి రాబట్టుకోడానికి అవకాశంవుంటే రాబట్టుకున్నారా లేకపోతే దావాలు చేయవలసినదేనా - ఎప్పుడు ప్రాసెక్యూషను చేస్తారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ప్రాసెక్యూషను త్వరలోనే చేస్తారు. డబ్బు రాబట్టడానికి సకలచర్యలూ తీసుకుంటారు.

శ్రీ ఎ. మాధవరావు :- డబ్బు అతనినుంచి రాబట్టడానికి ఏమిచర్యలు తీసుకున్నారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- అతనికి 30 వేల రూపాయల విలువగల ఇల్లు వున్నది. 6 వేల రూపాయలు దేవస్థానం ఫండు వున్నది.

శ్రీ ఆర్. మహానంద :- వారు పనిచేస్తున్న యిన్ని సంవత్సరాలనుంచీ పాత్రలు - పెద్ద తెప్పాలతోసహా పోయాయి అంటున్నారు. కాయిన్స్ అయితే జేబులో వేసుకొనిపోయారనుకోవచ్చు. పెద్దపెద్ద తెప్పాలాలుకూడా యిన్నాళ్ళనుంచీ పోతుంటే మిగతా అధికారులు ఏమిచేస్తున్నారు ? అధికారులంతా కొల్యూడ్ అయ్యారా ? అతనికి 30 వేల రూపాయల యిల్లు వుందంటున్నారు. 30 వేల రూపాయలెక్కడ, 3 లక్షల రూపాయలెక్కడ ? మరి దీనినిగురించి వెంటనే ఎందుకు చర్యతీసుకోలేదు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ప్రతి మూడునెలలకూ యిన్‌స్పెక్షను చేయాలని యిన్‌స్ట్రక్షన్సు యిచ్చిన తరువాతకూడా ఆ ఏ. ఎ. యిన్‌స్పెక్టు చేయనందువల్ల యీ లోపం జరిగింది. ఆ విధంగా వారికికూడా దీనితో సంబంధం వుంటే వుండాలని వారినిగురించికూడా ఆలోచిస్తున్నాము.

శ్రీ ఎస్. వేమయ్య :- 3 లక్షల రూపాయలకుపైగా పోయినప్పుడు అందులో కొంతఅయినా కాయిన్స్‌రూపంలోగాని, కరెన్సీ రూపంలోగాని రికవర్ చేయబడిందా ? ఆయన బంధువులకెవరికైనా - పరాధీనం చేసినట్లుగా దర్యాప్తులో సేకరించగలిగారా యిప్పటివరకు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- మా ఎంక్వయిరీ ప్రకారం యితరులకు [illegible] లో కొంత సంబంధం వున్నట్లు కనిపిస్తోంది. ఇది పూర్తిగా పరిశీలన అయిన తరువాత వారందరిమీదకూడా తగుచర్యలు తీసుకొని రాబట్టడానికి వున్న అవకాశాలన్నీ వినియోగిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. మహానంద :- [illegible]

మిస్టర్ స్పీకర్ :- ఏమిచర్యలు తీసుకోవాలో ఆ చర్యలన్నీకూడా తీసుకొంటున్నామని. త్వరలోనే ప్రాసెక్యూషనుకూడా చేయబోతున్నామని. ఎంక్వయిరీ జరుగుతున్నదనీ, ఆడిట్ జరుగుతోందనీ. డబ్బు రాబట్టడానికి కావలసిన ప్రయత్నాలన్నీ చేస్తామని మంత్రిగారు చెబుతున్నారుకదా. ఇంకా ఏమికావాలి ?

శ్రీ ఆర్. మహానంద :- ఆయన కల్యాణ కట్టవగ్గరకుపోయి ఆ పని చేయించు కొన్ని దణ్ణంపెట్టిశే విడిచిపెట్టుతారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- విడిచిపెట్టము, నిర్దాక్షిణ్యంగా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. లచ్చన్న :- వెంకటరామయ్యగారొక్కరే దీని బాధ్యులన్నట్లుగా చెబుతున్నారు మంత్రిగారు. పి. ఎ. గారు యిన్‌స్పెక్టు చేయకపోయినందువల్ల వారి మీదకూడా బాధ్యత వుండవచ్చునన్నారు. ఈ వ్యవహారం ఎన్నిసంవత్సరాల తరువాత తెలుసుకోబడింది ? ఎన్నాళ్ళక్రిందట యీ ప్రాపర్టీపోయింది ? ఈమధ్యకాలంలో సూపర్‌వైజ్ చేయకపోయిన ఒక్క పి. ఎ. యేనా బాధ్యులు, ఇంకా ఎవరైనా బాధ్యులున్నారా ? ఈ విషయాలన్నీ తెలుసుకొని వచ్చే సమావేశంలోనయినా ఒక స్టేటుమెంటు యిస్తారా మంత్రిగారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :- వెంకటరామయ్యగారనే అధికారి ఎంత కాలంనుంచి యీ ట్రెజరీలో యిన్‌చార్జిగా వున్నారు ? ఈ 8 లక్షలూ వారికాలంలోనే పోయినట్లు ఎంక్వయిరీవల్ల తేలిందా ?

మిస్టర్ స్పీకర్ :- వెంకటరామయ్యగారనగా వెంకటేశ్వరుని భక్తుడన్నమాట. ఆయనకుకూడా యీ ఆస్తిలో భాగం వుందనుకొని తీసుకొనివుంటారు. (నవ్వులు)

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- ఇందులో మానవమాత్రులకేమీ సంబంధం లేకుండా యిదంతా స్వామివారి కైంకర్యమేమో - పరిశీలిస్తారా ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- దేవునియందు భక్తిగలవానిని వేస్తేనే మూడులక్షలు తినేశారు, వానిమీద ఏమిచేశారో అంటే మనకర్థంకాని దేవభాషలో చెబుతున్నారు మంత్రిగారు. అతనినుంచి యిప్పటికి సొమ్ము ఏమైనా తిరిగివచ్చిందా ? అతనిని అరెస్టు చేశారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- అతనిని వెంటనే సస్పెండు చేశారు, త్వరలో చర్యతీసుకోబోతున్నారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) :- తిరుపతి దేవస్థానానికి ఎగ్జిక్యూటివు ఆఫీసరుగా చంద్రమౌళిరెడ్డిగారు మూడుసంవత్సరాలనుంచి వుంటున్నారు. వారికాలంలోనే యీ దొంగలు ఎక్కువ అవుతున్నారు. అందుచేత వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే అక్కడ తగిన అజమాయిషీ వుంటుందేమో - అట్లాచేస్తారా ?

శ్రీ ఆర్ రామలింగరాజు - అలాంటిదేమిలేదు వారిటైములో దొంగతనాలు ఎక్కువకాలేదు తక్కువ అయినాయి

శ్రీ జి లచ్చన్న - ఎక్కువఅయినాయో తక్కువ ఆయినాయో తెలుసుకోడానికి వారు ఒకస్టేటుమెంటు యిస్తారా ? వారు ఎక్కువకాలేదు, తక్కువ అయినాయని ఏబేసిస్‌మీద అధారపడిచెబుతున్నారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు - వారు వచ్చినతరువాత అన్నివిషయాలుకూడా ఆర్డరులోపెట్టి నడిపిస్తున్నారు కనుక దొంగతనాలుకూడా తక్కువగా వున్నాయి.

శ్రీ జి లచ్చన్న - వారు రాకముందు ఎన్ని దొంగతనాలు అయినాయి వారు వచ్చిన తరువాత ఎన్ని దొంగతనాలు అయినాయోది వారు ఒకలెక్క యిస్తారా ?

శ్రీ ఆర్ రామలింగరాజు - ప్రత్యేకంగా ప్రశ్నవేస్తే చెబుతాను.

శ్రీ జి లచ్చన్న - ఇది ప్రశ్నేకదా. కావాలంటే చెబుతాము ప్రశ్నవేస్తే చెబుతాము అంటారు అక్కరలేకపోతే యీ ప్రశ్నలు ఎందుకువేస్తాము మేము ?

శ్రీ ఆర్. రామలింగరాజు - అది మరోసారి తెప్పించి యిస్తాను

శ్రీ మహమ్మద్ రజాబాలీ (ఖమ్మం) -- తిరుపతి దేవస్థానంలో మూడు లక్షల దొంగతనం ఐనదని అర్థం అవుతున్నది ఒకప్పుడు రామభక్తుడైన రామదాసు అక్కన్న మాదన్నలు మంత్రులుగా ఉండి గోల్కొండ నవాబులు పరిపాలించే కాలంలో వసూలుచేసిన ప్రజాద్రవ్యాన్ని తీసి ఆ రామభక్తుడు భద్రాచలం కట్టించారు. ఆయనను చెరశాలలోపెట్టి ఏరకంగా చేశారో ఆరకంగా చేయకుండా దేవుని సొమ్మునే కైంకర్యం చేసిన ఈ పరమభక్తుని మంత్రి రామలింగరాజుగారు ఎందుకు సత్కరిస్తున్నారు ? ఎందుకు ప్రాసిక్యూట్ చేయలేదు ? బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గంలో దేవుని సొమ్మును కైంకర్యంచేసే ఉద్దేశం ఏమైనా ఉందా ?

మిస్టర్ స్పీకర్ - ఈ వెంకటేశ్వరరావుగారు మరొకచోట వెంకటేశ్వరుని ఆలయం నిర్మింపరేమో తెలియదు మనకు.

శ్రీ ఆర్. రామలింగరాజు - తప్పకుండా తగుపాటి చర్యలు తీసుకుంటాము

శ్రీ పగడ కోటయ్య - మూడులక్షల రూపాయలు పోయింది ఏరోజుకా రోజుకు డబ్బు బ్యాంకుకు పోతుందికదా ఏ పద్ధతిలో మిస్‌ఆప్రొప్రియేట్ చేయడానికి సాధ్యమైనది ? బ్యాంకునుంచి విత్‌డ్రా చేస్తారా ? లేక రూముల్లైన డబ్బును పరిశీలా లెక్కలు పెట్టకుండా జరిగిందా ? ఏవిధంగా జరిగింది ?

శ్రీ ఆర్ రామలింగరాజు - లెక్కకూడా సరిగాలేదు. అందులో ఉన్న స్లిప్ ఆధారం చేసుకుని లక్ష పైచిలుకు తెలియచేశాను. కంప్లీట్‌గా తెలిస్తే ఎంత పైబడుతుందో చెప్పలేము.

Mr. Speaker :- Answers for the other questions will be laid on the Table of the House. Now, I will take up the Short notice Question.

## SHORT - NOTICE QUESTIONS AND ANSWERS

### SHORTAGE OF TYERS.

S. No. : 340-K

S. N. Q. No : 1672-O Sarvasri C. Janga Reddi, Annadatha Madhava Rao, T. S. Murthy, K. Prabhakara Rao and B. PapiReddy: (Allur) Will the Hon'ble Minister for Civil Supplies be pleased to state :

(a) whether there is any shortage of tyres for trucks, Buses at present in our State :

(b) whether there is any control involved by such tyres in our State under the Essential Commodities Supply Act ;

(c) Whether the Government are aware that there is continuing Black Marketing in Truck & Bus Tyres, causing much hardship to the public at large ;

(d) if so, whether Government will take urgent action ?

(e) whether the Government propose any supervisory body to check the Black Marketing ; and

(f) how the Government propose to solve this problem ?

The Minister for Civil Supplies (Sri A. Sanjeeva Reddy) :-

(a) There has been some shortage of truck and bus tyres due to short supply from the manufacturers.

(b) The State Government have issued an order under the Andhra Pradesh Exhibition of Price Lists of Goods Order, 1966 fixing the price at which tyres and tubes, carts, buses jeeps, vans, trucks and cycle rickshaw and tractors should be sold to consumers.

(c) A few days ago, some lorry and transport associations have alleged that there is black-marketing of tyres of trucks and buses.

(d) The Vigilance Cell of the Civil Supplies Department is already looking into these complaints,

(e) Under clause 6 of the Andhra Pradesh Exhibition of Price Lists of Goods Order. 1966, officers of Civil Supplies, Revenue Commercial Taxes and Police Departments have been empowered to enter and search any business premises of a dalar with a view to secure compliance of the provisions of this order.

(f) Government will take stern action aganist black-marketeers of tyres and tubes. They will also keep a watch over the situation and take necessary steps at the appropriate time.

శ్రీ ఎ. మాధవరావు :- ఇటీవలనే పార్లమెంటులో కూడా గందరగోళం జరిగింది. షైర్లు పెట్టుకుని ఇవ్వకుండా ఉండే పరిస్థితులలో ప్రభుత్వానికి టెలిగ్రాములు వస్తున్నాయి. ఎసెన్షియల్ కమోడిటీస్ ఆక్టుక్రింద ప్రభుత్వం చర్యలు తీసుకుని వీటిని అమ్మించడానికి ఆలోచిస్తారా ।

శ్రీ ఎ. సంజీవరెడ్డి :- ఈమధ్య నాలుగైదు రోజులక్రితం కొన్ని టెలిగ్రాములు వచ్చాయి. దీనిపై సివిల్ సప్లయిస్ విజిలెన్సు సెల్ కు పంపాము.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :- బ్లాక్ మార్కెట్ సాగుతోంది అన్నారుకదా. కోఆపరేటివ్ స్టోర్సు, సూపర్ మార్కెట్లు మనకు ఉన్నాయికదా. అక్కడైనా పెట్టి అమ్మిస్తారా ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి :- బహుశా వారు డీలర్సును అప్పాయింట్ చేసినట్లు ఉంది. సూపర్ బజార్సుకు కావాలంటే డీలర్సుగా రావాలి.

## LATHI-CHARGE ON PRISONERS IN ANANTAPUR.

S. No : 340-A

S. N. Q. No : 1663-Q Sri Vavailala Gopalakrishnayya :- Will the Hon'ble Chief Minister be pleased to state :

(a) whether it was a fact that there was a severe lathi charge on prisoners in the "Agricultural Colony" Anantapur on 8-11-1970 at about 9 P. M. where in one person vomited blood and the Jail Medical Officer recommended removal of the prisoners to the General Hospital and the Superintendent refused to arrange escort ; and

(b) if so, how are they and what were the reasons and what was the action taken so far ?

The Minister for Home deputisd the Hon. the Chief Minister and Answered the Question (Sri J. Vengalarao) :

(a) No, Sir,

(b) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నో అంటే ఏమి? లాఠీఛార్జి జరగలేదనా ?

శ్రీ జె. వెంగళరావు :- నో అంటే లాఠీఛార్జి జరుగలేదనే అర్థం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మనిషిని చంపిన సంగతికూడా [illegible] కృష్ణ అనే అతనిని చంపితే హాస్పిటలులో చేరిస్తే, అక్కడ వచ్చిపోవటం జరిగింది. [illegible] ఎట్లా ?

శ్రీ జె. వెంగళరావు :- [illegible]

యెట్లావచ్చింది ? ఆయనను ప్రూవ్ చేయమనండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అనంతపురం జైలులో రేషన్సు ఇవ్వడం విషయమై తప్పుచేశారంటే అతనిని పట్టుకొని కొట్టారు. చాలా సీరియస్ కండిషనులో ప్రభుత్వ హాస్పటలులో చేర్చారు. రికార్డువుంది, ఇటీజ్ వెరీ స్ట్రేంజ్, సర్.

శ్రీ జె. వెంగళరావు :- ఆయనకు ఎక్కడనుంచి సమాచారం వచ్చింది లాఠీ ఛార్జి జరిగిందని. చచ్చిపోయిన వాని పేరు చెప్పమనండి. యిప్పుడే రుజువుచేయిస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- కృష్ణ ఆయన పేరు. లాఠీఛార్జి లేదంటే గజంమిధ్య, పలాయనం మిధ్య అని వేదాంతంలో చెప్పినట్లు ఉంది.

శ్రీ జె. వెంగళరావు :- అనంతపురం జైలుగురించి ఆయన చెబుతున్నారు. అక్కడ ఎవరూ చచ్చిపోలేదు. లాఠీఛార్జికూడా జరుగలేదు.

శ్రీ బి.హెచ్. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :- హోంమంత్రిగారు ఎక్కడా పోలీసులు దౌర్జన్యం చేయలేదని చెప్పడం, జరిగిందని మేమంటే విచారణ చేయిస్తానని చెప్పడం - ఇదే ఒక అలవాటైతే చాలా దుర్మార్గాలు జరుగుతాయి. లాఠీఛార్జి జరిగింది. లేదని తేలికగా అంటే —

శ్రీ జె. వెంగళరావు :- చచ్చిపోవడం నుంచి లాఠీఛార్జి దగ్గరకు వచ్చింది.

శ్రీ బి.హెచ్. నరసింహారెడ్డి :- క్రిమినల్ లాయర్సు మాదిరి పోలీసులను సమర్థింపుతుంటూపోతే ఇంకా దౌర్జన్యం పెరిగిపోతుంది.

శ్రీ జె. వెంగళరావు :- నేను పోలీసువారిని సమర్థించకూడదు. అల్లరి మూకలను ఆయన సమర్థించకూడదు.

శ్రీ బి.హెచ్. నరసింహారెడ్డి :- నేను తీవ్రమైన అభ్యంతరం చెబుతున్నాను. పోలీసులు దౌర్జన్యాలు చేస్తున్నారంటే అల్లరిమూకల నాయకుడిని అని నన్ను ఆరోపించడం పోలీసు మంత్రిగారికి సమర్థనీయంకాదు. బాధ్యతగల మంత్రిగా ఇటువంటి మాటలతో తమస్థానాన్ని చులకన చేసుకోవద్దని మనవిచేస్తున్నాను. తమరు ఆదేశంకూడా ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker :- Please do not cast such as persions.

శ్రీ జె. వెంగళరావు :- వీరిని పోలీసువారి నాయకుడని అంటే ఆయనకూడా అల్లరిమూకల నాయకుడని అనిపించుకోవాల్సిందు, అన్నాను.

శ్రీ బి.హెచ్. నరసింహారెడ్డి :- పోలీసుల దౌర్జన్యాన్ని సమర్థించవద్దని నేను అంటే నన్ను అల్లరిమూకల నాయకుడని పోలీసుమంత్రిగారు చెప్పి పోలీసుల సాధకుడని [illegible] పింపకున్నారు, మంత్రిగారు అల్లర్లు [illegible] చేసుకొంటున్నారు [illegible] శ్రీ

## LATHI - CHARGE IN RAJAHMUNDRY CENTRAL JAIL

S No 340 B

S N Q No 1663 N Sri Vavilala Gopalakrishnayyya - Will the Hon ble Chief Minister be pleased to state

(a) whether the Government has received the report of the Magisterial enquiry into the incident of lathi charge in the Rajahmundry Central Jail on 3 6-1970

(b) if so, what are the findings and

(c) what was the action taken thereon by the Government ?

(Sri J Vengala Rao)

(a) Not yet Sir

(b) & (c) Do not arise

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - ఎంక్వయిరీ పూర్తయినదా ?

శ్రీ జె వెంగళరావు - అయిపోయింది కాని యింకా రిపోర్టు రాలేదు. 20వ తేదికి వస్తుందనుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - 3-6-70వ తేదీన లాఠీఛార్జి జరిగితే ఒకరు చచ్చిపోవడం యిదంతా జరిగితే యింకా యెంక్వయిరీ చేయకపోతే యెట్లా ?

శ్రీ జె. వెంగళరావు - ఎంక్వయిరీ కంప్లీట్ అయినది 20వ తేదికి వస్తుంది,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య -- మళ్ళా అసెంబ్లీ జనవరిలో వస్తుంది. ఇంత జరిగితే అక్కడ సూపరింటెండెంటును మాత్రం మార్చారు. తక్కినవారు అక్కడే ఉన్నారు నలుగురిని కొట్టామని ఐ. జి. పి ఒప్పుకున్నారు. ఇంకా విచారణ చేయరేం ?

శ్రీ జె. వెంగళరావు - విచారణ జరిగింది గోపాలకృష్ణయ్యగారుకూడా సాక్ష్యం యిచ్చారు 20 వ తేదీన రిపోర్టు వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - నేను సాక్ష్యం యివ్వలేదు.

శ్రీ జె వెంగళరావు - మాతతానికి వెళ్ళారని తెలుస్తున్నది

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - ఇదివరకు రెండుమూడుసార్లు యిటువంటి ఘటనలు జరిగాయి అయినప్పటికీ యింకా చర్యను తీసుకోవడంలేదు ? ఎందుచేత ?

శ్రీ జె వెంగళరావు - విచారణ జరిగింది. రిపోర్టు యింకారాలేదు వస్తుంది.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - జైలులో ఉన్నవారిపై లాఠీఛార్జి జరిగింది. ఏమి చేశారు ?
జవాబులేదు,

శ్రీ పి వర్ధిభాశరచౌదరి (రాజమండ్రి) - విచారణ చాలా గోప్యంగా జరిగింది విశిఉత్సుసుకూడా రానివ్వలేదు కాంప్లీకేటెడ్ అవుతుందన్నారు ఆలస్యం యేందువల్ల జరిగింది ?

శ్రీ జె. వెంగళరావు :- మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అయినది. రిపోర్టు 20వ తేదీకి వస్తుంది.

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :- అటువంటి సందర్భాలలో సస్పెండు చేయకుండా యెంక్వయిరీ యెట్లాచేశారు ?

శ్రీ జె. వెంగళరావు :- ఆఫీసరును యిమిడియేటుగా ట్రాన్స్ఫర్ చేశారు. యెంక్వయిరీ జరిగింది. పూర్తి అయితే యాక్షను తీసుకొంటాము.

EXAMINATION FOR GROUP-I SERVICES.

S. No. 340.C

S. N. Q. No : 1666-P Sri S. Jaipal Reddi :- Will the Hon'ble Chief Minister be pleased to state :

(a) whether the Group I Services Examination was conducted by the Andhra Pradesh Public Service Commission during July 1970 and why is it that results have not yet been announced;

(b) has the Government in this connection given any direction to the Public Service Commission not to publish the results; and

(c) if it was due to the G. O. regarding reservation of posts for the Backward Classes, why not the matter be settled early and the interviews conducted,

(Sri J. Vengala Rao) :

(a) & (b) Yes, Sir. The written examination was held in July 1970, but before the oral tests could be conducted by the Andhra Pradesh Public Service Commission, the Government issued orders in G. O. Ms. No. 682, General Admn. (Scr.A), dated 18-8-1970 directing that in regard to direct recruitment where selections had been made and the candidates had not been intimated of their selection, no further action need be taken in respect of seletions not intimated to the candidates concerned and where seletions had not yet been made, no action should be taken to make selections.

(c) The matter is under consideration.

శ్రీ పి. జంగారెడ్డి :- తెలుగులో చెప్పమనండి.

శ్రీ జె. వెంగళరావు :- ఎ అండ్ బి. అవునండి. రిటెన్ ఎగ్జామినేషన్ జూలై, 1970 లో జరిగింది. కాని ఓరల్ టెస్ట్సు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను వారిచేత జరపబడకముందే జి. ఓ. యం. యస్. నం. 682 జనరల్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్ ఎలో ప్రభుత్వం ఈవిధముగా ఆదేశించింది. డైరెక్టు రిక్రూట్మెంట్ సందర్భంతో బ్యాక్వార్డు క్లాసెస్ జీ. ఓ. యిష్యూ అయ్యేంతవరకు సెలెక్షన్ ఆర్డర్సును స్టాప్ చేయవలసినదిగా కోరాము. అది యిష్యూ అయినతరువాత చర్యతీసుకుంటాము.

### DENIAL OF EXAMINATION FEES TO HARIJAN STUDENTS.

S. No. 340-D

S. N. Q. No :- *1674-F Smt J. Eswari Bai :- Will the Hon'ble Minister for Education be pleased to state :

The reasons for the Denial of Examination fees to Harijan Students appearing for S. S. C Examination in Telangana area?

Sri P. V. Varasimha Rao :- No, Sir

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :- షెడ్యూల్డ్ కాస్ట్స్ స్టూడెంట్స్‌కు సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటునుంచి ఎగ్జామినేషను ఫీజు కట్టేవారు. కాని ఈసారి ఏమి చేశారంటే ఒక సర్క్యులర్‌లో యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు. That is on 8-9-70. All the Heads of institutions, Hyderabad District for imformation దానిలో ఏమి వ్రాశారంటే consequent to the instructions issued in the Circular cited, copy enclosed, the heads of institutions are informed

Mr. Speaker : Not necessary to read ఈ సర్క్యులర్ యిష్యూ చేశారు. ప్రతి సంవత్సరం సోషల్ వెల్‌ఫేరు డిపార్టుమెంటు కట్టేది. ఈ సారి డిసెంబరు 16వ తారీఖునాటికి యస్. యస్. సి. ఎగ్జామినేషన్ గురించి కట్టవలసి వుంది. అది కట్టకుండా మీరే కట్టుకోండి. స్కాలర్‌షిప్స్ యిచ్చేటప్పుడు యిస్తామన్నారు. ఆపిల్లలు బీద వారు ఎట్లా కడతారు?

శ్రీ పి.వి. నరసింహారావు :- మొదట ఎగ్జెంప్షన్స్ సర్టిఫికేట్సు యిచ్చేవారు. యస్. యస్. యల్. సి. వరకు అదేవిధముగా జరిగింది. కొంతమంది హెడ్మాస్టర్స్ డబ్బు కట్టి తరువాత తెచ్చుకోవాలంటే దానిపైన The Director of Social Welfare has passed an order that the amounts of examination fees may be given along with the residential and non-residential scholarships to the students themselves. అందుకని యిక బాధలేదు.

శ్రీ వి.సి. కేశవ రావు (సంతనూతలపాడు) :- రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్స్ మార్చిలో యిస్తారు. పరీక్షఫీజు డిసెంబరులో కట్టాలి. పిల్లలు కట్టుకోలేరు కనుక ఎగ్జెంప్షన్ సర్టిఫికేట్సు సోషల్ వెల్ఫేరు వారిద్వారా యిప్పించి తరువాత కలెక్టు చేసుకోవచ్చును కదా ?

Sri P. V. Narasimha Rao : There is no difficulty. The Director of Social Welfare is responsible to pay all the amounts. We are prepared to get them reimbursed from him and admit the students.

### STRIKE OF STUDENTS OF JUNIOR COLLEGE, ANANTAPUR

S. No. 340-E

S. N. Q. No. 1674-G Sarvasri K. C. Sri Ragiah Setty, T.C. Mareppa, and A. Venkata Reddy :- Will the Hon'ble Minister for Education be pleased to state :

(a) whether Government are aware of the fact that students of the Junior College Ananthapur have gone on strike from 10-12-1970.

(b) whether the Government are also aware that out of 16 lecturers there only 7 lecturrs and the remaining nine have not been provided ;

(c) whether the Government are also aware that there are not even 600 Teapoy Desks and Chairs for the students to sit ;

(d) whether the Government are also aware that no librarens has been posted for the last one year :

(e) whether the Government are also aware that special Telugu Text Books have not been supplied so far inspite of the payment of the amount ;

(f) whether any changes have been made by the Government regarding compartment examination; and

(g) the action taken on the before mention matters ?

Sri P. V. Narasimha Rao :- (a) Yes ; Sir. The strike was called off.

(b) 7 posts of Junior Lecturers have been sanctioned to the Government Junior College ;--Ananthapur for the 1 year of the Intermediate Course. The 9 additional posts asked by the Director of Public Instruction for the 1 year of the Intermediate will be sanctioned shortly.

(c) Additional furniture needed will be supplied by the Principal, Government Polytechnic in another 2 months time. In the mean-time ; he has undertaken repairs to old furniture lying in the Junior College.

(d) One of the members of staff has been kept in charge of the library. The post of Librarian will be filled up soon.

(e) The Principal has to obtain special Telugu text books from the Director ; University Publications and Press ; Osmania University Hyderabad. The Principal has been instructed by the Director of Public Instruction to write to the Director ; University Publications and Press ; Osmania University ; Hyderabad and obtain the books immediately.

(f) No, Sir.

(g) The Principal, Government Degree College ; Ananthapur was instructed to make part-time arrangements for instruction in the several subjects with the Assistant Lecturers of his College. He was also instructed to arrange for practicals in the Science subjects in the Degree College laboratories. The Principal assured to make these arrangements from 14-12-1970.

శ్రీ పి. వి. నరసింహారావు :-

ఎ. అవునండి. ఈ సమ్మె ఉపసంహరించడం జరిగింది.

బి. జూనియర్ లెక్చరర్సు మొదటి సంవత్సరం కొఱకు అనంతపురం జూనియర్ కాలేజిలో 7 గురు జూనియర్ లెక్చరర్స్ పోస్ట్సు యివ్వడం జరిగింది. రెండవ సంవత్సరం 9 కావాలని వ్రాశారు. మొన్ననే శాంక్షను చేయడం జరిగింది. వారినికూడ వేయడం జరిగింది.

సి. అడిషనల్ ఫర్నిచరు కావలసినవి అనంతపురం పాలిటెక్నిక్‌వారు తయారు చేస్తున్నారు. అది సప్లయి చేయడం జరుగుతున్నది. లోపల విరిగి పోయిన కుర్చీలు వగైరాలు అన్నింటిని బాగు చేయడం జరుగుతున్నది.

డి. ఇదివరకు ఉన్నటువంటి స్టాఫ్‌లో ఒక ఉపాధ్యాయుని గ్రంథాలయం యిన్‌చార్జ్ పెట్టడం జరిగింది. లైబ్రేరియన్‌ను తరువాత నియమిస్తారు.

ఇ. పాఠ్యపుస్తకాలు ఉస్మానియా ప్రెస్‌నుంచి తెప్పించుకోవలసి వస్తుంది. వారు అచ్చువేస్తున్నారు కాబట్టి ఆ ప్రిన్సిపాల్ అక్కడనుంచి తెప్పించుకొని పిల్లలకు యిస్తారు.

ఎఫ్. లేదు.

జి. గవర్నమెంటు డిగ్రీ కాలేజి అనంతపురం ప్రిన్సిపాల్ గారు ఈలోపం కొంత పార్టుటైం అరేంజిమెంట్సు చేసి ఈ పాఠాలు జూనియర్ కాలేజి పిల్లలకు చెప్ప వలసినదని యిక్కడనుంచి ఉత్తరువులు జారీ చేయడం జరిగింది. ఆయన అలా చేస్తానని మాకు హామీ యిచ్చారు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య చెట్టి (సింగనమల) :- టోటల్ 228 పీరియడ్స్ ఉన్నాయి. మూడు నెలల్లో పరీక్షలు పెడతారు. నిన్న డి.పి.ఐ. ఆఫీసుకు వెళ్ళాను. ఇంకను లెక్చరర్సు పోస్ట్సును శాంక్షను చేయలేదు. పంపిస్తామన్నారు. పిల్లలు సమ్మె చేసిన సందర్భంలో మేము పోయి క్రాంప్రొమైజ్ చేసి గవర్నమెంటుకుచెప్పి వేయిస్తా మని వాగ్దానం చేశాము. ఆ పెంట్లినుంచి మేము అక్కడికి పోయేసరికైనా మామూలుగా స్టార్టు చేస్తారా ?

Sri P.V. Narasimha Rao :- Is it humanly possible by to-morrow to send nine lecturers and get admitted and start teaching in Anantapur.

Shri K C. Srirangaiah Chetty : Why the delay of 9 months?

Shri P.V. Narasimha Rao : Now the D.P.I. has to select the candidates. The degree college, Anantapur is taking over some responsibility in teaching. That is also being done.

Mr. Speaker : Please see that the matter is expedited.

Sri G. Sivaiah (Puttur) :- The problems that are facing the Anantapur College are facing the other Junior colleges in the State. Many junior colleges have paid some liberal sums. Whether the Government instructed the necessary authorities to release those funds and spend for those colleges ?

Sri P.V. Narasimha Rao :- Instructions have been issued that the amounts of contributions paid by the local people have to be spent only providing accommodation and on no other item. For constructing the buildings and additional buildings for accommodation, a procedure has been drawn up by the D.P.I. and it has been sent up.

Sri M. Manik Rao (Thandur) :- Six months back, I have given telegrams to the Minister and the D.P.I also stating that no lecturers in Hyderabad District Junior Colleges, no lecturers were there. This is the same thing. It is not only in Anantapur and other Districts.

శ్రీ పి. వి. నరసింహారావు :- 34 రోజుల క్రితమే శాంక్షన్ అయినది. ఏమాత్రం ప్రశ్నమని కాదు. As regards Telangana, a Call Attention notice is coming ; today I will explain the position. In a few minutes the position will be explained. పోస్టులు శాంక్షను అవుతున్నవి. శాంక్షన్ కాగానే పోస్టింగ్ జరుగుతుంది.

## APPOINTMENT OF DIRECTOR OF RESEARCH IN ANDHRA PRADESH AGRICULTURAL UNIVERSITY

S No. 340 F

S N Q No. 1666 C Sarvasri Annadatha Madhava Rao, T S Murthy, and V Rama Rao (Vijayanagaram) G Rajaram and T Purushotham Rao (Wardhanpet) :- Will the Hon'ble Minister for Agriculture be pleased to state

(a) whether it is a fact that Dr T V Reddy Retired Director of Agriculture has been reappointed as Director of Research, in the Andhra Pradesh Agricultural University

(b) Are there any pending charges against the said Officer referred to C B I or otherwise and

(c) if so, the reasons for his reappointment ?

The Minister for Agriculture (Sri Kakani Venkataratnam)

(a) Yes Sir

(b) The C B I is investigating all cases of bogus claim of transport charges including cases in which bogus transport claims and mis appropriations occurred in the same series of transactions. The involvement if any of the Officer can be known only after the investigation by C B I is completed.

(c) The Vice-Chancellor of Agricultural University informed that Dr. T. V. Reddy is the fittest person and hence permission was given.

శ్రీ కె. వెంకటరత్నం :- అధ్యక్షా, ఏ. అవును.

డి. రవాణా ఛార్జీల, బ్యాటరీలు క్లెయిమ్స్‌కి సంబంధించిన అన్ని కేసులను ఆ వ్యవహారములో జరిగిన రవాణా క్లెయిముల దుర్వినియోగములకు సంబంధించిన కేసులను గురించి సి. బి. ఐ. దర్యాప్తు చేస్తున్నది. ఆ అధికారికి దానితో ఏమైనా సంబంధము వున్నదా అనే సంగతి సి. బి. ఐ. దర్యాప్తు తరువాత మాత్రమే తెలియగలదు.

ఇ. శ్రీ టి. వి. రెడ్డిగారు :- ఈ పదవికి అత్యుత్తమముగా తగివుంటారని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు తెలియపరిచారు. అందుచేత అనుమతి యివ్వడము జరిగినది.

శ్రీ టి. యస్. మూర్తి :- అధ్యక్షా, వీరు దీనికి చాల బాగా తగివుంటారని వారు తెలియపరిచారని మంత్రిగారు చెబుతున్నారు. అంతకుముందు వీరికివున్న రీసెర్చి ఎక్స్‌పీరియన్స్ ఏమిటి ? ఎన్ని రీసెర్చి పేపర్సును పబ్లిష్ చేశారు ? ఎక్కడైనా వీరికి టీచింగ్ ఎక్స్‌పీరియన్స్ వున్నదా ? ఎప్పుడైనా కాలేజీలలో వున్నారా ? సి. బి. ఐ. ఇంక్వయిరీలో ఇంతవరకు వారిమీద నేరము తేలకముందే ఇటువంటి ప్రమోషన్ ఇవ్వడము ఆచారమా ? ఇక్కడ ఇటువంటివి చాల జరుగుతున్నవి.

శ్రీ కె. వెంకటరత్నం :- గవర్నమెంటుకు ఆచారములేదు. కానీ ఆయనమీద ఛార్జెస్ ఏమివుంది, ఏమిలేదు అనేది మాదగ్గర ఏమిలేదు. ఆయన ఉద్యోగములో వున్నపుడు ఎటువంటి నేరము లేదు. రికార్డుఅంతా సి. బి. ఐ. కి పంపించాము, కనుక నేరము ఏమివుంది, ఏమిలేదు అనేది దర్యాప్తులో తెలియచేయవలసినది వారు. వారు ఉద్యోగములో వున్నపుడు ఏమి ఛార్జెస్ లేవు.

శ్రీ ఎ. మాధవరావు :- అధ్యక్షా, దీనికి అప్లికేషన్స్ ఎందుకు కాల్‌ఫర్ చేయలేదు ? రిటైర్ అయినవారు కాకుండా సర్వీసులో వున్నవారు ఇంక ఎవరూలేరా ?

శ్రీ కె. వెంకటరత్నం :- కమిటీవారు పంపించిన దానినిబట్టి సెంట్రల్ గవర్నమెంటువారు అడిగినపుడు ఆ ఫైలు అంతా పంపించాము.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, నేరము ఏమీలేకుండా కాగితాలు సి. బి. ఐ. కి ఎందుకుపోతాయి ?

శ్రీ కె. వెంకటరత్నం :- ఆయనమీద నేరములేదని చెబుతున్నాము, వుందో లేదో వారు నిర్ణయించాలి.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- అలాంటపుడు ఆ కాగితాలన్నీ వారికి ఎందుకు పంపించారు ?

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, [illegible] వున్నప్పుడు [illegible] నేరములేదని మంత్రిగారు యెట్లా చెప్పగలరు [illegible]

Mr. Speaker :- What the Minister is saying is this : There are some allegations against him ; those allegations have been referred to the Tribanal ; the matter is still pending with the Tribunal ; till the Tribunal gives its opinion or verdit, it cannot be said that any allegation is proved.

శ్రీ పి. వి. కె. రావు :- అధ్యక్షా, మీరుచెప్పినది మంత్రిగారి అభిప్రాయము అవునోకాదో చెప్పమనండి.

Mr. Speaker :- I am not here to defend what the Minister has said.

శ్రీ జి. లచ్చన్న :- అధ్యక్షా. ఏ. బి. ఐ. ఎంక్వయిరీలో వుందని మంత్రిగారు శెలవిచ్చారు. గవర్నమెంటు లెవెల్‌లో వారిపైన ఎటువంటి ఛార్జెస్, ఎలిగేషన్స్‌లేవు అన్నారు. ఇక్కడ సమస్య ఉత్పన్నమవుతున్నది. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగిమీద సి. బి. ఐ. ఎంక్వయిరీ చేసేటప్పుడు ఆ ఛార్జెస్ రాష్ట్రప్రభుత్వానికి పంపిస్తారా లేదా ? రాష్ట్రప్రభుత్వ అభిప్రాయము అడుగుతారా లేదా ? అడగకుండానే పోతారా ? ఛార్జెస్ వుంటే అవి ఏమిటి ?

శ్రీ ఎ. మాధవరావు :- అధ్యక్షా, రిటైర్ అయిన ఆఫీసర్స్‌తప్ప అర్హత వుండి సర్వీసులో వున్నవారు లేరా ?

Mr. Speaker :- The most important thing is, as Dr. T. S. Murti has pointed out, what are exactly the qualifications of this gentleman, whether he has published any research papers in the past, and whether he has got any experience in this research work.

శ్రీ జి. లచ్చన్న :- నేను చెప్పినది ఆలోచించాలి అధ్యక్షా. స్టేటుగవర్నమెంటును అడగకుండానే సి. బి. ఐ. ఎంక్వయిరీ జరుగుతుందా ? జరగకపోతే వారు ఏమి అడిగారు ? వీరు ఏమిచెప్పారు ?

శ్రీ కె. వెంకటరత్నం :- డా॥ మూర్తిగారికి సమాధానము చెబుతున్నాను. టి. వి. రెడ్డిగారు చాల ఎక్స్‌పీరియన్స్ కలవారు.

శ్రీ టి. యస్. మూర్తి :- రీసెర్చి పేపర్సు పబ్లిష్ చేశారా ?

శ్రీ కె. వెంకటరత్నం :- రీసెర్చిలో అనుభవము వుంది. ఎక్కడ ఏ పేపర్సు దిద్దారు అనేవిషయము కాకుండా వారికివున్న అనుభవమునుబట్టి ఆయన తగినవారు అని నిర్ణయించారు. యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ నిర్ణయించుకొని వీరిని తీసుకొన్నారు.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :- వారి క్వాలిఫికేషన్స్ ఏమిటి అధ్యక్షా ?

శ్రీ కె. వెంకటరత్నం :- ఆయనకు పిహెచ్. డి. డిగ్రీవుంది. ఇదివరకు కాలేజి ప్రిన్సిపాల్‌గా వున్నారు. అన్నిరంగాలలో అనుభవము వుంది. తగినవాడు అని అగ్రి కల్చరల్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ వారిని కోరారు. అడిగారు.

Mr. Speaker :- The question put by Dr. T. S. Murthi has not been answered at all. In the first place, has the Government got anything to do with the appointment of that officer for that post. Agricultural University is an autonomous body.

శ్రీ కె. వెంకటరత్నం :- అటోనమస్ బాడీ. యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ వీరిని కోరారు. యూనివర్శిటీవారే వీరిని అప్పాయింటు చేసుకొన్నారు.

Dr. T. V. S. Chalapathi Rao :- What are the qualifications prescribed for this post? ఆ ఉద్యోగానికి కావలసిన అర్హతలు ఏమిటి ? యూనివర్శిటీ ప్రిస్క్రైబ్ చేసిన క్వాలిఫికేషన్స్ ఏమిటి ? వీరికి అంతకంటె ఎక్కువ క్వాలిఫికేషన్స్ వున్నవా ? తక్కువ వున్నవా ?

Mr. Speaker :- The appointment is made by the University. I don't think the Government has anything to do with it. Mr. B. Papi Reddi is one of the Members of the Board.

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లాదు) :- మామూలుగా పిహెచ్. డి., టీచింగ్ యక్స్‌పీరియన్స్, రీసెర్చి యక్స్‌పీరియన్స్ వుండాలి. వారు డైరెక్టరుగా వున్నప్పుడు రీసెర్చిస్టేషన్స్ గవర్నమెంటు చేతులలో వున్నవి. రీసెర్చి యక్స్‌పీరియన్స్. వాటి సూపర్‌విజన్ వారికి తెలిపివున్నది. తరువాత రీసెర్చి స్టేషన్స్‌ని యూనివర్సిటీకి ట్రాన్స్‌ఫర్ చేశారు. కాబట్టి రీసెర్చి వ్యవహారము వీరికి తెలిసి వుంటుంది. అది బోర్డు ఆవ్ మేనేజ్‌మెంట్‌కు ఉండే అధికారము అనుకుంటాను. అంతకుముందు వున్న రీసెర్చి డైరెక్టర్ అర్జెంటుగా పోవలసి వచ్చింది. The Central Government wanted him back and he was trying to go to the Central Government. అప్పుడు స్టాప్ : గ్యాప్ అరేంజ్‌మెంట్‌గా ఈయనను అప్పాయింట్ చేయడం జరిగింది.

Mr. Speaker :- No more questions please.

Sri C. V. K. Rao :- I want to know how another Member can answer for the Minister.

Mr. Speaker :- The Member has not answered for the Minister. The Member was asked to give information as to why this appointment was made, because he happens to be one of the Members of the Agricultural University Board.

Sri C. V. K. Rao :- Here is a Director who is appointed, against him. The question is not his qualification; there are certain charges against this gentleman and they are under investigation by the C. B. I.

శ్రీ కాకాని వెంకటరత్నం :- ఆయనమీద ఏమీలేదు. ఆయనమీద ఎటువంటి చార్జెస్ మోపబడలేదు. ఆయన ఉద్యోగం ముగ్గో అంటగానే, సెంట్రల్ గవర్నమెంట్‌వారు అడిగారు, ఆ ఫైల్స్ పంపిస్తారా అని ఆ గవర్నమెంట్ [illegible] తిరస్కరించింది.

టి. వి. రెడ్డిగారిమీద ఎటువంటి ఛార్జెస్ మాదగ్గరలేవు. దీనిలో కూడాలేదు. అటువంటి పరిస్థితులలో - సి. బి. ఐ. వారు యంక్వయిరీచేసి ఏమన్నావుంటే. అప్పుడుగాని మాదగ్గర ఏమిలేదు.

Sri C. V. K Rao :- Question (b) says, "are there any pending charges against the said officer referred to C. B. I" ? అంటే యస్ అన్నారు. ఏమీ నాదగ్గరలేదు అంటే అర్థము ఏమిటో ? It is suppression of information. ఈవిధంగా కుంభకోణం, నేరంచేసిన వ్యక్తులను డైరెక్టర్లుగా పెట్టినట్లయితే :...

శ్రీ కాకాని వెంకటరత్నం :- నేను యస్ అనలేదు. ఈ క్వశ్చన్ 'సి' లో ఆయనపైన సి. బి. ఐ కి తెలియపరిచిన, లేదా, యితరమైన చార్జీలు ఏమైన, పెండింగ్ లో ఉన్నాయా అని క్వశ్చన్ - దానికి నేను చెప్పిన సమాధానములో, డైరెక్టర్ టి. వి. రెడ్డి ఆ పదవికి అత్యుత్తమంగా తగిఉన్నారని వ్యవసాయ విశ్వవిద్యాలయము ఉపాధ్యక్షులు తెలియపరిచారు. అందువల్ల అనుమతి యివ్వడం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు :- ఛార్జెస్ ఉన్నాయా ఏమంటే. ప్రశ్న ఒకటి అయితే సమాధానం వేరేచెబుతున్నారు. 'బి' అని అడిగితే 'సి' కి సమాధానం చెబుతున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :- 'బి' కి చెబుతున్నాను. వారు అడిగిన ప్రశ్నలో 'బి', పదవీ విరమణ చేసిన వ్యవసాయశాఖ డైరెక్టరు డాక్టరు టి. వి. రెడ్డిగారు, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయపు పరిశోధనా విభాగానికి డైరెక్టరుగా తిరిగి నియమింపబడిన విషయం వాస్తవమేనా అని అంటే దానికి నేను చెప్పిన సమాధానం యిది.

శ్రీ సి. వి. కె. రావు :- ఇప్పుడు 'ఏ' కు జవాబు చెబుతున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం:- ఆయనమీద ఛార్జెస్ అసలులేవు. దీనిలో, ఇందుకు సంబంధించి, టి. వి. రెడ్డిగారిపైన ఛార్జెస్ లేవు. మా అనుమతి కావాలని యూనివర్శిటీ వారు అడిగారు. ఫలానా తారీఖుకు అనుమతి యివ్వండి అంటే అల్‌రైట్ అనియిచ్చాము.

శ్రీ టి. వెంకటరెడ్డి :- మినిష్టరుగారు సమాధానం చెబుతూ - ఛార్జెస్‌లేవు అని ఉపప్రశ్నకు చెబుతున్నారు - దానిలో ఉన్నాయని అంటున్నారు - మాకు అర్థము కావడములేదు యిది. దేనిలో ఉన్నట్లు ? స్పెసిఫిక్ఎలిగేషన్స్ వుంటే ప్రభుత్వానికి ప్రైమా-ఫేసీ కేసువుంటే సి. బి. ఐ. కి రిఫర్‌చేస్తారు. మీరు ఛార్జెస్ ఉన్నాయా అంటే లేవు అంటున్నారు. ఈవిధంగా ఒక అఫీసరును వేరేపద్ధతిలో అర్థముచేసుకుంటే, ఆతనికికూడా కష్టమువుంది. స్పెసిఫిక్‌గా ఛార్జెస్ ఉన్నాయా లేవా ? ఉంటే, రిఫర్ చేశారా ? లేదా ? ఈ డిపార్టుమెంట్ లో ఆతను ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. ఇంతకన్నా. Expererence highly qualified man ఎవరైనా ఉన్నారా అని అడుగుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం :- ఆయనమీద ఎటువంటి ఛార్జెస్‌లేవు. [illegible]

పంపమని సెంట్రల్ గవర్నమెంట్ అడిగినప్పుడు, మేము రికార్డు ఇస్తామన్నాము. అంత కంటే ఏమీలేదు.

శ్రీ జి. లచ్చన్న :- పాయింట్ అఫ్ ఆర్డర్ - వారు మొట్టమొదట సమాధానము చెప్పినప్పుడు, సి. బి. ఐ. ఎంక్వయిరీ వారిమీద నడుస్తుందని స్పష్టముగా చెప్పారు.

శ్రీ కాకాని వెంకటరత్నం : -వారిమీదకాదు. ఆ ఎరువుల కేసుమీద - ఈయన మీద ఎటువంటి యంక్వయిరీ లేదు - రికార్డు లేదు. సెంట్రల్ గవర్నమెంట్ వారు అడిగిన దానినిబట్టి మేము యిచ్చాము.

శ్రీ జి. లచ్చన్న :- టేప్-రికార్డులో తెప్పించుకొని చూడండి సర్.

Mr. Speaker :- It looks there is no enquiry at all, no allegation at all against this officer. వారిమీద అలిగేషన్ లేదు, కంప్లయింట్ లేదని అంటున్నారు.

శ్రీ జి. లచ్చన్న :- మీరు ఆవిధంగా కన్‌క్లూషన్‌కు రావచ్చు - మొదట ఏమిచెప్పారంటే. సి. బి. ఐ. యంక్వయిరీ వుందన్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :- దీనిలో, సి. బి. ఐ. యంక్వయిరీ అనేది - దీనికి సంబంధించిన అధికారిమీదకాదు....క్వశ్చన్‌లో యంక్వయిరీ అనేది చదివినదానిలో ఆదే అర్ధము వస్తుంది అంతకంటే ఏమిలేదు.

శ్రీ జి. లచ్చన్న :- మొదట చెప్పలేదు....

శ్రీ కాకాని వెంకటరత్నం :- సెంట్రల్ గవర్నమెంటువారు. యింకా యితర ఎరువులకు సంబంధించిన కేసులపైన రికార్డు పంపించవలసిందని మమ్ములను అడిగినప్పుడు మేము యిచ్చాము. ఆయనమీద ఏమైనా యంక్వయిరీ పెండింగ్‌లో వుందా అంటే లేదు - ఆయనకు మిగతా కేసులకు సంబంధించిన వ్యవహారములో మేము పంపించాము - మీరు ఉన్నదా అంటే లేదు అని చెప్పాను.

Sri G Latchanna : Kindly see the tape-recorder. What he said will be found out. The oral expression he has given is quite different.

Mr. Speaker :- His answer is in English. The question is are there any pending charges agains the said officer refered to C.B.I. or otherwise. First వారు ఏమి సమాధానం చెప్పారో చూస్తాను. Here is the answer. The C.B.I is investigating all cases of bogus claims of transport charges.

Dr. T.V S Chalapathi Rao :- If he has given any answer beyond this, evidently it is incorrect.

Mr. Speaker :- Let me read out the answer in English. "The C.B.I. is investigating all cases of bogus claims of transport charges

including cases in which bogus transport claims and misappropriation occured in the same series of transactions. The involvement, if any, of the officer can be known only after the investigation by C.B.I. is completed". So it is not as though there are any complaints or charges against this particular officer.

Sri C.V.K Rao : He cannot say that there are no charges against that officer. Whether the charges are correct or not will be known after the C B.I. investigation is completed,

Mr, Speaker : The question is, whether he is involved or not can be known only after the C B.I. enquiry is over. That is what he says. As it is there are no charges at all.

Sri C.V.K. Rao : He says this officer is not involved at all. I want a little clarification. There is difference between this statement and the statement to the effect that there are no charges against him. Whether there are charges against him or not can only be known after the C.B I. enquiry is over.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి (మునుగోడు) :- Charges are not on him. charges లేని ఆఫీసరును పట్టుకొని ఛార్జెస్ ఉన్నాయంటే ఎట్లా?

Mr. Speaker : Involvement of any of the Officers....

Sri C.V.K. Rao : Involvement of this officer in any of these things will only be known after the C.B.I. Enquiry. He has not given that answer.

Sri B. Ratnasabhapathi : Nearly Rs 4 crores is involved in this thing. అధ్యక్షా, అది బ్రహ్మాండమైన వ్యవహారము. అది చిన్నది కాదు. లాస్ట్ టైమ్ ఈ అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ రిపోర్టును-దీనికి ఆరోజులలో సంబంధించినది మంత్రిగారు చెపుతూ 4 crores of rupees involve అయిన విషయమన్నది. ఛార్జెస్ లేవని అనడానికి అవకాశము లేదు.

Sri P. Govardhan Reddy : (Interruption)

Sri B. Ratnasabhapathi : Is the Director of Agriculture competent authority to issue the permits and the irregularities which admittedly there were committed by the Director of Agriculture ? All these things must be known. It is now being investigated by the C.B.I. It is a big issue. He is the Director of Agriculture at that time. Such a man who ought to have been dismissed now being the Director of Research is the important thing.

Mr. Speaker : We must do what is called natural justice. We cannot dismiss a man without giving him an opportunity. Without atleast conducting the enquiry you want the Government to dismiss

him even before the enquiry and even before giving him an opportunity to explain his position

Sri B Ratnasabhapathi He is being given additional post of a very high responsibility

Mr Speaker Members are perfectly justified in making the allegations against anybody But at the same time you must also give him an opportunity to explain Those persons are not in a position to defend themselves In the course of the enquiry if you make any charges

Sri B Ratnasabhapathi When the question came up last year, the Minister admitted that certain officials have been suspended as a result of the investigation in this affair

Mr Speaker You please put a separate question Then he may be able to answer it The question is about the retired Agriculture Director.

It is not to be made applicable to the individual Some of them have been suspended in this connection only

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు - అధ్యక్షా, నేచురల్ జస్టిస్ ప్రకారము, ఆ వ్యక్తికి అవకాశము యిచ్చిన తరువాత ఎంక్వయిరీ అయిన తరువాతనే డిస్మిసెల్ జరుగవలసింది కాని యిక్కడ అతనిపై 'సీరియస్ ఛార్జస్' ఉన్నదన్న విషయము ప్రభుత్వమునకు తెలుసు.

శ్రీ కాకాని వెంకటరత్నము - సీరియస్ ఛార్జస్ ఆయనమీద ఎమీలేవు

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు - ఆ విధగాను అతనిపై షాకో వచ్చినప్పుడు, ఎలిగేషన్స్ వచ్చినప్పుడు అవి ఎంక్వయిరీ జరుగుతున్న సందర్భములో అతనిని ఆ విధముగా వేరే పోస్టు ఇచ్చి ఉద్యోగములో పెట్టడము ప్రభుత్వయంత్రాంగమునకు మంచిదా అది!

Mr Speaker The point is this The question is whether any serious charges or allegations have been made against him

Sri CH Rajeswara Rao They have been made

Mr Speaker Where? I do not know We do not have the information

Dr T.V S Chalapathi Rao He was the Head of the Department at that time

Mr Speaker That is a different matter.

Sri CH Rajeswara Rao - Let the Government clarify the positions.

Mr Speaker How can he clarify?

శ్రీ జి. రాజారామ్ (బాల్కొండ) :- స్పీకర్ సార్, ఈ టి. వి. రెడ్డి గారు retire అయిన Director of Agriculture. Agricultural University లో ఇంతకు ముందు డైరక్టర్ కృష్ణమూర్తి గారని ఉండేవారు. అయన "షైల్డ్ ఎమినెంటు రీసర్చి స్కాలర్" అయన ఉండగా ఆయనను తీసివేసి, ఈయనకు తీసుకొనే అవసరము ఏమి వచ్చింది. ఆయనను ఎందుకు ఇక్కడనుంచి తొలగించవలసిన పరిస్థితులు ఏర్పడినాయో తెలవిస్తారా ?

Sri B. Papi Reddy ; Because I know it, I will clarify.

Sri G. Rajaram : It is wrong.

Sri B. Papi Reddy : Letters have been placed before the Board of Management.

Sri G. Rajaram : Where is the requisition from the Government of India ?

Mr. Speaker : He must be in the know of the things because he is the Board Member. According to him this Officer was wanted by the Central Government. He was anxious to go to the Central Government. He was relieved. He wants to place the letters also

Sri P. Ramachandra Reddy (Atmakur) : This is the question hour. You are allowing the discussion. If you are allowing them to discuss, then you allow us to talk It is only a short-notice question. You must say whether you are allowing a discussion on this point.

Mr. Speaker : There is no question of allowing any kind of discussion either on the Short-Notice question of on the ordinary starred question. Here the point is that the Minister of Agriculture had given one answer according to Mr. Latchanna at one stage and another contradictory answer at another time They want to know whether there are any allegations pending against him. If there are why such officer should have been appointed. That is the point. There is no question of discussion.

Sri N. Ramachandra Reddy (Dornakal) : In that C.B.I. Enquiry they have submitted the Interim Report. If that Interim Report is placed before us, everything will be clear. Let that Report be placed before the House.

శ్రీ కాకాని వెంకటరత్నం :- అధ్యక్షా, అటువంటి ఇన్ స్టెన్ సెస్ ఏమీ లేవు. మాదగ్గరకు అవి ఫిర్యాదు లేదు. అసలు ఈ వ్యవహారములో ఆయనమీద ఛార్జెస్ ఉన్నాయా లేవా అనే పాయింట్ కు అసలు అస్కారములేదు. వారు రిటైర్ అయి ఖాళీగా ఉన్నప్పుడు యూనివర్సిటీవారు అడిగితే ఆయన అప్లికేషన్ పెడితే ఆయనను పంపుటకు మేము అంగీకరించినాము, వాళ్ళ కోరికతో వాళ్ళు వేసుకొన్నారు. అంతే.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :- అధ్యక్షా, టి. వి. రెడ్డిగారు

డిపార్టుమెంటల్ హెడ్‌గా ఉన్నందున రత్నసభాపతిగారు చెప్పిన విషయములో మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇక్కడ చేసారు. మంత్రిగారు మారినంతమాత్రమున రెస్పాన్సిబిలిటీ గవర్నమెంట్‌కు తగ్గదు. అప్లికేషన్ వస్తే ఎండార్స్ చేసి పంపించాము, అల్టిమేట్ అథారిటీ డిపార్టుమెంట్‌దే అని మంత్రిగారు అన్నారు. తమరు విన్నారు. నేమవిన్నాను. అయితే ఈ విషయంలో యంక్వయిరీ జరుగుతున్నదా ? డిపార్టుమెంట్‌కు రెస్పాన్సిబుల్ అయిన హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా ఉన్నారన్న విషయము గవర్నమెంటుకు, మీకు తెలుసు. ఈ విషయమును మీరు బోర్డు ఆఫీసుకు తెల్పారా ? 4 కోట్ల రూపాయల డిస్ట్రిబ్యూషన్‌లో డిపార్టుమెంటల్ గలాటా జరిగితే. అప్పుడు ఆయన హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్‌గా ఉన్నారని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చినారు. ఆ స్టేట్‌మెంట్ దృష్ట్యా మీరు యూనివర్శిటీ వాళ్ళకు తెల్పారా ? ఆ కేస్ పెండింగులో ఉన్నది. 4 కోట్ల రూపాయల వ్యవహారము యంక్వయిరీలో ఉన్నదని యూనివర్శిటీవారికి తెల్పారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :- అధ్యక్షా, 4 కోట్ల రూపాయలు వ్యవహారముతో ఎరువులకు సంబంధించిన వ్యవహారముగా అప్పుడు ఉన్నది. కాని దానికి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ వారు ఇచ్చిన రిపోర్టులో ఎక్కడైనా ఈయనమీద ఏమైనా ఉన్నదనికానీ, లేక మరొకవిధముగాగాని యెటువంటి కంప్లయింట్స్ ఆయనమీద లేవు. మేము అది చెప్పవలసిన అవసరములేదు. యూనివర్శిటీవాళ్ళు అడిగారు. ఆయన ఒక దరఖాస్తు పెట్టుకొన్నారు. ఆయన దరఖాస్తుపైన మేము అంగీకరించాము.

Dr. T. V. S. Chalapathi Rao :- Where is the need for them to ask for permission ?

శ్రీ జి. వెంకటరెడ్డి -- డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఒక్కరే ఆ ఎరువులకు సంబంధించినంతవరకూ రెస్పాన్సిబుల్ అంటున్నారు. అసలు ఈ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ క్రింద ఫర్టిలైజర్ ఇన్‌స్పెక్టర్ ఉండి ఆయన పర్మిషన్ యిస్తారు. ఆయనకాక జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఉన్నారు. ఈ ఎరువులకు సంబంధించినటువంటి పర్మిషన్ ఇచ్చే కార్యక్రమమునంతా ఫర్టిలైజర్ ఇన్‌స్పెక్టర్, జాయింట్ డైరెక్టరు చూస్తారు. Anywhere is it stated that the then Director Sri T. V. Reddy is involved in this fertilizer deal and is he anywhere concerned putting any order ? That should be taken into consideration.

REVISED PAY SCALES TO THE HEALTH VISITORS ETC.

S. No. 340-G

S. N. Q. No. 1675-F Sri Badrivishal Pitti .- Will the Hon'ble Minister for Finance be pleased to state :

a) whether it is a fact that the pay scales of the additional Inspectors and Block Inspectors appointed by the Family Planning Wing, and those of the child health visitors, have not been revised according to G. O. Ms. No. 173 Finance (P. C.) dated 13-6-1969 ;

(b) if so, the reasons therefor : and

(c) the action proposed to be taken by the Government in this regard ?

Sri K. Vijayabhaskara Reddy :-

No, Sir. There are no posts such as additional Inspectors, Block Inspectors and Child Health Visitors under Family Planning programme. Under the Family planning programme at Block level there are Block Extension Educators, Health Inspectors Lady Health Visitors. Those who are working as Health Inspectors and Health Vistors in the general side are being transferred and posted to Family Planning side The pay scales of these have been revised in accordance with G O Ms. No. 173, Finance (PC) dt. 13-6-1969.

(b) (c) Does not arise.

श्री बदरी विशाल पित्ती :- फेमली प्लानिंग के लोग पहले डाइरेक्टर पबलिक हेल्थ द्वारा नियुक्त किए गए थे। उन को अब फाइनांस डिपार्टमेंट या पंचायतराज डिपार्टमेंट में कोई यह नहीं कह रहे हैं कि यह हमारे नौकर हैं। इस तरह से उन का मामला घपले में पड़ा हुआ है। १८ महीने से १७३ जी. ओ. पर अमल नहीं हो रहा है।

Sri K. Vijaya Bhasker Reddy .- I am not able to follow exactly what he wanted But the information that I have given is clear. The 173 G O. applies to these people working in the Family Planning side of the Panchayat Samithis and Zilla Parishads also

Mr. Speaker :- You can make it clear and afterwards you can take necessary action.

Sri K. Vijaya Bhasker Reddy .- The posts that he refers are not there. Actually the people working in the cadres in the Family Planning, I have made clear that the Block Extension Educators, Health Inspectors. Lady Health Visitors, they are working as Family Inspectors and Health Visitors in the general side and they are transferred to the Family Planning side. To them the G. O. 173 has already been applied

Mr. Speaker :- Still if he has got any doubts, you can discuss with him.

Sri G. Rajaram :- Sir, may I know from the Hon. Minister whether 1500 posts are vacant in the department ? If so, why ?

Sri K. Vijaya Bhasker Reddy :- I cannot say. It has to be referred to the Health Minister.

## MISSING OF A BABY FROM GOVERNMENT MATERNITY HOSPITAL HYDLRABAD.

**S.** No : 340-H

S. N. Q No : 1668-G Sri Badrivishal Pitti (Maharajgunj) :— Will the Hon'ble Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that a baby born at aoout 11.00 p. m. on 23-11-70 to one Smt. Sundari Bai, in the Government Maternity Hospital, Hyderabad was stolen at aboue 6-0' Clock in the evening of 24-11-70 ;

(b) if so, the persons responsible for the said incident ; and

(c) the action taken by the Government in this regard?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali-Ansari) :—

(a) Yes, Sir.

(b) under investigation.

(c) action will be taken soon after the investigation is over.

श्री बदरी विशाल पित्ती :- मुझे अफसोस के साथ कहना पडता है अगर यह किसी मिनिस्टर का बच्चा होतातो क्या अब तक इस पर कोई एकशन नहीं लिया गया होगा। क्या यह हकीकत नहीं कि इस तरह की वारेदाते सिर्फ गवर्नमेंट मेटरनिटी हासपिटल्स ही में नहीं बल्कि शहर में और भी जगह हो रही हैं और बच्चों को उठाकर लेजा रहे हैं और उन को नखली के लिए इस्तेमाल किया जारहा है।

سری محمد ابراہیم علی انصاری - بچہ کسی کا بھی ہو - چاہے منسٹر کا ہو یا کسی اور کا - ایکشن تو ہونا چاہئے - اور لیا جا رہا ہے۔

श्री बदरी विशाल पित्ती :- आप क्या एकशन ले रहे हैं। जहाँ नर्स दाई, डाक्टर होते हैं। क्या उन को मोवत्तल किया गया है। क्या मिनिस्टर का बच्चा होता तो ऐसी ही लापरवाही होती ?

వట్టిశుంఠ చూపిస్తారు. 1967-68 లో అక్కడ కొన్నివేలమందిని రిట్రెంచ్ చేశారని తమకు తెలుసు. కుడికాలువకు సంబంధించినంతవరకు 1-8-71 నుంచి 20% మందిని అందులో గుమాస్తాలు దగ్గరనుంచి చప్రాసీవరకు వారిని రిట్రెంచ్ చేస్తామని నోటీసులు యిచ్చారు. నేను మనవిచేసేదేమంటే, యిప్పుడు పనులన్నీ అయిపోయినాయనే ఉద్దేశ్యంతో యీ చిన్నచిన్నవాటిని తగ్గించడం అంటే సుమారు 7, 10 సంవత్సరాలు సర్వీసు ఉన్నటువంటి వాళ్ళను యిళ్ళకు పంపిస్తామంటే వాళ్ళగతి ఏమికావాలి ? వారిలో వయస్సు మీరిపోయినవాళ్ళు ఉన్నందువల్ల, గవర్నమెంటు సర్వీసుకు వయస్సు మీరిపోతే గవర్నమెంటులో ఉద్యోగం చేయడానికి అవకాశంలేదు.

మిస్టర్ స్పీకర్ :- రిట్రెంచిమెంట్ చేయదలచుకున్నారా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :- కొంతమందిని చేశాము. మిగిలినది వచ్చేసంవత్సరం గురించి తర్వాత ఆలోచిస్తాము.

శ్రీ ఆర్. మహానంద :- నేను మనవిచేసేదేమంటే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుంచి సూపరింటెండింగ్ ఇంజనీర్ వరకు పై ఉద్యోగాలు పెంచుకుంటున్నారు, రాబోయే రోజులలో ప్రతి 4, 5 మైళ్ళ కాలువకు ఒక్కొక్క చీఫ్ఇంజనీర్‌ను నియమిస్తారేమోగాని ఆంజనేయుని తోకలాగా పై ఉద్యోగాలన్నీ పెరిగిపోతున్నాయి. క్రింద ఉద్యోగాలలో మాత్రం సంవత్సరం సంవత్సరానికి కట్ చేస్తున్నారు. ఈ నిరుపేదలుగా ఉండేటువంటివారి గతియేమిటి ? అక్కడ పని అయిపోయిందని తీసివేస్తే, ఇతరచోట్ల వారికి మంత్రిగారు ప్రొవిజన్ కల్గిస్తున్నారా. అంటే అటువంటిది యేమియు కనపడదు. అందువల్ల యిది చాలా అన్యాయంగా వుంది. నేను మనవిచేసేదేమంటే వారినందరిని కనికరించి, రిట్రెంచి చేయకుండా వుండాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఓ. సత్యనారాయణరాజు :- అధ్యక్షా, గవర్నమెంటులో ఉద్యోగాలు దొరకడమే కష్టం, ఒకవేళ దొరికితే గ్యారంటీ అనేది ఎక్కడా కనిపించదు. ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏరియాకు సంబంధించినంతవరకు యీరోజునుంచే కాకుండా గత 10 సంవత్సరాలు నుంచి రిట్రెంచిమెంట్‌లు జరుగుతూనే వున్నాయి. ముఖ్యంగా యింతకుపూర్వం చెప్పినట్లుగానే యీ రైట్ కెనాల్‌కు సంబంధించినటువంటి వర్కర్సు కాకుండా యల్. డి. సీ లు, టైపిస్టులు వగైరా జాబ్స్ అన్నింటికి 4, 5 సంవత్సరాలు సర్వీసు ఉన్నవాళ్ళందరికీకూడా రిట్రెంచిమెంట్ వచ్చింది. 1-8-71 నుంచి రిట్రెంచిమెంట్ చేయడానికి ప్రభుత్వం ఆర్డర్సు ఇష్యూ చేస్తోంది. కాకపోయినా యీ రిట్రెంచిమెంట్ చేయడానికి పి. డబ్ల్యు. డి కు బాధ్యత ఉండవచ్చు. తిరిగి ఇంకొక డిపార్టుమెంట్ లో ఉద్యోగాలు ఏర్పడితే పి. డబ్ల్యు. డి నుంచి సప్లై అందులో పనిచేసే వారిని వేరే డిపార్టుమెంటులో తీసికోవడములేదు. అందుచేత ఒక డిపార్టుమెంటుకు యింకొక డిపార్టుమెంటుకు సంబంధంలేకుండా పోతున్నది,

ఏ డిపార్టుమెంటులో! అయినాసరే 3, 4 సంవత్సరాలు సర్వీసు ఉన్నవారిని రిట్రెంచి చేసిన తర్వాత ఏ డిపార్టుమెంటునుంచి అయినాసరే వారికి ప్రయారిటి యివ్వవలసిన అవసరం ఉంది. సాధ్యమైనంతవరకు రిట్రెంచిమెంట్ తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ రిట్రెంచిమెంట్ చేసినట్లయితే వారిని వెంటనే అబ్‌జార్బ్ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :- ఇప్పుడు కొత్తగా రిట్రెంచి చేస్తామని ఎవ్వరికి నోటీసు యివ్వలేదండి. కాకపోతే చీఫ్ ఇంజనీర్‌గారు ప్రతిసంవత్సరం నవంబరు, డిసెంబరు, జనవరి ఆమధ్యన కూర్చుని వచ్చేసంవత్సరం ఎలాట్‌మెంట్ ఎంతఉంటుంది, ఎంతమంది ఇంజనీర్లు పనిచేయాలనే లెక్కలు వేస్తూఉంటారు తప్ప మరొకటి ఏమీలేదు. ఇప్పుడు నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌లో 16 మంది అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టు, 30 ప్యూన్ పోస్టులు జూన్‌నుంచి తగ్గించడం జరిగింది. అంతకుతప్ప కొంతలు గోరంతలు వేలకు వేలు తగ్గించడంలేదు. నాగార్జునసాగర్‌కు ప్రతిసంవత్సరం యిస్తున్నది 10 కోట్ల రూపాయలు, యీ ఉద్యోగస్థులమీద ఖర్చుపెడుతున్నది 2½ కోట్లు రూ॥లు. ఈ ఉద్యోగస్థుల మీద రెండున్నరకోట్లు ఖర్చవుతున్నది. గౌ॥ సభ్యులు ఎలాట్‌మెంట్ ఏమైనా ఉండనివ్వండి, ఉద్యోగస్థులమీదనే ఖర్చుపెడదామంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఆర్. మహానంద :- గడచిన మూడునాలుగు సంవత్సరాలలో ఎన్ని పెద్ద ఉద్యోగాలు పెరిగినవో సెలవిస్తారా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :- మొత్తం ప్రాజెక్టులో సి. ఇ. ఒకరు, ఎస్. ఇలు 11 మంది, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ 60 మంది, అసిస్టెంటు ఇంజనీర్స్ 270 మంది, జూనియర్ ఇంజనీర్స్ 1000 మంది ఉన్నారు. ప్యూన్స్ 2,00 మంది పైవిలుకు ఉన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎక్కువడబ్బు కావాలనటంలో ఎవరికీ అభ్యంతరంలేదు. మీకన్నా నేను ఎక్కువ వాదిస్తున్నాను, కాని అది మన ఫైనాన్స్‌బట్టి ఉంటుంది. డబ్బు తగ్గినప్పుడు ఎవరిని తీసివేయకుండా పనినే మానిపించమంటే మానిపిస్తాము. గౌ. సభ్యులు ఏ సలహా ఇస్తారో ఇవ్వండి. పనినిబట్టి ఉద్యోగస్థులను పెట్టుకోవాలిగాని, పనిలేకుండా ఉద్యోగస్థులందరిని పెట్టుకొని వారికి జీతాలు ఇస్తుంటే. మీరుందరికాను. పబ్లిక్‌నుంచి కూడ విమర్శ వస్తుంది.

మిస్టర్ స్పీకర్ :- హైయర్ లెవెల్‌లో ఎంతమందిని రిట్రెంచ్ చేశారు ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :- గతసంవత్సరం రెండు డివిజన్స్ ఎత్తివేశాము. ఇద్దరు ఇ. ఇ లను తీసివేసి వారిని వేరేచోట్ల ఎబ్‌సార్బ్ చేస్తూవచ్చాము. ఇప్పుడు 16 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్‌ను తీసివేశామని చెప్పాను. అంటే ఆ 16 మంది అసిస్టెంట్

ఇంజనీర్స్ ఇంటికిపోలేము. అక్కడనుంచి రిట్రెంచి చేస్తాము. ఇంకో సర్కిల్‌కు పోవాలి. అక్కడ పనిలేనప్పుడు తగ్గిస్తే వారికి తప్పకుండా ప్రిఫరెన్స్ ఇచ్చి మా డిపార్టుమెంట్‌లో ఇస్తాము.

మిస్టర్ స్పీకర్ :- ఆవిధంగా లోయర్‌లెవెల్‌లో ఉన్న ఎంప్లాయీ నుకూడ ఎక్కడో అక్కడ ఎబ్సార్బ్ చేయవచ్చునుకదా ?

శ్రీ యస్. సిద్ధారెడ్డి :- నాకు ఏమీ అభ్యంతరంలేదు. కాని ప్యూన్స్ ఉన్నారు.

Sri D Venkatesam :- You are going to retrench lower division clerks, as well as peons and chaprasis There is no service emergency. Does the Government provide anything for immediate v absorbing them ?

శ్రీ యస్. సిద్ధారెడ్డి :- అది నాకు సంబంధించింది కాదు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :- మీకు లేబర్‌తో సంబంధం లేకపోవచ్చును కాని వారిని రిట్రెంచ్ చేసినతర్వాత - వారి సర్వీసు గ్యారంటీ లేకుండా 8, 10 సం.లు నుంచి పనిచేస్తున్నవారి గతి ఏమికావాలి ? వారికి ఆల్టర్నేటివ్‌గా ఎక్కడైనా పని చూపించటానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :- అది టెంపరరీ ఉద్యోగము, టెంపరరీ ఉద్యోగమే.

re : Obstruction to Supplies to cultivate the land in Mangalwarpeta, Narasampet Taluk, Warangal District.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, నర్సంపేట తాలూకాలో మంగళవారం పేట అనే ఊళ్ళో వక్ఫ్ ప్రాపర్టీగాఉన్న 1400 ఎకరాల భూమికి సంబంధించి - అక్కడుండేవారు అటు గవర్నమెంట్‌ను, ఇటు సాగుదార్లను మోసపుచ్చి ఇనాందార్లుగా డిక్లేర్ చేయించుకొని ప్రభుత్వం నుండి ఒకసారి నష్టపరిహారం పొందారు. తర్వాత ప్రభుత్వం అది తప్పు అని తెలుసుకొని తిరిగి వారినుంచి ఆ నష్టపరిహారం రాబట్టటానికి ఆగ్రామాన్ని ఒకరి క్రింద ప్రకటించింది. ప్రకటించిన తర్వాతకూడ వారు ఏదో వంకపెట్టుకొని ఆ సాగుదార్లను బేదఖలు చేయటానికి తయారైనారు. వారు అక్కడ 1100 ఎకరాల భూమునుంచి - 2 వేల ఎకరాలు అమ్ముకొన్నట్లుగా కొంతమంది దగ్గరనుంచి దస్తావేజులు చేశారు. ఈ విధంగా మోసంచేస్తూ వారు అక్కడ 200 కుటుంబాలు - లంబాడీలు, కోయలు సాగుచేసుకొంటున్నటువంటి భూములనుండి వారిని బేదఖలు చేయటానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. ఆ సాగుదార్లు ఏదైనా కొద్దోగొప్పో చెల్లించవలసిఉంటే, ఆమొత్తం చెల్లించటానికి సిద్ధంగా వున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ సాగుదార్లను

ఆ భూమిపైన నిర్ణీతవిధంగా, వారి సాగుహక్కులను కాపాడుతూ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :- అక్కడ భూమిమీద ఉన్నది 1400 ఎకరాలైతే ఇంకా ఎక్కువ అమ్మినట్లు ఉంది. ఎవరైతే అబద్ధంచెప్పి అమ్మారో వారిపైన యాక్షన్ తీసుకొంటారు. ఆదేవిధంగా లీజ్‌డీడ్ లేకుండా, అథరైజేషన్ లేకుండా ఆ భూములమీద అనాథరైజ్డుగా ఆక్యుపై చేస్తు ఉన్నారో వారినికూడ తొలగిస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వారికి లీజ్ ఇవ్వటానికి అక్కడి వక్ఫ్ కమిటీకూడ ప్రపోజ్ చేసింది. ఆ సాగుదార్లు ఏదైనా చెల్లించవలసిఉంటే, చెల్లించటానికి సిద్ధంగా ఉన్నారు. ఇన్నాళ్ళనుండి ఉన్నటువంటి వారిని బేదఖలు చేయటం ఏమిటి ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి :- ఇన్నాళ్ళు అన్న సమస్యకాదు. లీగల్‌గా ఆథరైజ్డుగా ఉన్నారా, అనాథరైజ్డుగా ఉన్నారా అన్నది సమస్య.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఆథారైజ్డుగా లేకపోతే వారు ఇన్నాళ్ళనుంచీ ఎట్లా ఉంటారు ? వారు ఆథరైజ్డుగా ఉన్నా, గూండాలను తీసుకువచ్చి వారిని తొలగిస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వారు అనాథరైజ్డుగా ఆక్యుపైచేస్తే తొలగిస్తారు.

Mr. Speaker :- Next call ettention.

re : Lockout by the Owners of Riakshaws in Rajahmundry,

శ్రీ సిహెచ్. ప్రభాకరచౌదరి :- అధ్యక్షా. రాజమండ్రిలో రిక్షా ఓనర్స్ 19 రోజులనుండి లాకవుట్ చేశారు. అద్దెలు పెంచాలని....

శ్రీ జె. వెంగళరావు :- అధ్యక్షా, అది సెటిల్ అయిపోయింది. వారు లాకవుట్ వున్నప్పుడు ఆ మోషన్ ఇచ్చారు. ఇప్పుడు సెటిల్ అయింది.

శ్రీ సిహెచ్. ప్రభాకరచౌదరి :- అక్కడ లాకౌట్ ఎత్తివేశారుగాని, అక్కడి ప్రాథమిక సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు, ఇపుడు రిక్షాలకు లైసెన్సు లిమిట్‌చేసి సీలింగ్‌పెట్టి ఇస్తున్నారు. అందుకని లైసెన్సులు ఇవ్వటంలేదు. రిక్షాలకు రిపేర్స్‌వచ్చినా. యజమానులు బాగుచేయించటంలేదు. పార్ట్సు అరిగిపోయినా, మార్చటంలేదు. ఇదివరకు మధ్యవర్తులు నిర్ణయించిన రేట్స్‌కు మించి యజమానులకు ఇవ్వవలసిన పరిస్థితిలో వర్కర్స్ పడుతున్నారు. పోలీసు డిపార్టుమెంట్ ఎప్పటికప్పుడు చెకప్‌చేసి లైసెన్సులు ఇవ్వకపోవటం దానికి ప్రధాన కారణము. ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :- అధ్యక్షా. లాకవుట్ వున్నప్పుడు వారు కాల్ అటెన్షన్

మోషన్ ఇచ్చారు. కలెక్టర్, పోలీసు ఇంటరెస్టు తీసుకొని వారిద్దరిని సమావేశపరచినారు. వారు ఇపుడు రాజీ అయినారు. యిక గౌ. సభ్యులు చెప్పిన యిబ్బందులు వుంటే ఎస్. పి. కి కలెక్టర్‌కు వ్రాసి అవి చూడమని చెబుతాను.

re : Harassment of innocent People by the Police Stationed in Srikakulam District.

Mr. Speaker :- We will take up the next call attention motion given notice of by Sri G. Sivaiah.

Sri G. Sivaiah :- This call attention motion is only in respect of the conditions in Srikakulam District.

శ్రీ జె. వెంగళరావు :- అధ్యక్షా, ఈ మోషన్‌మీద నిన్ననే రాజేశ్వరరావు గారు చెప్పినపుడు నిన్న నేను స్టేట్‌మెంట్ చేశాను.

Sri G. Sivaiah :- This is different. A certain area in Srikakulam District has been declared as disturbed area. After declaration about 10,000 police have been stationed there. This has been done for a particular purpose either to put down the Naxalites or whatever it is in that area. For the last 6 or 7 months, there are no incidents worth mentioning. It looks the entire area has come to a normal life. But here the Police are continuing their harrassment not against the people who took up organisations and somethingelse but even against the innocent people. The people are feeling insecure in the hands of the police. I can understand if it is otherwise. They are trying to lead a peaceful life They are not able to go to the forests to get the fallen trees and sell them. Therefore, my request is they may maintain the skeleton police and bring the area into normal conditions. Let the emergency be withdrawn. Let those areas be brought under normal life.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, యిందులో రెండు దురదృష్టకరమైన సంఘటనలు వున్నవి. ఒకటి - నేటి రాజకీయ పరిస్థితి దురదృష్టకరంగా వుంది. రెండవది - నక్సలైట్స్ పరిస్థితి; అక్కడ నక్సలైట్స్ వస్తున్నారు కాబట్టి మేము పోలీసు పెట్టామని మంత్రిగారు చెబుతున్నారు. కాని, ప్రజలపైన పోలీసు హరాస్‌మెంట్ తగ్గించాలని నేను మొదట చెబుతున్నాను. నేను ఒక పాయింట్ మనవిచేస్తాను, వాళ్ళు యిదివరకు ఏ యిళ్ళలో, ఏ స్థలాలలో వున్నారో ఆ స్థలాలలో నుంచి నిర్బంధంగా తొలగించి రోడ్డుమీదకు మైదానంమీదకు తీసుకుపోతే వాళ్ళు వుండేది ఎట్లాగా ? వాళ్ల అవాసరం ఏమివున్నది. వున్నవారికి ఎంప్లాయిమెంట్ లేక చస్తున్నారు. అడవిలో బ్రతుకుతున్నారు. పొలిటికల్ యాక్టివిటీస్ వారికి సంబంధించి వున్నాయా ? మీరు ఏమిచేస్తున్నారు ?

ఏమి సంబంధం లేకున్నా మీరు అక్కడ వుండేటట్లయితే మాకు చిక్కుగాయున్నది. కనుక మిమ్మల్ని యిక్కడికి తీసుకువస్తున్నామని చెప్పడం సరైనదికాదు. వెన్నెలకంటి రాఘవయ్యగారు దీనివిషయంలో ఈమాదిరి చేయడం న్యాయంకాదని గవర్నమెంటుకు వ్రాశారు. వారు తక్కినవారితో సంబంధంకాదు. అందువల్ల అక్కడనుంచి ఎవరి యిండ్ల దగ్గరవారు వుండేటట్లు చేయండి. మీకు అనుమానం వున్నవాడిని కొట్టండి. అనుమానం లేనివాడిని కొట్టేపద్ధతి తగ్గించమని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :- నిన్ననే నేను దీనికి సంపూర్ణమైన సమాధానం యిచ్చాను. అక్కడి పరిస్థితులు గోపాలకృష్ణయ్యగారు గాని, శివయ్యగారుగాని స్వయంగా వెళ్ళి చూడలేదు. నేను అనేక పర్యాయములు చూశాను, మళ్ళీ 22వ తారీఖు అక్కడికి వెళుతున్నాను. అక్కడ ఈనాడు పరిస్థితి అంతా బాగాయున్నది. వారువస్తే తీసుకు వెడతాను. నేను యిద్దరిని తీసుకువెళ్ళి, అక్కడ పోలీసు కాంప్ తీసివేసిన తరువాత వాళ్ళను అక్కడ ఉంచమంటే ఉంచుతాను.

Sri G. Sivaiah :- We are ready to come with you. Our comrades have visited the area and they have obtained the knowledge. Absolutely, I have no objection to go along with him and see the area.

Mr. Speaker :- He is prepared to take you along with him.

Sri G. Sivaiah :- I will go with him, Sir.

శ్రీ జె. వెంగళరావు :- పోలీసు విత్‌డ్రా చేసిన తరువాత శివయ్యగారిని అక్కడ పెట్టమంటే పెడతాను. నక్సలైట్స్‌తో ప్రమాదం శివయ్యగారికి ఎక్కువ [illegible] వారికి ఆయనమీద కోపం.

Sri G. Sivaiah :- We are not afraid of anybody. We have got our own men and we know how to challenge anybody.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వారుచెప్పిన స్టేట్‌మెంట్ నేను ఒప్పుకుంటున్నాను. అక్కడవున్న విషయాలు మాకుతెలియదు. నేను పోలేను చూడలేదు. కాని వెన్నెలకంటి రాఘవయ్యగారు ఈ సందర్భంలో....

శ్రీ జె. వెంగళరావు :- రాఘవయ్యగారు వ్రాశారు. వారికి నేను రిప్లయి యిచ్చాను. ఇప్పుడు పరిస్థితులు బాగాఉన్నాయని చెప్పారు. రాఘవయ్యగారు నాతో కరెస్పాండెన్స్‌లో ఉన్నారు. వారికన్నా ఎక్కువగా నాకు వ్రాసేరు, అక్కడ పరిస్థితులు బాగాఉన్నాయి. ఇవ్వాళ బాగాఉన్నదని అశ్రద్ధగా ఉంటే వెస్ట్‌బెంగాల్‌లో ఆయిన పరిస్థితి వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నేనువేసే సూటిప్రశ్నకు జవాబు చెప్పండి

మిస్టర్ స్పీకర్ :- వారు 22వ తారీఖు వెడతానని చెప్పారు. మీరుచెప్పిన విషయాలంతా దృష్టిలో పెట్టుకొని ఏమైనాఉంటే చూస్తానని చెపుతున్నారుకదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- రాఘవయ్యగారు అంతా బాగానున్నదని చెప్పినప్పుడే ఈ మాట చెప్పారు. ఇదివరకు ఉన్నపరిస్థితికి యిప్పటికి మార్పువచ్చినది. ఎక్కడో అరణ్యవాసంలో, కొండలమీద జనాన్ని బహిరంగ స్థలంలోకి రమ్మని లాక్కొచ్చి చేస్తున్నారు. అది రాఘవయ్యగారు చెప్పినది. నేను చూడలేదు.

శ్రీ జె. వెంగళరావు :- వారికి భూములు యిచ్చాము. వారికి కావలసిన సౌకర్యాలు చేశాము. వారికి యిల్లు కట్టించి యిచ్చారు. ఇప్పుడు వారు ఎంత హాపీగా ఉన్నారో గోపాలకృష్ణయ్యగారు దయచేసి ఒకసారి చూసి మాట్లాడమని చెపుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- రాఘవయ్యగారు చెప్పినది కరెక్టుకాదు అంటే నేను ఒప్పుకుంటాను.

re : Raid by some Persons at Madepalli, Narsampet taluk.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- 8-10-70 న నరసంపేట తాలూకాలో మేడిపల్లి గ్రామంపైన మొత్తం వందమంది గూండాలు విరియాల భుజంగరావు, నందినేని వెంకటరావు, తూమూరి రామారావు, పొదుపుకంటి లక్ష్మణరావు పెగ్గేరాల నాయకత్వం క్రింద వచ్చి కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల యిండ్లమీదపడి, అక్కడఉన్న రైతుల యిండ్లమీద పడి, రాశిటి వెంకటరెడ్డి అనే అతని తల పగలగొట్టారు. అదేవిధంగా గోపాల్ అనే అతని యింటిపైన దాడిచేసి భార్యాభర్తలు యిద్దరిని కొట్టారు. ఈర్ల నరసయ్య యింటిపై దాడిచేసి నరసయ్యను కొట్టారు. మహమ్మద్ అబ్దుల్ యింటిపై దాడిచేసి ఆయనను కొట్టారు. కాకర జగన్నాథం యింటిపై దాడిచేసి ఆయన తల్లిని కొట్టారు. ఈ విధంగా స్త్రీ పురుష విచక్షణ లేకుండా యిష్టంవచ్చినట్లు కొట్టి వాళ్ళ గడ్డికుప్పలు, దాదాపు 4 వేల రూపాయలు ఖరీదుచేసే కరికుప్పలు ఎత్తుకుపోవడం జరిగింది. కేవలం బందిపోటు రాజ్యంగా కనిపిస్తున్నది. ఇలాంటి ఘటనలను ప్రభుత్వం నివారించకుండా యున్నది.

శ్రీ జె. వెంగళరావు :- పంచాయితీ ఎలక్షన్స్‌లో నరసంపేట తాలూకాలో ఈ గ్రామంలో జరిగింది. అక్కడ కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలమధ్య కక్షఉన్నది. అక్కడ ఈ తగాదా గురించి చాలాకాలం నుంచి అక్కడ కొట్లాట జరిగింది. వీరు వాళ్ళని తగలబెట్టారు, వారు వీళ్ళని తగలబెట్టారు. ఇద్దరిమీద పోలీసుకేసు పెట్టింది. చార్జిషీట్ కూడా ఫైల్‌చేసి యున్నది. అక్కడ పోలీసు క్యాంపుకూడ పెట్టడమైంది. ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగా యున్నది.

re : Fire accident started by some unknown Persons in Ayyavari Rudravaram in Kaikalur Police limits of Krishna District

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :- అధ్యక్షా, కైకలూరు తాలూకాలో అయ్యవారి రుద్రవరం అనే గ్రామంలో గతనెల ఆఖరువారంలో ఒక్కవారంలోనే 16 యిళ్ళు తడవతడవ ప్రతిరోజూ తగలపెట్టడం జరిగింది. దీనివెనకాల ఏదో అధికారవర్గంగాని, ఏదో ఒకవర్గం తనబలాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలను భయభీతులను చేయడం కోసం యిటువంటి పద్ధతిగా చేస్తున్నారని. యిది నక్సలైట్‌లా, లేకపోతే అధికారాన్ని కాపాడుకొనేదానికి ఈ పంచాయతి ఎలక్షన్స్, సమితి ఎలక్షన్స్ అయిన తరువాత ఒక వర్గం చేస్తున్న పనియా అని చాల భయభ్రాంతులతో ప్రజలు ఉన్నారు. వారికి కొంత వ్యవస్థ చేకూర్చడంకోసం ప్రభుత్వం ఈ విషయాన్ని పూర్తిగా విచారణ జరిపించి దోషులను పట్టించి, వారిని శిక్షించే ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :- అక్కడకూడ పంచాయితి ఎలక్షన్స్ తగాదాలు ఉండడంవల్ల కుప్పలు తగలబెట్టడం, కొన్ని యిళ్ళుకూడ తగలబడినాయి. ఉభయుల మీద 107 ప్రొసీడింగ్స్ పెట్టారు. కేస్ నడుస్తున్నది. ఇద్దరిమీద యాక్షన్ తీసుకుంటున్నారు.

re : Death of Harijan boy in Tularam village, Chevella taluk On 30-10-1970.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- అధ్యక్షా, చేవెళ్ళ తాలూకా తులారాం ఏరేకిలో 30వ తారీఖునాడు ఒక అబ్బాయిని చంపివేశారు. ఆ అబ్బాయి పొలం దున్నడానికిపోతే ఆ అబ్బాయిని చంపివేశారు. అక్కడ హాస్పటల్ లేకపోతే వికారాబాద్ తీసుకువస్తే అక్కడ డాక్టరు పోస్టుమార్టమ్ చేశారు. పోలీసు వచ్చారు. అంతా అయింది. ఇంతవరకు పోలీసు రిపోర్ట్ ఏమి ? చంపినవారు యింతవరకు దొరకలేదు. వీళ్ళు అశప్ప అనే ఆయనదగ్గర 1967లో భూమిని కొన్నారు. వెయ్యిరూపాయలకు 4 ఎకరాల భూమి కొన్నారు. 600 రూపాయలు యిచ్చారు. 400 రూపాయలు రిజిస్ట్రేషన్ చేసినప్పుడు యిస్తాము అనుకొన్నారు. తండ్రి చనిపోయినారు రెండు సంవత్సరములు అయిపోయింది. వాళ్ళు కొన్నటువంటి పత్రంకూడా నాదగ్గర ఉన్నది. దీనిపైన పట్వారి సంతకంకూడ యున్నది. ఆయన అందులో వ్రాశారు. నా కొడుకులకు ఎవరికి దీనిపైన లేదు, నేను స్వయంగా అమ్ముతున్నాననికూడ వ్రాశారు. తండ్రి చనిపోయిన తరువాత వీళ్ళు మా పొలంలోకి రాకూడదని పోట్లాడుతూ ఉంటే అక్కడఉండే ఊరివాళ్ళు అందరు మీ పేరున వ్రాసినటువంటిదికూడ యున్నది. మీకేమి హక్కులేదు. ఆయన వ్రాసియిచ్చారు. వారికి రిజిస్ట్రేషన్ చేయాలని చెబుతూఉంటేకూడ

చేయలేదు. ఈ విధంగా హరిజనులపైన ప్రతిసారీ ఈ అన్యాయం, అత్యాచారం నడుస్తున్నది.

Sri J. Vengala Rao : On 30-10-70, a harijan boy by name Venkataiah son of Papaiah, aged 16 years, resident of Tallarm village was found hanging to a neem tree in the limits of Aloor village. On information, a case in Cr. No. 96/70 under Sec. 174 Cr. P. C. was registered at Chevella Police Station. After inquest, the body was sent for postmortem examination. The Medical Officer, Vikarabad who conducted the autopsy opined that the death was due to asphyxia on account of hanging. The Circle Inspector of Police, Chevella, is reported to have been instructed to seek clarification from the Medical Officer whether it is a case of suicide or homicide No other evidence is available to clearly say that it is a case of murder. The near relatives of the deceased expressed a mere suspicision against some of the Kalals of the same village having previous enmity. The complicity of those suspected was also examined and the case is under investigation.

re : Delay in implementing the decision in respect of introducing Powerlooms in the State

శ్రీ జి. రాజారాం :- అధ్యక్షా దేశంలో చేనేత పరిశ్రమ మిల్లులతో పోటీకి తట్టుకోలేదని కేంద్రప్రభుత్వం తరఫున, రాష్ట్రప్రభుత్వాల తరఫున సిఫార్సులు చేసిన తరువాతనే పవర్‌లూమ్స్ అనేవి యింట్రొడ్యూస్ చేయాలని మన ఆంధ్రరాష్ట్రం చుట్టుగా ఉన్న రాష్ట్రాలన్నీ పవర్‌లూమ్స్ యింట్రొడ్యూస్ చేసినప్పటికి ఏకారణంచేతనో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు దానికి వ్యతిరేకతను చూపించడమే కాకుండా నిర్లక్ష్యం కూడ చూపిస్తూ వచ్చినది. దీనివల్ల ఎవరికి ముప్పువస్తుందో, చేనేతపరిశ్రమ నాయకులంకే ముప్పువస్తుందో లేక ప్రభుత్వానికే ముప్పువస్తుందోగాని చివరకు 1965లో. ఇక్కడ కూడ పవర్‌లూమ్స్ యింట్రొడ్యూస్ చేయాలని ఒప్పుకున్నారు. కేంద్రప్రభుత్వం 12,400 పవర్‌లూమ్స్ మనకు అలాట్ చేసినది. అలాట్ చేసిన తరువాత ఈ ప్రభుత్వానికి యిష్టంలేదో మరేకారణం చేతనోగాని వాటిని ఎలా అలాట్ చేయాలి, ఎలా [illegible]సించాలి అనేదానిపై సంవత్సరం జరిపారు. చివరికి 50 పర్సెంట్ సహకార రంగానికి 50 పర్సెంట్, యిండివిడ్యువల్‌గా అలాట్ చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. నిర్ణయానికి వచ్చికూడ ఏమీ జరగలేదు. క్రొత్త ప్రభుత్వం వచ్చినది. క్రొత్త ప్రభుత్వంవచ్చి మొత్తం సహకార రంగంలో ఉండాలి అన్నారు. ఆ నిర్ణయం అయినా నడుపుతారు అనుకుంటే అదికూడ నడపలేదు. 12,400 పవర్‌లూమ్స్ మన రాష్ట్రానికి అలాట్ అయితే 600 సహకార రంగంలో కేటాయించారు. వారికి మూడు లు చొప్పున అప్పు

కూడ యిచ్చారుగాని యిదివరకు ఒక్క పవర్‌లూమ్‌కూడ నడపడంలేదు. ఎందుకంటే ప్రభుత్వానికి యిష్టంలేదు. చేనేత సహకార రంగములోవున్న నాయకులకు యిష్టంలేదు. ఎందుకంటే, చేనేత సహకార సంఘాల పేరిట, ప్రభుత్వంతో లక్షలకొలది, కోట్లకొలది డబ్బు కేటాయింపజేసుకుని, వారి నాయకత్వాన్ని నిలబెట్టుకొనడానికి, స్వార్థంతో దీనిని ఆపుతూపోతున్నారు. ప్రభుత్వంకూడా వారికి సహాయం చేస్తున్నది. కాని, యిటుచూస్తే చేనేత పారిశ్రామికుల జీవితాలుమాత్రం చాలా కష్టాలతో, బాధలతో నడుస్తున్నవి. మనం కనుక ఇండివిడ్యువల్‌గా ఎలాట్ చేస్తే యీ బాధలు తప్పుతుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం పదికోట్ల రూపాయిలు యిచ్చినప్పటికి, సహకార రంగములో పీటిని ఇంట్రొడ్యూస్ చేయలేరు. అందువలన, ఇండివిడ్యువల్‌గా అలాట్ చేస్తే, ఇండివిడ్యువల్‌గా అప్లికేషన్స్ యిచ్చిన వారికి ఎలాట్ చేస్తే యీ సమస్య తీరుతుంది. ప్రభుత్వానికి బాధ్యతకూడా వుండదు. అప్పుడు పారిశ్రామికులు మిల్లులతో పోటీపడేటట్లుగా పనిచేస్తారు. అధ్యక్షా, తెలంగాణా ఏరియాలో, ఆంధ్ర ఏరియాలో ఒక లక్ష కుటుంబాలు ఈవిధంగా బాధపడుతున్నవి. ఇక్కడ పనిలేదని, తెలంగాణా నుంచి, మహారాష్ట్రకు వెళ్ళారు, అక్కడ పవర్‌లూమ్స్ పెట్టుకున్నారు. కాని, భీమండిలో, అక్కడ ఏమిజరిందో తమకు తెలుసు, వీరి పవర్‌లూమ్స్ అన్నీ అక్కడి మతకల్లోలంతో నష్టమైనవి. మళ్ళీ వారంతా తిరిగి యిక్కడకు వచ్చారు. ఇక్కడ నిరుద్యోగం పెరిగిపోతున్నది. మిల్లులతో పోటీ పడలేకపోతున్నవి యీ సాధారణ మగ్గాలు. అందువలన, యీ ప్రభుత్వం యీ 12400 పవర్‌లూమ్స్ ఏవయితే ఎలాట్ అయినవో, వాటిని ఇండివిడ్యువల్స్‌కు ఎలాట్ చేయాలి. ఇంకొక ప్రమాదమేమిటంటే - యిట్లా చేయకపోతేమాత్రం యివి లాప్స్ అయిపోతాయి. లాప్స్ అయిపోతే, ఆ తర్వాత చాలా బాధపడవలసి వస్తుంది. ప్రభుత్వం యీ విషయంలో తప్పనిసరిగా తన పాలసీని మార్చుకోవాలని నేను మీద్వారా వారికి మనవిచేస్తున్నాను.

చేనేత సహకార పార్శ్వరీల శాఖామంత్రి (శ్రీ ఎ. భగవంతరావు) :- అధ్యక్షా, ఈ పవర్‌లూమ్స్ రాష్ట్రంలో ప్రవేశపెట్టాలనే యిష్యూ చాలా తీవ్రంగా పూర్వం చెన్నారెడ్డిగారు ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా వున్నప్పటినుంచి ఆలోచనలో వున్నమాటవాస్తవం. అయితే, 'పవర్‌లూమ్స్' కో-ఆపరేటివ్ సెక్టర్‌లో ఇంట్రొడ్యూస్ చేయవచ్చు. మీలో ఎంతమంది అయినా తీసుకోండి కో-ఆపరేటివ్ సొసైటీ పెట్టుకొని ఎన్నిఅయినా తీసుకోండి అని చాలాకాలం క్రిందటనే జి. ఓ. యిష్యూచేయడం జరిగింది. కాని, ఎందువలనో, కో ఆపరేటివ్ సెక్టరునుంచి వీవర్స్‌నుంచి రెస్పాన్స్ సరిగా రాకపోవడం అనేది రాజారాంగారు చెప్పినట్లుగా నిజమే. ప్రభుత్వంముందు యీ ఆలోచన వున్నది. అయితే, ప్రభుత్వంకూడా అదుర్దాపడుతున్నది ఏమిచేయాలని. ఇది ఒక పాలసీమీద ఆధారపడివున్న ఈ పవర్‌లూమ్స్ రాష్ట్రంలో ప్రవేశపెడితే, హాండ్‌లూమ్ సెక్టర్, వాటి డెవలప్‌మెంట్

ఏమైనా ఎఫెక్టు అయి, హాండ్‌లూమ్ వీవర్సుకు నిరుద్యోగం ఏర్పడుతుందా అన్న క్వశ్చెన్ ఒకటి వున్నది. ఇది ఒక బేసిక్ యిష్యూ. దీనిని బేస్ చేసుకుని ప్రభుత్వం మొత్తం పరిస్థితిని ఎసెస్ చేయవలసిన అవసరంకూడా ప్రభుత్వంపై వుండడంచేత, మాటిమాటికీ యీ పరిస్థితులగూర్చి ఆలోచించే సమయంలో, యీ హాండ్‌లూమ్ వీవర్సుకు ప్రత్యేకంగా నడుపుతున్న - యీ మార్కెటింగ్ సంస్థ అపెక్స్ సొసైటీస్, హైకోగాని, ఆంధ్ర ఏరియాలోగాని, యిక్కడగాని వున్నటువంటి సొసైటీస్‌వారు అందరూకూడా - వారుకూడా, అధినేతలు అందరూకూడా, పవర్‌లూమ్స్ వెంటనే ప్రవేశ పెట్టవద్దు: అట్లా ప్రవేశపెడితే హాండ్‌లూమ్ వీవర్సుకు చాలా దెబ్బతగులుతుందని అవతల ప్రగట కోటయ్యగారు, యివతల కొండా లక్ష్మణ్‌గారు, యీ సమస్యపైన చాలా సమగ్రంగా ఆలోచించగలిగిన పెద్దలు - వారు ఒకవిధమైన యాజిటేషన్‌గాని, వత్తిడి గాని ప్రభుత్వంపైన తీసుకురావడం, యీ సెక్టర్‌కు సంబంధించినంతవరకూ జరుగుతూ వున్నది. అందుచేత, దీనిని అతిత్వరగా పరిష్కారం చేయాలన్నప్పటికి, ఇది ఒక ఫండమెంటల్, బేసిక్ యిష్యూపై ఆధారపడి వుండడంచేత, అదిగనుక త్వరగా ప్రవేశపెడితే, హాండ్‌లూమ్ ఇండస్ట్రీలో వున్నవారికి నిరుద్యోగం ఏర్పడితే వారికి లాభానికిబదులు నష్టం జరుగుతుందనే భయం వుండడంచేత ఇది తీవ్రంగా ఆలోచనచేసే స్టేజ్‌లోవుంటూ వచ్చింది. పవర్‌లూమ్‌కు యింత లోన్ యిస్తామని కొన్ని కండిషన్స్ లేదౌన్‌చేసింది సెంట్రల్ గవర్నమెంట్. ఈ మూడువేల రూపాయిలు యిట్లాయిస్తే, పవర్‌లూమ్‌కు సరికి సరిపోతుందా: లేదా. లేక క్లస్టర్ ఆఫ్ పవర్‌లూమ్స్ ఏ ఏ ప్రాంతాలలో వుండాలి. దీనికి సంబంధించి ప్రైజింగ్ ప్లాంట్, యితర సమస్యలుకూడా కలిపి చేస్తేనేగాని, యీ పవర్‌లూమ్స్ సరిగా నెగ్గవుగదా అని ఒక టెక్నికల్ యాస్పెక్టుకూడా ప్రభుత్వం ముందు వున్నది. ఎట్లాచేస్తే బాగుంటుందనేది ప్రభుత్వం ముందు యాక్టివ్ కన్సిడరేషన్‌లో వుంది. అందువలన యీ ఆలస్యం జరుగుతున్నది. పవర్‌లూమ్ సెక్టర్‌కు సంబంధించి ప్రభుత్వానికి - తెలుసు యితర రాష్ట్రాలలో, మద్రాసులోగాని, కేరళ, మైసూరు, మహారాష్ట్రలలోగాని పవర్‌లూమ్స్ పనిచేస్తున్నవి. ప్రైవేట్ సెక్టర్‌లోకూడా పనిచేస్తున్నవి. వారు ప్రొడ్యూస్‌చేసిన నూలుబట్టలు మన మార్కెట్‌కుకూడా వస్తున్నవి. దీనిపైన మన మార్కెట్‌లో ఇంపాక్టు వున్నది. ఇవాళ, దీనిని మనం చేసుకుంటే మంచిదనే ఒక వాదన వింటూనేవున్నాం. ఈ యాస్పెక్ట్సు అన్నీ మనస్సులో పెట్టుకుని అతిత్వరగా పవర్‌లూమ్స్ ప్రవేశపెట్టాలనేది ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నదని మాత్రం నేను చెబుతున్నాను.

శ్రీ జి. రాజారాం :- లాస్సు కాకుండా చూస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు :- ఇది రెండవ సంవత్సరం. ఫోర్తుప్లాన్ చివరికి షధంతా మనం ఖర్చుపెట్టాలి. లాస్సుకాకుండాచూడాలి.

Sri M. Veeraraghava Rao :- Are you concerned with the Kirlampudi Sugar Mills, Sir ?

Sri A. Bhagavantha Rao :- The Chief Minister is concerned with that Mills.

re : Theft of lead from the Government Press Chenchalguda

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రింటింగ్ ప్రెస్‌కు సంబంధించి షార్టు నోటీసు క్వశ్చెన్ వచ్చింది: వారు కాలింగ్ అటెన్షన్ మోషన్ సందర్భంలో స్టేట్ మెంట్ చదువుతామన్నారు. అక్కడ కొంత మెటల్ దొంగతనం జరిగింది. అది ఒకసారి కాదు- తేవ తేవకు జరుగుతున్నవి. గతంలో కూడా రెండుసార్లు యిట్లా జరిగింది. అధికారులు దీనిని యీవిధంగా ప్రోత్సహిస్తు - కొట్టబోయే పరిస్థితులకు సిద్ధమైనప్పుడు - పల్లెటూళ్ళలో పావలాకు, పదిరూపాయలకు వాళ్ళ చెంబులు కంచాలు బజార్లో వేసి వేలంవేసే మీరు యిక్కడ లక్షలకొలది తినేస్తుంటే ఎంక్వయిరీ చేస్తున్నామని. ఇన్‌వెస్టిగేట్ చేస్తున్నామని వాటిని ఆపే ప్రయత్నాలు చేస్తూవుంటే - యిది కాకులనుకొట్టి గద్దలకువేసే ప్రభుత్వం తప్ప మరేమిటని అడుగుతున్నాను ఇటువంటి వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఇట్లా ఇక్కడ రెండుమూడుసార్లు జరిగింది కాబట్టి, అక్కడవున్న గెజిటెడ్ ఆఫీసర్‌ను సస్పెండు చేయకుండా. చిన్నవారిని సస్పెండు చేస్తున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలిగాని, చిన్నవారిని బాధపెట్టడం న్యాయంకాదు. వీటిని నివారిస్తారా, లేదా ? అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- అధ్యక్షా. షార్టునోటీసు క్వశ్చెన్ సందర్భంలో స్టేట్ మెంట్ చదువుతానన్నాను. క్లుప్తంగా యీ విషయాన్నిగూర్చి యిప్పుడు చెబుతాను. అధ్యక్షా, అక్కడ యూజ్‌చేసిన మెటల్‌ను మళ్ళీ యూజ్ చేయడానికి పనికిరానప్పుడువాటిని ఆక్షన్‌వేసి, అమ్మేస్తుంటారు. ఆ పాతమెటల్‌కు కొత్తమెటల్‌ను యిచ్చేపద్ధతి వున్నది. దానిప్రకారంగా, మెసర్స్ వి. కె. ఇండస్ట్రీస్. రాజాశీనగర్, బెంగుళూరువారు దీనిని ఆక్షన్‌లో కొన్నారు. ఆ తరువాత, వారికి యివ్వవలసిన కొత్త మెటల్‌ను యిచ్చేసి, పాత మెటల్‌ను తీసుకుపోవడానికి పర్మిషన్ తీసుకున్నారు. అదంతా 88 బస్తాలు అయింది. 4 కార్టులోడ్స్ అందులో రెండుబళ్ళు తీసుకుపోయారు, యింకా రెండుబళ్ళు వున్నాయి.

శ్రీ పి. సుబ్బయ్య :- కొత్తమెటల్ తీసుకుపోతున్నారు.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- పాతమెటలు తీసుకొని కొద్దికొద్దిగా కొత్తది కలిపిస్తున్నదని తెలిసిన తరువాత ఆపడం, ఆపినతరువాత పరిశీలనచేసి - అప్పుడేయడం జరిగింది. దానిని ఎ. సి. బి. కి పంపించారు. లోడ్‌చేసినవారిని - వీరందరినీకూడా సస్పెన్షనులో పెట్టారు. వారు చెప్పినట్లు గెజిటెడ్ ఆఫీసరు గేటుపాస్ దగ్గర వుండేవారు కానీ యిందులో యిన్వాల్వ్ అయినట్లులేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఆ గెజిటెడ్ ఆఫీసరు తిరిగి సాక్ష్యం సేకరించి ఇది శాసనప్రకారంగా చేస్తున్నారు. ఆ అధికారిని వెంటనే అక్కడనుంచి తొలగించితే సక్రమంగా జరుగుతుందికదా.

re : Prohibition of cultivating lands in 21 Villages of Vollutla circle, Yellareddy Taluk by the Forest Department

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- ఈశ్వరీబాయిగారు యిచ్చిన కాల్ఎటెన్షను మోషనులో వారు చెప్పిన విషయాలన్నీ పరిశీలన చేయించి ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

re : Formation of silt in Kollimarla and Nellamadu drains the Guntur District.

శ్రీ సిహెచ్. నాగయ్య (ప్రత్తిపాడు) :- అధ్యక్షా, కొల్లిమర్ల డ్రెయిన్ వున్నది. దానికి కొండవాగు, చలివాగు అని రెండువాగులు బకింగ్‌హాం కెనాలుక్రింద 15-20 ఖానాలు మురుగు పోవడానికి ఏర్పాటు చేయబడివున్నాయి. పూర్వం ఎడ్లబళ్ళుకూడా వెళ్ళే వెడల్పు వున్నదని అంటూవుండేవారు. ఈనాడు 2-3 అడుగుల నీరుకూడా పోయేపరిస్థితి లేకుండాపోయింది. చాలాసార్లు యీ విషయంలో ప్రభుత్వదృష్టికి తెచ్చినా ప్రభుత్వంవారు అశ్రద్ధ చేస్తున్నారని మనవిచేస్తున్నాను. ఇప్పుడు నాగార్జునసాగరు వచ్చింది. నల్లమేడ అనేది చాలా పెద్దడ్రెయిను. చిలకలూరిపేట, పెదనందిపాడుమీదుగా వెడుతుంది. అప్పాపురం ఛానెలు దిగువ టెయిల్ ఎండ్‌లో వున్నాయి యీ గ్రామాలు. ఆగస్టు, సెప్టెంబరు నెలలలో నీరువస్తుంది. ఈ 5-6 సంవత్సరాలనుంచి నాగార్జునసాగరు ఆయకట్టు రావడంతో నల్లమడ డ్రెయిన్ పూర్తిగా ప్రవహిస్తు పంటలు నష్టమవుతున్నాయి. ఈ సంవత్సరం పదిమంది మనుష్యులుకూడా చనిపోయారు. మంత్రిగారికి ఎన్నోసార్లు మెమోరాండము లిచ్చాము. అనేకసార్లు రిప్రజెంటేషనులు చేసినప్పటికీకూడా ప్రభుత్వంవారు యిప్పటికి కూడా యీ డ్రెయిన్ గురించి శ్రద్ధతీసుకున్నట్లుగాలేదు.

Sri V. Krishnamurthy Naidu :- On behalf of the Minister for irrigation with your kind permission, Sir.

The under tunnels of Kollimerla and Nellamadu drains across the Kommur Canal are functioning satisfactorily and are not abandoned. The Kollimerla under tunnel has silted up to about 1' to 1 1/2' depth. Its discharging capacity is satisfactory and there is no loss of standing crop by the upstream of the Kollimerla under tunnel. The Nellamadu under tunnel is functioning satisfactorily and discharging the contemplated quantum of water. There is inundation of water on the upstream side going to float water from the upland catchment and drainage from Nagarjunasagar Ayacut. The

impact on the drainage problem of the Krishna western delta due to the development of Nagarjunasagar Ayacut is being examined by the Chief Engineer, Nagarjuna Sagar Canals. Various alternatives for disposing of the drain coming from Nagarjunasagar Project Ayacut to the western side of the Kommur Canal either by the parallel drain along Kommur Canal or by meeting the adjacent under tunnels below the Kommur canal and drains falling up from these under tunnels are now under examination of the Nagarjunasagar Canal division. At Chirala it is exclusively attending to the investigation. So far no information has been brought to the notice of the P.W.D. about the depth referred to in the Call Attention Notice.

శ్రీ సిహెచ్. నాగయ్య :- మంత్రిగారు యిన్వెస్టిగేషను జరుగుతోందని చెబుతున్నారు. నల్లమడ డ్రెయిన్ వంపులు చాలావున్నాయి. మంత్రిగారుకూడా దానిని చూడారు. రెండు సంవత్సరాలనుంచి యిన్వెస్టిగేషను జరుగుతోందని చెబుతున్నారు. వెంటనే ప్రభుత్వం శ్రద్ధతీసుకోకపోతే ప్రజలు ఆ గ్రామంవదలి వెళ్ళిపోవలసి వుంటుంది.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఇన్వెస్టిగేషను చేస్తున్నారు, ఎగ్జామినేషను అయిపోయిన తరువాత తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తారు.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### Annual Report on the working of the A. P. State Financial Corporation for 1969-70 along with Auditor's Report.

The Minister for Transport (Mr. M N Lakshminarasiah) :- On behalf of the Chief Minister, I beg to lay on the Table under section 38 (3) of the State Financial Corporation Act, 1951, a copy of the Annual Report of the working of the Andhra Pradesh State Financial Corporation for 1969-70 along with the Auditor's Report.

Mr. Speaker :- Paper laid.

### Annual Administration Report of the AP. State Road Transport Corporation for 1968-69

Dr. M. N. Lakshminarasiah :- I beg to lay on the Table a copy of the Annual Adminisration Report 1968-69 of the Andhra Pradesh State Road Transport Corporation as required under sub-section (3) of Section 35 of the Road Transport Corporation Act, 1950.

Mr. Speaker :- Paper laid.

### Reports adopted by the Regional Committee.

Sri J. Chokka Rao:- I beg to lay on the Table under rule 164-M (2) of the Andhra Pradesh Legislative Assembly Rules, a copy in each of the following as adopted by the Regional Committee and sent to the Government.

1) Report of the Ad Hoc Committee on service and Sub-Committee on Education on the report of the Backward Classes Commission.

2) Report of the Sub-Committee on development on Hyderabad Chemicals and Fertilizers Limited.

3) Report of the Sub-Committee on Services on the Committee of Jurists Report on Telangana Safeguards (Public Employment)

Mr. Speaker :- Papers Laid.

Note on the items of research etc., Conducted by the Tribal Cultural Research and Training Institute, Hyderabad.

Dr M. N. Lakshminarasiah :- On behalf of the Chief Minister beg to lay on the Table a copy of the note on the items of reserch etc. conducted by the Tribal Culrural Research and Training Institute, Hyderabad, with reference to the supplementaries raised to L. A. Q. No 955 (2836-F) on 9-12-1970.

Mr. Speaker :- Paper laid.

Statement on the action taken on the demands of the Vidyut Udyog Sangh.

Sri V. Krishnamurthy Naidu :- I beg to lay on the Table a statement regarding the action taken on the demands of the Vidyut Udyog Sangh, as promised while answering a L. A. Q. on 8-12-1970.

Mr Speaker :- Paper laid.

Motion under Rule 265 of the Assembly Rules Leave of absence to Sri M Krishna Reddy, M. L. A.

Sri Rami Reddi :- I beg to move.

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted for this session to Sri M. Krishna Reddy, M. L. A., as he is ill."

Mr. Speaker :- Motion moved.

Mr. Speaker :- The question is :

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted for this session to Sri M. Krishna Reddy, M. L. A., as he is ill"

The motion was adopted.

## DISCUSSION ON THE EIGHT POINT FORMULA ANNOUNCED BY THE PRIME MINISTER FOR DEVELOPMENT OF TELANGANA.

Mr. Speaker :- The discussion will be rasumed on 8 point programme.

Dr. T. V. S. Chalapati Rao :- What is the time available now within the two hours, Sir.

Mr. Speaker :- We will have upto 1-30 P. M.

Sri Jaipal Reddi :- I suggest that more time is allowed. Not more than 2 hours shall be allowed.

Dr. T. V. S. Chalapati Rao :- There are many members to speak.

Mr Speaker :- I allow such of those who want to participate.

శ్రీ ఎం. వెంకటనారాయణ, (ఏలూరు) :- అధ్యక్షా, ఆంధ్రజాతి యావత్తు ఒకే రకంగా ఉండాలని ఎంతోమంది అతిరథ మహారథులు, దేశభక్తులు ఎన్నోత్యాగాలు చేసిన అనంతరం మనం ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడడం, ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ యావత్తు అరమరిక లేకుండా అభివృద్ధి సాధించడం జరిగింది. దురదృష్టవశాత్తు ఇటీవల కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నం కావాలనే శక్తులు ప్రబలడం, తద్వారా కొన్ని అవాంఛనీయమైన శక్తుల ప్రభావం ప్రబలి అనుకొన్నంతగా అభివృద్ధి జరుగక ఆగిపోయింది. సేఫ్‌గార్డ్సు అనే అనేక రకాల పేర్లతో భేదాభిప్రాయాలను సృష్టించుకోవడం జరిగింది. దాని ఫలితంగా 1969 జనవరి 19 వ తేదీన అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు ముఖ్యమంత్రిగారి నివాసమైన ఆనంద నిలయంలో సమావేశం కావడం, అక్కడ బ్రహ్మాండంగా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం, దీనిపై ఇప్పుడు ఎవరయితే ప్రత్యేక తెలంగాణా కావాలంటున్నారో —— అక్కడ సర్కార్సుకు సంబంధించిన ఒకరిద్దరు నాయకులు కాని తెలంగాణాలో ఉన్న కొంతమంది నాయకులు కాని ... ... అటువంటివారుకూడా సంతకాలు పెట్టిన తరువాత దానిని బ్రహ్మాండమైన ప్రాంతీయ సమస్యగా సృష్టించి ప్రాంతీయ విభేదాలను సృష్టించడం చాలా దురదృష్టకరమైన విషయం అని చెప్పడంలో సందేహంలేదు. ఇట్లా సంతకాలు పెట్టినవారిలో స్వతంత్ర పార్టీ నాయకులయిన గౌతు లచ్చన్నగారుకూడా ఉన్నారు. కాంగ్రెసు-జీరో, కాంగ్రెసుకు చెందిన ——

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :- ఆయనకు చలిస్తున్నట్లుంది. ఓ అంటే ఒరిజనల్ కాంగ్రెసు అని అర్థం. జీరో అంటే మీరే జీరో అవుతారు.

శ్రీ ఎం. వెంకట నారాయణ :- సంతకాలు పెట్టినవారుకూడా ప్రత్యేక తెలంగాణా కావాలని అనడంవల్ల ప్రధాన మంత్రిగారు ఏప్రెల్ 11 వ నాయకులను సమా

వేశవరచి ఒక అష్ట సూత్ర ప్రణాళికను ఏర్పాటు చేశారు. అందులో ఒక రిటైర్డ్ జిల్లా జడ్జి కాని ఒక ఆర్థిక శాస్త్రవేత్త కాని ప్రత్యేకంగా తెలంగాణా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కావలసిన కార్యక్రమాలు ఏమి చేపట్టాలో నిర్ణయించాలని చెప్పడం జరిగింది. దురదృష్ట వశాత్తు ఇది కొందరికి అప్రియం కావచ్చును. అందులో చెప్పింది పూర్తిగా నెరవేరిందా నెరవేరలేదా అనే విషయమై అభిప్రాయ భేదాలుండవచ్చును. కాని మొత్తముపై అమలు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరిగింది. నిన్నటి రోజున కొంతమంది ఛాలెంజి ధోరణిలో ఆంధ్రదేశంలోకూడా కొంతమంది సపరేషను కోరుతున్నట్లు చెప్పారు. ఈ మధ్యకాలంలో జరిగిన బై ఎలక్షన్లలో ప్రజాభిప్రాయం ఏ విధంగా ఉందో అందరికి తెలుసు, అక్కడ వారికి కేండిడేటుకూడా దొరకలేదు. వారు బలపరచిన అభ్యర్థి ఓడిపోయాడు. ఉండిలో ఏమి జరిగిందో తిరువూరులో ఏమి జరిగిందో అందరికి తెలుసును.

శ్రీ ఎం. మానిక్‌రావు :- సిద్ధిపేటలో ఏమైనది ?

శ్రీ ఎం. వెంకట నారాయణ :- సిద్దిపేటలో మా పొరపాటును ఒప్పుకుంటాను. మీ బలం మాత్రం కాదు.

మిస్టర్ స్పీకర్ :- అష్టసూత్ర పథకము గురించి చెప్పండి. ఇదంతా ఎందుకు ?

శ్రీ టి. ఎస్. మూర్తి :- అధ్యక్షా, నేను ఏ విధమైన కాంట్రవర్సీలోనికి పోకుండా రెండే విషయాలు చెబుతాను. అసలు ఈ సమస్య యెట్లా బైలుదేరింది అని చూస్తే మొదట యన్. జి. ఓలు, రెండవది విద్యార్థులు. తమకు రావలసిన సీనియారిటీ కాని ప్రమోషన్లు కాని రాలేదని అసంతృప్తితో ఉన్న ఉద్యోగులు ఒక కారణం. రెండవది, తమ భవిష్యత్తు ఏమైపోతుందని అనుకున్న విద్యార్థుల, ఆలజికి మరొక కారణం జనరల్‌గా నిరుద్యోగ సమస్య అనేది దేశమంతా ఉన్నప్పటికి, ఇక్కడ విద్యార్థులలో బైలుదేరిన భయం, ఉద్యోగులలో ప్రమోషన్లు గురించి ఏర్పడిన అసంతృప్తి బేసెస్‌గా ఈ ఉద్యమం బైలుదేరింది. ఎన్ని అష్ట సూత్ర ప్రణాళికలు పెట్టినా, ఎంత మంది రాజకీయ నాయకులు మాట్లాడినా, ఇందిరాగాంధీగారు ఎంతమందిని పిలిచినా ఎప్పటివరకు ఈ రెండు వర్గాలను సంతృప్తి పరచలేరో అప్పటివరకు ఆంధ్రప్రదేశ్ దీనికి ప్రమాదం ఉందని మనవి చేస్తున్నాను. పట్టాభిగారు చెబుతుండేవారు "Today's bitterest enemies are tomorrow's best friends." అని, ఎప్పుడు వారు మీరు ఒకటి అవుతారో తెలియదు. అసలు నేను చెప్పిన రెండు కారణాలను తీర్చడానికి ప్రయత్నం జరగడం లేదు. ఇంతవరకు యన్. జీ. ఓలు తృప్తి చెందారా అంటే లేదు. విద్యార్థులకా తృప్తి ఉందా అంటే లేదు. ఎన్నికలలో ఎవరు గెలిచినా వీరి బలంతోనే జరుగుతోంది కనుక పెద్దలు, చిన్నవారి వెనుక రావలసిన పరిస్థితి వచ్చింది కనుక వారిని సంతృప్తి పరచలేనంతవరకు ఈ సమస్య పరిష్కారం కాదు. అది

పరిష్కారం కాకపోతే 1972 తరువాతయినా రేపయినా ఎల్లుండైనా, దీని ఉనికికి ప్రమాదం ఉందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri S. Jaipal Reddi (Kalwakurthi) :- Mr. Speaker, Sir, I am of the view that the Prime Minister's Eight-Point Plan is a comprehensive strategy that has been devised after mature deliberation to solve the problem of Telangana. I propose to split this Eight-Point plan into three parts; (i) One that relates to surpluses, (ii) another that relates to integration of services, and (iii) still another that relates to the opportunities of employment for the youth in Telangana.

Coming to the problem of surpluses, Sir, this has been a vexed problem over which many people were agitated. In any conflict, there is to be some decision. When the parties concerned themselves cannot reach an agreement, a third person has to appear on the scene to resolve the problem. I may tell you, Sir, that on the question of surpluses there were differences of opinion. On ths 19th January 1969 an agreement was hammered out in which it was agreed to refer the problem to an expert When that expert gave opinion and when his opinion did not also still the controversy, the Prime Minister right thought it fit torefer it to a Committee headed by no less than a Supreme Court Judge. That Judge gave a report. Sir, I do not like to go into the merits or demerits of the report. I am only of the view that the report prepared by High Power Committee cannot be questioned. It is, in my view, inviolable. In this connection, Sir, I must make a reference to the argument of my hon. Friend Mr. P. Narsing Rao who spoke yesterday, that the problem of Telangana should be resolved between the Regional Committee and the Government alone; If it cannot be resolved, this problem should be referred to the Governor as provided under the Presidential Order for arbitration. Therefore, he argued how the Government of India could appoint a Committee to go into the picture? Mr. P. Narsing Rao himself was a party to the agreement of January 1969. That part, if the reports of the Regional Committee are only to be relied upon, I am citing certain figures. According to the report of Regional Committee submitted on 6th August 1962, the surplus by the end of the II Five Year Plan was only Rs. 10,70,00,000. The Regional Committee requested that 12 crores of securities might be included and these Rs. 22 crores might be spent in the III Five Year Plan period. I may tell the House that out of these Rs. 22 crores, Rs. 15 crores were spent in the III Plan In the III Plan itself, the Regional Committee prepared a report for only a surplus of Rs. 14 crores. At that time I may point out that the Finance Miniter was no other than Dr. M. Channa Reddy himself. He failed to get this report adopted in the Cabinet. If these reports are to be relied upon, I may tell the House that the Regional Committee and Telan-

gana would have stood to lose. Since this problem has been referred to a third person and the entire problem has been viewed from a different angle, today the Telengana region stands to gain.

Apart from the benefits or otherwise of it, I am of the view that any problem must be settled once and for all. Suppose a separate Telangana State is carved out, I may ask my separatist friends to show to me as to how the surpluses of Telangana should be realised in a separate Telangana State. If a separate Telangana State is ever carved out, the question of Telangana surpluses would recede into the background and would be lost in the maze of history. I, therefore, think that the Bhargava Committee report was to the total advantage of Telangana.

Sri G. Raja Ram :- Can a hon. Member read out his speech? Can that be allowed ?

Sri S. Jaipal Reddi :- I am not reading. I can show it to the hon. Member.

Mr. Deputy Speaker :- He is just referring to notes.

Sri S. Jaipal Reddy :- I do not like to see through my hat. I would like to see through my eyes. I, therefore, think that the Bhargava Committee Report was to the advantage of Telangana and it would be foolish and suicidal for us to get it out of hand. Coming to the question of integration of services.........

Sri G. Raja Ram :- In such a case why not the hon. Member move the Regional committee to accept the Bhargava Committee. Report. He is a member of the Regional Committee. Till now the Regional Committee has not accepted that report inspite of the Cabinet accepting it. Why ? The hon. Member may move a resolution before the Regional Committee.

Sri J. V. Narsing Rao :- It is not correct. The Regional Committee has not rejected it.

Sri G. Raja Ram :- Has the Regional Committee accepted the Bhargava Committee report ? It is under discussion.

Mr. Deputy Speaker :- It is moved there. The Committee is seized of the matter.

Sri J. V. Narsing Rao :- It will be accepted.

Sri G. Raja Ram :- It shall not be accepted.

Dr. T. V. S. Chalapathi Rao :- Whether it will be accepted or not, I am not concerned. What I want to know is whether the Regional Committee is seized of the matter and considered the Report,

Sri S. Jaipal Reddy :- Coming to the question of integration of services I submit it is a complicated and vexed problem. As you know, Heads of Departments are in most cases IAS Officers and we have no problem irrespect of those officers. I may suggest that the problem of the remaining officers could be solved by regionalisation of services. In this connection, I may point out to the House that the Government of Andhra Pradesh also recommended to the Central Government that the services in Telangana must be regionalised. I would like to know from my separatist friends whether this would satisfy them and solve the problem of integration of services.

Sri M. Manik Rao :- I am not satisfied.

Sri S. Jaipal Reddy :- It has been time and again pointed out that the mulki rules constitutionally cannot be restored. The Government of Andhra Pradesh has taken all administrative steps which would ensure that all the vacancies in Telangana would only be filled up by the Telangana people. Even if a Telangana State is carved out, I would ask, could all these guarantees be restored? What wold be difficult in Telangana State, they would like to achieve in Andhra Pradesh, This in my view is a fantastic proposition. The Government of India has taken all administrative measures to see that the educated youth in Telangana would be accommodate in Telangana. The problems of Telangana will have to be viewed with the framework of Andhta Pradesh. I therefore think that the Prime Minister's 8-Point plan has solved the problem of Telangana in a substantial measure and I am also sure that it has created an impact all on the citizens.........

Sri G. Raja Ram :- The Prime Minister herself admitted that it has no impact on Telangana people.

Sri K. Brahmananda Reddy :- With your permission, Sir, the Minister for Revenue has said that we would make a statement on the issue of penalties. If you kindly permit me I will make that statement in five or six minutes, Sir. I will read it out, I will give copies of this to the Press later.

## Statement regarding Sanction of Certain concessions in the Penalties Levied for Irregular Cultivation.

Sri K Brahmananda Reddy :- A number of representations have been received by the Government about the levy of penalties for the irregular irrigation of lands from government sources of irrigation. In some cases, it has been represented that the irregularity committed was only technical and that such irrigation had not caused any diminution of supply to the regular ayacut. It has also been

represented that in some cases penalties were levied for the irrigation of certain lands which had been incorrectly excluded from the approved ayacut but the irrigation of which is inevitable having regard to the situation of the adjoining lands. It has also been represented that these penalties have been levied at high rates and have resulted in an undue burden on the ryots.

2. The Government have carefully examined the matter. They observe that in many of these cases which pertain to first class sources of irrigation, the local authorities may have themselves given relief in regard to the quantum of penalty but for the rules which, as they stand at present, do not permit such authorities to reduce the penalties below a minimum viz., four times the normal water cess, in respect of second and subsequent occasions of irregular Irrigation under first class source. The Government also observe that the levy of penalties at fairly high rates together with the general postponement of arrears of collection on accout of drought and cyclone during previous years may result in an undue burden on the ryot at the time of the collection of both the current demand and the arrears during the current fasli. Having regard to all these considerations, the Government have decided to grant the following concessions in respest of penalties levied for irregular irrigation since fasli 1376 and upto and inclusive of fasli 1379.

(1) In all cases where there has been no tampering with any irrigation source and the irregular irrigation has not resulted in a diminution of supply so as to adversely affect the regular ayacut, the penalty shall be waived in full and only the normal charge for water shall be collected ; and.

(2) In other cases the quantum of penalty shall be determined by the District Collectors having regard to all the circumstances of the case but such penalty shall not exceed twice the normal charge for water (in addition to the normal charge)

(3) Accordingly all the District Collectors and the Board of Revenue are being requested to dispose of cases and appeals in the light of the above decision.

(4) Government would, however, like to make it clear that orderly utilisation of water for irrigation would be rendered impossible unless the taking of water for irrigation purposes is regulated by rules which should be duly observed by all the ryots concerned. In particular, any tampering with or damage to irrigation works would have to be seriously viewed and severe action taken against the offenders.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, కలెక్టర్లు జమాబంది ఆఫీసర్లు కొంత ఇదివరకే రిలీఫ్ చేశారు. మరల రిలీఫ్ పెట్టవలసిన అవసరము లేకుండా

సూ మోటో కలెక్టర్స్ జవాబుదారీ తీసుకొని ఇదివరకు వేసిన పెనాల్టీలు 2 రెట్లకు మించకుండా వారేమాడాలి లేకపోతే యిబ్బంది వస్తుంది.

శ్రీ కోన ప్రభాకరరావు :- అధ్యక్షా, రెవెన్యూ మినిష్టరుగారు సత్తెనపల్లి మహాసభలో ప్రీవ్ ఇర్రిగేషన్ చేయాలని ప్రోత్సాహము చేశారు. దానిని గురించి మీరు చర్య తీసుకొనడములేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఏమిసభ, ఎక్కడ, ఎవరు ఏమిచెప్పారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- సత్తెనపల్లిలో రెవెన్యూ మినిష్టరుగారు నాగార్జునసాగర్ ఆయకట్టు మహాసభకు వచ్చి అన్ని రద్దుచేస్తాము అని ఆ సభలో చెప్పారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- మంత్రులుకూడ సభ్యులే. ఏ సందర్భమునుబట్టి ఏమిచెప్పారో అది నాదగ్గరలేదు, సబ్‌స్టాన్షియల్ రిలీఫ్ రైతులకు యివ్వాలనేది పాయింటు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- దానికి థేంక్స్ చెబుతాము కాని ప్రొసీజరు డిఫికల్టీస్ శ్లేష్మం చేయాలని నా మనవి. మరల వీరు కలెక్టరుకు పిటిషన్స్ పెట్టుకోవాలా ? ఇప్పుడు వున్నది కహాశీయిదారులు రీఅసెస్ చేసి తగ్గించాలని చెబుతారా ? డిమాండ్స్ అప్పుడే ఫైనలైజు అయినవి, ఆ డిమాండ్స్‌పైన చేయవలసినదికిలేదు. మరల సూ మోటో చర్యతీసుకొనాలని మనవిచేస్తున్నాను. విలేజి ఆఫీసర్లకు సర్క్యులర్స్ యివ్వాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- డిఫికల్టీస్‌రావు అటుకొంటున్నాను. రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు వుంది. 1378 ఫసలీనుంచి 4 సం.లు వుంది.

## Discussion on the Eight point Formula announced by the Prime Minister for Development of Telangana

శ్రీ జె. లక్ష్మీనరసింహారావు (జగత్యాల) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత 12 సం.లు పాటు ఉద్యోగాలు దొరకడము విషయములోనేమి ఈ ప్రాంతములో జరిగిన అన్యాయాల విషయములోనేమి పెద్దఎత్తున విద్యార్థులలో అలజడి వచ్చిన పిమ్మట ఏడ్చేవాని కళ్ళనీళ్ళు తుడిచినట్టు ప్రధానమంత్రిగారు 8 పాయింట్స్ ప్రోగ్రామ్ ప్రకటించి ఈ రోజుకు 21 మాసాలు అయినప్పటికీ ఈ 8 పాయింట్స్ ప్రోగ్రామ్ అనేదానివల్ల ఏమిలాభము అయినదీ అనేది ఎవరికి తెలియడములేదు. 8 పాయింట్స్ ప్రోగ్రామ్ అన్నే దానికి బదులు 8 పేరాలలో చెప్పబడే ప్రోగ్రామ్ అంటే బాగుంటుంది. ఈ ప్రోగ్రామ్‌లో ఇప్పుడు జయపాలరెడ్డిగారు చెప్పినట్లు సర్‌ప్లస్ నిర్ణయించే విషయము వుంది. ఎంప్లాయిమెంటు విషయము వుంది, సీనియారిటీ ఇన్ సర్వీసెస్ విషయము వుంది. అంతకంతా

ఎక్కువ ఏమీలేదు అని వారేచెప్పారు. మాజె వెంకటనారాయణగారు మాట్లాడుతూ ఆంధ్రజాతి తెలుగుజాతి అను రెండుజాతులు వున్నవి. ఈ రెండుజాతులు ఏకము కావ డానికి ప్రయత్నము జరుగుతున్నది. 2 జాతులు వున్నవి అని వారుకూడ అన్నారు. జాతులు రెండుగా వున్నపుడు వేరుచేయవలసి వుంటుంది. అందువల్ల తెలుగు, ఆంధ్ర జాతులు రెండూ కలపివుండే పరిస్థితిలేదని మేము చెబుతున్నాము. ఈ రెండుజాతులు వేరు అయిపోతే మంచిది. సర్‌ప్లస్ నిర్ణయము చేసేదానికి భార్గవకమిటీని వేశారు. ఇప్పుడు మంత్రిగావున్న వాసుదేవరావుగారు, కాంగ్రెసు అధ్యక్షులుగావున్న నరసారెడ్డి గారు సబ్ కమిటీలో వుండిరి. సబ్‌కమిటీ సర్‌ప్లస్ 107 కోట్లు అని నిర్ణయించి ఒక రిపోర్ట్‌ను యిచ్చారు. దానిని రీజినల్ కమిటీ ఒప్పుకొనడము జరిగింది. భార్గవకమిటీ 27 కోట్లు నిర్ణయము చేసినది. దీనిని ఒప్పుకొంటే ఈ ఇష్యూ అయిపోయినట్లే అని జయపాల్‌రెడ్డిగారు చెబితే మిగతా 80 కోట్లు ఏమి అయిపోయింది. భార్గవాకమటీవల్ల సర్‌ప్లస్ నిర్ణయము అయినది అంటే ప్రజలు ఒప్పుకొనడానికి సిద్ధముగా వుండాలి. అని నిర్ణయము కాలేదు, రావణాసురుని కాష్టములాగ ఈ రాష్ట్రము వున్నంతవరకు ఇది కాలేదే. వుండవలసిన సర్‌ప్లస్ అమౌంట్లు అంతా ఆంధ్రప్రాంతములో ఖర్చుపెట్టి అభి వృద్ధి చేసుకొన్నారు. ఇక్కడ అభివృద్ధిలేకుండా చేశారు అనే అపోహను దూరము చేయ డానికి ఏ ప్రయత్నము జరగలేదని చెప్పేదానిలో ఏమి తప్పులేదని అనుకొంటున్నాను. సర్‌ప్లస్ నిర్ణయము అయిన తరువాత అది ఏ రూపముగా యివ్వాలి అనేది. 27 కోట్లు ఏదైతే వుందో అది ఆంధ్రప్రాంతము భరించాలని 18 కోట్లు కేంద్రము అప్పుగా ఏదైతే యిస్తున్నదో అది మొత్తము రాష్ట్రముమీద వుంటుందని. నిర్ణయించి దానిలో తెలంగాణాకు భాగము కల్పించారు. ముఖ్యమంత్రిగారి చైర్మన్‌షిప్ క్రింద. రీజినల్ కమిటీ చైర్మన్, తెలంగాణా ప్రాంతానికి చెందిన మంత్రులు, ప్లానింగు కమీషన్ మెంబరుతో ఒక హైపవరు తెలంగాణా డెవలప్‌మెంటు కమిటీని ఏర్పాటుచేసి వారు జరుగుతున్న డెవలప్‌మెంటును రెవ్యూచేస్తారు అన్నారు. ప్లానింగ్ కమిషన్ మెంబరు గారు 2 సార్లు వచ్చారు. జరిగిన 22 నెలలలో వారు కూర్చొన్నది 2 సార్లు. డెవలప్ మెంట్లు కొరకు ప్లానులో ఎంత ఎలొకేట్ చేశారు అనేది ఏమిలేదు, ఇక్కడ ఏస్కీములు తీసుకొనాలో ఈ హైపవరు కమిటీవారు ఆలోచిస్తారట. అది ఏమీ ఆలోచించినట్లు ఏమీ లేదు. ప్లానింగ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ అని ఆఫీసర్స్‌తోకూడిన కమిటీని ఒకటి వేశారు. ఈ కమిటీకూడ 3 నెలల కొకసారి కలవాలని 8 పాయింట్ల ప్రోగ్రామ్‌లోవుంటే వారు మొదట 6 నెలలకు, రెండవసారి 8 నెలలకు, 3వ సారి 5 నెలలకు కలిసారు. 3 నెలల కొకసారి ఈ కమిటీ కలవాలని ప్రధానమంత్రిగారు అంటే వీరు 6, 8, 5 నెల లకు కలిస్తే ఈ ఇంప్లిమెంటేషన్‌ను వీరు ఎంత సీరియస్‌గా తీసుకొంటున్నారో, వీరికి ఎంత చిత్తశుద్ధి ఎంతవున్నదో, ప్లాను ఇంప్లిమెంటేషన్ ఏ రూపముగా చేస్తారో వేరే చెప్పక్కరలేదనుకొంటాను. దీనిపైన ఎవరికి శ్రద్ధలేదు. తెలంగాణావారి కళ్ళనీళ్ళు తుడిచే

వానికి తప్ప మరేమీలేదు అని మనవిచేస్తున్నాను. డెలిగేషన్ ఆఫ్ పవర్స్ గురించి వేరే పెట్టారు. అంతా సక్రమముగా జరుగుతోంది పవర్స్ డెలిగేట్ చేయవలసిన పనిలేదు, అడిషనల్ చీఫ్ సెక్రటరీని వేశాము అంతా కార్యక్రమము అయిపోయిందిఅని ముఖ్య మంత్రిగారు అన్నారు. అడిషనల్ చీఫ్ సెక్రటరీ ఎటువంటివారు అంటే తాను మాట్లాడిన వది చీఫ్ సెక్రటరీకి తెలిస్తే ఏమి అంటారో అని చూసుకొని మాట్లాడుతూ వుంటారు. అటువంటి అడిషనల్ చీఫ్ సెక్రటరీద్వారా తెలంగాణా సమస్య పరిష్కారము అయి పోతుంది అంటే సాధ్యము కానిదని. ఈ అడిషనల్ చీఫ్ సెక్రటరీ అధికారము ఏమిటి ? ప్రధానమంత్రిగారి అధ్యక్షత క్రింద రెవ్యూ కమిటీని పెట్టారు. ఆమెచేసిన రెవ్యూఏమిటి? దానివల్ల తెలంగాణా అభివృద్ధికొరకు ఎక్కువ కేటాయించినది ఏమీలేదు. ఇప్పుడు ప్లాన్‌లో ఏమైందంటే అంతకుముందు, 40% ఓవర్-ఆల్‌గా ప్లాన్‌లో వుంటే పోయిన సంవత్సరం 88% అయింది. ఇప్పుడు 35% కాబోతున్నది. ఇది యిక్కడ బాక్‌వర్డ్‌నెస్ వుందని ఎక్కువ యిస్తున్న కోటా-ప్లాన్‌లో నుంచి ఇక్కడ ఉద్యోగాలను కల్పించాలని వాంఛూ కమిటీని పెట్టారు. ఆ కమిటీ ఏమిచెప్పిందంటే. మీకు కాన్‌స్టిట్యూషనల్‌గా గ్యారంటీ యిచ్చే అవకాశం లేదు. ముల్కీరూల్సు చెల్లవని మొన్నటి నిన్ననే హైకోర్టు తీర్పుయిచ్చింది. ముల్కీరూల్సు చెల్లుతాయని ప్రైమ్-మినిస్టర్ ఏర్పాటుచేసిన వాంఛూ కమిటీ ముల్కీరూల్సు చెల్లవని చెప్పింది. హైకోర్టు యిప్పుడు తీర్పుయిచ్చింది, పాత ముల్కీరూల్సు చెల్లుతాయని, ఆ ప్రకారంగా అమలుజరగాలని - అందువల్ల కమిటీల మీద విశ్వాసం లేకుండా పోతున్నది. వారు సరిగ్గా ఆలోచించక, మన ప్రభుత్వానికి ఎటువంటి రిపోర్టు రావాలో, అటువంటి రిపోర్టు వ్రాసి పంపుతారని చెప్పడములో అను మానం లేదు - Central Advisory Committee, state Advisory Committees ఏవైతే 1956 నుంచి సంతృప్తికరంగా పనిచేయలేదు అవే కమిటీలు పనిచేయాలని, వారే రిపోర్టు యివ్వాలని, వాటిని పూర్తిగా అమలుచేస్తారని, చీఫ్ మినిస్టర్‌గారు హామీ యిచ్చారు. కాని యింతవరకు దానిమీద ఒకనిర్ణయం అమలు అయిందిలేదు. ఒక్క ఆఫీసరుకు లాభం అయిందిలేదు - లాభము కాబోతుందనికూడా ఏమిలేదు - అందుకొరకు యీ 8 పాయింట్స్, మొత్తంకూడా ఏమాత్రం విలువలేని పాయింట్స్ - వాటివల్ల తెలంగాణాకు ఏమిలాభములేదు. అందుకొరకు 8 పాయింట్ ప్రోగ్రామ్‌వల్ల తెలంగాణ సమస్యలు పరిష్కారం కావని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి. నర్సారెడ్డి :- అధ్యక్షా, నాకుముందు పెద్దలు రెఫర్ చేశారు - కేవలం రెండుపాయింట్స్ మాట్లాడాలనుకుంటున్నాను-ముఖ్యమైనపాయింట్, సర్‌ప్లస్ గురించి 1956-జంటిల్‌మెన్స్ అగ్రిమెంట్ ప్రకారం - కేవలం రెవిన్యూ సర్‌ప్లస్ తెలంగాణ ప్రాంతముతో రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ అయిన తరువాత మిగులు నిధులు అదనంగా డెవలప్‌మెంట్ ఖర్చుకొరకు ఉపయోగించాలనేది ఒక ముఖ్యమైన సూత్రం అయితే, 1958 తరువాత రీజనల్ కమిటీ తరపు-పున్న డెవలప్‌మెంట్ సబ్-కమిటీ మొదట

సర్‌ప్లస్ 10 క్రోర్స్ మాత్రమే ఉంటాయి, ఎందుకంటే ఆ అగ్రిమెంటు ప్రకారం మొత్తం ఒకసారి రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ పోయిన తరువాత మిగులు నిధులు ఇక్కడ ఖర్చుకావాలనే నిర్ణయంపై అప్పుడు నిర్ణయం చేయడం జరిగింది. సెకండ్ ప్లాన్ అయిన తరువాత థర్డ్ ప్లాన్‌కో రెవెన్యూ సర్‌ప్లస్‌తో సహా కాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో ఎక్కడైతే 1/3 భాగంకంటే అదనంగా ఖర్చుకాకుండా వుందో దానినికూడా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ ఎక్కువ అయినదానిలో నుంచి మినహాయించకుండా కేవలము రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ తీయని రిపోర్టును అప్పుడు సమర్పించడం జరిగింది. పదికోట్లు సెకండ్ ప్లాన్‌కో, మిత్రులు జయపాల్‌రెడ్డి చెప్పినట్టు అదనంగా నాలుగుకోట్లు థర్డ్ ప్లాన్‌లో ఖర్చుకావాలని లెక్కలు ప్రకారం తీయడం జరిగింది. అయిన తరువాత థర్డ్‌ప్లాన్ అంచనాలిని 1 8 కంటే తక్కువ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో కాకుంటే దానినికూడా సర్‌ప్లస్‌గా భావించి మరి అదనంగా తెలంగాణ ఏరియాలో ఖర్చుచేయడం ఎంతైనా భావ్యంగదా అనే రిపోర్టును 1969లో సమర్పించడం జరిగింది. గౌరవ సభ్యులందరికి తెలుసు. 30 కోట్ల క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో అదనంగా ఖర్చు కానివానికి, జంటిల్‌మేన్స్ అగ్రిమెంట్‌లో లేనప్పటికి. రీజినల్ కమిటి సబ్-కమిటీవారు అందరు కలిసి, 30 కోట్లు ప్రభుత్వమువారు ఒప్పుకున్నారు. దానిని అమలులో పెట్టాలని ప్రయత్నం జరిగింది. అంతేగాకుండా యితర ఎక్స్‌పెండిచర్ గురించి అదనంగా లెక్కలుతీసి డిపార్టుమెంటు వారీగా యింకా అదనంగా డెవలప్‌మెంట్ అయ్యేకొరకు యిక్కడ ఖర్చు పెట్టేకొరకు ప్రయత్నం చేయాలని కొందరు సభ్యులు రీసివడ్ కమిటీ సబ్-కమిటీకి రిఫర్ చేయడం జరిగింది. రిఫర్‌చేస్తే సెకండ్ ప్లాన్ నుంచి ఏ విధము అయితే. కమిటీ వారుగాని. ప్రభుత్వముగాని, సెకండ్ ప్లాన్‌లో పదికోట్లు థర్డ్ ప్లాన్‌లో 14 కోట్లు అని. ఆ విధంగా ఖర్చుపెట్టే మొత్తాల గురించి గనుక మరొకసారి పునర్విచారణచేసి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో అదనంగా లెక్కచేయలేదు గనుకట్టి ఎవరైతె పెద్దగా యీ లెక్కలపై అదనంగా ఖర్చుకావాలని అప్పుడు వాదించినవారు మరొకసారి వాదిస్తున్నారుగదా అనే భావం ఎక్కడ తెస్తామోనని లెక్కలు తీయడం జరిగిగది. లెక్కలు తీయడములో ముఖ్యంగా సెకండ్ ప్లాన్ నుంచి ఫోర్తు ప్లాన్ చివరివరకు అదనంగా సర్‌ప్లస్ ఎలాగా అవుతాయో చూడాలని ఒక ప్రిన్సిపల్‌పైన కేవలం సర్‌ప్లస్ కాకుండా కొన్ని కమర్షియల్ బాడీస్ ఎలక్ట్రిసిటీబోర్డు ఆర్. టి. సి., చాలా డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు ఉన్నప్పుడు. మనప్రాంతములోగాని స్టేట్‌లోగాని అదనంగా ఖర్చు డెవలప్‌మెంట్ కొరకు పెట్టాలని ఏ ఆర్గనైజేషన్స్ ఉన్నాయో వాటికొరకు ఖర్చులు ఉన్నప్పుడు, అదికూడా వ్రాసి లెక్కలలోకి తీసుకోవాలనే సూత్రముపై, కేవలము క్రెడిట్ సైడ్‌న ఎలక్ట్రిసిటీ బోర్డుగాని ఆర్. టి. సి. గాని, వేరేమార్గాలు అన్నికూడా కేవలం రెవెన్యూ సైడ్ 100 క్రోర్స్ అని సర్‌ప్లస్ తీయడం జరిగింది, కాని అది కేవలము ఖర్చుకాలేదని అయినాయనే మిగులు అట సూత్రముపైనకాదు. 107 క్రోర్స్ ఎప్పుడైతే అన్ని డిపార్టుమెంటల్

ఆక్టివిటీస్, ఆర్గనై జేషన్స్‌కు సంబంధించిన సర్ప్లసెస్‌ను తీసుకుంటున్నామో, దానికి జడ్జిగారు ఏమన్నారంటే, అదనంగా అక్కడ డెఫిసిట్‌గాని దానిలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో ఖర్చు అయిందిగాని 1/8 కంటే అదనంగా ఎక్కువ ఖర్చు అయిందేగాని, దానిని తప్పకుండా తీయాలిగదా అని వారు తీర్పుయిచ్చారు. పెద్దలు నరసింహారావుగారు లెక్కలు చూడలేదు అనిగాదు - 19th అగ్రిమెంట్‌లో డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు జరిపి వేరే హెడ్స్ లెక్కలుచూచి, క్రెడిట్ లైబిలిటీస్ అన్ని కలుపాలని నిర్ణయించినప్పుడు కేవలము క్రెడిట్‌పైన ఒప్పుకున్నారుగదా. రెవెన్యూ సర్‌ప్లసెస్ ఒకవైపు ఉన్నాయిగదా, అందుకొరకు డెబిట్ సైడ్‌లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో ఎక్సెస్ తీసుకునే అవసరంలేదు అన్నారు. అందుకొరకు మీరందరు ఆ అగ్రిమెంటుకు పార్టీ అయినారు - లెక్కలుచూపేది అవసరంలేదు అంటే, బడ్జెటు ప్రిన్సిపల్‌గా గాని, అక్కౌంట్ ప్రిన్సిపల్‌గా గాని యిది భావ్యంగా వుంటుందా అని మనవిచేస్తున్నాను. 107 ఆపేపరదు ఎలక్ట్రిసిటీబోర్డు గాని, ఆర్. టి. సి. గాని అన్ని డెవలప్‌మెంటల్ కార్యక్రమాల క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఎక్సెస్‌ను మినహాయించకుండా, 1/8 ఎక్స్‌పెండిచర్‌ను మినహాయించకుండా, ప్లాన్ ఎలొకేషన్‌లో ఎక్కువ ఖర్చులు అన్ని మినహాయించకుండా, ఊరికే రెవెన్యూ సైడ్ డెబిట్ సైడ్ తీసిన అంశము - ఆ అంశము ముందుపెట్టబడింది. దానిగురించి అప్పుడు ఒకటి అన్నారు. యిప్పుడు యింకొకటి అంటున్నారనే సమస్యకాదు - అందుకొరకు భార్గవా జడ్జిగారు ఏమన్నారంటే, 1958 అగ్రిమెంట్ క్రిందగాని, జనవరిలో జరిగిన అగ్రిమెంటు క్రిందగాని - డెవలప్‌మెంట్ గురించి, అదనంగా డెవలప్‌మెంట్ అయిందా, ఎక్కువ అయిందా అనే సమస్యపై చర్చ జరుగదు. కాబట్టి ఈ ఇష్యూను చూచినప్పుడు అదనంగా జరిగిన డెవలప్‌మెంటల్ కార్యక్రమాల ఎక్స్‌పెండిచర్ తప్పకుండా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో మినహాయింపు వేయబడుతుంది అన్నారు. అప్పుడు ఒక ఫిగర్ యిచ్చారు, జడ్జిగారు తప్పు అన్నారు, అప్పుడు ఒకటి అన్నారు. యిప్పుడు ఒకటి అంటున్నారని అనేసమస్య రావని మనవి చేస్తున్నాను. దయచేసి ఫిగర్స్ చివరాఖరున్ని సభ్యులు ఒకసారి కష్టపడి చదివితే ఈ అపోహలకు తావుండదని మనవిచేస్తున్నాను.

డాక్టర్ టి.వి. ఎస్. చలపతిరావు :- 107 కోట్లలో, చాలా మినహాయింపులు జరగాలని చెప్పారు ఆ మినహాయింపులన్నీ లెక్కలోకి తీసుకోవలసిందనుకొంటి. ఆ మినహాయింపులు జరిగితే నెట్ ఎమౌంట్ ఎంతవుంటుందని, వారి అభిప్రాయం ? Does it conform to the Bhargava Committee Report? Is it more or will it be less ?

శ్రీ పి. నర్సారెడ్డి :- ఏమన్నారు ?

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :- ఈ కార్పొరేషన్సుకు వీటికి సంబంధించి 107 లో వాళ్లు మినహాయింపులు జరుగాలన్నారు. ఆ 107 లో యీ మినహాయింపుల

జరిగితే అప్పట్ స్టాండింగ్ సర్ప్లస్ ఎంతవుంటుంది ? Will it be the same as that given by the Bharghava Committee or will it be more than Rs. 28.34 or will it be less than Rs. 28.34 crores ?

Sri P. Narasa Reddy :- The Committee was of the opinion that an expert like Sri Lalith Kumar had come to the conclusion that it was Rs. 31 crores. We had said that Rs 38 crores + securities that are added, that should also be taken as surpluses, although technically it is not surplus. So, our view had been previously that Rs 38 crores is the net surplus and that had to be spent. Now, after Bhargava Committee Report, what Bhargava said is that Rs. 30 crores is the net surplus and then the computation that he has done regarding the future allocations on the income that would be derived in the State in the Telangana area, that would naturally go a long way to develop the area in a systematic way. Therefore, the Bhargava Committee report apart from the net surplus, that he has deducted is beneficial in the sense that the method in which the allocations are said to have been done apart from one controversial issue of Electricity, regarding all matters, the suggestions of Bhargava has been by and large helpful to the Telangana area for its development.

Mr. Speaker :- Would you like to sit upto 2-00 p.m. and finish the matter and re-assemble at 4-00 p.m. for the remaining subject? If the House agrees.........

Sri T. V. S. Chalapathi Rao :- Let us re-assemble in the evening, Sir. If you extend the House, now it is not possible to come quickly in the evening.

Mr Speaker :- Please cooperate with me. Let us finish this subject within a few minutes and let us meet in the evening for the other items.

श्री बदरी विशाल पित्ती :- अध्यक्ष महोदय। दो बजे तक आप इस को ले ले। बाकी जो विषय है उन को कल ले ले।

Mr. Speaker :- I am glad.

Sri C. V. K. Rao :- He is not for evening session, Sir.

श्री बदरी विशाल पित्ती :- अध्यक्ष महोदय। श्रीमती फीरोज गांधी ने यह जो ८ पाइंट निकाले हैं इस से समस्या का समाधान होने वाला नहीं है। मैं दो ही चीजे आप को बतलाना चाहता हूँ। एक तो यह कि गौतम की जो अहलिया थी उस के स्वयंवर के समय पिता ने

कहा कि जो जितनी परिक्रमा लगा कर आएगा उस के साथ उस का स्वयंवर कर देंगे। गौतम गाए की परिक्रमा लगा कर गया, अहलिया के साथ उस की शादी हो गई। दूसरा हिस्सा शंकर का है। उन के दो लडके गणेश और सुब्रह्मणयम् थे। उस से भी दिव्यज्ञान और दिव्य ज्युति के लिए कहा गया। शंकर ने उन से कहा कि यह परिक्रमा लगा कर आओ तो दिव्यज्ञान और दिव्य ज्युति यह वरदान मिल जाओंगे। सुब्रह्मणयम् पूरी भूमि की परिक्रमा लगाने के लिए निकले। लेकिन गणेश उन्ही की परिक्रमा लगा कर कहने लगे कि वरदान दे दीजिए। इस तरह से मैं यह अर्ज करना चाहता हूँ कि यह ८ पाइंट से समस्या का समाधान होने वाला नहीं है जब तक कि पृथक तेलंगाना नहीं बनाया जाता। चाहे आप ८ पाइंट फारमोला बनाओ या ८० पाइंट का बनाओ इस से कोई नतीजा निकलने वाला नहीं है।

శ్రీ వి. జంగారెడ్డి :- అధ్యక్షా, ఇది అష్టసూత్రములా లేక బ్రిహ్మానందరెడ్డి అష్టదిగ్గజములా అని నాకు అనిపిస్తున్నది. కారణము ఏమంటే - అష్టసూత్రములను పెడుతున్నామని శ్రీమతి ఇందిరాగాంధీ అనౌన్స్ చేసిన తరవాత ఏమైనా ఇంప్లిమెంట్ అయినాయాఅని నిన్నరాక మొన్న చీఫ్ సెక్రటరీ గారి దగ్గరకు, అడిషనల్ చీఫ్ సెక్రటరీ గారిదగ్గరకు వెళ్ళినప్పుడు వారితో పర్సొనల్‌మాటముగా ఈమాట చెప్పవలసి వచ్చినది. మేక తలక్రింద రెండుచళ్ళు ఉంటాయి. అవి పాలుఇవ్వవు. కోసుకొని తిందామన్న వాటిని వీలులేదు - అడిషనల్ చీఫ్ సెక్రటరీ గారిదగ్గరకు వెళితే చీఫ్ సెక్రటరీ గారి దగ్గరకు వెళ్ళమంటారు. చీఫ్ సెక్రటరీ గారిదగ్గరకు వెళితే, అడిషనల్ చీఫ్ సెక్రటరీ గారిని పిలవమంటాడు. ఉద్యోగములకు సంబంధించి, అడిషనల్ ఫండ్సుకు సంబంధించి ఎన్నిసార్లు రిప్రజెంటేషన్స్ ఇచ్చినను - ఏమాత్రము ఈ సూత్రములను వాళ్ళు మనస్సులో పెట్టుకొని చేయుటానికి సిద్ధముగాలేరు. అసలు ఇందిరాగాంధీగారు ఏమి చెబుతున్నది ఆమెకే తెలియడములేదు, అధ్యక్షా, ఆమె గత నాలుగుమాసములలో 4 రాష్ట్రములు ఇచ్చిందని మనకు తెలుసు. ఆమె తెలంగాణాకంటే చిన్నచిన్న రాష్ట్రములే ఇచ్చింది. ఇది ఇవ్వాలని ఇక్కడ ఆమె అనుకొనకపోయినా, పరిస్థితులననుసరించి ఆమె ఎక్కువ రాజకీయ దృష్టితోనే, భారతదేశమునంతయూ, ఛిన్నాభిన్నముచేసి ఎవరికో అంటకట్టాలని ప్రయత్నము చేస్తున్నది. ఈ దేశములో పొలిటికల్‌గా రాష్ట్రములను ఇవ్వకుండా అవ్వదలచుకున్న రాష్ట్రములను ఒక్కసారే ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, ఎక్కువ విషయాలు చెప్పాలని..

నాకు అభిప్రాయంలేదు. అష్టసూత్ర ప్రణాళికలు యివన్నీ ఎందుకు వచ్చినాయంటే ఆంధ్రప్రదేశ్ యొక్క ఇంటిగ్రేషన్ రక్షించడానికి. ఇప్పటికికూడా మనవిచేసేదేమంటే అక్కడ కొందరుకాని, లేకపోతే కొందరుపోయి ఆంధ్రరాష్ట్రం ప్రత్యేకంగా కావాలని అడగబోతున్నామని కొందరుచెప్పవచ్చు. ఇక్కడ మిత్రులు వారేకావాలని అనవచ్చు. కాని అది తాత్కాలికమైన సమస్యను తాత్కాలికంగానే ఆలోచించి ఆంధ్రప్రదేశం సుస్థిరత కోసం ప్రాదేశిక సమైక్యతకోసం మనం అంతా ప్రయత్నంచేసి మనం రాబోయే తరానికి ఆంధ్రప్రదేశ్ ను రూపొందించి మీకుయిచ్చామని చెప్పగలిగితే బాగా ఉంటుంది. అది బాగా ఆలోచించి ఆ ఒక్కవిషయమే మీకు మనవిచేయదలచుకున్నాను. నేను ఇంతటితో ముగిస్తున్నాను.

డా. టి. వి. యస్. చలపతిరావు :- అధ్యక్షా, జంగారెడ్డిగారు మాట్లాడుతూ యీ అష్టసూత్రప్రణాళిక అష్టదిగ్గజాలన్నారు. నాకు ఎట్లా కనిపిస్తోంది అంటే యిది బ్రహ్మానందరెడ్డిగారికి అష్టదిగ్బంధనం అయిపోయింది. ఎందువల్లనంటే యిందులోవారు యిరుక్కుపోయినారు. వారు అష్టదిగ్గజాలన్నారు. అష్టదిగ్బంధనం అంటే కదలడానికి వీల్లేకుండా వారు దానిలో ఇరుక్కుపోయినారు. అందువల్ల నేను మనవిచేసేదేమంటే యిది పార్టీ సిద్ధాంతాల పరిష్కారంకాని పార్టీయొక్క క్షేమంకోసంకాని ఆలోచించవలసిన సమస్యకాదు. వావిలాలగారు చెప్పినట్లు దానిని నిలబెట్టడానికి అవకాశం ఉందా? బ్రహ్మానందరెడ్డిగారు కూడా చెప్పారు-ఇంటిగ్రేషన్ ఈజ్ నాట్ ఎ నెగోషియబుల్. చెన్నారెడ్డిగారు సెపరేషన్ ఈజ్ నాట్ నెగోషియబుల్ అంటున్నారు. ఇదిసాల్వ్ కావాలంటే ఉభయులు కూడా త్యాగంచేయాలి. without sacrifice Nothing is acheived. Because of Potti Sriramulu is self immolation on Andhra State has come. అట్లాగే యిక్కడ supreme sacrifice చేయకపోతే ప్రయోజనంలేదు ఇప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు అష్టసూత్ర ప్రణాళికకు చేసిన రూ. 45 కోట్లు యింకా 450 కోట్లు లేకపోతే - 8 సూత్రప్రణాళిక ప్రకారం బదులు 80 సూత్రాలుపెట్టి చేసిన వారు ఇంటిగ్రేషన్ నెగోషియబుల్ కాదంటున్నారు. కావున ఈ యింటిగ్రేషన్ ఎక్కడా బ్రతికేటట్లులేదు. The days of integration appear to be numbered అంటే ఆయుర్దాయం క్షీణిస్తున్నదన్నమాట. అందుచేత, దీనికి అంత ప్రీతికరమైనటువంటి ఇంటిగ్రేషన్ నిలబెట్టాలని నా అభిప్రాయం. వారు పదవికి త్యాగంచేసి వారు - నేను త్యాగం చేస్తున్నాను రండి. యిది మీరు సాల్వ్ చేయండి స్నేహితులులాగా. కూర్చుందాము, యిందులో రాజకీయాలు లేవనే ధోరణి తీసుకోకపోతే నాకు మెజారిటీఉంది నాకు మెజారిటీవుంది నేను ఎందుకు At thecaprice of some body I am not goving to resign అనేటటువంటి డెమాక్రసీలో వారిమాదిరి అంత అవుట్ స్టాండింగ్ లీడర్ చెప్పవలసినటువంటి విషయంకాదు. irrespective of the party bias, ఇప్పుడు తెలంగాణావారు అయితే రూలింగ్ కాంగ్రెస్ పే అవుతారు. నేను తెలంగాణా లీడర్

అంతేగాని ఆర్గనైజేటర్ ఎవరు అయ్యేటట్లులేరు. రైట్ కమ్యూనిస్టులు కారు. ఏవరూనాదు

Because he is declaring repeatedly, times without number, the integration was so dear to him, dedicated his entire life for the sake of saving integration. The right course open to him is to sacrifice his office for the sake of integration.

Sir, the entire atmosphere after Siddipet, is surcharged with emotion to the extraordinary magnitude To solve any problem, first we must bring down that surcharge and then bring that Shri Brahmananda Reddi Garu must vacate his office in favour of a Telangana leader. That is the only course. అసలు దానికి రాలేదు ఎందువల్ల.

శ్రీ జి. సూర్యనారాయణ :- ఇప్పుడు చలపతిరావుగా గౌ. సభ్యులు మాట్లాడే టప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు త్యాగం చేయాలన్నారు. విషయం అట్లా మరుగున పెట్టేరేమిటి ? ఎట్లా త్యాగం చేయాలనేది కొంచెం దయచేసి చెప్పాలి.

డా. టి. వి. యస్. చలపతిరావు :- ముఖ్యమంత్రిగారు వెంటనే రాజీనామా యిచ్చి వారిపార్టీకి చెందిన తెలంగాణా నాయకుని ఆహ్వానించి మా పూర్తి సహకారం మీకు ఉంటుందని అందరుకలిసి ఈ సమస్యను పరిష్కారం చేయండి. ఇప్పుడు గోపాల కృష్ణయ్యగారు బ్రహ్మానందరెడ్డిగారు ఉద్ఘాటిస్తున్నట్లుగా యీ సమగ్రత నిలుస్తుందని వారు బ్రహ్మాండమైన విజ్ఞప్తి చేయాలి. దిఒక్కటే ఆమార్గం.

మిస్టర్ స్పీకర్ :- అది, మీ పార్టీవారుకూడా రిజల్యూషన్ కూడా పాస్ చేశారా ?

Dr. T. V. S. Chalapathi Rao :- I have aravdy submitted it has no reference with any party resolution or the party programme.

మిస్టర్ స్పీకర్ :- ఇటీవలనే ఒకవారం రోజుల క్రిందట ఏదో ఒక రిజల్యూషన్ పాస్ చేసినట్లు....

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :- చెప్పాలికదండి. అన్నిపార్టీలవారు వారి అభిప్రాయం చెపుతున్నప్పుడు మేము మా నోముతో .... చేయకూడదుకదా.

మిస్టర్ స్పీకర్ :- మీపార్టీ వ్యవహారం గురించి చెప్పినాను.

డా. టి. వి. యస్. చలపతిరావు :- ఆ దృష్టితో యిది చెప్పినాను కాని. యిది వర్దని మొదటే మనవిచేసినాను. ఇది పార్టీదృక్పథంతో పరిష్కారం అయ్యేటటువంటి సమస్యకాదు. ఎందుచేతనంటే యిప్పుడు ఔట్ స్టాండింగ్ లీడర్స్ కనబడు తున్నారు. బ్రహ్మానందరెడ్డిగారు యిటువైపు చెన్నారెడ్డిగారు. has emerged as the undisputed leader of Telangana after this Siddipet election. Whether one likes it or not, it is staring at our faces.

మిస్టర్ స్పీకర్ :- మీ దృక్పథం యేమిటంటే, అక్కడ తెలంగాణాండిగారు పోవాలి, యిక్కడ బ్రహ్మానందరెడ్డిగారు పోవాలి అంతేకదా.

Dr. T. V. S. Chalapathi Rao :- To save democracy if necessary they must go. Are they greater than Winston Churchill, Sir. Sir Winston Churchill who was responsible for the grand success of the II World War had been sent out. They may also be sent out. I am very sorry if you are going in a different angle.

Mr. Speaker :- I am not at all telling that with any other object. I only said from what ever I am reading from the Press.

Dr. T. V. S Chalapathi Rao :- That is not correct. I am speaking from what has appeared in the Press. I am here Sir, as a non-party man. Though I got the privilege to be the Congress Leader (O), I am expressing this as a non-party basis. Therefore it is not proper that you should mistake us. Our intention is that Indira Gandhi should go there and Brahmananda Reddi should go here. If the interests of the country required, they must necessarily go. Suppose on their own account they can't go, people will beg them to go. That is the essence of democracy. That is what democratic history is speaking.

Mr. Speaker :- That remains to be seen.

Dr. T. V. S. Chalapati Rao :- Yes, Sir. That remains to be seen subject to that condition only. Coming to the 8 point programme... ఇప్పుడు జరుగుతున్నటువంటి ప్రణాళికనుబట్టి ఉపన్యాసములబట్టి చూస్తే ఏపీ పరిష్కారం కాలేదు. ఎందువల్ల పరిష్కారం కాలేదంటే. భార్గవ రిపోర్టు ప్రధానమైనదని, కేబినెట్ వారు అంగీకరించారని చెప్పారు. రీజనల్ కమిటీవారు అంగీకరించలేదు. రీజనల్ కమిటీలో కేబినెట్ లో ఉన్నటువంటి మంత్రులలో తెలంగాణా మంత్రులదే మెజారిటీ ఉంది కాబట్టి వారు రీజనల్ కమిటీలో కేబినెట్ అంగీకరించింది మూవ్ చేసి దానిని ఎందుకు అంగీకరించలేదు ? భార్గవ రిపోర్టు అంగీకరించవలసిన బాధ్యత ఉందా ? లేదా ? అది లేనంతవరకు డిస్కషన్ ఈజ్ కెప్ట్ ఓపెన్. నర్సారెడ్డిగారు రూ. 107 కోట్లు ఉన్నదని. ధక్కాని ఉపన్యాసం చేశారు. రూ. 107 కోట్లలో కొన్ని మినహాయింపులు జరగాలికదా, ఎంత ఉన్నదండి? ఇప్పుడు భార్గవగారు ఇచ్చిన రూ. 28.34 కోట్లు సరిపోతుందా అంటే వారు దాటవేసి ఆ రూ. 80 కోట్లు అని నిర్ధారణ చేశారు. ఇంకా ప్రాధాన్యమైన సమస్య అట్లాగానే ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇక్కడ ఉన్నవిషయం, ఇప్పుడు రూ. 28, కోట్లు 34 లక్షలు వారు ఫైండింగ్ ఇచ్చి, భార్గవగారు అది ఆంధ్రాకి రికమెండేషన్లు చెయ్యాలని చెప్పారాఅని జె. వి. నర్సింగరావుగారిని క్రిందటి సమావేశంలో అడుగగా అది కాదని చెప్పారు.

Dr. T. V. S. Chalapathi Rao :- (rises to speak)

Mr. Speaker :- There is a time schedule. At the same time you want time

Dr. T. V. S. Chalapathi Rao :- For the first time in life I got the opportunity of winding a debate. Why should I be given a different treatment ?

I am saying deliberately that it is not charged to the Andhra Region. That is what you said.

Sri J. V. Narasinga Rao :- You have misunderstood. That there are complaints is a common thing. There are some misunderstandings. How can I say against specific wording.

Dr. T. V. S. Chalapathi Rao :- Here it is stated only to enable the State Government to comply, the accelerated development programme during the IV Plan, the Central Government will give suitably the loan to the extent of unspent surplus as on 31-3-1968 which would be a charge on the Andhra Region. I emphatically refute it. It is not open, with due respect, to Indira Gandhi or to Brahmananda Reddi or both put together to charge Andhra Region. We are not going to accept it The amount of Rs. 17 crores was given as an additional loan. Rs. 28-34 crores and 2/3rd of 17 crores will come to Rs. 39-67 crores. Why should Andhra Region be charged arbitrarily or in an exparte manner of this huge amount ? We are prepared to sacrifice provided integration is going to be saved and I submit that integration should be saved only when Mr. Brahmananda Reddi steps down. In the absence of that, what right he has got to say that Andhra Region should pay these Rs. 40 crores. Therefore we refute. We are not accepting. Bhargava created a new proplem regarding the fair share of the development expenditure. Fair share also is settled here. I dno't know why R. Venkatraman said

Item 2. Telangana Surpluses. Sri R. Venkatraman may discuss the question of working of the fair share in the plan outlay for Telangana with the Chief Minister and. Chairman of the Regional Committee very early and assist resolve in this matter.

According to Bhargava Mr. Chokka Rao agreed that fair share is 2 : 1. 2 Andhra and 1 here. On page 26 Bhargava himself wrote it I will read it here. There must be an end for all these controveries. It has to solve one problem. We have created 4 problems. At this rate how is it possible to save integration ? That is my submission Page 26. Bhargava Committee Report:

The fair share of Telangana in the amount available for expenditure on development has always been allowed for by us. So no question can rise after taking into account the revenue deficit in making this Andhra surpluses.

Mr. Speaker :- Please conclude.

డా. టి. వి. యస్. చలపతిరావు :- భార్గవా ఇచ్చినటువంటి 28 కోట్ల 34 లక్షలను - ఆంధ్రప్రాంతానికి చెందిన మేము అంగీకరించటంలేదు. కాన్స్టిట్యూషన్ ఆర్టికల్ 275 క్రింద ఫైనాన్స్ కమీషన్‌వారు టైమ్ టు టైమ్ ఇచ్చింది 56 కోట్లు ఉంది. ఆర్టికల్ 275 క్రింద ఇచ్చే గ్రాంట్ టు మీట్ ది రెవిన్యూగేప్. ఆ రెవిన్యూగేప్ సెకండ్ ప్లాన్ పీరియడ్‌లో 20 కోట్లు, థర్డుప్లాన్ పీరియడ్‌లో 36 కోట్ల 70 లక్షలు ఇచ్చారు. ఈ 56 కోట్ల 80 లక్షలు అయిపోయిన తర్వాత ఇక డెఫిసిట్ ఎక్కడ ఉన్నది ? అందులో 2 : 1 ఇచ్చారు. 19 కోట్లు ఇచ్చారు. ఆ 19 కోట్లు, 22 కోట్లు తీసివేస్తే మిగిలింది 9 కోట్ల రు.లు. హెడ్‌క్వార్టర్స్ రీజియన్ ఉంది అంటే అదికాదని అన్నారు. ఆ సందర్భంలో నేను ఎకౌంటెంట్ జనరల్‌గారికి లెటర్ వ్రాశాను. వారు 5-9-70 న నాకు రిప్లయి ఇచ్చారు. అందులో ఈ విధంగా ఉంది. I am directed to invite a reference to your letter and to state that broad analysis of receipts and expenditure relating to Andhra and Telangana Headquarters and transferred entries is being given to Andhra Pradesh Government by my office every year. (Please note every year), and that complete information is available with the Finance Department of Andhra Pradesh Government who had been dealing with the allocation of figures. In these circumstances, I kindly request you to obtain the same from them. అని అన్నారు. నేను వెంటనే ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ స్పెషల్ సెక్రటరీకి, ఫైనాన్స్ సెక్రటరీకి వ్రాస్తే - వారు ఇంతవరకు ఇన్‌వర్మేషన్ ఇవ్వకపోగా - It is not a region. It is only an account అన్నారు.

Mr. Speaker :- You made your point very clear.

T. V. S. Chalapati Rao :- Before I resume my seat, the figure Rs. 28 34 crores is not correct. It is not binding on Andhra Region.

Mr. Speaker :- It is not binding on you. But the people who are in a position to deliver the goods. They have to accept.

Dr. T. V. S. Chalapati Rao :- Who are the people ?

Mr. Speaker :- That is the Government.

Dr. T. V. S. Chalapati Rao :- Where is the Government.

గవర్నమెంట్‌కు మెజారిటీ ఉన్నదికనుక మీరు గవర్నమెంట్‌ను క్వశ్చన్ చేయడానికి వీలులేదు. They are the people to deliver the goods అని వారు అంటున్నారు. ఇవాళ [illegible] - Back benches in frank mood అని వ్రాశారు. అక్కడ ఉన్నటువంటి [illegible] అందరూకూడ వారి పనులను చేయించుకోవడానికి మంత్రులను ప్రెషర్ చేస్తున్నారు, గాని, ఎవరూకూడ ఆ మంత్రులు చేసింది సరైనదని [illegible]. మొన్న వారి మీటింగ్‌లో సందేహాస్పదాలు అయినవి.

Mr Speaker - That is what happens in every democracy and they are bound to do

Dr T V S. Chalapathi Rao - I am bound by this

Shri A. Madan Mohan (Siddipet) - Mr Speaker, Sir After hearing the views of various Honourable Members, I feel that the 8 point programe of the Prime Minister looks as though a patient is suffering from typhoid and it is diagognised as if Malaria and medicine is administered Actually it has not created any impact on the minds of Telangana people Not only that It has no legal vaitdity nor clothed with statutory sanction After all these various committees set up by the Prime Minister on the 8 point Programme, have no legal or statutory sanctity They are only meant to divert the attention of the people of Telangana Region Without fear I may Day that people are not going to be diverted or misguided by various committees and technicalities that are being provided and discussed in these committees on the functioning of the Regional Committee it has been the experience of the people of Telangana and also the members of this House both past and present, that it is the most ineffective institution Its own decisions were not implemented by the Government It is not fair to say that the then members of this Assembly or the present members have not submitteed reports It is not as though only after the agitation has taken place that they are coming forward with the reports. Actually lorry loads of reports have been worked out and even placed before the Government Serious lapses in respect of service, surpluses and other injustices were brought forth to the notice of the Government The unfortunate part of this is that this Government was behaving callously and most indifferently to the aspirations and also towards the people of Telangana All these problems have not come all of a sudden and overnight This has been the accumulation of the past 13 years For the past 13 years, this area has been totally ignore and negleted Whether it is wilful or deliberate or intentional or otherwise, people have lost their patience They don't have the patience to look into that What people of Telangana now feel is that integration means exploitation. It is not as though they are saying it emotionally This matter was discussed both inside the House by members and also by the intellectuals belonging to this region and that region as well They have come to a dispassionate understanding that the peaceful separation only would create and build up emotional integration They became blind to the fact

As far as separation is concerned in one breath, we place that Andhra State has been separated from Madras I say it was not the language that created hatred It is not the language that actually binds the people together. It is something else Even between the people speaking the same language these gross injustices are not to

lerable. If people of Andhra had demanded for a separate State from the Composite Madras State it is not on the language formula, it is not on the ground of language or the two different languages. It is because they were exploited in the Composite Madras State. They thought for it and they got it rightly. Similarly the people of this region who have been exploited are asking for a separate State. In whatever manner the Government may try to garb and clothe it, it is a reality and a hard fact of life. So they demanded a separate state for the injustices done by the Andhra People.

శ్రీ జె. వి. నరసింగరావు :- అధ్యక్షా, ఇరుపక్షాల సభ్యులు వారివారి అభిప్రాయాలు తెలిపారు. ఈ 8 పాయింట్ ప్రోగ్రామ్‌కు ప్రైమ్ మినిస్టర్‌గారికి అధికారం ఉన్నదా - అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో 20 ఫిబ్రవరి 56 నాడు జంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ జరిగినది. ఆ ఎగ్రిమెంట్ తర్వాత పార్లమెంట్‌లో పెట్టబడింది.

Dr. T. V. S. Chalapathi Rao :- A direct reference has been made to the Chief Minister to solve this in a political fashion

శ్రీ జె. వి. నరసింగరావు :- ఈ సమైక్యతను కాపాడటానికి - స్టేట్స్ రిఆర్గనైజేషన్‌కు సంబంధంగా ఏ ప్రశ్నలు వచ్చినా, వాటిని సరిగా సవరించవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వముపైన ఉంది. We had already replied to what you said that he is not going to oblige anybody.

Dr. T. V. S. Chalapati Rao :- Who is the authority to reply ?

శ్రీ జె. వి. నరసింగరావు :- వారు రిప్లయి యిస్తూ అయిటమ్ '46 అఫ్ ది కరెంట్ లిస్ట్ ప్రకారంకూడ మాకు అధికారం యున్నది. స్టేట్స్ రిఆర్గనైజేషన్‌యాక్టు ప్రకారంగా ఏ రాష్ట్రాలు అయితే వచ్చినవో అవి సక్రమంగా పనిచేస్తున్నవా, దానిలో కలిగిన సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించవలసిన బాధ్యత మాపైన ఉన్నదని చెప్పారు. తమ అందరికి తెలుసు. ఆర్టికల్ 371 ప్రకారంగా గవర్నర్ స్పెషల్ రెస్పాన్సిబిలిటీకూడ; ఈ రీజినల్ కమిటి సరిగా ఫంక్షన్ చేస్తున్నదా ? తెలంగాణాకు ఏవైనా అన్యాయాలు జరుగుతున్నవా ? అక్రమం జరుగుతున్నదా, ఒప్పందానికి వ్యతిరేకంగా అవుతున్నదా అని చూడవలసిన బాధ్యత యున్నది. Entry 76 residuary entry 97 read with Article 73 of the Constitution gives ample powers to Government of India. దీనిచరిత్ర గురించి నేను ఎక్కువ మనవిచేయవలసిన అవసరంలేదు. నరసారెడ్డిగారు చెప్పారు. ఏ తీరుగా ఈసమస్య జరుగుతూవచ్చేది, ఇక్కడ సర్‌ప్లస్ ఎంత అనేవిషయం మన ఒప్పందంలో ఏయొక్క నిర్ణయం ప్రకారం ఈ తీరుగా చేయాలని చెప్పలేదు. కాని that began growing మొదలు ఒప్పందంలో లేనిది, తరువాత పైవాన్స్‌వారు ఒక నివేదిక సమర్పించారు. దానిప్రకారం రీజినల్ కమిటీవారు ఒప్పుకున్నారు. ఆ చరిత్రలోకి నేను పోదలచుకోలేదు. తుది

పరిష్కారానికి యిప్పుడు మార్గం రావడానికి కారణం అంతా తమందరికీ తెలిసినదే. దీనికి పూర్వం 19 జనవరి 69 నాడు ముఖ్యమంత్రిగారు అందరు నాయకులను సమావేశ పరిచారు. వారంతా కూర్చుని ఏకగ్రీవంగా కొన్ని నిర్ణయాలు తీసుకుంటూ, అప్పుడు ఎవరైనా ఆడిటర్ జనరల్ సంబంధించిన వ్యక్తి వచ్చి పరిష్కారం చేయాలి అన్నారు. వారువచ్చి ఆ లెక్కలు తీశారు. 34 కోట్లు అయిపోయినాయి. దాని తరువాతకూడా మిత్రులు తృప్తి పడలేదు. ఇక్కడ పరిస్థితులన్నీ ప్రధానమంత్రి గారికి తెలిసిన తరువాత వారు ఈ విషయాలన్నీ లోక్‌సభలో 11-4-69 నాడు ఒక స్టేట్‌మెంట్ చేశారు. చేసి ఈ పద్ధతిగా దీనికి పరిష్కారమార్గం అని అన్నారు. ఇక్కడనుంచి పోయిన మిత్రులతో, రాజకీయపార్టీ మిత్రులతో ఎంతోమందితో కలిశాము అనికూడ ఆ స్టేట్‌మెంట్‌లో వ్రాశారు. ఇక్కడనుంచి ఎంతోమంది మిత్రులు వెళ్ళారు. అందరి అభిప్రాయాలను తీసుకొన్న తరువాత ఈ నిర్ణయాలకు వచ్చారు. సర్‌ప్లస్ వరకు ఒకేఒక పరిష్కార మార్గం ఉండె. ఆడిటర్ జనరల్ యిచ్చినదికూడ మనం ఒప్పుకోలేము. అగ్రిమెంట్‌లో ఏమి ఉన్నది, తరువాత జరిగింది ఏమిటి ? దానిభావాలు ఏమిటి అనేవిషయాన్ని కూలంకషంగా నిర్ణయం చేయాలంటే-అటువంటి అధికారం ఉండాలనే ఉద్దేశ్యంతో సుప్రీమ్ కోర్టు జడ్జిని నియామకం చేశారు. ఇతర ముఖ్యులు, ఒక ఆర్థికవేత్త, యింకొక లీగల్ ఎక్స్‌పర్టు వారంతా కలిసి అభిన్నాయం లేకుండా 11-4-69 నాడు లోక్‌సభలో గవర్నమెంట్ ఆఫ్ యిండియా రిజల్యూషన్ స్టేట్‌మెంట్ చేసిన తరువాతనే 22-2-69 నాడు భార్గవా కమిటీ నియామకం జరిగింది. తరువాత 19-4-69 నాడు ముల్కీరూల్స్ గురించి వాంఛూ కమిటీ: భార్గవా కమిటీవారు ఒకనిర్ణయం తీసుకున్నారు. సర్‌ప్లస్ మార్చ్ అప్ 31-3-68. — నేను చరిత్రఅంతా చెప్పగలుగుతాను. కాని యిప్పుడు అది అనవసరం. దీనికి కారణం ఏమి అనేదికూడ చెప్పగలుగుతాను. 31-3-68 నుంచి 28 కోట్ల 34 లక్షలు సర్‌ప్లస్ అని నిర్ణయించారు. తరువాత యిన్ని సంవత్సరాలవరకు ఈడబ్బు యిక్కడ ఉపయోగపడలేదనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రిగారు 45 కోట్లు యిక్కడ ఖర్చు చేయాలి అన్నారు. భార్గవా కమిటీవారు ఏదైతే సూత్రాలు చూపెట్టారో ఆ ప్రకారంగా [illegible] పెట్టారు. [illegible] పైవుసుందికూడ [illegible] చేస్తున్నాము. [illegible] 70, 70-71 లో. దీనిపైన [illegible] ఖర్చుకూడ చేయ [illegible] ప్రయత్నిస్తున్నాము. తెలంగాణా డెవలప్‌మెంట్ కమిటీ ఒకటి నియామకం చేశాము. అది రెండుసార్లు సమావేశం అయింది. ఇంప్లిమెంటేషన్ కమిటీ మూడు సమావేశాలు అయింది. వీరు చెప్పినవన్నీ తెలంగాణాకు సమగ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్లాన్ ఏ తీరుగా ఉండాలని ఈ ప్రోగ్రామ్ నాలుగవ ప్రణాళికలో చేర్చడానికి, ప్రయారిటీ సెక్టార్స్ యిరిగేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్, సాయిల్ కన్సర్వేషన్, కమ్యూనికేషన్స్ పైటప్పైన 287 లక్షల డబ్బు ఖర్చుఅయితే బాగా ఉంటుందని అను కొని వారు పరిశీలిక యిచ్చారు. నాలుగవ ప్రణాళికలో ఏ పద్ధతిగా వెనుకబడ్డ ప్రాంతా

లను అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందనే విషయంకూడ పరిశీలనలో ఉంచి ఒక టెక్నికల్ కమిటి ఎక్స్‌పర్టు ఏకసభ్యత్వంతో ఏర్పాటు చేయబడింది, కొద్దిదినాలలోనే వారు కార్యక్రమం చేతికి తీసుకుంటారు. ఈతీరుగా భార్గవ కమిటీవారు కేటాయింపులో దానిని మనం అంతా ఒప్పుకొని ఈ సమస్యకు తుదిపరిష్కారం చేసుకోవడం చాల అవసరమని మనవిచేస్తున్నాను. రాజకీయ దృక్పథంతో ఏవో లాభాలు పొందాలని ఎవరు అనుకొన్నా అది సమంజసం అయినదికాదు. మనరాష్ట్రం దృష్టితోనేకాదు. మనదేశ సమైక్యత దృష్టితో కూడ ఈ విషయాన్ని ఆలోచించవలసిన బాధ్యత మన అందరిపైన యున్నదని మీ అందరితో మనవిచేస్తున్నాను. డెలిగేషన్ ఆఫ్ పవర్స్, కార్యక్రమాలు జరపడానికి ఏ పద్ధతిగా పోవాలని వారు అన్నారు. దానిని గురించి మేము చేసి, కార్యక్రమం, మేము యిచ్చిన నివేదికలో వివరాలు యివ్వబడినాయి. అడిషనల్ చీఫ్ సెక్రటరి అపాయింట్‌మెంట్ పి. డబ్ల్యుడి. లో కొన్ని పవర్స్ యివ్వడం యిచన్నీ జరిగినాయి.

శ్రీ టి. వి. యస్. ఛలపతిరావు :- వారు యిచ్చిన రిపోర్టు ప్రకారం.—

The performance is very poor. I am extreremely sorry.

Sri J. V. Narasinga Rao :- It is not at all poor. We have immediately allocated funds and we have done everything possible. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ గురించి వాంఛూ కమిటి రిపోర్టు రాకపూర్వమే దానిపైన యిక్కడ ఆచరణ ఆరంభం అయింది. అందరికి తెలిసిన విషయమే. కలెక్టరులద్వారా స్థానికులనే నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలకు తీసుకోవడం జరుగుతున్నది. ఎంతోమంది స్థానికులు ఎన్నికైనారు. ఇప్పుడు యింకొక క్రొత్త పరిస్థితి ఏర్పడింది. దానినికూడ నేడే మధ్యాహ్నం ఆలోచిస్తున్నాము. ముల్కీరూల్స్ రివైవ్ అయినాయని. సర్వైవ్ అయినాయని ఏదైతే హైకోర్టు జడ్జిమెంట్ వచ్చినదో, దానిని సభ్యులందరికి ఆ కాపి ఇప్పించాము దాని విషయం కూడ నిర్ణయాలు తీసుకోబడుతవి. ఇంప్లిమెంటేషన్‌లేదు అని ఏదైతే అంటున్నారో దానివిషయమై నేను ఒకటిమాత్రం మనవి చేయదలచుకొన్నాను. 3,556 గెజిటెడ్ ఆఫీసర్లలో 2,000 ఎక్కువగా యింటిగ్రేషన్ అయిపోయింది. 1,166 ఉంటే యింజనీర్స్‌కు సంబంధించి 6,7 వందలు ఉన్నవి, వాటికికూడ పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తూనేఉన్నాము. 16,081 నాన్‌గెజిటెడ్ దానిలో 83 ఎంకోష్మెంట్ డిపార్టుమెంట్‌వి మిగిలిపోయినవి. మిగతావి అన్నీ యింటిగ్రేషన్ అయిపోయినవి అని మనవిచేస్తున్నాను. రెవ్యూకమిటి కార్యక్రమాలుకూడ జరుగుతున్నాయి. దానిలోకూడ వారు ఏ ఏ నిర్ణయాలు చేస్తున్నారో అవన్నీ ఆచరణలో పెట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాము. అంతా కలిసి మాట్లాడుకొని 19 జనవరి 69 నాడు ఒకనిర్ణయం తీసుకొన్నాము. Nothing should therefore be done which would in any way lead to fissiparous tendency in our society. Therefore we vehimently and unequivocally condemn the slogan that is raised in certain quarters for the creation of separate Telangana State we firmly resolve to do

political persuassions, bend all our energies towards having quicker development and fuller integration of our State Andhra Pradesh holds a pre eminent position in the map of India In order to be able to contribute our own share to the national integration of the country it is of paramount importance that within our own State we achieve full unity

Dr T V S Chalapathi Rao · Disown Bhargava Committee

శ్రీ కె వి నరసింగరావు - టిక్ ఓన్ అంటే - త్రికరణశుద్ధిగా సంతకం పెట్టిన తరువాత లేదు అని అనే అచారంఉంటే యింకచేనికి శాన్‌క్టిటి ఉండేది. స్టేట్ అడ్వయిజరి కమిటీనుంచి వచ్చిన వాటిలో 878 సెంట్రల్ అడ్వయిజరి కమిటీకి రిఫర్ చేస్తే 869 లో వారి ఒపీనియన్స్ వచ్చినవి దానిలో 112 మాత్రం వారు యాక్సెప్ట్ చేశారు దానిలో 86 యింప్లిమెంట్ చేయబడినవి 17 మాత్రం పెండింగ్‌లో ఉన్నవి. 2722 నాన్‌గెజిటెడ్ దానిలో అర్హ్ని వారికి పంపబడినవి వారు 448 ప్లీన్‌మాత్రం యాక్సెప్ట్ చేశారు. 406 అమలులో పెట్టబడ్డవి ఉత్తీరుగా సాధ్యమైనంతగా ఈసమస్యను పరిష్కారం చేసుకోవాలని, ఏమైనా అపోహలు కలిగినవో అవి లేకుండా చూడాలని సర్వ విధాల ప్రయత్నం చేస్తున్నాము. అది అందరిపైన బాధ్యతయున్నదని మనవి చేస్తున్నాను ఇంకా ఏమైనా లోపాలుఉంటే మనం చర్చించుకోవచ్చు ప్రయత్నం చేయవచ్చు.

Mr Speaker In the evening Two Hours discussion on the Distribution of Banjar lands and One hour discussion on the problems of Electricity will be taken up

House adjourned to 4 P M this afternoon

(The House then adjourned to meet at Four of the clock)

(The House reassembled at Four of the clock)

(Mr Speaker in the chair)

## DISCUSSION ON DISTRIBUTION OF BANJAR LANDS AND FOREST LANDS

Mr Speaker - The house will now take up discussion on the distribution of Banzar Lands and Forest Land.

శ్రీ భూంరావు (బోధన్) - అధ్యక్షా, ఈ బంజరులాండ్స్ అతిత్వరలో రైతు లందరికీ, భూమిలేని రైతులందరికి పంచుతామనీ ముఖ్యమంత్రిగారితో సహా రెవిన్యూ మంత్రిగారు అందరూ మాటిమాటికి శాసనసభలో చెబుతూకూడా, ఆ కార్యక్రమాన్ని సక్రమమైన పద్ధతిగా, రైతులకు ఉపయోగపడేటట్లుగా, వారిబాధను దూరంచేయటానికి సరియైన చర్యలు తీసుకోవడంలేదు అంతేకాదు మంత్రులు జిల్లాలకు టూర్స్ వచ్చి నప్పుడు - వాళ్ళ వద్దానికి వెంపిక భూస్వాములకు భూములు దక్కకుండాపోతాయేమోనని

వారికి యిబ్బందులు కలుగుతాయేమోనని ఆఫీసర్ను పిలిచి యీ కార్యక్రమం విషయంలో తొందరపడవద్దని, వారికిచెబుతూ, సరియైన చర్యలు వారిని తీసుకోనివ్వడంలేదు.

మరొకవిషయమేమంటే - యీ హడావుడి పంపకాలలో, మధ్యమధ్య ఈకార్యక్రమాన్ని చేస్తూ, ఆపేస్తూవుండడంవలన, పదిసంవత్సరాలబట్టి రికమెండ్ చేసినప్పటికి; పూర్తి కాని కేసులు ఎన్నోవున్నాయి. ప్రతిసారి రైతులు అప్లికేషన్ పెట్టుకోవడం, ఆఫీసులచుట్టూ తిరగడం, యీవిధంగా ఎన్నో కష్టాలకు, నష్టాలకు గురికావడం జరుగుతున్నది. ఈవిధంగా, ఆఫీసర్లు భూమిలేనివారికి భూములను పంచాలని నిర్దుష్టంగా నిర్ణయం తీసుకున్నప్పటికి, వారికి అనేక ఆటంకాలు వస్తున్నవి. ఈమధ్యనే మన రెవిన్యూ మంత్రిగారు బాన్సువాడ వచ్చినప్పుడు, ఆ తాలూకాలో ఒకభూమి, యింతకు ముందు పట్టాభూమివుంటే, ఆయన ఆ పట్టాకు అర్హుడుకాడని, వానికి పట్టాయివ్వకుండా వాపసుచేస్తే, రెవిన్యూమంత్రిగారు ఆఫీసర్‌ను పిలిచి, 'ఏమయ్యా. ఆయనకు వున్న భూమి, వాస్తవంగా వారికుటుంబానికి సరిపోదు: వారికుటుంబం నాలుగుభాగాలు అయిపోయింది: ఆ వ్యక్తికి యీ భూమి యివ్వాలి: వారు పేదవాడు: నువ్వుచూడలేదు, వారియింటిలో తడికలు కట్టుకున్నారు' అని యీవిధంగాచెప్పి, ఆ వ్యక్తికి ఆ భూమిని యివ్వమని. యీవిధంగా భూమివున్న వ్యక్తులకే భూములను రికమెండ్ చేస్తున్నారు. దీనివలన ఆఫీసర్లు వాస్తవంగా, భూమిలేని ప్రజలకు భూములు యివ్వడానికి భయపడుతున్నారు. వారు మనస్ఫూర్తిగా గవర్నమెంటు భూములను ఎవరి పొసెషన్‌లో వున్నవో వారినుండి ఆ భూములను వాపసు తీసుకుని, భూమిలేనివారికి యివ్వడానికి భయపడుతున్నారు.

అదేవిధంగా, మొన్న కామారెడ్డిలోకూడా ఒక వ్యవహారం జరిగింది. శాసనసభలో మిత్రుడు మధుసూదనరెడ్డిగారు స్వయంగా ఒక భూమివున్న ఆసామికి గవర్నమెంటు భూమి ఎలాట్ చేస్తున్న సమయంలో ఆఫీసర్లుకు ఆయన చెప్పుతున్నాడు: కాని భూమి వున్నవారికే అక్కడ భూములు దొరుకుతున్నాయితప్ప, పేదరైతులకుమాత్రం, ఆఫీసర్లు భూములు యివ్వాలనుకున్నప్పటికీ, వారికి యివ్వనివ్వడంలేదు. మంత్రులు ఉపన్యాసాలలో మాత్రం భూములను పేదలకు పంచుతున్నామని చెబుతున్నారు.

ఇంకొకటేమిటంటే - యీ భూములలో పట్టాలు యిచ్చేవారికి, కనీసం మూడు సంవత్సరాలలోపల దానిని సాగులోకి తీసుకురావాలనే ఒక నిబంధన పెడుతున్నారు. ఈ మూడుసంవత్సరాలూ వారు రెవిన్యూ చెల్లించవలసిన అవసరం లేకుండా వారికి యీ భూములు పంపకం చేయడంకూడా అవసరం.

ఇంక హరిజనులకు ఇళ్ళస్థలాల నిమిత్తం భూములు యివ్వడం విషయమున్నది. ఎక్కడయినా గవర్నమెంటు భూమిగనుక లేకపోయినట్లయితే, అక్కడభూమి [illegible]ం కొనిఅయినా వారికి యివ్వాలని ఒక ప్రొసీజర్ వుంది. కాని, యిందులో వస్తున్న యిబ్బంది ఏమిటంటే - ఖరీదులు పెరిగిపోవడం, పట్టేదార్లకు సక్రమంగా ప్రతిఫలం

రాకపోవడంవలన, చాలామంది అమ్మకానికి సిద్ధంకాకపోవడంవలన కూడా భూములు దొరకడంలేదు. అందువలన, ఆ గ్రామాలలోవుండే పరిస్థితులనుబట్టి, అక్కడవుండే రేట్లనుబట్టి, ప్రతిఫలం నిర్ణయించి, అతిత్వరగా వాటిని వారికి అందజేస్తే, వారు అమ్మడానికి ముందుకురావడానికి అవకాశముంటుంది: హరిజనులకు ఇళ్ళస్థలాలు దొరికే అవకాశంకూడా కలుగుతుంది.

తరువాత, తాలూకా ఎసైన్‌మెంట్ కమిటీ అన్నారు. స్థానిక శాసనసభ్యులు, తహసిల్దారు, ఆర్. డి. ఒతో యీ ఎసైన్‌మెంట్ కమిటీస్‌ను ఏర్పాటుచేశారు. కాని, వాస్తవంగా అవి నడవడంలేదు. ఇదిఒక రెప్యూకమిటీగా తయారైనది తప్ప, అక్కడ వాస్తవంగా ఏమిజరుగుతున్నదో, ఏమిజరుగవలయునో అడిగి తెలుసుకునే పరిస్థితి వుండడంలేదు. ప్రభుత్వం, యీ కమిటీ అడిగిన ఇన్‌ఫర్‌మేషన్ వారు తప్పకుండా యివ్వాలని యిన్‌స్ట్రక్షన్స్ పంపించాలి. శాసనసభలో యిటువంటి విషయాలు తీసుకువచ్చినప్పుడు ఇండివిడ్యువల్ కేసెస్‌వుంచి చెప్పమంటారు. అక్కడ ఆ కమిటీస్‌తో వివరాలు అడిగి తెలుసుకునే పరిస్థితి వుండడంలేదు. అందువలన నేను మనవిచేసేదేమంటే - ఏఏ గ్రామాలలో ఎవరెవరికి భూములు యిచ్చారో, ఆ భూమి నంబర్లు, ఆయాభూములపై ఎందరు అప్లికేషన్స్ యిచ్చారో, వాటికి ఎవరు అర్హులో, ఒక డెసిషన్ తీసుకుని, ఆగ్రామాల వారీ లిస్టు పదిహేను రోజులలో సభ్యులందరికీ అందజేయమని మీరు రెవిన్యూ ఆఫీసర్సుకు యిన్‌స్ట్రక్షన్స్ యివ్వాలి. ఆటువంటి లిస్టు వున్నప్పుడే వాస్తవంగా, న్యాయాన్యాయాలుజూసి, ప్రభుత్వానికి మేము చెప్పడానికి, ప్రభుత్వం చర్యతీసుకోవడానికి అవకాశముంటుంది. అధ్యక్షా, ఆ రకమైన అవకాశం కల్పించమని రెవిన్యూమంత్రిగారిని మీద్వారా నేను కోరుతున్నాను.

ఇంక, ఈ భూములు పంచుతున్నామనేపేరుతో సంవత్సరానికొకసారి లిస్టు తయారుచేయడం, రిజెమెంట్ చేయడం, ప్రజలు ఆఫీసులచుట్టూ అనవసరంగా తిరగడం, విపరీతంగా ఖర్చుపెట్టడం జరుగుతున్నది. దీనిని అరికట్టడానికిగాను, అసలుపట్టా యిస్తున్నారా, లేదా ? ఇవ్వకపోతే ఏ కారణాలవలన యివ్వడంలేదు: అతను అర్హుడు కాకపోతే ఏ కారణాలవలన అర్హుడుకాడు, అనేది ప్రభుత్వం ఒక నోటీసుద్వారా వారికి తెలియజేయాలి. ఆ విధంగా చేసినప్పుడు, వారు అనవసరంగా ఆఫీసులచుట్టూ తిరిగి, ఖర్చుచేయవలసిన అవసరం తప్పుతుంది. ప్రజలకు యిబ్బందులు తొలగుతాయి. లేకపోతే సామాన్యప్రజలు చాలా బాధలకు లోనవుతున్నారు. ఈ పరిస్థితులన్నీ దృష్టిలోకి తీసుకుని, యిటువంటివాటినన్నీ సవరించి, సామాన్యప్రజలకు పట్టాలు యివ్వడానికి ప్రభుత్వం పూనుకొనవలసినదిగా నేను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్లాపూర్) :- అధ్యక్షా, ఈ బంజరుభూముల పంపకం ఈ కార్యక్రమమేగనుక సక్రమంగా జరిగితే వాస్తవంగా చాలా పేదవారు్వలకు యిది వుపయోగపడుతుందని అనుకుంటాను. సంతోషిస్తాను. కాని, యీ పంపకం

యొక్క ఉద్దేశం ఎంతవరకూ నెరవేరుతున్నది, దున్నేవానికే భూమి ఎంతవరకు దక్కుతున్నది ? అనేది ఒకసమస్య. ప్రభుత్వం 23 లక్షల ఎకరాలు పంపకమైనదని లెక్కలు చెబుతున్నది. ఈనాడు గ్రామాలలో 40, 60 పర్సెంట్ గ్రామాలలో లాండ్ లెస్ పూర్ వున్నప్పుడు. యిది మహాసముద్రం లో నీటిబొట్టువంటిది. ఇన్నిసంవత్సరాల పరిపాలన తరువాత. సోషలిస్టిక్ పాటర్న్ ఆఫ్ సొసైటీ నిర్మిస్తున్నామని. భూస్వామ్య విధానాన్ని రద్దుచేస్తామని, దున్నేవారికే భూమి యిస్తామని ప్రచారం చేసుకుంటున్న ఈ ప్రభుత్వం 23 లక్షల ఎకరాల భూమి పంచామని యిప్పుడు చెబుతున్నది. యీ కార్యక్రమం అంతా విజయవంతమైపోయిందన్నట్లు ప్రచారం చేసుకుంటున్నది. అది వాస్తవంకాదని మనవిచేస్తున్నాను. ఎ. ఐ. సి. సి. లో కల్టివబుల్ వేస్ట్‌లాండ్ అంతా పంచాలని తీర్మానం చేశారు. తీరా అక్కడకువెళ్ళిచూస్తే, కల్టివబుల్ వేస్ట్‌లాండ్ 13 లక్షల ఎకరాలు వున్నదని ప్రభుత్వలెక్కలు చెబుతున్నవి. ఈ వేస్ట్‌లాండ్ పేదలకు పంచకుండా ప్రభుత్వం ఎందుకు వుంచినట్లు ? దీనిని యీ ప్రభుత్వం నిజంగా పేదలకు పంచడానికి ఉద్దేశించినదా ? అంటే ఈ ప్రభుత్వానికి అలాంటి ఉద్దేశంలేదని చెప్పవలసివస్తుంది. భూమి పంచాలనే కార్యక్రమం రాజకీయ ప్రయోజనంకోసం జరుగుతున్నది. ఇది అభివృద్ధి నిరోధకుల రాజకీయ ప్రయోజనమా లేక ప్రజల ప్రయోజనమా అనేది యిక్కడ సమస్య. ఈ భూముల పంపకం పాలకవర్గ పార్టీ ప్రయోజనాల నిమిత్తం. భూస్వాముల ప్రయోజనాల నిమిత్తం జరుగుతున్నదనేది యీనాడు లెక్కలే తెలియచేస్తున్నాయి. భూములు భూస్వాములకు చెందుతున్నాయి. పట్టాలు పేదలకు చెందుతున్నాయి. పట్టా కాగితాలు పేదలకు యిస్తున్నారు కానీ భూస్వాములు భూములు వదలడంలేదు. భూస్వాములను తొలగించడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు. అక్కడ మంత్రులు హాజరై కాగితాలు పంపకం చేయడం - యిది మహోత్సవంగా జరుగుతుంది. భూములు భూస్వాముల చేతిలోనే ఉంటున్నాయి. మానుకోటలో 18 ఏండ్లనుంచి పేదరైతుల చేతిలో సర్టిఫికేట్లు వున్నాయి, యిప్పటికి ఆ భూస్వాములు అక్కడి పేదరైతులను ఆ భూములు అనుభవించనీయడంలేదు. అక్కడున్నవారు కాంగ్రెసుపార్టీ నాయకులు. ఇటీవలకూడా పంట నాశనం చేశారు. 18 ఏండ్ల తరువాతకూడా రైతులను అనుభవించనీయకుండా వుంటే ప్రభుత్వం దున్నేవారికే భూమి, భూమిలేని పేదలకు భూమియిస్తామని చెబుతుంటే ఎట్లా నమ్మగలం ? ఇబ్రహీంపట్నం తాలూకాలో ప్రభుత్వం బంజరుభూములుగా ప్రకటించినతరువాత ఆ భూములను పేదవారు ఆక్రమించుకుంటే, భూస్వాములు యిద్దరిని హత్యచేస్తే యీ ప్రభుత్వం ఆ హత్య చేసినవారిమీద కేసుకూడా పెట్టలేదు. హత్య చేసిన భూస్వాములు బయటవున్నారు, స్వేచ్ఛగా. రైతులుమాత్రం ఆ నేరానికి గురయ్యారు. నిత్యం దౌర్జన్యాలకూ. పెనాల్టీలకూ గురవుతున్నారు. 23 లక్షల ఎకరాలభూమి భూస్వామ్యుల చేతిలో వున్నది, లాపులీ కమిటీలు వేశారు. అవి పంక్షను చేయలేదు. తహశీల్దారులకూ, కలెక్టరులకూ ఎంతభూమి ఏ భూస్వాముల చేతిలో వున్నదో చెప్పమంటే ఆ సమాచారం యివ్వడం సాధ్యంకాదని నిరాకరించారు. ఆ భూమి, సర్వే

నంబరు రద్దుచేయాలని నిర్దుష్టంగా కోరితే అది సాధ్యంకాదన్నారు. ముఖ్యమంత్రిగారికి ఒక సూర్యాపేట తాలూకాకు చెందిన అనేక గ్రామాల లిస్టుకూడా జతపరచాను, ఏ భూస్వామి చేతిలో. ఏ సర్వేనెంబరు, ఎన్ని సంవత్సరాల క్రితంనుంచీ వున్నదీ అనేది. పట్టాచేయించుకున్న భూమికి యిప్పటికీకూడా రద్దుచేయడానికి అధికారవర్గం సిద్ధంగాలేదు. పంచినభూమి వాస్తవంలో పెద్దభాగం ప్రజలచేతిలో లేదు, భూమిలులేని పేదల చేతిలో లేదు. ఆ భూస్వాముల చేతిలోనే వున్నది. భూమి పంచామని యీనాడు యిక్కడవారు ప్రచారం చేసుకొంటు న్నారు. ఈ ప్రచారం ఎన్నికలకోసం, పార్టీ ప్రయోజనాలకోసం వినియోగించు కొంటున్నారు. ఇది భూస్వామ్య విధానం రద్దుకోసంకాదు. పేదలకు భూమినివ్వాలనే చిత్తశుద్ధితోగాని యీ భూమి పంపకం జరగడంలేదు. ఈనాడు భూమి పంపకం లాండ్ లెస్ పూర్‌కు భూమినిచ్చే ఉద్దేశంతో జరగడంలేదు. లక్షల ఎకరాలభూమి యీనాడు వేస్టులాండుగా గ్రామాలలో వున్నది. ఒకసారి భూమి యిచ్చినతరువాత భూస్వాములు వారిని నెట్టేసి భూమి వాపసు తీసుకుంటే పోలీసుకు తెలియజేస్తేకూడా - నల్లగొండ జిల్లాలోని ఒకగ్రామంలో ప్రభుత్వం చర్యతీసుకోలేదు. పదిసంవత్సరాలుగా పేదరైతు లను హరిజనులను అనుభవించకుండా భూస్వాములు చేస్తుంటే చర్యతీసుకోలేని యీ ప్రభుత్వం లాండ్ లెస్ పూర్‌కు భూమి పంపకం చేస్తామని - యిక్కడ ముఖ్య మంత్రిగారు గట్టిగా చెబుతుంటే అది తమ రాజకీయ ప్రచారంకోసం చేస్తున్నారుతప్ప మరొకటికాదు. భూమిలేనివారికి భూమి పంచుతామనే నినాదంపెట్టి. అవాన్ని గెలిచిసి, భూస్వాముల పెత్తనం క్రింద మరికొంతకాలం వారిని వుంచాలని ఉద్దేశంతో చేయవచ్చు కానీ, వాస్తవంలో దున్నేవారికి భూమి రావడంలేదు. భూస్వాముల ప్రాబల్యం కోసం అదుపులో పెట్టడానికికూడా యిది ఉద్దేశించినట్లు కనిపించడంలేదు. ఇప్పుడు ఒక భూస్వామి పదిపేండ్లక్రిందట అక్రమంగా ఆక్రమించుకొని పట్టాచేసుకుంటే మేము కలెక్టర్లుకూ, తహసీల్దార్లుకూ చెబితే వారు రద్దుచేయడానికికూడా నిరాకరించారు. సూర్యాపేట తాలూకాలో ఏపూరు మున్నగు గ్రామాలలో నల్లగొండ తాలూకాలోని ఎల్లాపురం మున్నగు గ్రామాలలో, గిరజాల గ్రామంలో యిటువంటి ఉదాహరణలు అనేకం వున్నాయి.- అధికారవర్గం నిరాకరిస్తున్నది - భూస్వాములను తొలగించి పేద రైతులకివ్వడానికి. పేరుకుమాత్రం పేదవానికి భూమియిచ్చినట్లు కాగితాలలో వుంటుంది. వీరువేసిన కమిటీల సంక్షోభంగు పార్సుగా తయారైంది. ఈనాడు మీరువేస్తే 23 లక్షల ఎకరాలు గురించి మరోసారి చెప్పాలంటే యిది మహాసముద్రంలో నీటిబొట్టువంటిది. కల్టివేబుల్ వేస్టులాండ్ గత మూడుసంవత్సరాలుగా ప్రభుత్వం 18 లక్షల ఎకరాల వరకూ వున్నదని ప్రకటించిన తరువాతకూడా ఒక్క ఎకరంకూడా లాండ్ లెస్ పూర్‌కు ముట్టినట్లులేదు. భూస్వాముల దగ్గరనుంచి మిగులుభూమి తీసుకొని పంపకంచేసే పరిస్థితి లేకపోతే యీ సమస్యకూడా పరిష్కారంకాదు. దానికి సిద్ధంగాలేమని ముఖ్యమంత్రిగారు

మొన్ననే ప్రకటించారు. 27 ఎకరాల మాగాణినుంచి తగ్గించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఈ సభలో వెల్లడిఅయిన సత్యం ప్రకారం, ముఖ్యమంత్రిగారు చెప్పేదానిప్రకారం, భూస్వామ్య వ్యవస్థను ఏమాత్రం తగ్గించడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదని తెలుస్తున్నది. ఎస్టేటు ఎబాలిషన్ అయినతరువాత భూస్వాముల చేతిలో 24 వేల ఎకరాలు భూమివున్నదని రెవిన్యూమంత్రిగారు చెప్పారు. రైతులచేతిలో ఎంతవుందీ అంటే చెప్పడానికి లెక్కలు లేవన్నారు. భూస్వామ్య వ్యవస్థను రద్దుచేయడానికి సిద్ధం అయినప్పుడే యీ బంజరుభూముల సమస్య, కల్టివబుల్ వేస్టులాండ్ పంపకం సమస్య జయప్రదంగా పరిష్కారమవుతుందితప్ప లేకపోతేలేదు.

హౌస్‌సైట్స్ విషయం వున్నది. సూర్యాపేట తాలూకాలో 90 పర్సెంటు కేసులు దాదాపు 15 ఏండ్లనుంచి పెండింగుగా వున్నాయి. వారి పార్టీకి చెందిన ముఖ్యమైన నాయకులు దీనికి అడ్డం వస్తుంటే ప్రభుత్వం ఆ భూములు తీసుకొని హరిజనుల కివ్వడానికి సిద్ధంగాలేదు. పదేండ్లనుంచి పెండింగులోవుంటే రెవిన్యూసెక్రటరీ రిపోర్టులో సింపుల్ ప్రొసీజర్సు ప్రకారం చేస్తామని చెప్పారు. అది ఏమిటి అంటే ఒకసంవత్సరం లోపులో యిచ్చే ప్రొసీజరన్నారు. అంటే యి వ్వదలచుకున్నా ఒకసంవత్సరం పట్టుతుందన్నమాట. సూర్యాపేట తాలూకాలో పదిగ్రామాలలో పదేండ్లనుంచి పడావు పడి వున్నాయి. హరిజనులకు ఇండ్లస్థలాలకు యివ్వటానికి సిద్ధంకాలేదు. ఎక్విజిషను చేయాలని, ఎవార్డు మంజూరై సిఫార్సుచేసిన కేసులలోకూడా పరిష్కారం చేయకుండా వుంచారంటే భూస్వాములను ఆ భూములనుంచి వెళ్ళగొట్టడానికి సిద్ధంగాలేరు. పేద ప్రజలకు యివ్వడానికి సిద్ధంగాలేరు అని తేలుతున్నది. పేదప్రజలు దుర్గంధములో నివసిస్తూ కృశించిపోతున్నారు.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :- అధ్యక్షా, కొత్తగూడెం తాలూకా పూర్వం పాల్వంచ సంస్థానాధీశుల పరిపాలనలో ఉండేది. అక్కడ ఎక్కువమంది జనం కోయలు. చాలా పేదవారు. వారి పరిస్థితినిబట్టి జమీందారులవద్ద సైరవీలు చేసుకుని పట్టాలు చేయించుకునేశక్తి లేక ఈరోజావరకు వారికి పట్టాలు రాలేదు. కొంతమందికి మాత్రం సేద్యంచేస్తున్నవి మాత్రమే ఇచ్చారు. తక్కిన భూములు అడవులుగావుంటే రిజర్వ్ ఫారెస్టుగా చేసుకోడానికి లైన్‌తీసి ముట్టుకోనివ్వడంలేదు. వాటిని కాన్సిల్‌చేసి ఇస్తామని అన్నారు. ఆవిధంగా పట్టాయిచ్చే విధానానికి ప్రభుత్వం చర్యతీసుకోడంలేదు. తరతరాలుగా కూలినాలి చేసుకుంటూ పెట్టుబడిపెట్టి వారికి షావుకార్లను గొడ్డూగోదా ఇచ్చి తీసుకోవడం - ఈవిధంగా పెట్టుబడిదారుల క్రింద నలిగిపోతున్నారు. ప్రతి క్షోయవానికి కనీసం 5-10 ఎకరాలు పట్టాయిచ్చే విధానం ఆ ప్రాంతంలో తీసుకోకపోతే చాలా అన్యాయం చేసినవారం అవుతాము. దుగ్గంపాడు, ఇల్లెందుల, కొత్తగూడెం తాలూకాలలో ప్రజలు చాలా అమాయకమైనవారు. వారు ప్రభుత్వం చదువుకోవాలని అన్నా చదువుకొనేట్లు లేరు. నాగలి దున్నేవానికి చదువు అన్నంపెడుతుందా అను

కుంటారు. వారికి సరియైన వసతులు కలిగించి పెట్టుబడి స్థోమతు కలిగించి ప్రతి కుటుంబానికి కనీసం 6-10 ఎకరాలు ఇచ్చే విధానం చూడాలి. కోయలు తండాలు లంబాడీలు, నాయకులు వంటి ఇంకా వెనుకబడిన వారున్నారు. వారు బహుకాలంగా తర తరాలుగా సేద్యం చేసుకునే భూములకు కూడా పట్టాలు ఇవ్వడంలేదు. కోయలకు ఇస్తు న్నారు కాని కోయల కంటె వెనుకబడిన కోయనాయకులు, ఎరుకలు, యానాది, లంబాడీ వంటి వారికి వారి స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వడంలేదు. ఇతరులకు ఇవ్వ కూడదనే శాసనం వుందని అంటున్నారు. ఇతర జాతుల స్వాధీనంలో ఉండే భూములకు పట్టాలిచ్చే పద్ధతి కావాలి. మలకలపల్లి, జగన్నాధపురం రోడ్డు ప్రక్కన ఉన్న కోయ గ్రామాలు, వాటికి ఎలక్ట్రిసిటీ సప్లయిచేసారు. ఇతర జాతులకు కూడా పట్టాలిచ్చే విధానం ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వల్లిగడ కోటయ్య :- అధ్యక్షా, ప్రభుత్వం బంజర్ల పంపకం గురించి పదే పదే ప్రకటనలు చేస్తూ అందరిని కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. వారు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. ఒకసారి ఇచ్చిన అంకెలకు ఏమీ సంబంధం లేదు ప్రతిసారి ప్రకటనలకు సంబంధించే కాదు. వారు ప్రకటించిన పుస్తకాలు చూచినా అట్లాగే కనిపిస్తుంది. 1953-54 లో ఆంధ్ర గవర్నమెంటు సర్వే చేసి ప్రకటించినప్పుడు 17 లక్షల ఎకరాల బంజరు ఉందని అన్నారు. తరువాత ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత ఒక ఇండిపెండెంటు సర్వే లోక సాధంగారు చేసారు. వారు మొత్తం 20 లక్షల ఎకరాలున్నాయి అన్నారు. హైదరాబాదు గవర్నమెంటు 1956లో ప్రకటించిన లెక్కల ప్రకారం జిల్లాలవారీగా చదువుతాను : మెదక్-7 లక్షల చిల్లర, నిజామాబాదు-8 లక్షల చిల్లర ——

మిస్టర్ స్పీకర్ :- టోటల్ చెప్పండి.

శ్రీ వల్లిగడ కోటయ్య :- కోటికిపైగా ఎకరాలున్నాయని హైదరాబాదు గవర్న మెంటువారు ప్రకటించారు. ఈరోజు లెక్కలు చూస్తే అంతా 28 లక్షల ఎకరాలుంటా యన్నారు. బంజరు అన్నప్పుడు ఎసెస్టుమెంటు, పోరంబోకు శాంక్షన్ స్పెషల్ లాండ్సు ఏ కేటగిరీని తీసుకుని మాకు అంకెలు చూపిస్తున్నారో తెలియడంలేదు. ఎసెస్టుమెంటుకే పరిమితం చేస్తున్నారా, దొంకలకు ఇస్తున్నారా, చెరువులు ఇస్తున్నారా, కుంటలు ఇస్తు న్నారా, పోరంబోకును ఇస్తున్నారా - ఇదేమి తెలియదు. గ్రేజింగ్ లాండ్సు కన్‌వర్టు చేస్తామని అన్నారు. వాటిని ఇందులో చేర్చారో లేదో ఆ విషయం చెప్పడంలేదు. ఇదంతా చూస్తే ప్రభుత్వం పేదప్రజలను సంతృప్తిపరచ-నికి జి. వో లు ఇష్యూ చేస్తు న్నట్లు ముఖ్యంగా కనబడుతుంది. దీనికి కేబినెట్ సమావేశమై ఒక బ్రహ్మాండమైన తీర్మానం క్రాష్ ప్రోగ్రాం అంటూ ఏర్పాటు చేసారు. వాస్తవానికి 1954 లోనే ప్రభుత్వ యాజమాన్యంలోని బంజర్లను పంపకం చేయాలని ఆనాటి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు నిర్ణయం తీసుకున్నారు. మొట్టమొదటసారిగా చీరాల ప్రాంతంలో గాంధేయ దెవలప్‌మెంటు చేసినందువల్ల లభించిన 18 వేల ఎకరాలను పంపకం చేయా

అని జీ. వో పాస్‌చేయడమే కాకుండా మిగతా బంజర్లనుకూడా ఇదేపద్ధతిలో చేయాలని అన్నారు. ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టరును ఏర్పాటుచేసి - చాలా ఇంటిగ్రిటీ, ఆనెస్టీ ఉన్న ధనరాజు అనే ఆయనను వేసి - రెండుమూడు సంవత్సరాలలో 18 వేల ఎకరాల బంజర్లను పంపకం చేసారు. ఇదేపద్ధతిని ఇప్పటివరకు అమలుచేసి ఉన్నట్లయితే ఇంత దూరం వచ్చేదికాదు ఈ సమస్య. చిక్కు ఏమిటంటే బంజర్లన్నీ ఉన్నవారు ఆక్రమించుకుని ఉన్నారు. వారిని తొలగించడం అసాధారణమైన పనిగా కనబడుతోంది. పేరుకు ఇవిక్షను అంటాము. వారు స్టే తెచ్చుకుంటారు. భూమికావాలనే పేదవాడు ఆర్. డి. వో వద్దకు కలెక్టరువద్దకు రివెన్యూబోర్డు వద్దకు హైకోర్టుకు పరుగులెత్తడం అసాధ్యం. ఎవరైనా ధనవంతుడుగా ఉన్నవాడు భూమిని ఆక్రమించినప్పుడు అతనిని ఇవిక్టుచేస్తూ సరాసరి ఎందుకు స్వాధీనం చేసుకోడానికి చర్యతీసుకోడంలేదు ? ఇవిక్టు చేస్తున్నామని నోటీసు ఇవ్వడమేకాని సరాసరి సేద్యం చేసుకునే పేదవానికి ఇవ్వడానికి ముందుకు రావడంలేదు. గ్రామాలలోఉండే కొంతమంది భూస్వాములు బంజర్లనేవి తనకు రావడానికి సావకాశంలేదు కాబట్టి అమాయకులైన వారిని కేటాయించి వారికి రెండున్నర ఎకరాల చొప్పున కేటాయించి భూములను లోపాయికారీగా రిజిష్టర్ చేయించుకుని వందల ఎకరాలు సంపాదించుకున్న మిత్రులు చాలామంది ఉన్నారు. దేశంలో ఏదోవిధంగా పేదవారిని తృప్తిపరచారని కాకుండా వాస్తవంగా మనంచేసే కార్యక్రమం ఏమిటి ? కేష్ ప్రోగ్రాం జి. వోలో ఏమిచెప్పారు ? ప్రతిగ్రామంలోను పట్టాలు ఇవ్వడానికి అనువైన భూమి ఎంతఉందో ప్రకటించాలని అన్నారు. నేను అడుగుతున్నాను. ఏ గ్రామంలోనైనా ఇంత ఎసెస్టువేస్టు ఉంది, ఇంత పోరంబోకు ఉంది. డొంక ఇంతవుంది, కుంటలక్రింద ఇంతవుంది, ఎబాండన్డు టాంక్స్‌క్రింద ఇంతవుంది. ఇంత విస్తీర్ణం కలిగిన భూమి విడుదల చేయడానికి అవకాశం ఉందని ఒకగ్రామంలోనైనా పెట్టినట్లు చెప్పమనండి. ఒక్క తాలూకా ఆఫీసులోకూడా కట్టలేదు. విలేజి కమిటీలు ఏర్పాటుచేయవలసింది అన్నారు. సర్‌పంచ్‌ను తీసుకోవాలన్నారు. హరిజనుణ్ని తీసుకోవాలన్నారు. బేక్‌వర్డుక్లాసు వానిని తీసుకోవాలన్నారు. రివెన్యూ ఇన్‌స్పెక్టరు సెక్రటరీ అన్నారు. ఎక్కడైనా విలేజి కమిటీయ ఫంక్షన్ చేస్తున్నాయా అనేది రివెన్యూ అధికారులుకాని రివెన్యూ మంత్రిగారు కాని చెప్పాలని కోరుతున్నాను. తాలూకా కమిటీలున్నాయి. ఇందులో శాసనసభ్యులు కూడా సభ్యులు. ఎప్పుడైనా ఒక సమావేశమైనా జరిగిందా ? ఒకేఒక సమావేశం ప్రారంభంలో పిలిచారు. దానికి కోరం రాలేదు, దానినిబట్టి తెలుస్తుంది. ఆర్. డి. వో దానికి అధ్యక్షులు. సమావేశాన్ని పిలిచి ఆయనేరాలేదు, నాన్ అఫీషియల్ మెంబర్సుకు నోటీసు పంపారో లేదో కాని శాసనసభ జరుగుతూండగా సమావేశం ఏర్పాటుచేస్తే ఇందులో ఏమిమేళం ఉందా తెలుసుకోవాలని బాపట్ల వెళ్ళాను. నేను ఒకణ్నితప్ప తాలూకా ఆఫీసుకు వచ్చినవాడులేడు. ఆ రోజున రికార్డు చేయాలంటే తహసీల్దారు చాలా తటపటాయించాడు. కోరంలేదు, ఎవరూరాలేదు కాబట్టి, ప్రెసిడెంటు రాలేదు కాబట్టి, ఒక నాన్‌అఫీషియల్ మెంబరువచ్చారు కాబట్టి, తహసీల్దారు కమిటీకి సెక్రటరీగా

ఉన్నారు కాబట్టి ప్రొసీడింగ్సు వ్రాయండి, ఏమయినాసరే ఎవరూరాలేదని కాబట్టి అడ్జర్న్ అయినదని వ్రాయవలసినదని ఒకగంటసేపు పోరాడిన తరువాత చివరకు పుస్తకంలో ప్రొసీడింగ్సులో వ్రాశారు. ఎవరూరాలేదు, వచ్చిన మెంబరు ఒకరేనని వ్రాశారు. తరువాత సమావేశం అయినదా అని అడుగుతున్నాను. ఎందుకు ఈ బూటకప్రచారం అని అడుగుతున్నాను. ఇందులో చెప్పారు కలెక్టరు ప్రతినెలా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్సును పిలిపించాలి, తహసీల్దారులను పిలిపించాలి. ప్రతినెల అసైనుమెంటు పాలసీలో ఎంతవరకు మనం ముందుకు వెళ్ళామనేది తేల్చాలి. ఉన్నలోపాలను సర్దుబాటు చేయాలని చెప్పారు, ఎప్పుడయినా దానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ వచ్చాయా, ఇంతమంది కలెక్టర్సు ఉన్నారు, ఏ కలెక్టరునుంచి అయినాసరే వచ్చిందా ?

మిస్టర్ స్పీకర్ :- ఒకవిషయం చెప్పండి. ఇదంతా జరిగిందికదా. బాధ్యతగల సభ్యునిగా ఒకఉత్తరం అయినాసరే వ్రాశారా ?

శ్రీ ప్రసాద కోటయ్య :- వ్రాశాను, రెవిన్యూ మినిస్టరుగారికి వ్రాశాను.

మిస్టర్ స్పీకర్ :- ఎప్పుడయితే యాక్షను తీసుకోలేదో You can easily send me a short notice question.

Sri Prasada Kotaiah :- Yes, certainly.

Mr. Speaker :- In such a case; I would have called upon the Minister why he has not wrttten to you as to what action he has taken against the people.

డా. టి. వి. యస్. చలపతిరావు :- నా తాలూకాలో ఒక మీటింగుకూడా వేయలేదు.

Mr. Speaker :- Why did you not bring them to the notice of the Government. సంవత్సరంనుంచి జరుగుతున్న విషయాలు అసెంబ్లీలో గాని క్వశ్చనురూపంగా గాని రూలు 74 క్రిందగాని మీటింగు పెట్టలేదనే విషయం ఒకరుకాకపోతే ఒకరయినా నా దృష్టికి తెచ్చారా ?

శ్రీ యన్. రాఘవరెడ్డి :- నల్లగొండ జిల్లాలో మార్చివరకు జరిపి మానుకున్నారు.

శ్రీ ప్రసాద కోటయ్య :- లాస్టు సిటింగ్‌లో ఈ విషయం చెప్పాను. ప్రొసీడింగ్సు చూడండి. అప్పుడుకూడా చెబితే రివిన్యూ మంత్రిగారు సమాధానం యివ్వలేదు. ప్రభుత్వం ఎంత అన్యాయానికి ఒడిగట్టిందో చూడండి. పశ్చిమగోదావరిలో బొండాలపేటలో ఒక సర్వేనంబరు ఉంది. దానిలో 1710 ఎకరాలున్నాయి. వాటిలో 300 మంది భూమిలేని పేదలు ఆక్రమించుకుని 10 సంవత్సరాలుగా సేద్యం చేస్తూంటే, యిప్పుడు తిరిగి తహశీల్దారు కృష్ణాజిల్లా గన్నవరం నుంచి కొంతమందిని కంకిపాడునుంచి కొంతమందిని తూర్పుగోదావరిజిల్లా రామసింగరాజుగారి ఊరయిన సిరిసేటిపల్లినుంచి కొంత -

మందిని తీసుకువచ్చి వారికి భూములను పట్టాలు యివ్వాలనే నిర్ణయానికి వస్తున్నారు అంటే ప్రభుత్వం పేదలకు ఎంత అపచారం చేస్తున్నదో తప్పనిసరిగా తెలుస్తున్నది. తమదృష్టికి అనేక సందర్భాలలో శాసనసభ ద్వారా తీసుకురావలసి వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :- నాదృష్టికి ఒకసారికూడా యిట్లా మీటింగు జరగలేదని ఎప్పుడూ తీసుకురాలేదు. ఉపన్యాసములలో చెప్పారేమోకాని నా దృష్టికి తీసుకురాలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య :- గుర్తులేదేమో. ఫారెస్టు వ్యవహారం చెప్పాను. ఏమిటంటే నాలుగు పైపులా మాగాణి ఉంది. మధ్య 480 ఎకరాల ఫారెస్టు లాండ్ ఉంది. ఈ విషయం గురించి రెండు మూడు సార్లు చెప్పాను. చీరాల ప్రాంతంలో ఉంది. కలెక్టరుగారు రికమెండు చేయడం జరిగింది. భూములను బంజరుగా కన్వర్టు చేసి బీదలను యివ్వవలసినదిగా కలెక్టరు అలాట్ చేసినప్పటికి ఫారెస్టు డిపార్టుమెంటు అనుకూలంగా లేదని దాని గురించి ఏమి చేయలేదు. ఒక మంత్రి ఫారెస్టు డిపార్టుమెంటు మీద ఆధారపడుతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు గవర్నమెంటు పరిశీలన చేస్తున్నారని చెప్పారు. జాయంట్ యిన్స్పెక్షను జరిగిన మీదట రివిన్యూ డిపార్టుమెంటు చెప్పినప్పటికి పాటించే పరిస్థితి లేకుండా ఉన్నది. ఈ వ్యవహారం పేదలకు అనుకూలంగా పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇది రావణాసురుని కాష్టం మాదిరిగా ఉంది ఈ బంజరు భూముల సమస్య. ఆరదు. తెగదు

మిస్టర్ స్పీకర్ :- కాష్టం ఎప్పటికీ అట్లానే వుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- దీనికి ప్రధాన కారణం ఏమిటంటే ఆది కనుక పూర్తి చేస్తే రివిన్యూ డిపార్టుమెంటులో అడుగున ఉన్నటువంటి కరణాలకు పని పోతుంది. వారు బ్రతకడానికి చోటులేదు.

మిస్టర్ స్పీకర్ :— రెండవ కారణం ఏమిటంటే ప్రభుత్వం పరిష్కారం చేయటానికి వీలువుండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇచ్చేయుంటే జరిపోతుంది. మాకుకూడా ఉపయోగం ఉంది. ఇట్లాఉంటే అందరికీ పొలం యివ్వాలని మేము మాట్లాడుతూ ఉంటాము. అందరం ఈసమస్యను పరిష్కారం కాకుండా చేస్తున్నామేమోనని పిస్తున్నది. అది బేసిక్ పాయింట్. కాంగ్రెస్ ప్రోగ్రాం అని ప్రారంభిస్తారు. కమిటీలను వేశారు. దీనితో అసలు సమస్య ఏమిటంటే కాలూకా [illegible] the progress of eviction of [illegible] from the land under their occupation [illegible] ఏ రీతే [illegible] [illegible] చెప్పారు. [illegible] ఉంది. కాని [illegible] కాదు. [illegible] [illegible] వ్రాసి ఉన్నదాని స్వాధీనం

చేసుకున్నారు. ఆ విధముగా 10 ఎకరాలు, 30 ఎకరాలు చేస్తున్నారు. చిన్నవారు ఎకరం అరఎకరం ఆక్రమించుకున్నారు. గవర్నమెంటు ఏమిటి చేస్తున్నదంటే చిన్న వారిని మాత్రం ఖాళీచేయమంటున్నారు. పొలిటికల్ సఫరర్సుకు ఇవ్వాలి ఖాళీచేయ మంటున్నారు. మిలిటరీవారికి ఇచ్చినప్పుడు ఖాళీచేయమంటున్నారు. పెద్దవారిని ఖాళీ చేయించలేదు. సత్తెనపల్లి తాలూకాలో కమిటీఉంది. దానిలో నేను మెంబరుము. కొట్లా డితే లిస్టుయిచ్చారు. తాలూకాఫారీ ఏ సర్వేనంబరులో ఎంతఉందో లిస్టుయిచ్చారు. దానిలో ఇవన్నీ ఆక్రమణ, అయినాయా అని అడిగాను. ఆలోచిస్తున్నామన్నారు. నాగా ర్జునసాగర్ ఏరియాలో అసైన్ చేయడానికి వీలులేదన్నారు. కమిటీలో ఏమిచేయడానికి వీలులేకుండా పోయింది. పెద్దరైతులు ఆక్రమించుకున్నవాటిని తీసివేసి పర్మనెంటుగా ఇవ్వడానికి వీలులేకపోతే టెంపరరీగా ఇవ్వవలసినదని అడిగాము. ఉదాహరణ చెబు తాను. గరికపాడు అనే గ్రామం ఉంది. అది పేరెన్ ఓవర్ ఎస్టేటు. అక్కడ 180 ఎకరాల పొలం ఉంది. అది బంజరుభూమి క్రింద రికార్డు అయినది. కాని అక్కడ అగ్రహా రీకులు అది మాది అన్నారు. జమాబందికి వచ్చినప్పుడు చెబితే అనికాదని చెబుతున్నారు. అన్ని డిపార్టుమెంటుల్లు చెప్పినవి. పంచాయతి, సమితి, అది చెరువు కాదన్నది. అది బంజరుభూమే అని అందరూ చెప్పుతున్నప్పటికి లాండ్ గ్రాంట్ మూమెంట్ వచ్చింది అంటున్నారు. మూవ్‌మెంట్ లేకుండా యిప్పించమంటే పోలీసు ప్రొటెక్షను పెడు తున్నారు. 144వ సెక్షను పెట్టారు. కలెక్టరును డిప్యూటీ కలెక్టరును టెంపరరీ పర్మిషను యివ్వమని అడిగితే ఆరునెలలయినప్పటికి యిప్పటివరకు యివ్వలేదు. ఈలోగా కరణం ఏమిచేస్తున్నారంటే స్వాధీనపరచుకొని ఉన్నవారిపేరు వ్రాస్తాడు. టెంపరరీ పర్మి షను యివ్వమంటే యివ్వడంలేదు. స్పెసిఫిక్ కేసు చెబితే అర్థంఅవుతుందని చెప్పాను. పొలిటికల్ సఫరర్సుకు ఎక్కువ యిచ్చారు. నిజంగా జైలుకు వెళ్ళినవారికి యివ్వవచ్చు కాని. అటువంటివారు ఏనాడో చచ్చిపోయారు. నాగార్జునసాగర్ దగ్గర పొలిటికల్ సఫ రర్సుకు యిచ్చారు. కావాలంటే తీసుకోడానికి పొలిటికల్ సఫరర్సుకు అవసరంలేదా ? కండీషన్ పెట్టి యిచ్చేపద్ధతిలో వీరికిమాత్రం ఎందుకు ఇవ్వకూడదు ? ఇక్కడ పొలం గవర్నమెంటు తీసుకునేటట్లయితే కాంపెన్సేషన్ యివ్వము అని పట్టాలో వ్రాయిరండి. ఆర్డరు ఇచ్చారు. ఎగ్జాంపుల్ చెప్తాను. పెద్దరైతులకు యిస్తున్నారు. చిన్నవారికి అసలు ఇవ్వకుండా చెప్పినట్లు అలాచెప్పడం అన్యాయం అవుతుంది. కాని వర్షం కురిసివేస్తే 20% ఖాళీచేయమన్నారని కోర్టుకుగా సేద్యదారులకిచ్చారు. 60 పెద్దవారిచేతిలోకి పోయింది. వారిని కలిసినప్పుడు చేస్తామంటే అది బూటకమని చెప్పాలి. ఇక్కడ విషయములో కొండవీటి స్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. కొన్నిస్థలాలు ఇస్తున్నారు. గుంటూరుజిల్లాలో తుఫాను వచ్చిన తరువాత దళ్ళు షెడ్లు, ఇచ్చినది వీరరప్పాటు అనుకోవాన్ని మనకలెక్టరు నిర్ణయించుకొని వీరైనంతవరకు కాలనీలు నిర్మిస్తే పర్మ నెంటుగా వుంటుందని అన్నారు. ఆ హరిజనులకు కాలనీలు గుంటూరు జిల్లాలో వేస్తు న్నవి. మీరు భూమలు అన్ని కొత్తగా కాలనీయివ్వగలరు. కాబట్టి ఇదివరకే ఎకరాలు కొ

బంజరులను ఆక్రమించుకొని వున్నారో వారికే ఆ భూములు ఇస్తే బాగుంటుంది. ఏజెన్సీలో వున్న భూములను యివ్వాలని అడుగుకొంటున్నాము అన్నారు. అట్లా ఇవ్వకుండా ఎన్నిరోజులు ప్రచారముచేస్తే మాత్రము ప్రయోజనము వుంటుంది? హరిజనుల ఇండ్ల స్థలాల కొరకు ప్రభుత్వము డబ్బు యిస్తున్నది. పంచాయతీ సమితులు అమలుచేయాలి. పంచాయతీ సమితులు భూస్వాములకు సహాయముగా వుంటూవుంటే హరిజనులకు భూమి ఇస్తారా? ప్రభుత్వమే ఇండ్ల స్థలాలను ప్రొవైడ్ చేస్తే బాగుంటుంది. స్థలాలుకొని యిస్తాము అని డబ్బును ప్రొవైడ్ చేస్తున్నారు. హరిజనులు ఇళ్ళులేక చాల ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వము యివ్వగలిగిన డబ్బుతో అక్వైర్ చేసి యివ్వండి. ఎందువల్ల అంటే వారే భూమిని కొనుక్కోవాలంటే గజాల లెక్కన కొనుక్కోవలసి వస్తుంది. ప్రభుత్వమే అక్వైర్ చేస్తే ఎకరాల చొప్పున తీసుకొనడానికి అవకాశము వుంటుంది. అటువంటి సౌకర్యముకూడ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బుచ్చయ్య (చిలకలూరిపేట): అధ్యక్షా, బంజరుభూముల విషయములో చెప్పేటప్పుడు రెవెన్యూ మినిష్టరుగారు ఇక్కడ లేకపోవడము చాల విచారకరము.

మిస్టర్ స్పీకర్: మొదట 17వ తేదీ అడ్జర్నమెంట్‌తో క్లోజ్ చేస్తామని అనుకొన్నాము. ఈ రోజు వారి బంధువులు ఏదో యాక్సిడెంటులో ఇన్‌వాల్వ్ అయివుంటే వారు అక్కడకు వెళ్ళారు, అందుచేత రాలేకపోయారు.

శ్రీ కె. బుచ్చయ్య: 20 సం.ల నుంచి బంజరుభూముల పంపకము చేస్తామని చెబుతున్నప్పటికి ఇంతవరకు ఈ సమస్యకు సరియైన పరిష్కారము దొరకలేదు. తీర్మానాలు చేయడమే జరుగుతున్నది కాని బంజర్ల పంపకము పూర్తి కావడములేదు. 40 లక్షల ఎకరాల బంజరువుంటే 24 లక్షల ఎకరాలు పంచిపెట్టామని చెబుతున్నారు. ఈ భూమి పంచేదానికి కొంతమంది పేదలను ప్రలోభపెట్టే విధానము తీసుకొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి లక్ష్యసిద్ధికోసం, చిత్తశుద్ధితోను ఎన్నడూ ప్రయత్నము చేయలేదు. చేసివుంటే ఇన్నిరోజులు అవసరమే వుండేదికాదు. ఈమధ్యనే అసైన్‌మెంటు కమిటీలను వేశారు. పోయిన 23 వ తేదీన అసైన్‌మెంటు కమిటీ అదంకికి నన్నుపిలిచారు. నేను ఒంటిగంటకు వెళితే అక్కడ ఎవరూలేరు. నేను గం. 3.30 ల వరకు వుండి వెడుతున్నాను. మీటింగు వాయిదా వేస్తారా అని అడిగితే మీరు వుండవలసిన పనిలేదు. కోరమ్‌తో పనిలేదు. మీరు వున్నా లేకపోయినా మీటింగును పూర్తిచేస్తామని అన్నారు. ఆర్. డి. ఓ. 4 గంటలకువచ్చి అప్పుడు మీటింగును పెట్టుకొని పూర్తి చేశారట. ఈ విషయాన్ని నేను జిల్లాకలెక్టరుకు వ్రాశాను. మంత్రిగారికి వ్రాశాను. కలెక్టరు యాక్షను తీసుకొంటాము అన్నారు. రెవెన్యూ మినిస్టరుగారినుంచి సమాధానములేదు. ఈవిధంగా అసైన్‌మెంటు కమిటీలు పనిచేస్తున్నవి. 1969 లో కాంగ్రెసుపార్టీ వారు సమిష్టి వ్యవసాయముపైన తీర్మానము చేశారు. సిద్ధాంత భేదాల వల్ల కొన్నిరోజులు వాయిదా వేశారు. రాజకీయ క్రీడల పేరుతో కొన్నిరోజులు వాయిదా

చేశారు. 1962లో పాకిస్తాను - చైనా యుద్ధము వచ్చినది. అప్పుడు మిలిటరీ వారికి యివ్వాలని వుంచి, వారికి పంపిణీచేయక కాలయాపన చేయడము జరిగింది. 1961-62లో ప్రతిపక్షాలవారు తెచ్చిన తీర్మానమును అందరూ మంజూరు చేశారు. బంజరు భూములను సంవత్సరము లోపల పంచాలనే తీర్మానమునకు కట్టుబడికూడ ఈ ప్రభుత్వము యింత వరకు పంచిపెట్టలేదు. లంకభూములు సహకార సంఘాల ద్వారా పేదలకు దక్కకుండా చేస్తున్నారు. సంవత్సరము లోపల బంజరు భూములను పంచిపెడతామని ఈమధ్య కొత్త కాంగ్రెసువారు అన్నారు. కాని అసైన్‌మెంటు సిబ్బందిని రద్దుచేశారు. సిబ్బంది లేకుండా ఏట్లా పంచిపెడతారో అర్థము కావడములేదు. చెప్పేదానికి. చేసేదానికి సంబంధము లేకుండా కాలయాపన చేస్తున్నారు. వెంటనే పేదలకు బంజరు భూములు పంచాలని మనవిచేస్తున్నాను. ఇళ్ళస్థలాలకు సంబంధించి సమితులు. జిల్లాపరిషత్తులు జోక్యము లేకపోతే సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు చక్కగా పనిచేస్తుంది. రాజకీయాలను అతీతముగా వుండి పనిచేయడానికి వీలుఅవుతుంది. సమితుల. జిల్లాపరిషత్తుల సిఫార్సులతో నిమిత్తము లేకుండా ఇళ్ళస్థలాలు పేదలకు పంచిపెట్టాలని, ప్రాజక్టుక్రింద సాగుచేసు కొంటున్న పేదవారికి ఆ భూములను యివ్వాలని. 5 ఎకరాలు మించి భూమి వున్న వారికి బంజరు దక్కకుండా, భూమిలేని పేదవారికే యిచ్చి న్యాయము చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :- అధ్యక్షా, అసలు పేరుచేసే సిద్ధాంతమే తప్పు అనిపిస్తున్నది. లాండ్‌లెస్‌పూర్ అనేదాని నిర్వచనము చూడండి. 5 ఎకరాలభూమి, అంతకంటే తక్కువ భూమి వున్నవారు అర్థము అట. లక్షరూపాయలుండి, పెద్దపెద్ద బిల్డింగ్స్‌వున్నా వారు లాండ్‌లేనివారు కాబట్టి వారు పూర్ అని వారిభావము. అలాంటివారికే ఈబంజరు భూములను యిస్తున్నారు. తెలంగాణాలో రికార్డ్సు సరిగాలేవు. నాకు 4 ఎకరాల భూమి వుందనుకోండి. కాని గవర్నమెంటు లెక్కలలో నాపేర భూమివుండదు. మాదగ్గర వున్న డబ్బు కలవారు, భూమికలవారు పట్టా వారిపేర లేకపోవడమువల్ల లాండ్‌లెస్ పూర్ అనే దానిక్రింద ఈ భూములను తీసుకొంటున్నారు. ఈ భూములను యిచ్చేవారు తిమ్మారెడ్డిగారా ? లేక గ్రామకరణమా ? తిమ్మారెడ్డిగారు యివ్వడములేదు. గ్రామ కరణాలు పంచుతున్నారు. కావలెంటవస్తే 4 గ్రామాలు చూపిస్తాను. నేనుచెప్పినది నిరూపణ కాకపోతే ఈ నా సభ్యత్వాన్ని వదులుకొంటాను అని మనవిచేస్తున్నాను. నేను ఎన్ని ఉత్తరాలు వ్రాసినా సరియైన సమాధానము రావడములేదని మనవిచేస్తున్నాను. ఆసెంబ్లీలో క్వశ్చను వేశాను. సర్వేనెంబరు 288 భూమిని హాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి ఖాస్ అన్న దావతుర్లుదులు దున్నుతున్నారు. దానిని వ్యతిరేకిస్తూ నేను ఆసెంబ్లీలో క్వశ్చను వేశాను. ఈ బూమిని హాస్‌రెడ్డి తిరుపతిరెడ్డి దున్నడములేదు. అది మద్దులు హరిజనుల పేరవుంది అని సెక్రటరీ నుంచి నాకుజవాబు వచ్చినది. ఈ భూమి హరిజనులదికదా, వీరు దున్నుతున్నారేమిటి అని కహాశీలుదారుని అడిగితే వారు పాలుకు దున్నుతున్నారు

అన్నారు. సర్కారు భూమిని పాలుకు యిచ్చేవారు ఎవరు అధ్యక్షా ? ప్రభుత్వ బంజరు భూములను వీరు దున్నుతున్నారు. రు. 1000/-లు ఖర్చుపెట్టి బావి త్రవ్వారు. రు. 2,000/- లు పెట్టి ఆయిల్ ఇంజను పెట్టారు. సర్వేనెంబరు 288 వాల్లాపురములోని 7 ఎకరాలలోని బంజరు భూమిలో 2 ఎకరాలు కాన్సిల్‌చేసి మిగతా 5 ఎకరాలకు హరిజనులకు పట్టాయిచ్చాము అని అంటున్నారు. హౌస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి భూములు వున్నవారు కనుక వీరిపేర పట్టాయివ్వాను అని హరిజనులపేర పట్టా తీసుకొని భూమిని వీరు కాజేయాలని చూస్తున్నారు. ఆర్. డి. ఓ. వద్దకు పోతే అది సర్కారుభూమి, వారు పాలుకు చేస్తున్నారుకదా అంటారు. ఆ పాలువంట ఎవరికి పోతున్నది అంటే సమాదానము యివ్వరు. బంజరు భూముల పంపకము ఈవిధంగా జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఆఊరు పట్వారీ నరసింహారెడ్డి 5 ఎకరాలు పట్టాచేసుకొన్నారు. ఆయన సొంతఊరు వేరేవూరు. అక్కడ ఆయనకు భూమివుంది. ఇక్కడ కె. నరసయ్య అని వ్రాసుకొని 5 ఎకరాలు పట్టా చేసుకొన్నారు, నేను సెక్రటరీగారికి వ్రాస్తే మీరు చెప్పినది కరక్టే. వారిపైన క్రమశిక్షణ చర్య తీసుకొనబడుతుంది అన్నారు. 5 ఎకరాల భూమి సంగతి చెప్పరు. నేను తహశీలుదారును అడిగితే ఆ పట్వారీకూడ లాండ్‌లెస్‌పూర్ కదా అని అంటారు. వారు లాండ్‌లెస్‌పూర్ కావచ్చు. వారి సొంతవూరులో భూమివుందా లేదా అనేది చూడండి అని మనవిచేశాను. ఇలాగే ఇప్పపేట పట్వారీ 16 ఎకరాల వెట్‌లాండ్ ఒక్కొక్క ఎకరం రు. 10,000/- లు విలువచేస్తుంది. ఆ 16 ఎకరాలను ఒక్కవ్యక్తి కాజేశాడు. 16 ఎకరాలు ఒకవ్యక్తి కాజేశాడు. ఒక్కొక్క ఎకరం ఆయిదు వేలు. ఆరువేలు ఖరీదుచేస్తుంది. రెండువందలు, మూడువందలు విలువచేసే భూములుకావు. ఆలాంటి భూముల విషయములో మినిస్టరుగారికి లెటర్‌యిస్తే, ఆ లెటర్, మినిస్టరుగారి నుంచి సెక్రటరీగారి దగ్గరకుపోతుంది. సెక్రటరీగారు కలెక్టర్ గారికి పంపుతారు - కలక్టరు తహసిల్దారుకు పంపుతాడు, తహసీల్దారు రివెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు పంపుతాడు. రివెన్యూ ఇన్‌స్పెక్టర్ గ్రామకరణం ఏమిచెబితే అది వ్రాసుకవచ్చి, యిక్కడ చిలుక పలుకుల్లాగా వారు అందిస్తారు.

మిస్టర్ స్పీకర్ :- అది అందరికి తెలిసిన విషయమే - క్రిందినుంచి పైదాదు యీ ప్రొసీజర్ ఏ విధంగా జరుగుతుందో - ఈ ప్రొసీజర్‌ను మార్చేశానికి ప్రయత్నం చేయమని చెప్పండి. పాలసీ ఆఫ్ డిపార్టుమెంట్ - ఇంప్లిమెంటేషన్‌లో మీరు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెబితే....

శ్రీ జి. లచ్చన్న :- అవి ఆటుతుకాకుండా ఉండాలనే పాలసీ మనస్సులో పెట్టుకుని యిది సవరణ చేయరేమో !

మిస్టర్ స్పీకర్ :- అదితెలియదు - పూర్వమునుండి వస్తున్న ఆచారము గురించి వారు చెబుతున్నారు. అది వాస్తవముకూడా.

శ్రీ పి. జంగారెడ్డి :- స్పెసిఫిక్ ఎలిగేషన్స్ గురించి కంప్లయింట్ - ఇచ్చి

నప్పుడు - ఆర్. డి. ఓ. తహసిల్దారుకు చెబితే - తహసిల్దారు వినకపోతేనే ఆర్. డి. ఓ. గారికి యిచ్చాము. ఆర్, డి. ఓ. వినకపోతేనే కలక్టరుగారికి యిచ్చాము - కలక్టరు గారు వినకపోతేనే మినిస్టరుగారికి యిస్తామి - మళ్ళీ మినిస్టరుగారు కలక్టరుగారికి వ్రాస్తే వారికి అనుకూలంగా జవాబు యివ్వకపోతే ఏమిచేస్తారు ? రెండవ దినంబరునాడు జరిగింది చెబుతాను - అక్కడ డిప్యూటీ సెక్రిటరీగారు ఉండిరి - పట్వారీ, తహసిల్దారును పిలుస్తే - వారు చెప్పింది అంతా తప్పు అని తేలిపోయింది. పోతే హౌస్-సైట్స్ గురించి రెండుమాటలు చెప్పాలి - హరిజనులకు హౌస్ - సైట్సు యివ్వాలని వుంది. ఇచ్చేటప్పుడు గ్రామానికి రెండుమైళ్ళ దూరములో భూములు తక్కువ ధరకు దొరుకుతాయని అక్కడ యిస్తారు - హరిజనులందరిని కలుపుకొని పోవాలి. సమాజములో వారికి సాంఘిక న్యాయం జరగడంలేదు గాబట్టి వారికి ఊరుప్రక్కన్న యివ్వాలనేదానికి బదులు, జిల్లాపరిషత్తువారు ఏమంటారంటే ఎక్కడ చౌకగా దొరుకుతే అక్కడ యిస్తాము, పట్టేదారులు యివ్వడానికి సిద్ధపడితే యిస్తాము అని చెప్పుతున్నారు. ముఖ్యఉద్దేశమేమంటే హరిజనులకు హౌస్-సైట్స్ ఊరుప్రక్కన యివ్వాలి - వారు కలిపివుంచాలనేదిగదా. హరిజనులకు ఊరుకు రెండుమైళ్ళ దూరములో ఉంచినట్లయితే వారు పూర్తిగా దూరమవుతారు - అదేవిధంగా సెక్రటేరియట్ క్లాస్ 4 ఎంప్లాయీస్ ఇళ్ళకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్-స్టోన్ వేశారు దానిగురించి యింత వరకు ఏమిలేదు - వీటన్నిటిని నవరించడానికి కమిటీస్‌ను ఎప్పటికప్పుడు పిలువవలసిన బాధ్యత ప్రభుత్వముమీద వుందని మనవిజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. పాండురంగారావు (క్రైకలూర్) :- అధ్యక్షా ! ఈ బంజరు భూమి పంపిణీ విషయములో మన ముఖ్యమంత్రిగారు, రివెన్యూ మంత్రిగారు లక్షలాది ఎకరాల బంజరు భూములను నిరుపేదలైనటువంటి రైతాంగానికి పంపిణీ చేసినందుకు వారికి హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను - మిత్రులు కోటయ్య గారు బొండాడలంకలో భూముల పంపిణీ విషయమై తమదృష్టికి తీసుకవచ్చారు-బొండాడ లంక గ్రామము వెస్ట్‌గోదావరిలో నా నియోజకవర్గానికి అనుకుని వుంది, స్వర్గీయ ఎమ్. ఎస్. ఏ. భుసుమేశ్వరరావుగారు అక్కడ జరిగినటువంటి అక్రమాలను ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, రివిన్యూమంత్రి తిమ్మారెడ్డిగార్లకు దృష్టికి తీసుకరాగా, వారు వెంటనే అక్కడ వున్నటువంటి బంజరుభూముల పంపిణీ విషయములో అక్రమాలను గురించి, స్టే ఆర్డర్స్ మంజూరుచేస్తూ, దానికి బాధ్యులైనటువంటి రివెన్యూ అధికార్లు, తహసిల్దారును వెంటనే అక్కడినుంచి బదిలీచేసి దానిని రెవ్యూచేయవలసినదిగా, ఆర్డర్ పంపించారు.

శ్రీ వర్రిగడ కోటయ్య :- ఎప్పుడు పంపించారు ఆర్డర్స్ ? అక్కడ జరిగిన అక్రమాలను నివారించడానికి ప్రభుత్వమువారు ఏమి ఉత్తర్వులు పంపించారు ? చదువుతారా ?

శ్రీ పాండురంగరావు :- నాకు తెలిసినంతవరకు ముఖ్యమంత్రిగారు స్టే ఉత్తర్వులు గ్రాంట్ చేసి....

శ్రీ పర్వగడ కోటయ్య :- స్టే - గ్రాంట్ చేసినంతమాత్రాన జరిగిన అక్రమాలన్నీ నివారణ అయినట్లు కాదుగదా, కనీసం అక్రమాలు జరిగాయని అంగీకరిస్తున్నారు గదా !

శ్రీ పాండురంగారావు :- బంజరుభూముల విషయములో అక్రమాలు జరిగితే పై అధికారుల దృష్టికి తీసుకవస్తే, వాటిని అరికట్టడానికి వెనుకాడరని మనవి చేస్తున్నాను. అలాగే కైకలూరు తాలూకాలో ఉన్నటువంటి తహసిల్దారును వెంటనే బదిలీ చేయించి, విచారణ చేయడానికి బోర్డు మెంబర్‌ను పంపించాలని చెప్పడం జరిగింది. బోర్డు మెంబర్ ఒకటి రెండుసార్లు ప్రోగ్రామ్ వేసుకొని, ఏమి పరిస్థితులవల్ల రాలేక డి. ఆర్. ఒ. ను ఎంక్వయిరీచేసి రిపోర్టు పంపించామని ఉత్తర్వులు పంపించారు. డి. ఆర్. ఒ. ఎంక్వయిరీచేశారు - ఇంతవరకు ఫైనల్ ఆర్డర్స్ ఏమివచ్చి వుండలేదని మనవిచేస్తున్నాను. కైకలూరు తాలూకాలో సుమారు పదివేల ఎకరాల బంజరుభూమి వుంది - పదివేలలో నాలుగైదువేల ఎకరాల భూమి యిప్పటికి డిస్ట్రిబ్యూషన్ అయింది. ఇంకా ఆరువేలు డిస్ట్రిబ్యూషన్ కావలసివుంటే అక్కడ ప్రత్యేకంగా అసైన్‌మెంట్ నిమిత్తం వేసినటువంటి సిబ్బందిని, యీమధ్య 15,20 రోజుల క్రింద కలక్టరు తీసివేసినట్లు తెలుస్తున్నది - వారిని ఎందుకు తీసివేసినారో నాకు అర్థముకావడంలేదు. ఉన్న స్టాఫ్‌తోనే డిస్ట్రిబ్యూట్ చేయవచ్చునని చెబుతున్నారు. అసైన్‌మెంట్ స్టాఫ్‌ను తగ్గించకుండా అక్కడ వున్నటువంటి బంజరుభూమిని పంపిణీ చేయవలసిందిగా కోరుతున్నాను. కొల్లేరు ప్రాంతములో సుమారు 40, 50 వేల ఎకరాల బంజరుభూమి వుంది. ఆభూమిని ప్రతి సంవత్సరం అక్కడ వున్నటువంటి పేదరైతాంగానికి 'ఏక్‌సాల్‌వల్ గ్రాంటు' మంజూరు చేయడం. వారు, దాళ్వాలో, నీరును బయటకితోడి ఆ భూమిని సాగుచేసుకోవడం జరుగుతున్నది. ఈ బంజరుభూముల కార్యక్రమములో కొల్లేరు ఏరియాను తీసుకుని పేదరైతులకు పట్టాలు యిప్పించాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ప్రభుత్వమువారు క్రాష్-ప్రోగ్రామ్ అని ఏర్పాటుచేసి, గ్రామకమిటీలను, తాలూకా కమిటీలను వేశారు. మంచిపద్ధతే - కాని ఆచరణలో జరగడములేదని చెప్పకతప్పదు - ఎప్పుడు కూడా గ్రామకమిటీని సమావేశపరచడముగాని, తాలూకా కమిటీని సమావేశపరచి కనీసం రివ్యూ చేయడముగాని జరగడములేదని మనవిచేస్తున్నాను - కనీసం పట్టాలు యిచ్చేముందు అయినా, గ్రామకమిటీలకు, తాలూకా కమిటీలకు తెలియపర్చి అక్కడ వున్నటువంటి పట్టాలను డిస్ట్రిబ్యూట్ చేయవలసినదిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ యస్. వేమయ్య :- అధ్యక్షా, స్వాతంత్ర్యంవచ్చి 28 సంవత్సరాలు అయినా, ప్రణాళికలువేసి 15 సంవత్సరాలు గడిచిపోయినా, దున్నేవానికి భూమి అని,

భూసంస్కరణలు చేయకపోయినా, కనీసం బంజరు భూముల పంపకం అయినా యింత వరకు పరిష్కారం కాకపోవడం చాలా విచారకరమని తెలియచేస్తున్నాను. ఇప్పుడు. యిక్కడ కొన్ని అంకెలు యిచ్చారు-బహుశా యిందులో అపెన్డ్ డైరీ. అపెన్డ్ పెట్ మాత్రం కలసివుంటుందని నేను అనుకుంటున్నాను. అందువల్ల ఆ పరిమితంలో అయితే యీ లెక్కలు కరెక్టు వుండవచ్చు - 28 లక్షల 59 వేలు పంచిపెట్టినట్లు వుంది. ఇంకొక అయిదు లక్షల 68 వేల ఎకరాలు ఉన్నాయి అన్నారు - అంతవరకు అది కరెక్టు కావచ్చు - కాని నిజంగా సాగుకు లాయకి అయిన బంజరుభూమి మొత్తము మన రాష్ట్రములో ఎంతవుంది ? అందులో ఫారెస్టు తీసివేయదగినట్టి పొలాలు ఎన్నిఉన్నాయి ? టాంకు-బెడ్స్ అబాండన్ చేయదగినవి ఎన్నిఉన్నాయి ? ఇతర గ్రేజింగ్ పోరమ్‌బోక్స్ ఎన్నిఉన్నాయి ? అవన్నీకూడా కలిపినట్లయితే మరొక 20 లక్షల వరకు వుంటుందని మేమువేసే లెక్కలవల్ల తేలుతుంది - అవన్ని లేకుండా యిచ్చేటటువంటి అంకెలలో యింకా బంజరు భూములు లేవంటే అది పత్యదూరమైన విషయమని తెలియచేస్తున్నాను. అవన్ని కలుపుకుని చేయాలి - ఫారెస్టులాండ్స్ ఉన్నాయి నోటుయిస్తేకూడా యింత వరకు కలక్టర్సుకు హాండోవర్ చేసినట్లు కనబడడంలేదు - హాండొవర్ చేయబడు తుంది. యాక్ నూన్ యాక్ పాసిబుల్ అంటున్నారు. జిల్లాలనుంచి రిపోర్టు వచ్చినట్లు కనబడడంలేదు-లక్ష 28 వేలు డిస్‌ఫారెస్టు చేసినట్లు చెప్పబడుతున్నది - కాని పంవకానికి రివెన్యూ డిపార్టుమెంటుకు హాండోవర్ చేయబడలేదు - అనేకచోట్ల ఏ ఫారెస్టు లేకుండా వుంది - మా జిల్లాలో చాలాచోట్లు ఉన్నాయి. మణమనూరు ఉంది. దగదర్తి వుంది. ఇతర ఊళ్ళలోకూడా చెట్టుచేమలేదు - భూమిని ఆక్రమించి అక్కడ ఆరెన్డు ఆయినారు. అవన్నీ రిపోర్టులో లేదు - ఇంకా ఫారెస్టునుంచి విడగొట్టవలసిన విస్తీర్ణం చాలావుంది. దానిని విడగొట్టాలి - అదేవిధంగా టాంకు-బెడ్స్ అబాండన్ చేసినవి. గ్రేజింగ్ పోరమ్‌బోక్స్ వగైరాలుకూడా తీయాలి. ఇకపోతే కమిటీల విషయం - తాలూకా కమిటీలు ఒకటో అరో పంక్షన్ చేశాయి. పొత్తిగా చేయలేదు అని చెప్పడానికి లేకపోయినా, గ్రామకమిటీలు మాత్రము ఎక్కడ ఉన్నాయో, సభ్యులు ఎవరో తెలియదు - అవి పని చేస్తున్నాయని నేను అనుకోవడంలేదు. అంతా బూటకం. కనీసం సభ్యులెవరుకూడా దొరకడంలేదు - మొదట్లోనే యీ కల్టివేషన్ ఋక్‌చేయడములోనే ఒక తప్పు జరుగు తున్నది. ఈ కల్టివేషన్‌ను ఋక్‌చేయడములో ఒకతప్పు జరుగుతున్నది. భూమిని సాగు చేసేది ఒకరు, అనుభవించేది ఒకరు, కౌలుకట్టేది ఒకరు. అది ఈ విధముగా ఉంటు న్నది. ఆ కల్టివేషన్‌ను సరిగ్గా ఋక్‌చేస్తున్నారా ? లేదా ? అనేది ప్రధానమైన రికార్డుగా వుండాలి.

భూస్వాముల క్రిందనున్న పొలములను పేదలకు పంచిపెట్టడములేదు. కృష్ణా కొల్లిపరులో 800 ఎకరముల వరకూ భూస్వాముల చేతులలో ఉన్నది. భూస్వాములను తొలగించి పేదలకు ఆ భూమిని ఇవ్వడాని ఆస్కారము లేకుండా చేయుటకు ఆలస్యము జరుగుతున్నది. భూస్వాములు కోర్టులనుంచి తెనెన్యూబోర్డు అపీల్ నుంచి స్టే ఆర్డర్స్

తీసుకొని రావడమువల్ల, మన మినిస్టర్స్ స్టే ఆర్డర్స్ ఇవ్వడమువల్ల అవి ఎక్కువమంది భూస్వాములకు అనుకూలముగానే ఉన్నాయి. నేను ఇటువంటి ఉదాహరణములను ఎన్ని అయినను చెప్పగలను. కాబట్టి ఈ సివాయిజమ అందరిని అనర్హులుగా, భూస్వాముల క్రింద ఉన్నవాళ్ళను తీసివేయాలనిచెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను.

అదీకాకుండా లాంగ్‌లీజ్ లన్నీకూడా స్టేట్‌లో భూస్వాముల క్రిందనే ఉన్నాయి. వాటిని 'క్యాన్సిల్' చేయాలి. గవర్నమెంటు భూస్వాములకు లీజుకు ఇవ్వకూడదని చెపుతూనే లీజుకు ఇస్తున్నారు. అటువంటివి లీజుకు ఇచ్చే సమస్యలను తొలగించాలని నేను కోరుతున్నాను.

పేదలను పోరంబోకు భూములను మార్కెట్ వాల్యూకి ఇచ్చేవిషయంలోకూడా ఆలోచించి, వాటిని పేదలకు ఫ్రీగా ఇవ్వడానికి ప్రయత్నము చేయాలి. ప్రాజెక్టు లాండ్స్ అంటే ఉదాహరణముగా శ్రీశైలం ప్రాజెక్టు ఇనీషియల్ స్టేజిలో ఇన్వెస్టిగేషన్ అంతా ఎప్పుడు పూర్తి ఆవుతుందోగాని, వాటిక్రిందఉన్న భూమిని బాన్ చేయడము సబబుకాదని, కోరుతున్నాను. ఈ భూములు బినామీ పట్టాలన్నీ భూస్వాముల క్రిందనే ఉన్నాయి, వాటినన్నింటిని 'క్యాన్సిల్' చేయించి పేదలకుఇచ్చే ప్రయత్నము చేయాలి. ఇప్పుడుఉన్న స్టే ఆర్డర్సును రివెన్యూబోర్డు వెంటనే కొట్టివేయాలి.

ఎప్పటికి 'ఎబాలిషన్ ఆక్టు' క్రిందఉన్న బంజరును పలుకుబడిగలవాళ్ళు పట్టాలు తెచ్చుకొంటున్నారు. వాటిని కోర్టులలో మన గవర్నమెంటు తరపున రాజీ చేసుకోనందువల్ల, అవిఅన్నీ పేదలకు పంచిపెట్టవలసి ఉంటుంది.

హౌస్ సైట్స్‌ను త్వరగా పేదప్రజలకు ఇవ్వటండా. జిల్లాపరిషత్తులలోనూ, సమితులలోనూ ఆలస్యము జరుగుతున్నది. భూమిని ఎక్వయిర్‌చేసి ఇవ్వాలంటే మొట్ట మొదట గవర్నమెంట్, పొలములలో ఎక్కడెక్కడ భూస్వాముల ఆక్యుపేషన్ ఉన్నాయో చూచి ఆక్షేపణలు లేకుండా, వెంటనే వాటిని పేదలకు పట్టాలను ఇచ్చుటకు ప్రయత్నము చేయాలి.

పొలము లేనిచోట్ల వాటిని యక్వయిర్‌చేసి యివ్వడము రెండవ పద్ధతి, ఈ 'ఎక్విజిషన్‌లో' వాళ్ళకు కావలసినట్లుగా అవార్డు పాస్ చేసినప్పుడు హైకోర్టులో వారు స్టే తీసుకొంటారు. అవార్డు పాస్ చేయడముకూడా లేట్ అవుతున్నది. ఇళ్ళస్థలము లను గురించి ఇక్కడ ఈ పట్టికనుచూస్తే మనకు ఏవిధముగా డబ్బు ఖర్చు అవుతున్నదో తెలుస్తుంది.

| Allotment in lakhs of Rs. | | | | Expenditure in lakhs of Rs. |
|---|---|---|---|---|
| 1970 | 85 | ... | ... | 15 |
| 69 | 55 | ... | ... | 41 |
| 68 | 22 | ... | ... | 13 |

| | | | | |
|---|---|---|---|---|
| 67 | 16 | ... | ... | 4. |
| 66 | 22 | ... | ... | 12 |

రెండు సంవత్సరములలో జిల్లాపరిషత్తులు అన్నీకూడా ఆ మొత్తములను సక్రమముగా ఖర్చుపెట్టలేదు. అదిఅంతా మరొకదానికి ఖర్చుచేయడము జరుగుతున్నది. "లాండ్ ఎక్విజిషన్" అక్టును సవరించినట్లయితే ఇవన్నీ కొంత పోతాయని చెప్తున్నాను. అంతే గాకుండా, మరొక 'పీక్ ఆఫ్ లెజిస్లేషన్‌ను 'నెక్స్టు సైమ్ చేయడానికి వీలు అవు తుందేయోగాస్నీ, దాని ప్రొసీజర్‌లో పెట్టుకొని, హైకోర్టులో స్టే తెచ్చుకొనుటకు అవార్డు పాస్ చేసుకొనుటకు మంచిదే అవిచెప్పి ఆరోపిస్తూ శెలవు తీసుకొంటున్నాను.

(Mr. Deputy Speaker in the chair.)

శ్రీ టి. సూర్యనారాయణ (తణుకు) :- అధ్యక్షా, ఈనాడు మనకు ప్రభుత్వము వారు బంజరు భూములను పంపిణీచేస్తున్నామని పదేపదే చెప్తున్నారు. ఈ బంజరు భూముల పంపకము ఈనాటిదికాదు. 1960-61 సంవత్సరము లగాయితూ బంజరుభూముల పంపకమును చేస్తున్నామని చెప్తున్నారు. మనరాష్ట్రములో మొత్తము ఎన్ని లక్షల ఎకరముల భూమిని పంపకము చేశాము. ఎన్నిలక్షల ఎకరముల భూమిని పంపకము చేయగలవున్నది ప్రభుత్వము స్పష్టముగా రిపోర్టు ఇవ్వకపోవడము చాలా విచారకరమైన విషయము. ఈనాడు దేశములోని పేదప్రజలకు ఏమాత్రమూ బంజరు భూమి లభించలేదు. గ్రామములలోను, తాలూకాలలోనూ, జిల్లాలలోనూ, కమిటీలను వేసారు. అవి పనిచేయడములేదని కొంతమంది మిత్రులు చెప్పారు. బంజరుభూముల పంపకము విధానము ఎట్లాఉన్నదంటే 'ఎక్కడవేసిన గొంగళి అక్కడేవుంది' అన్న ట్లుగా ఉంది' ఎక్కడభూమి అక్కడనే వుంది. కాని: రికార్డులలో, పేపర్లలో, మంత్రుల ఉపన్యాసములలో కన్పిస్తున్నది బంజరు భూముల పంపకము. ఈనాడు పేదప్రజలకు ఏమైనా ? ఎకరముల భూమి లభించిందా అంటే లేదని గట్టిగా చెప్పగలను. పేదలకు ఎక్కడా బంజరుభూమి లభించడములేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి :- అధ్యక్షా, బంజరులాండ్ సమస్య చాలా ముఖ్య మైన సమస్య దానిని చర్చించడానికి కన్సరండ్ మినిస్టరులేదు. ప్రజంటు మినిస్టర్ దానికి సమాధానము చెప్పలేదు. 'ఎందుకోసము ఇది చర్చించినట్లు' ? బంజరుకోసుకనా ? వారి సమాధానము బంజరువలెనే ఉండదల్చుకొన్నదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- స్పీకరు చెప్పినప్పుడు తమరు అక్కడలేదు.

శ్రీ పి. సుబ్బయ్య :- ఎవరు రిప్లయి యిచ్చేది ? పిచ్చయ్యగారా లేక సంజీవ రెడ్డిగారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- గవర్నమెంట్ తరఫునుంచి వ్రాసుకొంటు న్నారు. రిప్లయి ఇచ్చేప్పుడు.

శ్రీ పి. సుబ్బయ్య :- మనకు డిబేట్ జరుగుతున్నప్పుడు ఆ కన్సరండ్ మినిస్టర్ లేకపోతే డిబేట్ యొక్క ఫలితము ఏమిటి ?

Mr. Duputy Speaker :- He was not here.

శ్రీ బి. నరసింహారెడ్డి :- తమరు గతములోకూడా ఆదేశములను యిచ్చి ఉన్నారు. మినిస్టర్స్ బాధ్యతగా ఉండాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జాగ్రత్తగా పరిశీలిస్తున్నాము. మీరు ఏమి అనుమానపడవద్దు.

శ్రీ పి. సుబ్బయ్య :- భూసంస్కరణములను ఎట్లాగూ తీసుకొనిరాదు. కనీ సము బంజరుభూములంటే. దానికికూడ నిర్లక్ష్యముచేస్తే ఎట్లా ?

శ్రీ జి. రాజారామ్ :- మీరు ఏమి గవర్నమెంట్ తరపున హామి ఇవ్వకండి. ఎందుకంటే మీకుకూడా విలువలేకుండా పోతున్నది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- జాగ్రత్తగా పరిశీలిస్తామంటే దాంట్లో హామీ ఏమివున్నది.

శ్రీ జి. రాజారామ్ :- వారు పరిశీలించరు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇది ఎట్లాఉన్నదంటే కోరంకోతుల చర్చ, కోరం కోతుల సమాధానము అన్నట్లే ఉంది.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :- అధ్యక్షా. మీరు వారికొక టైమ్ ఇవ్వండి. మంత్రులకు ఒక్కొక్కసారి ఇబ్బంది ఉండవచ్చు. సహజమే. కానీ ఇట్లా ప్రధానమైన విషయములు వచ్చినప్పుడు - ఎందుకంటే 'బంజరు భూములమీద రోజా 'రిట్సు తగాదాలు' ....

Mr Deputy Speaker :- You could have said this earlier before the discussion started. We have come to fag end now, ఇంకొక సబ్జెక్టు ఇప్పుడు తీసుకొని, ఈ సబ్జెక్టును రేపు తీసుకొనడము జరిగేది ఇప్పుడు....

Dr. T. V. S, Chalapathi Rao :- That is the ruling of the Speaker that BanJar should be discussed this evening. So, he is also aware of it. It is his duty to come and participate.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఏదో యాక్సిడెంట్ అయినదని వెళ్ళినాడు.

శ్రీ బి. నరసింహారెడ్డి :- మంత్రులు హైదరాబాద్‌లో ఉండి సమస్య సాధన ములో చేసుకోకుండానే మా టైమ్ వృధాచేస్తారు.

Sri V. Krishnamurthi Naidu :- The concerned Minister took permission from the Speaker that I should attend to this and give reply on his behalf. I am taking the notes also.

Mr. Deputy Speaker :- Who is going to reply ?

Sri V. Krishnamurthi Naidu :- I am going to reply.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- సమాధానము ఎవరు చెప్పినా అభ్యంతరము లేదుకానీ, సభ్యులు అర్థముకావాలి. వారిని చెప్పమనండి తెలంగాణాలో పోరంబోకు అంటే నిర్వచనము ఏమిటి ? ఆంధ్రలో పోరంబోకు అంటే నిర్వచనము ఏమిటి ? ఖారిజ ఖాతా, బంచరాయి అంటే ఏమిటి ? చెప్పండి.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఆఫీసరు ఉన్నాడు ఆయన ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తాడు.

Mr. Deputy Speaker :- What shall we do ? There is no alternative for that. Now, he is not here.

Sri Poola Subbaiah :- No, Sir. It is very rediculous How can justice be done ?

Mr. Deputy Speaker :- Let us have discussion and reply tomorrow, then ? Otherwise ...

శ్రీ జి. అచ్చన్న :- గౌరవసభ్యులకు ఆతురత ఏమంటే బంజరుభూములు పోరంబోకుల చర్చ అది పోరంబోకుగా పోకూడదని.

శ్రీ పి. సుబ్బయ్య :- పేదవాళ్ళకు సంబంధించిందికదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- సమాధానము ఇచ్చిన తరువాత, ఇంకా ఏవైనా విషయములను గురించి. సమయము ఉంటే, కన్సరండ్ మినిస్టర్ దగ్గరనుంచి రేపు తీసుకొందాము.

శ్రీ పి. సుబ్బయ్య :- అధ్యక్షా, లేదండి. రివెన్యూ సబ్జెక్ట్సును గురించి. మినిస్టర్ ఫర్ పవర్ చెప్పడము. మినిస్టర్ ఫర్ పవర్ గురించి సివిల్ సప్లయిస్ మినిస్టర్ చెప్పడము. సివిల్ సప్లయిస్‌ని గురించి....

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- సభ్యులు రెవెన్యూ మినిస్టరుగారి రిప్లయి కావాలని కోరినట్లయితే నేను నోట్స్ తీసుకుంటాను, వారికి యిస్తాను. వారిదగ్గరనుంచే రిప్లయి కావాలంటే నాకు అభ్యంతరంలేదు. రేపు ఎప్పుడో టైమ్ ఫిక్స్ చేయండి వారు రిప్లయి ఇస్తారు.

శ్రీ జి. సూర్యనారాయణ :- అధ్యక్షా, ఓట్లు పెరగడం మాదిరిగానే మన కేబినెట్ కూడా పెరగడం. ఒక సబ్జెక్టు చెప్పాలంటే యింకొక సబ్జెక్టు చెప్పడం యిది ఒక అలవాటైపోయింది. ఇది రాష్ట్రంలో చాలా ముఖ్యమైనటువంటి, ప్రతివారు మాట్లాడే టటువంటి యీ సమస్యను తీర్చుకోవడానికి తగిన అధికారం మన అసంబ్లీలో లేక పోవడం చాలా విచారకరం. రివెన్యూమంత్రిగారు వారి బంధువులకు ఎవరితో, యాక్సిడెంట్ అయింది వెళ్ళిపోయినారనుకుంటే, దానికి తగిన సబ్జెక్టు తెలియకుండా రిప్లయి

బోర్డు అధికారులు లేకుండా ఏమిచెప్పుకోవాలో నాకు అర్థంకాకుండా ఉంది. ఈసమస్య యీనాటిదికాదు. తరతరాలుగా వస్తున్నటువంటిది. కాని మనరాష్ట్రంలో అశలుపెంచి మోసం జరుగుతుంది. ఈనాడు పేదవాళ్ళకు బంజరుభూముల కొరకు గ్రామకమిటీలకు దరఖాస్తులు పెట్టినాము. పంచాయితీబోర్డు, ఆ గ్రామాధికారి లేకపోవడంవలన పేదవాళ్ళకు బంజరులు యివ్వడంలేదు. ఈ కమిటీల వలన పేదవాళ్ళకు ఉపయోగం లేకుండా ఉంది. అందువలన యీ కమిటీలను రద్దుచేసి పూర్వం ఎట్లాగయితే జిల్లా అధికారులకు అధికారాలు యిచ్చారో అట్లాచేయడం మంచిది, కలెక్టరు ఆ కమిటీలో ఉండి పేదవాళ్ళకు పట్టాలు రికమెండ్‌చేస్తే, అవి యిక్కడ బోర్డురోను, మంత్రులులోను స్టే ఆర్డర్‌లు పడిపోతున్నాయి. ఇంకొక విషయం యేమంటే చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకాలో పుల్లూరు గ్రామహరిజనులు 80 ఎకరములు భూమి 15 సంవత్సరములు నుంచి అక్కడి పేదవాళ్ళు బావులు త్రవ్వుకొని సాగుచేసుకొని పండించుకుంటూ జీవిస్తూఉంటే ఆ భూములను శాసనసభ్యులు వారి బంధువులకు యివ్వడానికి అక్కడ కలెక్టరును పట్టుకొని పట్టాలు వేయించుకున్నారు. ఇది ఎంతవరకు ఘోరమో నీచత్వమో చూడండి ఇక్కడ మన ప్రధానమైనటువంటి చీఫ్ మినిస్టర్‌గారు - మేము పేదవాళ్ళకు సేవ చేస్తున్నామని చెప్పడం మనము పేపరులో రోజూ చూస్తునేవుంటాము. పేదప్రజలను పైకి తీసుకువస్తున్నామని చెపుతున్నారు. ఈనాడు ఎక్కడయినా, ఏ తాలూకాలకు అయినా పేదలకు బంజరుభూములు యిచ్చారా ? యిస్తే ఒకసారి లిస్టు శాసనసభలో పెట్టండి. ఈనాడు ప్రధానమైనటువంటి సమస్య హరిజనులకు యిళ్ళు యివ్వడం హరిజన మినిస్టర్‌గారు యీ సబ్జెక్టు గురించి వస్తుందని యిక్కడ ఉన్నారో, లేరోగాని ఉంటే సర్దుకోవలసిందని మనవిచేస్తున్నాను. నాకు తెలిసినంతవరకు విశాఖపట్టణంలో అన్ని పెండింగులో ఉన్నవి, ఎక్కడా మామూలుగా యివ్వడంలేదు. ఒకవేళ నూటికి కోటికి యిస్తే పేదలకు హరిజనులకు భూములు యిస్తున్నామని పేపరులో పెద్ద హెడ్‌లైన్స్‌తో ప్రచురించబడుతుంది. అక్కడున్నటువంటి హరిజనుల సాధకబాధకాలు, వారు పడుతున్నటువంటి యిబ్బందులు ఒకసారి మంత్రిగారు ఆలోచించవలసినదిగా నేను మనవిచేస్తున్నాను. తూర్పుగోదావరి జిల్లాలో చూస్తే అనేక పల్లెప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సదుపాయాలున్నాయి. విశాఖపట్టణం జిల్లాలో గ్రామాదులకు విద్యుచ్ఛక్తి సదుపాయాలు లేవు. విశాఖపట్టణాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తారని....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- విద్యుచ్ఛక్తి గురించి యిప్పుడా ? దానిని గురించి తర్వాత మాట్లాడాలి.

శ్రీ జి. సూర్యనారాయణ :- తరువాత అవకాశం లభించదేమోనని మాట్లాడుతున్నాను. అధ్యక్షా యిప్పుడు ఒక విస్తారమైన కార్యక్రమం మనప్రభుత్వం చేస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ప్రభుత్వం యీ ఉపన్యాసాలు యివ్వడం 24 గంటలు గ్రామాలు టూర్ చేయడము. ప్రజలను రక్షిస్తామని చెప్పడం యివన్నీ మానివేసి

పోదువుచేసి పేదసాదజనులకు ఇళ్ళస్థలాలు కొనియివ్వడం, అక్కడవున్న బంజరుభూములను వన్ ఇయర్ కండిషన్ పెట్టి తగాదాలు లేకుండాచేసి యివన్ని అచరిస్తే బాగుంటుంది. కబుర్లుచెప్పడం ఎందుకు ? ఊర్లుతిరగడం యీవిధంగాచేస్తే మనరాష్ట్రం, మనదేశం బాగుపడుతుందని నాకు నమ్మకంలేదు.

శ్రీ బి. పాపిరెడ్డి :- అధ్యక్షా యీ బంజరు భూముల ప్రోగ్రాము రాను, రాను బందరు ప్రోగ్రాము అయిపోయింది. మీకుతెలుసు. బందరులో కోతి ప్రోగ్రాము క్రింద చేశారు. ముఖ్యంగా యిది స్టార్టు చేయడంలో యిది ముందు క్రాష్ ప్రోగ్రామ్ అన్నారు. తరువాత డెవలప్‌మెంట్ బోర్డ్సు కలెక్టర్లకు పెత్తనాలు యిచ్చిన తర్వాత యిది రాష్ ప్రోగ్రామ్ అయిపోయింది. రానురాను ఇదియాక్ట్ ప్రోగ్రామ్ అయిపోయింది. అంటే ఎవ్వరికీ భూములు దక్కడంలేదు. తగాదాలు పెరిగినవి. వారు యివ్వదలచుకున్న తర్వాత ఏదో, 4 లక్షల ఎకరాలు యివ్వగలిగిన భూములు ఉన్నాయని చెపుతూఉంటారు. ఎక్కడయితే ఒక ఎకరమో, ½ ఎకరమో మధ్యలో ఉండేదానిని అసైన్ చేయడం దానివల్ల తగవులు పెరగడం జరుగుతున్నది. అందువల్ల ఫారెస్టు ల్యాండ్స్ చాలాఉన్నాయి కనుక, తగవులులేని ఫారెస్టు లాండ్సే డి. ఫారెస్టుచేసి మన గవర్నమెంటు ఉన్నటువంటి వాటిని వారికి అసైన్‌చేస్తే బాగుంటుందని నాఉద్దేశ్యం.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, మన యీ క్రాష్‌ప్రోగ్రామ్‌గాని, బంజరు భూముల పంపకం కాని పంచపాండవులంటే మంచపుకోళ్ళు అన్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే మాకు యిచ్చినటువంటి ఈ స్టేటిస్టిక్స్ 69-70లో హెక్టారులు పంపినట్లుగా ప్రకటించారు. అందులో 9 లక్షల ఎకరాలు పంచినట్లుగా చూపించారు. మరి అవి 5 లక్షలు, 9 లక్షలు ఎట్లాసరిపోతుందో లెక్కతెలియదు. అంతకుముందు 14 లక్షలు పంచినట్లు యిందులో యీ లెక్కలలో చూపించారు. దానిలో 83 వేలు + 43 వేలు 1,30,000 హెక్టార్స్ ఉంటే ఇదిఅంతా కలిపి 3 లక్షలుకాదు. మరి 14 లక్షలు ఈలెక్క ఆలెక్కచూస్తే ఏదోఒకటి మేము అడిగినాము కనుక ఏదో లెక్కలువేసి వాళ్ళముఖాన పడవేస్తే వాళ్ళు కాపేపు వదలుకొని లేచిపోతారని అభిప్రాయం తప్ప యిందులో వాస్తవం తెలుసుకోలేనటువంటి పరిస్థితి ఉంది. ఈ పట్టాలు ఇచ్చేటటువంటి పద్ధతి, ఈ కమిటీలు నల్లగొండ జిల్లాలో దాదాపు ఏప్రెల్ నుంచి ఇంతవరకు మరల కమిటీలు పిలువలేదు. విలేజ్ కమిటీస్‌నుకూడా పిలవలేదు. ఆ క్రాష్ ప్రోగ్రామ్ టైములో కొంతమంది పెద్దభూమి ఉన్నవాళ్ళకు రూల్స్‌కు విరుద్ధంగా యిచ్చారు. 7, 8 గ్రామాలలో ఉన్నటువంటి అంశాలన్నీ కలెక్టరుగారి దృష్టికి తెస్తే రద్దుచేసే అధికారం కలెక్టరుకు ఉందో, డిప్యూటీ కలెక్టరుకు ఉందో లేదో తెలియడంలేదు. అందువల్ల 6 మాసాలు ఫైల్ కలెక్టరేట్‌లో ఉంచుకొని కూర్చుని, యిప్పటికి ఎవరు రద్దుచేయాలో తెలియదట. ఇట్లా దృష్టికి తీసుకువస్తే యేండ్లకొలదిగా ఉన్నవారిని రద్దుచేయరు. ఇచ్చినప్పుడు వాళ్ళకు రూల్స్‌కు విరుద్ధంగా పట్టాలు యిచ్చారు. అసలు ఆ రైతు భూమిలేనివాళ్లు

పోయి ఆభూమిని స్వాధీనం చేసుకోమని చెపితే ఆ భూమిని స్వాధీనం చేసుకుంటే వానిని పోలీసులు పట్టుకుపోతున్నారు. యేమంటే నువ్వెందుకు ఆక్రమించుకున్నావు ప్రభుత్వం మాన్పాలి : . ప్రభుత్వం నాకు సర్టిఫికెట్ యిచ్చిందని చెప్పినాకూడా ఒక దిక్కు ఏమో సర్టిఫికెట్ యిస్తారు. అసలు ఆ లెండెడ్ పీపుల్‌ను ఎవిక్టు చేయమంటే ఎవిక్టు చేయలేదు. ఎవిక్టు చేయకుండా వీనికి సర్టిఫికెట్ మీద సర్వేనంబర్లతో సహా వ్రాసి యిచ్చి - నువ్వుపోయి కబ్జా పెట్టుకోమంటే, కబ్జా పెట్టుకుంటే అదివరకు ఆ భూమి వా స్వాధీనంలో ఉందని ఏదో కాగితం పోలీసులకు చూపిస్తే వాడు పట్టుకుపోయి పోలీసుకేసు పెడతాడు. ఇటువంటి ఉదాహరణలు అన్నీ తన్నులాటలకు అవకాశం కల్గిస్తుంది. మరి నాది ఏమితప్పు రెవెన్యూ బోర్డును అడగమని పోలీసువాళ్ళు - నాది ఏమి తప్పు అందుకని పోలీసు ఆయన కబ్జాపెడితే నేను ఏమిచేస్తానని రెవెన్యూవాళ్ళు వాలెక్క ప్రకారం కలెక్టరును రద్దుచేయాలకో, డిప్యూటీ కలెక్టరును రద్దుచేయాలనో తేల్చుకోవాలని చెపుతున్నాను. ఈరకంగా వాళ్ళను నానా యిబ్బందులు పెట్టేటటువంటి పరిస్థితి కనపడుతోంది. పోతే యిప్పటికి వందల ఎకరాలు భూస్వాముల చేతులలో ఉన్నట్లు నేను కొన్ని ఉదాహరణలు చెబుతున్నాను. ఉదాహరణకు ఒక నర్సంపేట తాలూకాలో చినఎల్లాపురం అనేగ్రామంలో కె. మాధవరెడ్డి అనే అతను ఆయనకు 3,4 వందలు ఎకరాలు పట్టాభూములుండగా ఆయన 160 ఎకరాల బంజరుభూములు ఆక్రమించుకున్నట్లు సర్వేనెంబర్లతోసహా ఉన్నాయి. అట్లాగనే కనకరావుపేట బుచ్చిరెడ్డి అనే ఆయన రెండువందలు బంజరుభూములు ఆక్రమించుకొని కూర్చుని ఉన్నాడు. ప్రభుత్వం ఆయనను బేదఖలు చేయలేదు. కొండాపురం రావుల నర్సింహారెడ్డి అనేఆయన 100 ఎకరాలు కబ్జాపెట్టుకొని కూర్చున్నాడు. ప్రభుత్వం ఆయనను బేదఖలు చేయలేదు. ఆదేవిధంగా ఎన్నో గ్రామాలలో వందల ఎకరాలు కబ్జాపెట్టుకున్న వారిని బేదఖలు చేయకుండా మరి ఇంకా ఎక్కడో మేము ఎవిక్టు చేస్తున్నామని, సోసి అన్ ఎలిజిబుల్ శివాయి జమేదార్ అనే ఒకమంచిపేరు పెట్టి అ అన్‌ఎలిజిబుల్ అనేదానిలో వారు ఎన్ని తీర్లు అర్థం తీసుకు వస్తున్నారంటే అది అసలు బేదఖలు చేయకుండా లాండెడ్ పీపుల్ అని అట్లా పెట్టకుండా అన్ ఎలిజిబిల్టీ అనిపెడితే ఈ అన్‌ఎలిజిబిల్టీ అనే పదానికి ఏవో అర్థాలు తీసుకుంటూ, యిది యిట్లాకాదు, అట్లాకాదని కుదరదనిచెప్పి మొత్తం కామాన్. కాపూట్ తీరుగా ఉన్నది. ఇది ఏదో కథఉంది. వేసినతాళం వేసినట్లుఉంది. ఏడుగురు పిల్లలతల్లి అయినది అని ఒక కథవుంది. ఇట్లాంటి పరిస్థితులు ఉంటుండా, కనీసం ఆచట్టం వున్నప్పుడు దానిని గౌరవించి అమలుజర్పేటట్లు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :- అధ్యక్షా, బంజరుభూముల సమస్యకు సంబంధించి భారతదేశం మొత్తంలో మన రాష్ట్రం ముందడుగువేసి, మనప్రభుత్వం యీ బంజరు భూములన్నింటిని పేదవ్యవసాయదారులకి, ముఖ్యంగా హరిజనులకు, హరిజన క్రైస్తవులకు వెనుకబడిన వర్గాల వారందరికి పంచిపెట్టాలని నిర్ణయం చేయటం చాలాముదావహమైన విషయము. అయినప్పటికీ యీనా ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు. ప్రభుత్వం ఈ కాన్

ప్రోగ్రామ్ తీసుకొన్నతర్వాత 22, 23 లక్షల ఎకరాలు పేదప్రజానీకానికి పంచటం చాలా ప్రశంసించతగ్గ విషయం. దీనికి మొదటిమెట్టు గ్రామకరణంగారియొక్క రికార్డు. గ్రామకరణం బి ఫారమ్‌లో భూమి ఎవరిస్వాధీనంలో ఉన్నదో వారిపేరు, ఆభూమి ఎవరు సాగుచేసుకొంటున్నారో వారిపేరు వ్రాయటం జరుగుతుంది. బి-ఫారమ్‌లో యీ సంవత్సరం ఒకరిపేరు వుంటుంది: పైసంవత్సరం ఇంకొకరిపేరు ఉంటుంది. 2 సం. లు, 3 సం. లు, 10 సం.లు ఒకరిపేరే బి-ఫారమ్ ఉండదు. బి-ఫారమ్‌లో ఉన్న పేరుగల వారిచేతిలో భూమిఉండదు. ఈ విషయంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు శాదనటానికి వీలులేదు. గవర్నమెంట్ ఈ పట్టాలు ఇచ్చేటప్పుడు బి-ఫారమ్ ఆధారం చేసుకొని పట్టాలు ఇవ్వటం జరుగుతుంది. అందువల్ల సామాన్యమైన పేదప్రజానీకానికి సక్రమంగా భూమి పంచలేని స్థితిలో ఉన్నాము. టెంపరరీ పర్మిషన్ ఇస్తున్నారు. తహశీల్‌దార్ యీ సంవత్సరం ఒకరికి టెంపరరీ పర్మిషన్ ఇస్తే - వచ్చేసంవత్సరం కూడ అతడికే టెంపరరీ పర్మిషన్ ఉంటుందనే గ్యారంటీలేదు. వచ్చేసంవత్సరం తహశీల్‌దార్ మారితే - ఇంకో తహశీల్‌దార్ ఇంకొకరికి టెంపరరీ పర్మిషన్ ఇవ్వటం జరుగుతుంది. ఈ విధంగా క్రింది లెవెల్‌లో మేజర్ లాప్సెస్ ఉన్నవి. బంజరుభూముల పంపకం కార్యక్రమం సక్రమమైన పద్ధతులలో నెరవేరటంలేదు. కరణం లెక్కలలో అన్యాయం జరుగుతున్నది. ఒకరిచేతిలో 5 ఎకరాలపైన భూమి ఉన్నప్పటికీ - కరణం లెక్కలలో 10 సెంట్లు, 5 సెంట్లు ఆక్రమణ అని ఉంటున్నది. అందువల్ల తిరిగి సర్వే చేయవలసిన అవసరం వుంది. నిజంగా ఏది బంజరుభూమి. ఏది గవర్నమెంట్ భూమి. ఏది ప్రయివేటు భూమి - అన్నది సర్వేచేయవలసిన అవసరం ఉంది. రాజకీయ బాధితులు, మిలటరీ పీపుల్ ఉన్నారు. రాజకీయ బాధితులకు భూమిఇవ్వటానికి మేము అభ్యంతరం చెప్పటంలేదు. అయితే కరణాలను మేనేజ్ చేసుకొని, తహశీల్‌దార్‌ను మేనేజ్ చేసుకొని యీ గవర్నమెంట్ ఆర్డర్ ప్రిఫరెన్స్ పెట్టుకొని పొలిటికల్ సఫరర్స్, మిలటరీ పీపుల్ లాండ్ లెస్‌పూర్ చేసుకొన్నటువంటి భూమిని తీసుకోవడం జరుగుతున్నది. మనేక ఏ ఆశయంతో క్రాష్‌ప్రోగ్రామ్ పెట్టి భూమిలే వారికి భూమిఇవ్వాలని నిర్ణయించుకొన్నామో ఆ పనికి విఘాతం కలుగుతున్నది. ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఏరియాలో - నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద బాన్ లిఫ్టు చేయాలని ఎప్పుడో నిర్ణయించినా, ఇంతవరకు బేన్‌లిఫ్టుకాలేదు. కొమ్మమూరు కెనాల్ క్రింద - కృష్ణాడెల్టాక్రింద బాన్ ఉంది. ఈకారణంగా అక్కడ కొన్ని గొడవలు జరిగాయి. ఈ బేన్‌వల్ల పేరియస్ లెవెల్ పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్స్, ఎడ్మినిస్ట్రేటివ్ ఇంటర్‌ఫియరెన్స్ జరగటానికి అవకాశం ఉంది. వీలయినంత వరకు యీ బేన్‌లిఫ్ట్ చేయటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. ఈ క్రాష్‌ప్రోగ్రామ్ సక్రమంగా జరగాలంటే, ఈ తాలూకా కమిటీలు. విలేజ్‌లెవెల్ కమిటీలుగాని, ఆర్. డి. ఓ. గాని, తహశీల్‌దార్‌గాని గ్రామాలకువెళ్ళి సక్రమంగా విచారణచేసి, భూమి ఎవరి స్వాధీనంలో ఉన్నదో, బి.ఫారమ్‌లో ఎవరిపేర వ్రాశారో స్పాట్ ఎంక్వయిరీచేసి డిసైడ్‌చేస్తేతప్ప ఈ కార్యక్రమము సక్రమమైన పద్ధతిలో జరగదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు :- అధ్యక్షా, ఈ బంజరుభూముల పంపకం విషయంలో గత సంవత్సరం ప్రభుత్వం సిబ్బందినివేసి - ఆ కార్యక్రమాన్ని నడిపించారు. కాని మా తూర్పుగోదావరి జిల్లాలో యీ సిబ్బంది వర్కుచేసే టైములో సైక్లోన్ రావటం వల్ల యీ సిబ్బందియొక్క అసైన్‌మెంట్ వర్కు అంతా ఆగిపోయి. ఆ తుఫాన్ కార్యక్రమంలోనవి చాలారోజులు వేస్తుఅయి, తర్వాత ఆ కార్యక్రమం పూర్తి కాకముందే ఆ అసైన్‌మెంట్ సిబ్బందిని తీసివేశారు. తూర్పుగోదావరి జిల్లాలో - పెద్దాపురం, పత్తిపాడు. ఎల్లవరం, చోడవరం, రాజమంత్రి, తుని, పిఠాపురం - యీ పెద్దతాలూకాలలో వేలాది ఎకరాలు బంజరుభూమి ఉండగా అసైన్‌మెంట్ సిబ్బందిని తీసివేయటం అన్యాయము, ఎసైన్‌మెంట్‌చేసి పేదవారి ఆక్రమణలోవున్న భూములకు పట్టాలు ఇవ్వకపోవటంవల్ల ప్రతి సంవత్సరం పెనాల్టివేయుటకు, యీ పెనాల్టి వారు చెల్లించకపోతే జప్తు చేయటం జరుగుతున్నది. ఆ జిల్లాలో అసైన్‌మెంట్ వర్కు పూర్తిఅయ్యేంతవరకు ఆ సిబ్బందిని అక్కడే వుంచి న్యాయమైన పట్టాలు పంపిణీ చేయించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు యీ వుదయం విధించినవా పెనాల్టీస్‌పై - 78వ ఫసలీ నుంచి 79వ ఫసలీవరకు హెచ్చు పెనాల్టీసను రద్దుచేసి. శిస్తుమీద రెండువంతుల విలువుదల చేసినట్లు ప్రకటించారు. సంతోషము. కాని శిస్తుతీరువా పెనాల్టి ఒకశే రద్దుచేస్తే సరిపోదు. నాలుగు సంవత్సరాలనుంచి పేదవారి ఆక్రమణలోవున్న బంజరు భూములమీద యీ పెద్ద తాలూకాలో విధించిన పెనాల్టీలు యీ సంవత్సరమే వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క మనిషిమీద మోయలేనిభారం పడివుంది! మా జిల్లాలో 8 పెద్ద తాలూకాలలో ఏ విధమైన పరిస్థితులు వున్నవో, మొత్తం 21 జిల్లాలలోని పెద్ద తాలూకాలలోను అవే పరిస్థితులు ఉన్నవి. అక్కడ బంజరుభూములు చేసుకొంటున్న పేద జనంపై పెనాల్టి విధిస్తున్నారు. వారికి రెమిషన్ ఇస్తే సంతోషిస్తారు. కేవలం ఒక్క సిస్తు తీరువమీద మాత్రమే పెనాల్టి తగ్గించడం న్యాయంకాదు. హరిజనులకు ఇండ్లస్థలాలు ఇవ్వటంలో ఈ శాసనాన్ని మార్చాలని మనవిచేస్తున్నాను. సంజీవరెడ్డిగారి టైములో ఈశాసనాన్ని సులభశైలిలో ఇండ్లస్థలాలకు భూములు ఇచ్చేటట్లు మారుస్తామని చెప్పారు. 1960 సం. లో జిల్లాకలెక్టర్స్ సమావేశంలో ముఖ్యమంత్రిగారు ఇండ్లస్థలాల పంపకం గురించి డైరెక్టుగా డిప్యూటీ కలెక్టర్స్‌కు. రెవిన్యూ ఆఫీసర్స్‌కు అధికారం ఇస్తామన్నారు. కాని ఇంతవరకు అమలుజరగలేదు. అసైన్‌మెంట్ చేసిన భూములకు. గవర్న్‌మెంట్ రేటుఇచ్చి కొనే భూములకు చాలా టైము పడుతున్నది. న్యాయం జరగడంలేదు. పెద్దపెద్ద కాస్తున్న వారికి ఎట్లాగైతే నివాసస్థలాలు ఇస్తున్నారో, [illegible] లలో వున్న పేదవారికి ఇండ్లస్థలాలు ఇచ్చే కార్యక్రమం కొనసాగించుటకోసం ఆ చట్టాన్ని సవరణచేసి అన్నికులాలలో వున్న పేదవారికి ఇండ్లస్థలాలు ఇచ్చేటట్లు సహాయపడాలని కోరుతున్నాను.

శ్రీ కె. [illegible] (సత్యవేడు) :- అధ్యక్షా, బంజరునవమన్న ప్రభుత్వంలో [illegible] లో [illegible] ఘోరంగాయున్నది.

దానికి కారణం ఎంప్లాయీస్ అనడానికి నేను సాహసిస్తున్నాను. ఎంప్లాయీస్ అంతే రెవెన్యూ డిపార్టుమెంటులో వుండే రెవెన్యూ యినస్పెక్టరు, ఆ ఉద్యోగమునుంచి తొలగించినట్లయితే సక్రమంగా జరుగుతుంది. రెవెన్యూ యినస్పెక్టరు బంజరుసమస్యను ఒక కోర్టు వ్యవహారంగా మాట్లాడేటటువంటి వ్యక్తి అని చెప్పడానికి సందేహంలేదు. అది అనాధీనం అని లాండ్‌లెస్‌పూర్‌కు చూపించి చెప్పగొట్టేది రివెన్యూ. యినస్పెక్టరే. లాండ్‌లెస్‌పూర్, ఈ భూమికి పెట్టుకొన్నప్పుడు నీవు అబ్జక్షన్ పెట్టమని లాండ్ హోల్డర్‌కు చెప్పి వాళ్ళందరికి తంటాలుపెట్టేది రెవెన్యూ ఇనస్పెక్టరే. ఇప్పుడు కలెక్టరు బదులు ఆర్. డి. ఒ. ను పెట్టారు. మరొక ఆర్. డి. ఒ. ను ఎపాయింట్ చేసి మద్రాసు స్టేట్ చేసినట్లుగా వెంటనే ఆర్. డి. ఒ. ఒక గ్రామానికి వెళ్ళి అక్కడవుండే లాండ్‌లెస్‌పూర్‌నంతా అసెంబిల్ చేసి అనాధీనంగా రికార్డులో వున్నదానికి యిమిడియేట్‌గా పట్టాయిచ్చే స్కీము పెట్టినట్లయితే ఏమిఅవస్థ వుండదు. మద్రాసు గవర్నమెంటు దాలా ఆదర్శంగా చేస్తున్నది. ఇంతకంటే యింకోమార్గంలేదు. రెవెన్యూ యినస్పెక్టరుకు ఈ బంజరుభూముల వ్యవహారం ఎంతకాలం ఉంటుందో అంతవరకు యిది తీరనేతీరదు. Settlement Court is standing as a bar to the grant of banjar lands. ఎందుకంటే యిది మా తాతముత్తాతలు ఎవరో వేలంలో కొన్నారు. నేను ఇప్పుడు సాగుచేయ్యకుండా వదిలిపెట్టాను. అని ఒక చిటెన్న ముక్క పెట్టి చెప్పినట్లయితే వాళ్ళు స్టే యిస్తున్నారు. బంజరు సమస్య స్టేకు యివ్వడానికి వీలులేదని ఆర్డరు వేయగలిగినట్లయితే వాళ్ళ సేఫ్‌గా ఉంటుంది. బంజరులు యిచ్చిన తర్వాత వాటికివుండే సమస్యలు కొన్నివున్నాయి. ఈనాడు ఒకగ్రామంలో చెరువు వున్నది. సీయువున్నది. ఆయకట్టు నిర్ణయింపబడి యున్నది. బంజరు ఎప్పుడైతే పట్టాలు యిస్తారో సాగుకిరాందికి తెచ్చిన తరువాత అనాధరైతు సాగుతుంది. అందుచేత పట్టాయివ్వడంతో ఆయకట్టులో చేర్చినట్లయితే వారిక్షీరిద పెనాల్టి నడకుండా వుండే అవకాశాలు వుంటాయి. కాబట్టి దీనిని చేస్తూ యిమిడియేట్‌గా రెవెన్యూ యినస్పెక్టరు కనెక్షన్ ఈ బంజరు సమస్యలో లేకుండా చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. నిర్మలాకరరావు :- అధ్యక్షా, బంజరుభూముల పంపిణీలో వున్నంత కుతంత్రాలు ఎక్కడాలేవు. రెవ్యూకమిటీ తాలూకా లెవెల్‌లో వేశారు. రెవ్యూకమిటీ సమావేశం పెట్టండి అని నేను అడిగేవరకు అక్కడ ఆర్. డి. ఒ. మీటింగే పిలవలేదు. తరువాత నోటీసు పంపించారు. ఆ నోటీసులో ఫలానా గ్రామంలో బంజరు భూములు పట్టాయిచ్చాము అని ఒక ఎజెండా యివ్వలేదు. ఒక ఎజెండా యివ్వండి, ఆ ఎజెండాలో ఏ ఏ గ్రామాలకు భూములు ఇచ్చారో మేము చర్చిస్తాము అని అడిగితే అప్పుడు కూడా ఒక ఎజెండా పంపించారు. అసలు ఏ ఏ గ్రామాలలో ఈ భూములు పంపిణీచేశారు అది లిస్టు అడిగాము. దానికి తాసిల్దారు ఒక బ్రేక్ వేశాడు. అసలు ఇది రెవ్యూకమిటీ, ఈ రెవ్యూకమిటీ రెవ్యూ చేయడమే. లిస్టు యివ్వడానికి వీలులేదు అన్నాడు. తర్వాత కొంత తర్జనభర్జనల తర్వాత అయితే బంజరుభూములు పంపిణీ

చేయమన్నారు. ఒకరిద్దరిని ఆర్. ఐ. ను ఒకడిప్యూటీ తాసిల్దారును వేశారుగాని క్లెరికల్ స్టాఫ్‌ను యివ్వలేదు. ఈ లిస్టులన్నీ సప్లయిచేయటానికి అన్నారు. ప్రభుత్వం ఏమి చేసినా యిలాగేయున్నది. ఓల్డుఏజ్ పెన్షన్స్ అని పెట్టినారు. స్టాఫ్‌లేకుండా ఓల్డుఏజ్ పెన్‌షన్ పంచమన్నారు. మోసం అయిపోయింది. అలాగే స్టాఫ్‌యివ్వకుండా తాలూకా లెవెల్‌లో బంజరు భూములు పంపిణీచేస్తే రెవ్యూకమిటీకి ఒక్క యిన్‌ఫర్మేషన్‌కూడ రాలేదు. ఎట్లాగో నేను ఇద్దరు ముగ్గురు కుఱ్ఱవాళ్ళకు డబ్బుయిచ్చి తాలూకాలో కూర్చోబెట్టి ఆ లిస్టులు వ్రాయించాను. తేళ్ళు జెఱ్ఱిలు, పాములు అందులోనుంచి బైటికి వచ్చినాయి. బందరులో వున్నటువంటి బస్ ఆపరేటర్‌కునాలుగు బస్సులువున్న ఆయనకు ఎకరా 6 వేలు ఖరీదుచేసేటటువంటిది 60 సెంట్లు నా తాలూకాలో ఒకగ్రామంలో ఆయనపేర పట్టాయున్నది ఇంకో గ్రామంలో చూశాను. ఒక ప్రెస్ కరెస్పాండెంట్‌కు రెండున్నర ఎకరాలు ఇచ్చినట్లు వున్నది. నెల్లూరుజిల్లాలో యున్నవారికి బందరు తాలూకాలో భూములు ఆ తాసిల్దారుకు ఎప్పుడో బంధువుట. ఆయనపేరు వ్రాశాడు. కె. ఎల్. రావు మినిష్టరుగాదు కె. యస్. రావు, కె. పి. రావు, కె. టి. రావు. అసి. కె. పి. రావుకు ఫాదర్ ఎవరోలేరు, కె. ఎస్. రావుకు ఫాదర్ ఎవరోలేరు. కాబట్టి బంజరు భూముల పంపిణీలో ఉన్నంత మోసం, అవినీతి అక్రమచర్యలు దేనిలోనులేవు. బంజరుభూములు స్థానికంగాఉండే పేదవారికి యివ్వాలి. స్థానికంగాఉండే భూమిలేని వ్యవసాయ కూలీలకు యివ్వాలి. ఎక్కడో బైటవారికి యిచ్చారు ఇచ్చిన తరువాత దీనికి ఫాలో అప్ ప్రోగ్రామ్‌లేదు. ఇవ్వాళ బంజరుభూములు లక్షల ఎకరాలు పంచాము అని చెప్పుకుంటున్నాము. ఎక్కడ సాగులోకి వచ్చినది ? కాలవల చివరనేగదా బంజరు భూములు ఉన్నాయి. ఈ కాలవలు తీసుకుపోవడానికి అక్కడ సదుపాయాలు కలుగజేయడానికి అక్కడ నివాసయోగ్యం చేయడానికి, యిల్లుకట్టుకోడానికి ఏమైనా ప్రయత్నం చేశామా ? ఏమీచేయలేదు. ఊరికే బంజరుభూములు పంచాముఅన్నారు. ఎవరికి పంచారు. లెక్కలలో ఉన్నాయి. ఎవరూకూడ సాగుచేయడంలేదు. ఇంక ఆహారోత్పత్తి ఎట్లా అవుతుంది ? ఇదంతా ఆత్మవంచన చేసుకోవద్దని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. ఎవరికి యిచ్చినా, అక్కడ పంటకాలవలు, మురికి కాలవలు. యిచ్చినవాళ్ళు సాగుచేయడానికి కావలసిన సౌకర్యాలు చేయ్యకపోతే ఇదంతా నేతిబీరకాయలో నేయిలాగా ఉంటుంది.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :- అధ్యక్షా, క్రాష్‌ప్రోగ్రాము క్రాష్ అయిపోయింది పై లెవల్ లోపాలవల్ల ఏమీకాదు. మిషన్ తప్పువల్ల ఏమీకాదు. కంట్రోలింగ్ స్టేషన్ హెడ్ మైన ముఖ్యమంత్రి ఫెయిల్ అయిపోయినారేది. ఇటీవల వారు పదేపదే ఆత్మస్తుతి పరనింద మొదలుపెట్టారు. వారు ఆల్ట్రా సోషలిస్టు అని మిగతావారంతా అభివృద్ధి నిరోధకుల్లు అని. జరిగిన చర్చనుబట్టి చూస్తే ఎవరు అభివృద్ధి నిరోధకులో అర్థం అవుతుంది. ఇక్కడైతే మనో హైదరాబాదు [illegible]

క్లాస్ 4 ఎంప్లాయీస్ అసోసియేషన్స్ 16-6-68 న ముఖ్యమంత్రిగారు, వారి సుహస్తములతో శంకుస్థాపన చేశారు. ఆ శంకుస్థాపన చేసిన స్థలంలో శంకుస్థాపన రాయి ఉన్నది అది భూస్థాపితంకూడ అయిపోతుందేమో చెప్పలేము కాంగ్రెస్ ప్రోగ్రామ్ క్రాష్ అయిందని చెప్పమంటారా ? నక్సీడ్ అయిందని చెప్పమంటారా చెప్పండి ఇప్పుడు తాజాగా అసోసియేషన్ వారికి ఈ పత్రం వచ్చినది తూర్పుగోదావరి జిల్లాలో పెద్దిపర్రు గ్రామానికి చెందిన గోదావరిలంక షుమారు 45 ఎకరాలు సారవంతమైన భూమిని ఆత్రేయపురం గ్రామానికి చెందిన కొందరు వ్యాపారస్తులు ఒకపెద్ద భూస్వామి పత్తాసుతో ఈ లంక తమస్వంత లంకఅనియు, చాలకాలం క్రితమే నదీహీనమైనది అనియు తిరిగి రెండుసంవత్సరాల క్రితం వరదవల్ల తేలిందనియు అమాయకులైన రైతులను నమ్మించి దొంగతనంగా ఆక్రమణచేసి పొగాకు మొదలైన వాణిజ్యపంటలువేసి లక్షలు గడిస్తున్నారు ఇది సోషలిజం అల్లారి సోషలిజం ఆఫ్ ది రూలింగ్ కాంగ్రెస్ ఈ అక్రమం ప్రభుత్వానికి తెలియచేయగా సదరు లంక క్రొత్తగా పెరిగిన లంకయని, ప్రభుత్వానికి చెందినదని ఈ భూస్వామికేగాని వాని అనుచరులకుగాని ఎట్టి సంబంధంలేదని నిర్ధారణచేసి యున్నారు కాని సదరు భూస్వామి ఆక్రమణ నుంచి తొలగినా మంత్రి వర్గంలో వున్న పలుకుబడివల్ల జబర్‌దస్తీగా చేయుచున్నారు కాంగ్రెస్ అయిందని అందుకంటె the controlling station headed by the Chief Minister has crashed. The control room itself has failed పొగాకు మొదలగు పైరులనువేసి తమ స్వార్థబుద్ధిని నిరూపిస్తూ ఉంతగా ప్రభుత్వం సదరు భూస్వామిని, వారి అనుయాయులను సదరు లంకనుంచి తొలగించుటకు ఎట్టిప్రయత్నము చేయక rich people are being made richer further ఇది సోషలిజం అని నమ్మంటారు మమ్ములను బ్రహ్మానంద రెడ్డిగారు భూస్వాములతో లాలోపిఅయి భూస్వాములతో లాలోచి అయిపోయింది ఈ సోషలిస్టు గవర్నమెంటు ప్రభుత్వానికివచ్చే ఆదాయం అరికట్టి ఈ భూస్వామికి కట్టబెట్టడం హాస్యాస్పదంగాలేదా, ప్రజాస్వామ్యం అంటే యిదేనా ? డెమొక్రసి యిన్ డేంజర్ అని అంటే మేము బలహీనవర్గాలవైపు వెడుతున్నాము డేంజర్ అని వెస్టెడ్ యింటరెస్టుతో అంటున్నారు బ్రహ్మానందరెడ్డిగారు మరి ఎటువైపు వెడుతున్నారో చూడండి ఈ వున్న అడ్డినట్టి ప్రభుత్వంవారు స్వార్థబుద్ధిని విడనాడి లంకను వేలంవేసి గాని రైతులకు కౌలుకు యిచ్చిగాని పేదలగు నిరుద్యోగులకు పంచిపెట్టాలని పెత్తనందారుల ఆక్రమణ అరికట్టవలసిందిగా న్యాయంచేస్తారని ఆశిస్తున్నాను. ఆయనపేరుకూడ చెప్పతాను మురమూరు మహాలక్ష్మీరాజు గారు ఇది ఎవరు కల్పించిందికాదు అన్ని వర్గాల ఆయుకూర్చున్న స్నేహితులు అభిప్రాయంకూడ కాంగ్రెస్ అయిందనే, మేము బైటికి చెపుతున్నాము వారు లోపల చెపుతున్నారు పైకిపేపగా మాతో ముఖ్యమంత్రిగారి యొక్క సోషలిజమ్‌ను బుజావుచేసుకోవాలి అనేటట్లయితే ఒక హౌస్ కమిటినివేసి 6 నెలలలో జిల్లాకు కొన్నిగ్రామాలు అయినా విచారించి రిపోర్టు పెడితేనే వారు ఎక్కడివారో తెలుస్తారు Otherwise I charge the Government that this crash pro ,

gramme is a bogus programme and it has miserably failed.

శ్రీ జి. వెంకటరెడ్డి :- క్రాష్‌ప్రోగ్రామ్ ఫెయిల్ అయిందని మేము ఒప్పుకోవడంలేదు. It has created a good impact on the weaker section of the people.

Dr. T. V. S. Chalapathi Rao :- The danger also is there is raising hopes.

Sri G. Venkata Reddy :- There are certain defects on the part of village officeers; that has to be rectified.

శ్రీ సి. జంగారెడ్డి :- వెంకటరెడ్డిగారు మాట్లాడినప్పుడు ఆ విషయం చెప్పారు. కరణాలే మోసం చేస్తున్నారు. అందువల్లనే క్రాష్‌ప్రోగ్రామ్ ఈ విధంగా అవుతున్నదని చెప్పారు. కాని యివ్వాళ చాల యింప్లిమెంట్ చేశాము అంటున్నారు.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :- కరణం దొరికారా ? కరణాలకు కరణాల జీతాలు లేక చస్తూ, కట్టలన్నీ కృష్ణలో పారేస్తున్నారు. ఒక్కక్షణం పనిచేయడంలేదు. అందువల్లనే లాండ్ రెవెన్యూ 25 కోట్లు నిలవ అయిపోయింది.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- అధ్యక్షా. దీనిమీద దాదాపు20 మంది గౌరవ సభ్యులు మట్లాడారు. చాల విషయాలు చెప్పి మంచి సలహాలుకూడా యిచ్చారు. మొత్తంపైన వారుచేసిన విమర్శ పూర్తిగా నిజం కాకపోయినా, అంతో యింతో యిమిడివున్నమాట వాస్తవమే. కోటయ్యగారు చెప్పారు. కల్టివబుల్ వేస్ట్ లాండ్స్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ప్రకారం 55-56 నాటికి 16.67. లక్షల హెక్టార్స్ అని 67-68 నాటికి 13.73 లక్షల హెక్టార్స్ అని చెప్పారు. Cultivable waste land includes not only lands unoccupied but also patta lands which are left waste and hence there is no question of tallying figures of cultivable waste lands with lands actually assigned. That does not arise.

శ్రీ వర్గిగడ కోటయ్య :- వారుచెప్పేది అర్థంకావడంలేదు.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- కల్టివబుల్ వేస్ట్‌లాండ్ ఇంక్లూడ్ అనాక్యుపైడ్ లాండ్ కాకుండా వేస్టుగావున్న పట్టాభూములుకూడా వస్తాయి.

శ్రీ వర్గిగడ కోటయ్య :- రైతులు కల్టివేట్ చేయకపోతే పట్టాభూములు అంటే వాటిని వేస్ట్ అని చెప్పడానికి వీలులేదు, అవి పట్టాలాండ్సుగానే వుంటాయి. పట్టాలాండ్సు అనేది వేస్టులాండ్సుకాదు. How can it be a waste land ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- సాగుచేయకుండా వున్న పట్టాభూములుకూడా యిందులో కలిపివున్నాయి.

శ్రీ వర్గిగడ కోటయ్య :- నాకు పట్టాభూమి వున్నదనుకోండి... నేను సేద్యం

ఏవో కారణాలవల్ల ఒకసంవత్సరం చేయలేము. అవి ఎట్లా కలుపుకుంటారు ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- కల్టివబుల్ వేస్టులాండ్ అనేదానిని గురించి నేను యిన్‌ఫర్మేషను యిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- పట్టాలువుంటి వేస్టులాండుగా వున్నది ఎన్ని ఎకరాలు, గవర్నమెంటు వేస్టులాండు ఎన్ని ఎకరాలు ? ఆ ఫిగర్సు అయినా చెప్పమనండి.

శ్రీ ప్రగడ కోటయ్య :- గవర్నమెంటు ప్రకటించిన పుస్తకం ప్రకారం 63-64 వరకూ 17 లక్షల ఎకరాలు గవర్నమెంటు వేస్టులాండ్సు వున్నాయని చెప్పారు. లోకనాధన్ - నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్స్ రిసెర్చి, న్యూఢిల్లీవారు 1959 లో టెక్నో ఎకనామిక్ సర్వేచేశారు. వారు 1.991 మిలియన్సు - 20 లక్షల ఎకరాల బంజరుభూమి వున్నవని చెప్పారు. అది ఆంధ్రప్రదేశ్‌లో 20 జిల్లాలలో. హైదరాబాదు గవర్నమెంటువారు 56లో ప్రకటించినదాని ప్రకారం 103 లక్షల ఎకరాల బంజరుభూమి వున్నదని చెప్పారు, అది 9 జిల్లాలకోనూ. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన స్టాటిస్టికల్ డేటాలో - అన్నీకలిపి 33 లక్షల 93 వేల 166 ఎకరాలు 87-88 అని చెబుతుంటే - ఇందులో ఏదికరెక్టు ఫిగరు ?

శ్రీ బి. నిరంజనరావు :- అధ్యక్షా, తిమ్మారెడ్డిగారు వచ్చిన తరువాత వారే సమాధానం చెబుతామని అంగీకరించారు. వారువచ్చిన తరువాతనే సమాధానం చెప్పిస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- ఈ మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారో విన్నతరువాత తగుసమాధానంరాకపోతే అది కన్సరన్డ్ మినిస్టరుగారిచేత ఆమెంబర్సుకు యిప్పించవచ్చు.

శ్రీ బి. నిరంజనరావు :- తిమ్మారెడ్డిగారికి యీ సబ్జక్టులో పాండిత్యం వచ్చింది. అందువల్ల వారుచెబితేనే బాగుంటుంది.

(Mr Speaker in the Chair)

మిస్టర్ స్పీకర్ :- తిమ్మారెడ్డిగారు రేపు అసెంబ్లీకి రావడంలేదు. రేపు వారు దొరకరు. This has got to be finished now itself. There is no question of waiting for Sri Thimma Reddy.

Sri A. Madanmohan :- It is said that the figures furnished by the Bureau of Economics and Statistics are not correct. But we find this Minister actually reading out from the figures supplied by that Bureau. Which is correct and which is not correct; the figures supplied by the Bureau of Economics and Statistics or the figures given in the note furnished by the Government? That is the point at issue before the house.

Sri V. Krishnamurthy Naidu :- I am not reading out those figures

మిస్టర్ స్పీకర్ :- మీకు కావలసిన ఫిగర్స్ మీకు దొరుకుతాయి. వారికి కావలసిన ఫిగర్స్ వారికి దొరుకుతాయి. Whatever figures you want, you get from the statistics furnished by the Bureau. Don't take them as authoritative.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- విలేజి కమిటీలు, తాలూకా కమిటీలు గురించి సభ్యులు చెప్పారు. పబ్లిక్ రిప్రజెంటేటివ్సు వున్న కమిటీల మీటింగ్సు సరిగా జరగకపోతే ఆ పైనవున్న తహసీల్దారుకు తెలపడం - కొంత పబ్లిక్ రిప్రజెంటేషను కూడా సప్రవర్తిస్తే వారు యాక్షను తీసుకోకపోతే ప్రభుత్వం యాక్షను తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :- What is the land for assignment? ఎంతభూమి వుంది అనేది ఒకవిషయం. మెంబర్సు కంప్లయింటు ఏమంటే - ప్రభుత్వం వేసిన కమిటీలు సరిగా ఫంక్షను చేయడంలేదని. విలేజి కమిటీలూ, తాలూకా కమిటీలూ పని చేయడం లేదంటున్నారు. రెండవది ఎసైన్‌మెంటులో డిఫెక్ట్సు అల్లావుంచి నరసింహారెడ్డిగారూ, మిగతావారూ చెప్పేదేమంటే - పేదవారిపేరిట భూములు యిచ్చినట్లు రికార్డ్సు వున్నాయి. కానీ భూస్వాములే ఆ భూములను అనుభవిస్తున్నారు. యిటువంటిది లేకుండా సాధ్యమైనంతవరకూ పేదవారికే ఆ భూమునిచ్చి వారే అనుభవించేటట్లు చేయాలన్నారు. భూస్వాములు అక్రమాలు, దౌర్జన్యాలు జరిపి భూములను స్వాధీనం చేసుకుంటున్నారని చెప్పారు. అవి రెక్టిఫై చేయడానికి ఏమిచేస్తారో మంత్రిగారు చెబితే బాగుంటుంది.

Dr. T. V. S Chalapathi Rao :- How many District Collectors have conducted monthly meetings to review the work of the Regional Committes and village level committes? let the Government cal for a report and place it before the House.

Mr. Speaker :- You were not present in the House when I made observations.

శ్రీ పి. సుబ్బయ్య :- ఇన్ఎలిజిబుల్ రైతులను ఆక్విస్ట్ చేస్తామని చెబుతున్నారు. అది చాలా అన్యాయం.

మిస్టర్ స్పీకర్ :- బంజరుభూముల పంపకం గురించి గత 8సంవత్సరాలుగా ఏ సెషనులో చర్చించలేదు చెప్పండి. What I am asking the Minister and the Government is that very important points have been raised by the Members. Let them try to rectify those defects.

Sri V. Krishnamurthy Naidu :- Information which is available with me I am giving. If it is not correct I will verify.

Mr. Speaker :- The thing is that he has to bear the sins of others.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- ఫారెస్టు భూములు గురించి సభ్యులు చెప్పారు. ఇంతవరకు ఎస్సైన్ ఐన 28 లక్షల ఎకరాల గురించి చెప్పారు. అందులో చివరి 8 లక్షల ఎకరాలు 12 మాసాలలో పంపకం చేయడం జరిగింది. ఇప్పుడు 6 లక్షల ఎకరాలు పంపకం చేయడానికి ఎవైలబుల్‌గా ఉందని చెబుతున్నాను. ఫారెస్టు ఆఫీసర్లు, రెవెన్యూ ఆఫీసర్లు ప్రభుత్వ ఆదేశాన్ని అనుసరించి సాగుకు పనికివచ్చే భూమిగురించి లెక్కలు ఇచ్చారు. చెట్లుపెంచడానిని అవకాశం ఉంది లేనిపి పరిశీలనచేసి వాటినికూడా ఇవ్వడానికి ఆదేశాలు ఇస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పర్రిగడ కోటయ్య :- ధనవంతులు ఆక్రమించుకున్న భూములకు ఇవిక్షన్ ఆర్డర్సుఇస్తే పైకివెళ్ళి స్టే తెచ్చుకుంటున్నారు.

Mr. Speaker :- I have asked the Minister and the Government to take note of all the points raised by you Let us see what action they are going to take by the next Sesession.

Dicussion on Problems of electricity and Administration Report of Electricity Board.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, ఎలెక్ట్రిసిటీకి సంబంధించిన సమస్యలు చాలా ప్రాధాన్యత కలిగిన సమస్యలు. సమస్యల పరిష్కారం ఎట్లాఉన్నా, వాటిని మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి, దానికైవా ఇచ్చిన టైం సరిపోదని అనుకుంటాను. సాధ్యమైనంత క్లుప్తంగా మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తి వ్యాపకం మన దేశ అభివృద్ధికి నాగరికతా వ్యాపకానికి కొలబద్దగా ఉంటుందనే అందరికి తెలుసు. ఆ విధంగాచూస్తే మనరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వ్యాపకం ఏ మోతాదులో ఉందో చూస్తే చాలా వెనుకబడివున్నాం. ఒకవైపు విద్యుచ్ఛక్తి వ్యాపకానికి ప్రయత్నంచేసి ఎక్కువ గ్రామాలకు వ్యవసాయానికి ఇవ్వాలని కోరుతున్నప్పుడు రెండవవైపు ఏకోవిధంగా గ్రామాలకు విద్యుచ్ఛక్తి రాగానే రెండుమూడు సంవత్సరాలు గడిచాయో లేదో అనేక సమస్యలు వచ్చి విద్యుచ్ఛక్తి వాడకందారులకు ఇబ్బందులువచ్చి ప్రభుత్వానికి అనేక మహాజర్లు, రిప్రెజెంటేషన్సు ఇస్తున్నారు. ఈ సమస్య లోతుకువెళ్ళి పరిశీలనచేసి చూడాలి. ఏ సమస్యలవల్ల ఏ అంచనాలవల్ల ఈ సమస్యలు తయారవుతున్నాయో పరిశీలించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటే సమస్యలు పరిష్కారం అయ్యేవి. అట్లా చేయకుండా, అట్లే పేరుకుని పోవడంవల్ల పరిష్కారం చేయటోలు మరికొన్ని సమస్యలు తయారుచేసుకోవడంవల్ల పెద్దచిక్కు సమస్యలుగా తయారైనాయి. మినిమం గారంటీ - గిట్టుబాటు రేటు అనేది వుంది. మొదట 10 పర్సెంటు ఉంటే ఇప్పుడు 12 1/2 పర్సెంటు అన్నారు. 12 1/2 పర్సెంటు రిమ్యునరేషను ఉంచేతప్ప ఒకగ్రామానికి

రాదు. అంటే ఒకగ్రామానికి ఎలక్ట్రిసిటీ ఇవ్వడానికి లక్షరూపాయిలు ఖర్చు ఐతే ఆ డబ్బు వడ్డీ అసలు కలిపి 10 సంవత్సరాలలోను లేక 8 సంవత్సరాలలోను బోర్డుకు వాపసు రావాలి అన్నమాట. ఆ విధంగా రెమ్యునరేషను రావడానికి వీలుగా అంచనాలు తయారుచేస్తున్నాము. ఈ విధంగా లెక్కలు వేసేటప్పుడు, రెండు మూడు లక్షలు ఖర్చు ఒక గ్రామానికి రావడానికి అవుతుంది కాబట్టి 30-40 బావులుంటే రైతు 3 హెచ్. పి పెట్టుకుంటే రైతుకు గిట్టుబాటు కాదు కాబట్టి 5 హెచ్. పి. అని వ్రాయించుకుంటున్నాడు. ఏ గ్రామానికైనా విద్యుచ్ఛక్తి రావాలి అనుకున్నప్పుడు ఆ లెక్కల కొరకు 5 హెచ్. పి. 7 1/2 హెచ్. పి - కొన్ని సంవత్సరాలలో 10 హెచ్. పి కూడా - బావులకు పెట్టుకున్న ఉదాహరణలు చాలాఉన్నాయి. ఈ రకంగా చూపించినట్లయితే ఆ గ్రామానికి గిట్టుబాటు వస్తుంది కాబట్టి ఆ రకంగా ముందు చూపిస్తున్నారు. తరువాత బావులలో నీళ్ళు లేకపోవడంవల్ల నైతేనేమి మరొక కారణంవల్లనేమి వ్యవసాయం చేయడానికి అవకాశం లేనందువల్ల 3 హెచ్. పి. పెట్టుకుంటున్నాడు. లెక్కప్రకారం వారినది రు. 160 లు ఐతే ఎగ్రిమెంట్ మినిమం గారంటీ ఉంది కాబట్టి ఎ. ఎమ్. జి. ప్రకారం కట్టవలసి వస్తున్నది. మొదట్లో హెచ్. పికి రు. 25 లు ఉండేది. దానిని రు. 36 లు, ఇప్పుడు రు. 50లు చేశారు. అంటే 5 హెచ్. పి. పెట్టుకున్నవాడు ఇదివరలో రు. 250 లు ఏ. యమ్. జి క్రింద చెల్లించేవాడు. వాడు కాల్చేది రు. 100-150 లు ఐనప్పటికి మరికొంత అదనంగా చెల్లించేవాడు. అది ఇప్పుడు రు. 50 లు చొప్పున కట్టవలసి వస్తున్నది. ఇక్కడ మరొకటి యింకూడా వివరించవలసి వుంది. అది బోర్డువారికి తెలుసు. మంత్రిగారికి తెలుసు. ఒక గ్రామానికి ఎలక్ట్రిసిటీ ఇవ్వవలసివస్తే రెండు మూడు ట్రాన్స్‌ఫార్మర్సు వేసి 50 బావులుంటే గిట్టుబాటు వచ్చింది, ఆ తరువాత మరొక 50 బావులు వచ్చాయి అనుకోండి. వాటికి కూడా అవే ట్రాన్స్‌ఫార్మర్సు క్రింద అదే ఎల్. టి. లైనుక్రింద అదేగారంటీ పుచ్చుకుని డబ్బులు వసూలుచేస్తున్నారు. మొదట వేసినప్పుడు ఈ ఖర్చులన్నీ మా 50 మంది మీదనే వసూలు చేశారు. తరువాత నాలుగు సంవత్సరాలలో అదే ఎల్. టి లైను పైన మరొక 50 మందికి కనెక్షన్సు ఇస్తే మరికొంత ఆదాయం వచ్చిందికదా, దీనివల్ల మాకు రిబేటు ఇవ్వాలికదా, దామాషా ప్రకారం మాకు వేసిన మినిమం గారంటీలో తగ్గించాలికదా అని వారంటున్నారు. ఈ విషయం బోర్డువారికి తెలిసినా కప్పి పెట్టి ఏదోవిధంగా వారినుంచి వసూలుచేసి నడుపుకుపోతున్నారు. మేము రిప్రెజెంటేషన్సు ఇచ్చిన తరువాత ఈమధ్య ఒక జి. వో. వచ్చింది, ప్రొసీడింగ్స్ నావద్ద ఉన్నాయి. ప్రతిసంవత్సరం రివ్యూచేసి క్రొత్త కనెక్షన్సువల్ల వచ్చిన అదనపు లాభం పోత ఎగ్రిమెంట్సు ఇచ్చిన వారికి ప్రపోర్షనేటుగా రిబేటు ఇవ్వాలని నిర్ణయించేశారు. అదిఎక్కడా అమలులో లేదు. నా జిల్లాలో స్వయంగా డి. ఇ. లతో అనేకసార్లు చెప్పినప్పటికి బోర్డు ప్రొసీడింగ్స్‌లో చెప్పినప్పటికి కూడా మేము ఇచ్చేదిలేదు. మావద్ద స్టాఫ్ లేదు అని

చెబుతూ రావలసిన ప్రయోజనాన్ని పాత పాల్దస్పతు లేకుండా వ్యాపారపద్ధతులలో ఏదోవిధంగా వసూలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో స్పెషల్‌గారంటీ ఇచ్చారు, అది కూడా సరిపోకపోతే హెచ్, పికి రు. 50 లు కాకుండా రు. 75 ల చొప్పున స్పెషన్ రంటీఇస్తే మీ గ్రామానికి ఎలక్ట్రిసిటీగా ఇస్తామని చెప్పడంవల్ల కక్కుర్తితో ఎలక్ట్రిసిటీ రాకముందుండే ఉత్సాహంతో స్పెషల్ గారంటీ ఇచ్చారు. రు. 25 లు ఉండేవి రు. 60లు ఐతే స్పెషల్ గారంటీ రు. 75 లైనది. ఈ లెక్కలో 10 హెచ్. పి ఇచ్చినవారు ఎక్కువ కట్టవలసి వస్తుంది. దీనివల్ల ఇబ్బందిలో పడి చిక్కుకుంటున్నారు. 600 యూనిట్లు కాల్చేవరకు 12 పైసలు చొప్పున అంతకుమించి కాలిస్తే 0.08 పైసల చొప్పున పెట్టారు. నాకు తెలిసినంతవరకు, కరీంనగర్, వరంగల్లు జిల్లాలోను తెలంగాణాలో చాలోచోట్ల 600 యూనిట్లకంటే ఎక్కువకాల్చే ప్రొగ్రెసివ్ అగ్రికల్చరిస్టులకు 0. 12 పైసలు బదులు 0.08 పైసలు చొప్పున లెక్కకట్టి ఆ సౌకర్యం వర్తింప చేయడంలేదు. ఆ విధంగా రైతులు బాధపడుతున్నారు. ఈసమస్య ఇట్లాఉండగా, ప్రభుత్వం మాకు గిట్టుబాటులేదు. మాకు డబ్బులేదు కాబట్టి బకాయిలతోసహా వసూలు చేస్తాం అన్నారు' కరువు పరిస్థితులవల్ల డ్రౌట్‌వల్ల ప్రజలు బాధపడ్డారు. మినిమం గారంటీ ప్రకారం చెల్లించలేరు, అదనంగాను చెల్లించలేరన్నప్పుడు బోర్డువారు ప్రొసీడింగ్సుఇచ్చారు. 1969-70లోఎక్కడైతే డ్రౌట్‌వచ్చిందో అక్కడ లాండ్‌రెవెన్యూ ఎంతరిమిషన్ ఇచ్చారో ఆ మేరకు మినిమం గారంటీ రిమిషన్ ఇస్తున్నాం అన్నారు. 1968-69 లో డ్రౌట్ వచ్చింది. దానివల్ల అనేక ప్రాంతాలలో నీళ్ళు లేకపోవడంవల్ల బాధపడ్డారు. లాండ్ రివెన్యూ రిమిషన్ దొరికింది. దానికి అనుగుణంగా మినిమం గారంటీలో రిమిషన్‌రావాలి. కాని ప్రొసీడింగ్సులో 1969-70 అన్నారు. 1969-70 లో మేము ఎక్కడా రిమిషన్ ఇవ్వలేదని రివెన్యూవారు చెప్పడంవల్ల దీనిని కరెక్టు చేయాలని బోర్డు చైర్మనుగారితో చెబితే ఇంతవరకు కరెక్షను జరుగలేదు. ఎలక్ట్రిసిటి వ్యాపింపచేయడానికి మినిమం గారంటీపెడితే దానిని ఇవ్వకపోతే డిస్‌కనెక్టు చేయడం పొలాలు పొట్టలువచ్చి నాలుగు రోజులలో వ్యవసాయ తరుణం అయే సమయంలో ఎలక్ట్రిసిటీ డిస్‌కనెక్టు చేయడంవల్ల చాలా అవస్థలు పడుతున్నారు. కొంతమంది కోర్టులకుపోయి స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారు. ఈమధ్యనే హైకోర్టువారు కూడా రైతులకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. మీటరు రెంటు రు. 1-50 లు తీసుకుంటున్నారు. మీటరు ఖరీదు రు. 60-70 ఉంటుంది. రైతుకు మీటరు అమర్చిన తరువాత 15 సంవత్సరాలు పనిచేస్తుంది కాబట్టి నెలకు రు. 1.50లు చొప్పున అద్దె వసూలు చేస్తున్నారు. దానిని ఇప్పుడు రు. 4.50 లకు పెంచారు. అట్లాగే కడుతున్నారు అనుకుంటాము. రైతుతో నిమిత్తం లేకనే ఏదోకారణం వల్ల మీటరు కాలిపోతే నాలుగు సంవత్సరాలుగా అద్దె తీసుకున్నారుకదా, రు. 100లతో మీటరు పెట్టండి అంటే నుస్వేతెచ్చుకోవాలి, లేకపోతే రు. 100 లిస్తే పెడతాం అంటు న్నారు. ప్రజాస్వామ్యంలో డెవలప్‌మెంట్ ఎకానమీలో ప్రజలను ప్రోత్సాహంచేసి అభి

వృద్ధి కార్యక్రమాలు చేసే ఏ ప్రభుత్వంకూడా ఇంత పచ్చి వ్యాపార పద్ధతులలో స్ట్రింజెంట్ కండిషన్సుపెట్టి వ్యవహారం చేయదు. అందువల్లనే ఎలక్ట్రిసిటీ రాకముందు రావాలని ఉత్సాహం చూపినవారు వచ్చిన రెండు మూడు సంవత్సరాలకే బజారులపడే పద్ధతి వచ్చింది. రెండు మూడు పరిష్కార మార్గాలున్నాయి. బోర్డు ఆర్డరు గురించి చెప్పాను. బోర్డు రెండు మూడు ఆర్డర్లలో రైతులకు ఇచ్చిన సౌకర్యాలు అమలులోనికి రావడంలేదు. అవి అమలులోనికి రావాలి. ప్రభుత్వం డబ్బులేదు అంటోంది. ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు 0.12 పైసలను 14-15 పైసలు చేస్తాము, ఒప్పుకుంటారా అని అడిగారు. ప్రొడక్షన్ కాస్టు ఎక్కువ అవుతోంది అన్నారు. ఒక చిన్నవిషయం ఉంది. మంత్రిగారు లోతుకు వెళ్ళాలి. కేంద్రప్రభుత్వం ప్రపంచ బాంకునుంచికాని అమెరికా నుంచికాని మరొకచోట నుంచికాని ఋణాలు తీసుకుంటోంది. వాటికి వడ్డీ ఉంటుంది. దానిపై కేంద్రప్రభుత్వం కొంత వడ్డీవేసుకుని రాష్ట్రప్రభుత్వాలకు అప్పుగా ఇస్తుంది. అక్కడకు రెండు వడ్డీలు పడ్డాయి. రాష్ట్రప్రభుత్వం ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఋణంగా ఇస్తుంది. దానిపై మరల వడ్డీపడుతుంది. వారు తిరిగి రైతులకు ఇచ్చినప్పుడు మరొక వడ్డీ వేస్తారు. ఈ రకంగా మనం నాలుగు దళారీలకు వడ్డీఇస్తున్నాము. ఇదంతా సరిగా వసూలు కాకపోయేసరికి ఓవర్‌డ్రాఫ్టు ఐపోయి పనులు సరిగా చేయలేకపోతున్నారుతప్ప మరేమికాదు. చాలా హయ్యర్ రేట్సులో ఇవిఉన్నాయి. ఒక గ్రామానికి విద్యుచ్ఛక్తిని ఇచ్చినప్పుడు పదిసంవత్సరాలలోనే పూర్తి రిటర్న్ వచ్చేయాలనే ఆశపెట్టుకోడం సరియైనదికాదు. ఈ పద్ధతిగా ఏ దేశంలోనూ అభివృద్ధిని సాధించలేదు. 25-30 సంవత్సరాలనో పెట్టుబడికి వడ్డీతోసహా రిటర్న్ వస్తే శాశ్వతంగా లైన్ ఉండేదేకదా. శాశ్వతంగా రైతు రేటు కడుతూనే ఉంటాడుకదా. ప్రొడక్షను కాస్టు పోయినతరువాత పైన ఎన్ని పైసలు వచ్చినా లాభమే. ఈ విధంగా బంగారుగ్రుడ్డు పెట్టేబాతును కోసుకుని తినడం కంటె రోజుకు ఒక బంగారపు గ్రుడ్డులో సమాజానికి దేశానికి ఉపయోగపడే పద్ధతిలో నడవాలి. పదిసంవత్సరాలలో పెట్టుబడి అంతా రావాలనే పద్ధతి మార్చుకోవాలని కోరుతున్నాను. అమలులోనికి తీసుకురాని బోర్డు ఆర్డర్సు అమలులోనికి తేవాలని కోరుతున్నాను, మంత్రివర్యులు, బోర్డు అధికారులు సుదీర్ఘంగా ఆలోచించి పరిష్కారం కనుక్కోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :- అధ్యక్షా, రాజేశ్వరరావుగారు వివరాలిచ్చి చెప్పారు. రైతులకు ఎలక్ట్రిసిటీ యిచ్చేటప్పుడు రైతులనుంచి శ్రమదానము తీసుకొంటున్నారు. శ్రమదానమునకు నిర్వచనము ఏమియిచ్చారు అంటే...

Mr. Deputy Speaker :- Please complete in 3 minutes. Be brief.

Sri C. Janga Reddy :- Yes Sir. ఎస్టిమేటెడ్ కాస్టులో ఈ 17 పెర్సెంటు వస్తుంది అని చెబుతున్నారు. 17 పర్సెంటు శ్రమదానము రైతులు యిచ్చేటపుడు ఎస్టిమేటెడ్ కాస్టులోనుంచి దానిని ఎక్స్‌క్లూడ్ చేయు

వద్దు అని చెబుతున్నారు. డబ్బుయిస్తేతప్ప ఎక్స్టెన్షన్ చేయడానికి వీలులేదని అంటున్నారు. అది ఎంతవరకు సబబో ఆలోచించాలని కోరుచున్నాను. శ్రమదానము అంటే కాష్ రూపములో ఎవరు యిస్తారు? పంప్‌సెట్ తీసుకొంటే రు. 1000 లు లోన్ అయినా యివ్వాలి, లేక రు. 125 లు లోన్ కమిషన్ యివ్వాలి అంటారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కోసము స్పెషల్ గారంటీక్రింద యూనిట్ 6 పైసలకు. 8 పైసలకు 10పైసలకు యిచ్చిన సందర్భాలున్నవి, కాని 15 పైసలకంటే తగ్గించలేము అని మేముపోయి చైర్మన్‌గారిని కలిసినపుడు మాకు చెబుతారు. వ్యవసాయము మనరాష్ట్రములో ముఖ్యమైనది కనుక గవర్నమెంటు సబ్సిడీయిచ్చి అయినా రైతులను ఆదుకొనకపోతే పంట పండించడమే రైతుకు కష్టము అవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశన్ (ధర్మవరం) :- అధ్యక్షా, మనరాష్ట్రములో 30 పెర్సెంటు గ్రామాలు మాత్రమే ఎలక్ట్రిఫై అయినవి. సదరన్ స్టేట్సులో మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలలో 67 టు 70 పెర్సెంటు ఈవెన్ 80 పెర్సెంటు గ్రామాలు ఎలక్ట్రిఫై అయివున్న విషయము మనకు తెలిసినదే. మనరాష్ట్రము చాల వెనుకపడివుంది, ఎలక్ట్రిఫికేషనులో. దీనితోపాటు ఇండస్ట్రియలైజేషనులోకూడ చాల వెనుకపడిన విషయము తెల్సును. ఏ విషయములో మనము ముందంజ వేశాము అనేది అర్థముకాకుండావుంది. 69-70 లో స్పిల్ ఓవర్ విలేజెస్ 887, న్యూ విలేజెస్ 857, స్పెషల్ ప్రోగ్రామ్ ఫర్ తెలంగాణా 360 విలేజెస్ తీసుకొన్నామని తెలుపబడింది. అది ఎంతమాత్రము ఇప్పటికి పూర్తి అయినది మనకు తెలియకుండా వున్నవి. ఇంకా ఈగ్రామాలు ఎలక్ట్రిఫైకాలేదని తెలుస్తున్నది. 70-71 లో కన్సాలిడేటెడ్ ప్రోగ్రామ్ తీసుకొంటున్నాము అన్నారు. ఇదివరకు వున్న గ్రామాలను మాత్రమే పూర్తిచేసి, మరో 600 పల్లెలు ఎలక్ట్రిఫై చేస్తున్నామని తెల్పారు. లాండ్ మార్టిగేజి బ్యాంక్‌నుంచి లోన్ తీసుకొని అప్పుఇచ్చిన గ్రామాలకు ఎలక్ట్రిసిటీ యిస్తామనే స్కీమువుంది. దానిప్రకారము రైతులు లాండ్ మార్టిగేజి బ్యాంక్‌నుంచి అప్పుతీసుకొని బ్యాంక్‌లో డిపాజిట్ చేయడము జరిగింది. వారు తమ గ్రామాలను ఎలక్ట్రిఫై చేయాలని అడిగితే ఇప్పుడు డబ్బులేదు. వెనుక సంవత్సరాలలో అట్లాచెప్పాము. ఇప్పుడు ఆ స్కీము గురించి ఆలోచించేదానికి అవకాశములేదని చెబుతున్నారు. ధర్మవరము తాల్లూకా చిన్నకోట్ల గ్రామమువారు 85 వేలు సెంట్రల్ మార్టిగేజి బ్యాంకునుంచి తీసుకొని డిపాజిట్ చేసినా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు ఈ స్కీమును అమలులోకి తీసుకురావడానికి రెఫ్యూజ్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఎలక్ట్రిఫైడ్ విలేజెస్‌లోకూడ కొన్ని ట్రాన్స్‌ఫార్మర్సును సప్లయి చేయాలని అడిగితే అవి తక్కువగా వున్నవి, ఆలోచిస్తాము అనిచెప్పినది వున్నది. కొంతమంది రైతులకు నోటీసులు యిచ్చి మీరు తొందరగా కనెక్షన్స్ తీసుకొనాలి లేకపోతే లైనులు తీసివేస్తాము అన్న గ్రామాలలోనే ఆ రైతులు 10 నెలలుగా అడిగినాకూడ, డబ్బు కట్టిపెట్టి ప్రోత్సాహము పెట్టుకొన్నాకూడ వారికి కనెక్షన్సు యివ్వకుండా యిబ్బంది పెడుతున్నారు.

యముమ తనదృష్టికి తీసుకువస్తున్నాను. మినిమమ్ ఛార్జెస్ రు. 85/[illegible] నుంచి రు. 50/లకు పెంచారు. రెమ్యూనరేషను లేదు అనే కారణముతో 6 హెచ్. పి. నుంచి 7.5, 10 హెచ్. పి. కి తీసుకువచ్చి మినిమమ్ ఛార్జెస్ వసూలుచేసే నిర్బంధ పరిస్థితి వున్నది. రాయలసీమ ప్రాంతము నీరులేని ప్రాంతమని తెలుసు. రాయలసీమలో ఎప్పటికికాని యాక్చువల్ కన్‌సమ్ప్షన్ పైనే ఛార్జి చేయడము బాగుంటుంది. రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డువారు 441 విలేజెస్ రికమెండ్‌చేస్తే 106 పల్లెలు ఈ సంవత్సరము తీసుకొన్నారు. అయినా ఈ స్కీము అమలులోకి తీసుకురాలేదని తమదృష్టికి తీసుకువస్తున్నాను. ఇంకా ఒక్క [illegible] లేజికూడ ఎలక్ట్రిఫైకాలేదు. 111 విలేజెస్ శాంక్షను అయినవని తెలుపబడింది. 63 విలేజెస్ ఎస్టిమేట్స్ ఇన్వెస్టిగేషనులో వున్నవని తెల్పారు. ఇప్పుడు డిసెంబరు నెలలో వున్నాము. ఇంక 3 నెలలలోను రాయలసీమ డెవలప్‌మెంటుబోర్డు వారు యిచ్చిన డబ్బుకు ఎంత ప్రోగ్రెస్ ఎచీవ్ చేయగలము అనేది ఆలోచించాలి, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు రైతులను చాల యిబ్బంది పెడుతున్నది. రైతుల సహకారానికి పాటుపడాలని మనవిచేస్తున్నాను.

Sri M Sreerama Sanjeeva Rao :- Sir, the progress of advancement of a State is based on the per-capita consumption of Steel. But, of late, the progress is measured in terms of per-capita consumption of electricity. At the outset, I want to congratulate the State Electricity Board for increasing the percapita consumption from 13 9 units to 44 8 units in nearly fifteen years. But, compared to the All India's unit consumption of 80 units, we are far behind. I leave to the Members of the House to judge themselves with the facts and figures, how far we are behind the power generation. The per-capita consumption in Punjab, Maharashtra, and Madras is 161 units, 137 units and 117 units respectively compared to our meagre 44.8 units.

Sir, with this unfortunate back-ground we have submitted a budget to the Central Government with Rs. 225 crores. But unfortunately they pruned it to Rs, 113 crores. With great difficulty our State has prepared a Plan with a budget of Rs. 175 crores for power generation of 382.5 megawatts. They proposed to establish 62.5 megawatts in Ramagundam Thermal Station and 220 megawatts from Kothagudem Thermal station and 100 megawatts from Lower Sileru Hydro-electric scheme which comes to 382.5 megawatts. The VI Annual Survey conducted by the Central Water and Power Commission of Government of India has estimated the requirement of 625 megawatts. That means they want us to build up an installed capacity of 1,440 megawatts, which means we need 860 megawatts which wants an investment of Rs. 250 crores.

I want to know from tne Minister for Electricity as to how is

be going to bridge this wide gap. We propose to increase the power by 382.5 MW but the Central Water and Power Commission is estimating at 860 MW. That means we are going to have trouble regarding power generation As you know even in rural electricity we are far far behind. You should have seen Hariyana is distinguished of achieving 100 per cent rural electrification. Madras has achieved 62 per cent and Kerala 72 per cent. But we have been meagre with 22 per cent and with this unfortunate background we are going to face this unemployment problem. The Power and Water are the primary requisites for industrialisation. Without the industries, we have absolutely no scope of facing this problem. I would like to ask the Government particularly the Hon'ble Minister for Elecrricty to see the facts and request him to see that the Government would atleast invest Rs. 250 crores and also make an earnest attempt to see that a nuclear power station is established in Srisailam which ought to have been established but for power politics. That is why they have shifted that from Srisailem to Kalpakam. So, I request you to try for this nuclear power station very quickly near Srisailam. Thank you, Sir.

శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి (అలంపూర్) :- అధ్యక్షా, ఇంతవరకు కొంత మంది మిత్రులు యీ ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి విషయం, బోర్డు విషయం చెప్పారు. అతి ముఖ్యమైన విషయమేమంటే యింతవరకు ఎలక్ట్రిసిటీ ఎట్లా పంపకం చేయాలి. ఏ ఏ గ్రామాలకు యివ్వాలి అనే విషయాన్ని గురించి బోర్డునుంచి మొట్టమొదట ఒక చక్కటి ప్లాన్ తయారు చేయబడింది. దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చి ప్రభుత్వముద్వారా ఆమోదముద్ర వేసుకుని, ఆ పనులను చేపట్టేవారు - దురదృష్టమో, అదృష్టమోగాని, అర్థముకావడములేదు. యీసారి యీ పనిని తెలంగాణ రీజినల్ కమిటీకి అప్పజెప్పారు 485 గ్రామాలు ఒక లిస్టులో 208 గ్రామాలు ఒక లిస్టులో, తెలంగాణా డెవలప్‌మెంట్ కమిటీద్వారా గ్రామాలను నిర్ణయం చేయడం, బోర్డువారికి పంపించడం, ప్రభుత్వ ఆమోదముద్రకూడా బోర్డువారికి పంపించేముందే వేసినట్లు తెలుస్తున్నది. దీనిలో కొన్ని లోపాలు ఎట్లా జరిగాయంటే - వాస్తవంగా పంపకానికి పెట్టినప్పుడు - తెలంగాణా రీజినల్ కమిటీ పెద్దలు అనుకునేవారు ఎవరైతే ఉన్నారో, ఆ కమిటీవారు చేసిన అన్యాయాలను తమరి దృష్టికి తీసుకురావడం తప్ప వేరే ఏమిలేదు. ఎందుకంటే యిదివరకు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకవచ్చాను - యీమాదిరిగా జరుగుతున్నదని - ఎవరికో చెప్పుకోవాలి, ఎట్లా అన్యాయం చేస్తున్నారని అడిగితే, వారు ఏమన్నారంటే, ఇది తెలంగాణా రీజినల్ కమిటీ వారికి అప్పజెప్పాము, వారు ఏదైతే చేస్తారో దానిని మేము అనుసరించవలసివుంటుందే తప్ప వేరే ఏమిలేదన్నారు. ఇతర జిల్లాలలో ప్రతినిధులు అయినారు యిస్తే ఒక కలంపోటు . . .

శ్రీ సి. జంగారెడ్డి :- స్పీకర్ సర్ - రూరల్ ఎలక్షన్‌లో యీ విలేజి. ఆ విలేజి అనకుండా, రైతుల ప్రాబులమ్ ఎట్లా సాల్వ్ అవుతుందో అదికావాలి - వారు చెప్పేది అదికాదు - రీజనల్ కమిటీ చైర్మన్ అన్యాయం చేశారు. సెలక్షన్‌లో అన్యాయం చేశారంటే, ఒకసారి కె. వి. నర్సింగరావుగారు అన్యాయం చేశారు, ఒకసారి చొక్కారావుగారు చేశారు, ఎవరుచేసినా మీవాతే చేశారు, మేము ఏమిచేయడంలేదు ముఖ్యంగా . . .

మిస్టర్ స్పీకర్ :- మీరు చేశారని వారు చెప్పడంలేదు - మీరు ఎందుకు బాధపడుతున్నారు ? వారికి ఏదో అన్యాయం జరిగింది, చెబుతున్నారు.

శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి :- వారు ఏదైతే చెబుతున్నారో - ఈ హౌస్ సుప్రీమ బోర్డు తెలంగాణా రీజనల్ కమిటీకూడా యీ సుప్రీమ్ బోర్డుకి లోబడివుండేదే గాబట్టి ఈ హౌస్ అధ్యక్షుల దృష్టికి హౌస్‌లోవున్న మంత్రుల దృష్టికి తీసుకరావడం అతిముఖ్యమని, యీ విశ్వాసముతో తీసుకవచ్చాను - ఒకవేళ, ఒక మంత్రిగాని, ఒక మంత్రిత్వ శాఖగాని అన్యాయం చేసినప్పుడు, యింతవరకు యీ హౌస్‌లో ఎన్నోవిషయాలను అధ్యక్షులవారి దృష్టికి తీసుకరాలేదా ? అట్లాగే నేను యీరోజు తెలంగాణా రీజినల్ కమిటీ అనేపేరుతో చేయబడినటువంటి అన్యాయాలను తమదృష్టికి తీసుకవస్తున్నాను ? దీనిని న్యాయం అనుకుంటామా, అన్యాయం అనుకుంటామా, ఏ తీర్పు చేస్తారో . . ఆ ధంగా ప్రతితాలూకాకు 4, 5, 6 కంటే ఎక్కువ యివ్వకుండా కేవలం రీజినల్ కమిటీ చైర్మన్ వుండే కరీంనగరము తాలూకాలో 18 గ్రామాలకు యిచ్చారు - ఇతరచోట్ల యివ్వరు - ఇదేమిన్యాయం అంటారా ? ఇతర శాసనసభ్యులుకూడా తమ నియోజకవర్గంలో న్యాయం జరిగేటట్లు చూచుకొనవలసిన బాధ్యత వారిపైనవుంది. పేపర్‌లో చూసి తరువాత మా ఓటర్లు మమ్ములను అడుగుతారా లేదా అనేవిషయం తమరి దృష్టికి తీసుకరావడం అత్యవసరం - ఒక్క కరీంనగరము కాకుండా నల్లగొండ జిల్లాకుకూడా యిచ్చారు - ఇప్పటికైనా దీనిని పునఃపరిశీలన చేసేదానికి అవకాశం వుందా లేదా అనేది ఆలోచన చేసుకోవాలి - అధికారం మనచేతిలో వుందని మనమే మన గ్రామాలన్నింటిని తీసుకుంటామంటే, యిది ధర్మము అంటారా చెప్పండి ఈఅన్యాయాన్ని అరికట్టడానికి వేరే ఏదైన మార్గం వుందా అని మంత్రిగారిని మీద్వారా హెచ్చరిస్తున్నాను - దీనిలో వారిబాధ్యత ఏమిటి ? వారు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు మంత్రి - ఒకవేళ ఎలక్ట్రిసిటీబోర్డు ఒక వ్యాపారసంస్థ అయివుంటే వుండవచ్చు - వారిబాధ్యతలను వారు జాప్యంచేస్తున్నారని మీద్వారా వారిని హెచ్చరిస్తున్నాను అంతేగాక యింకా కొన్ని విషయాలు తమతో మనవిచేయవలసి వుంది. ఈ గ్రామాలు ఏవైతే తెలంగాణ రీజినల్ కమిటీద్వారా సెలక్టు చేయబడివున్నాయో - 486 ఒకలిస్టులో, 208 ఒకలిస్టులో ఇంజినీర్లు ఏ ఏ గ్రామాలనైతే పరిశీలనచేసి సర్వేచేశారో ఆ గ్రామాలన్ని యీ గ్రామాలలో లేవు - మనయిష్టం వచ్చినటువంటి గ్రామాలను మనము తీసుకున్నాము - టెక్నికల్‌గా

దీనికి ఉండవలసిన యిబ్బందులు ఉన్నాయి - లైన్ ఒకప్రాంతము నుండి ఒక ప్రాంతానికి పోయేటప్పుడు. అక్కడినుండి యితర గ్రామాలకు తీసుకున్నప్పుడు ఎలక్ట్రిసిటి డిపార్టుమెంట్ రూల్స్ ఏవైతే ఉన్నాయో, వాటి ప్రకారము అది రెమ్యూనెరేటివ్‌గా వుంటుందా లేదా అనేసమస్య ఉత్పన్నం అవుతుంది ఈనాడు దాదాపు 700 గ్రామాలను సెలక్టుచేసి పంపించాము - వాటిలో 30%కు కూడా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు ఎలక్ట్రిఫికేషన్ చేసే అవకాశంలేని పరిస్థితి ఏర్పడింపంటే యీ మొత్తం ద్రవ్యం నిలిచి పోతుంది - ప్రభుత్వము ఏమంటుందంటే, మేము యిచ్చాము మీరు తీసుకున్నారు అంటుంది. అది జరగకుంటే యీ అన్యాయానికి కారకులు ఎవరు ? డిపార్టుమెంట్ తరఫునుండి ఏదైతే జరిగిందో దానిని న్యాయంగా మనము పరిశీలనచేసివుంటే బాగుండేది. రెమ్యూనెరేటివు కానివి మొత్తము లిస్టు వాపసు వస్తాయి. ఎటువంటి గ్రామాలను మనము సెలక్టు చేసుకొన్నామంటే కొన్నిగ్రామాలలో యీరోజువరకు హరికేన్‌లాంతరు పెట్టుకోవడానికి యోగ్యత లేనటువంటి గ్రామాలు ఉన్నాయి - ఆముదం దీపం పెట్టుకో కుండా రాత్రిపూట తొందరగా భోజనంచేసి పడుకునే గ్రామాలలో యీరోజు కరెంటుకు కావలసిన పరికరాలను తీసుకపోయి దీపాలెట్టుకు కట్టుకుంటే, ఆగ్రామాలలో తీసుకోవడానికి ఎవరు సిద్ధముగాలేరు - బర్నింగ్ ప్రాబ్లెమ్ ఏదైతే ఉందో-వంట చేలకు కావలసిన దానిగురించి సద్వినియోగపరచవలసిన గ్రామాలను వదిలిపెట్టి కేవలము పొలిటికల్ దృష్ట్యానో లేకపోతే యితరులను విచారించకుండా ఊరికే ఒక లిస్టును తయారుచేశాము పంపించాము అని చెప్పినంతమాత్రాన ఏమిప్రయోజనముంటుంది ? దానివల్ల నష్టముతప్ప లాభములేదు - ఇకపోతే డిపార్టుమెంటువల్ల కొన్ని విషయాలు జరుగుతున్నాయి, అవి మీ దృష్టికి తీసుకరావలసివస్తుంది - డిపార్టుమెంట్, కేవలం ఒక వ్యాపారసంస్థగా, బోర్డుచేసిన తరువాత, వారు చెప్పుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో యింతవరకు ఎలక్ట్రిఫికేషన్ చేశారు - చేసిన వెంటనే అక్కడివారికి పంపింగ్ సెట్ప్ కొరకు డబ్బులేకనో భూమి తనఖా బ్యాంకు సైమ్ వర్తించనా యివ్వనందుననో పంపింగ్ సెట్స్ కొనుక్కోలేదు. ఇప్పుడు డిపార్టుమెంటు వారిని, వాటికోసం మీరు కనెక్షన్ యివ్వండి అంటే యీరోజు అది రెమ్యూనరేటివ్‌గా లేదు అంటున్నారు-దాని కొరకు కాంట్రిబ్యూషన్స్ కట్టాలంటున్నారు - వారిదృష్టిలో కేవలం పంపింగ్ సెట్స్ కావలసిందే లేకపోతే గ్రామము రెమ్యూనరేటివ్‌గా ఉండదమా లేదా అనే సమాచారం. ప్రశ్న ఉత్పన్నం అవుతున్నది - వీటిని సునిశితంగా ఆలోచించి రూల్సులో ఏదైన మార్పు చేయవలసివుంటే చేయాలి - రూల్సు పరిపాలస్వామ్యములో ప్రజాక్షేమము కొరకు చేయబడినవేగాని, ఒకనాడు ఏదో వ్రాత వ్రాసుకున్నాము. ఆ వ్రాతనే మనము అమలులో పెట్టాలి, మనకు ఉన్నటువంటి కామన్ సర్వీసను వాడుకోము అంటే అంత తంటే-విచారకరమైన విషయం మరొకటి లేదు - చైర్మన్ ఎలక్ట్రిసిటీబోర్డుగాని మంత్రి గారుగాని రూల్సుతో మార్పులు ఏవైన అవసరముంటే చేయించడం అవసరము.

కొన్ని గ్రామాలనుంచి ఎలక్ట్రిక్ లైన్ పోయింది - కాని లిస్టులో చేర్చబడనందువల్ల ఆ గ్రామాలకు కరెంట్ యివ్వకుండా పోవడమంటే విచారకరమైన విషయం అవుతుంది - ఇదంతా ఆలోచనచేసి దీనిలో మార్పులు తీసుకరాగలిగితే మంచిది. నేను మార్పు తెప్పించేదానికి మీద్వారా ప్రయత్నం చేస్తాను - కాని దీనిని ఆలస్యారోదన చేయకూడదని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. లక్ష్మీనరసింహారావు :- అధ్యక్షా, దేశములో ఆర్థికముగా అభివృద్ధి కావాలన్నా, ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలన్నా ఎలక్ట్రిసిటీ చాలా అవసరము. మనకు స్వాతంత్ర్యమువచ్చి 23 సంవత్సరములు అయితే మన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ 23% చేశాము. అంటే సంవత్సరమునకు 1% 'రూరల్ ఎలక్ట్రిఫికేషన్' అవుతున్నది. అంటే ఇంకా నూరు సంవత్సరములలో 'రూరల్ ఎలక్ట్రిఫికేషన్' మనదేశములో పూర్తి అవుతుందన్నమాట, మనము 'జెనరేటర్సు'లో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ చేయకుండా, ఈ ఎలక్ట్రిసిటీ బోర్డువల్ల, కార్పొరేషన్‌వల్ల ప్రజలకు ఏమీ లాభము ఉండదుకదా, దీనివల్ల 'ఛార్జెస్సు' ఎక్కువ అవడముతప్ప. రేట్ రెడ్యూస్, తగ్గదు. కొన్ని ఊళ్ళల్లో ఒక మెటీరియల్ ఉంటే, ఇంకొక మెటీరియల్ ఉండదు. మా జిల్లాపరిషత్ మీటింగ్‌లో వారిని అడిగినప్పుడు మాకు 'మెటీరియల్' లేనిదే ఏమిచేయాలని అన్నారు. స్కీమ్ శాంక్షన్ అయిన ఈ సంవత్సరమునకు వచ్చినది వచ్చే సంవత్సరములో 6 నెలలు వరకూ, ఎక్జిక్యూషన్ కాకుండా పోతున్నది. ఇప్పుడే వారుచెప్పినట్లుగా తెలంగాణా విషయములో ఇప్పటివరకూ లిస్టు ఫైనలైజ్ కాలేదు. ఇంక 3 మాసములలో ఫైనాన్షియల్ ఇయర్ ఎండ్ అవుతుంది. బోర్డువారికి లిస్టు ఫైనల్‌గా ఇవ్వక. వారు మెటీరియల్ తెప్పించుకోక, వారు ఎన్నిగ్రామాలలో ఎలక్ట్రిక్ చేయవలసి ఉన్నదో తెలియకుండా ఉండడమువల్ల ఇబ్బందిగా ఉంది. దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి దీనిని ఆలోచించుకోవలసి ఉంటుంది.

ఇపుడు 12½% 'రెమ్యూనిరేషన్' కావాలండి. మనము పెట్టుబడి పెట్టినది అంతా 8 1/2 సంవత్సరములలో తీరిపోవాలంటే అది ఎంతవరకూ న్యాయము. ఒకరికి అద్దెకు ఇచ్చినా. మొత్తము దానిమీద వస్తుంది అనుకుంటారు. ఇది ప్రజలకొరకు చేస్తున్నామా ? లేక వ్యాపారముకోసము చేస్తున్నామా అని మనము ఆలోచించుకోవలసిన అవసరము ఉంది. దీనిని 20, 25 సంవత్సరములలో రాబట్టుకొనేందుకు ప్రయత్నముచేస్తే బాగుంటుంది. అది 'రెమ్యూనిరేషన్‌గా' ఉంటుంది. హరియానావంటి చిన్నరాష్ట్రములో, అన్ని గ్రామములకు ఎలక్ట్రిసిటీ వచ్చినది. మనము ఇంకా 23%, 24% లలో ఉన్నామంటే అది మనకు సిగ్గుచేటు. 56, హెచ్. పి. కి మినిమమ్ గ్యారంటీ రు. 75 వరకూ పెంచేందుకు గవర్నమెంటు ప్రయత్నము చేస్తున్నది. కొత్త రాష్ట్రములలో వాళ్ళు ఎట్లా ఇస్తున్నారో చూచి, మనము చూడాలి, ఎక్కడ 'కనక్షన్ లోడ్' దానివిషయమై బోర్డు నడ్కు

లర్‌ను ఇష్యూ చేసింది. ఇది అంతా లెక్కవేసి దీనివల్ల 'రెమ్యూనిరేషన్' అవుతుందా లేదా అని చెప్పడానికి మాదగ్గర సిబ్బందిలేదని వాళ్ళు చెపుతున్నారు. మీకు ఇచ్చినటువంటి 'అర్జన్సీ' కాగితములమీద వ్రాసినా - విడువల - అట్లాగే. స్పెషల్ జనరేటర్ ఉన్న ఊళ్ళోకూడ ప్రతిసంవత్సరము అక్కరవుండే 'లోడ్సు' లెక్క ఇప్పటివరకూ చేయక స్పెషల్ జనరేటర్ హెచ్. పి. కు రు 25/- ఎక్కువ వసూలు చేయబడుతున్నది. మీటరుకు రు 130/- ఛార్జెస్సు 52 రూపాయలు, మరి, మీటర్ రెండు వసూలు చేస్తున్నారంటే దానిలో న్యాయము ఎంతవరకూ ఉన్నది. దానికి ఒక డిపాజిట్టుకూడా తీసుకొంటారు. కొత్త కనెక్షన్ ఇవ్వాలంటే రు. 125/- ఇచ్చేదిగాక డి. ఇ. ఆఫీస్ చుట్టూ తిరిగి కనుక్కోవాలి లేకపోతే ఆ కరంటు కనక్షను దొరకదు. దీనిని ప్రాక్టికల్‌గా సాల్వుచేయాలి. పిల్‌ఫరేజ్, దొంగతనములు ఉన్నవి. ఇవి అన్నియూ చూడకోవలసిన విషయములు. దీనివల్లకూడా నష్టము వస్తున్నది.

శ్రీ ఆర్. మహానంద :- అధ్యక్షా, వ్యవసాయమునకు విద్యుచ్ఛక్తి అత్యంత ప్రాముఖ్యమైనదన్న విషయము మనకు అందరకూ తెలిసినదే. అయితే మనరాష్ట్రములో చూస్తే ఒకవిషయము నాకు గుర్తుకు వస్తున్నది. అది ఏమంటే ఉన్నవాడు ఉన్నవానికే పెట్టి లేనివానికి లేనివానికే పెట్టు అన్నట్లుగా ఉంది. కరంటు ఇక్కడ బ్యాట్ మెంబెన్, చెప్పు, ఇతరులకి ఇస్తారు ట్యూబులైట్లు పెట్టుకొంటారు. అక్కడ మోటులేకుండా పైరు వేసుకోరు. 'మోటు ఉన్నవానికి తోట ఉన్నవానికి కరుణ ఉండదుట'. వారిబాధ తీర్చాలంటే, బ్రహ్మాండమైన రూల్సు, రెగ్యులేషన్సు పెడతారు. 3 హెచ్. పి ఇవ్వవలసిన దానికి 5 హెచ్. పి. 10 హెచ్. పి. తీసుకొంటేనేగాని కరంటు రిలీజ్ చేయరు. దేశము మొత్తముమీద చూస్తే కరంటు ఉత్పత్తిలో తగ్గిపోతున్నది, వాడకములో తగ్గిపోతున్నది, దొంగతనము, ఇతర 'పిల్‌ఫరేజ్'లలో ఎక్కువ పోతున్నది. ఇది మనకున్న పరిస్థితి. పిల్‌ఫరేజ్ విషయములో

ఆంధ్రప్రదేశ్ - 23.5%

అస్సాము - 21%

పశ్చిమబెంగాల్ - 9%

పంజాబ్ - 13%

మనము దొంగతనము ఇతరత్రా రూపేణా ఎగగొట్టే వాళ్ళకు 23% ఇస్తున్నాము. ఎలక్ట్రిసిటీని మనము వాడకములో దేశము మొత్తముమీద 11వ స్థానము ఉన్నది. ఈ పరిస్థితులనుంచి, దీనిని అభివృద్ధిచేయాలంటే ఎక్కువ నిధులు కావాలి. లోన్సు తీసుకొంటే ఎలక్ట్రిసిటీబోర్డు అంతస్థులమీద అంతస్థులు వేస్తున్నాయి. కాని ఎలక్ట్రిఫైచేసే 'వరసుచేత ఆఫ్ విలేజస్సు' చేస్తున్నామంటే లేదు. కనుక ఇక్కడ లిఫ్టుల పైన ఆంత

స్థలమీదకు పైకి, క్రిందికి పోవడముకన్నా, ఆపని చేయకపోయిన ఎడల ఎన్నో ఎకరములలో పంటలను బాగా పండింపుటకు అది ఉపయోగిస్తుంది. దానివిషయమై మీరు ఏమైనా ఆలోచించారా ?

రాయలసీమ బోర్డువారు అప్పుయిస్తే షల్లీ రు 125 చొప్పున రెమ్యూనిరేటివ్‌గా రైతులదగ్గర వసూలుచేస్తున్నామన్నారు. వాళ్ళు అప్పు ఇచ్చిన తరువాతకూడా రైతులదగ్గర నుంచి డబ్బు వసూలుచేసే అవసరము ఏమివచ్చింది ? బాక్‌వర్డు ఏరియాగా దానిని డిక్లేర్ చేసారు. కాబట్టి దానికి డబ్బు ఇస్తున్నప్పుడు - ఈ విషయమై మీరు ఎక్కువ శ్రద్ధతీసుకోవాలి. మనకు నష్టములు ఎక్కువ లేకుండా చూచుకొవాలి. ఇతర రాష్ట్రముల నుంచి వచ్చేదికూడా మనము సరిగ్గా తీసుకోవడములేదు. మీరు కేంద్రప్రభుత్వముతో పోట్లాడి ఆ వచ్చేది ఎక్కువగా తీసుకొంటేగానీ లాభములేదు. లేకపోతే కొన్ని సెంట్రల్ ప్రాజెక్టులు ఇతర రాష్ట్రములకు పోతూవుంటే మాకు డబ్బులేకంటే లాభము ఏమిటి ?

పెద్దపెద్ద వాళ్ళమీద పన్నులు వేయండి-మాకు ఏమిఆక్షేపణలేదు. పన్నులు పెద్ద పెద్ద పరిశ్రమలు పెరుగుతున్నవాటిమీద వేయండి - మాకు చేతకాదు గిట్టుబాటు లేదంటే మమ్మలను ఏడవమంటారా? మొత్తుకోమంటారా? ఏమిచెయ్యమంటారు? నేను 4 సంవత్సరముల అసంబ్లీలో మెంబరును అయితే రెండు గ్రామములకు ఎలక్ట్రిసిటీ ఇప్పించలేకపోతే, నా గతి ఏమిటి అధ్యక్షా ?

అందువల్ల నేను మనవిచేసేది 1970-71 సంవత్సరములో 'సున్న' అన్నారు. మొట్టమొదట 8 గ్రామములు అన్నారు. తరువాత సున్న అన్నారు. కనీసము మిమ్ములను ఇప్పటికైనా న్యాయము చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- వాటికి కొంచము సింపథిటిగా కన్సిడర్ చేయండి.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :- అధ్యక్షా, 20 సంవత్సరముల స్వాతంత్ర్యానంతరము ఈనాడు పరిస్థితులుచూస్తే పల్లెపల్లెను, వాడవాడలు అభివృద్ధి చెందాయి. అగ్రికల్చరల్, ఇండస్ట్రీస్ చాలా అభివృద్ధి చెందాయి. ఆ అభివృద్ధిని చూచి మనము మెచ్చుకొనే యోగ్యతలేదా ? ఇతర రాష్ట్రములలో ఎవ్వరో ఏదో చేశారని అనడమువల్ల ప్రయోజనమేమిటో నాకు అర్థము కావడములేదు. వాళ్ళు గొప్పవాళ్ళని చెప్పుకొనేదానికంటే, మనము ఎంత 'డెవలప్' చేశాము అన్న విషయమును తెలుసుకొని, ఇంక డెవలప్ చేయుటకు, ఏయేమార్గములు 'సజెస్టు' చేస్తే చాలాబాగుంటుంది.

ఇప్పుడు ఉండేటువంటి 'కరెంటు', రేటు ప్రకారము వ్యవసాయముచేస్తే రైతులకు గిట్టుబాటుకాదు. అక్కడి పరిస్థితులలో మిగులు అంతలేదు. అటువంటప్పుడు ఇంకా ఎక్కువగా ఉత్పత్తిని అభివృద్ధి చేసుకొనుటకు. 'కరంటు' రేటును తక్కువచేసితే రైతు

అది చాలా ఉపయోగముగా ఉంటుంది. దాని అభివృద్ధికోసము మంచి, మంచి సలహాలు ఇచ్చుటకుగాను మరొక ప్లానింగ్ వుండాలి. ఇంతవరకూ చాలా బాగానేచేశారు. ఇదివరకు రైతు ఏదైనా కారణాంతరములవల్ల ఎవ్వరికైనా సిరుఇస్తే, అది అమ్ముకొనుటకు ఇస్తున్నాడనిచెప్పి అనేకరెట్లు టాక్సు వేసేవాళ్లు. గౌరవ మంత్రివర్యులు ఇప్పుడు దానికి కొన్ని ఏర్పాట్లు చేశారు. అందుకు వారిని శ్లాఘిస్తున్నారు. సన్నకారు రైతు దెబ్బతింటున్నాడు. అందువల్ల ఈ మినిమం ఛార్జెస్‌ను కొంచము తగ్గిస్తే చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను.

వర్షాధారములు, బావులక్రింద భూమిని సాగుచేసుకొనే వాళ్ళకు ఈ మినిమమ్ ఛార్జెస్ విషయములో కొంచము ఒబేట్ ఇస్తే మన 'ల్యాండ్ సీలింగ్' 'కౌలుదారి'గానో పెట్టుకొంతే - దీనికి వర్తించకూడదనే భావము ఎట్లాగుఅయితే వస్తున్నదో, - ఈ సన్నకారు రైతులకు దానికి పెట్టుబడులు పెట్టుకొనే వాళ్ళ అందరికీ 'ప్రయారిటీ' ఇవ్వాలి. రైతులకు విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గింపు విషయములో ఎంతవరకు ప్రభుత్వమునకు వీలు ఉంటుందో చూచుకొని అంతా తగ్గించాలి.

రైతులలో 100 కి 90 మందికి విద్యావిజ్ఞానము లేనివాళ్ళు ఉన్నారు. వాళ్ళకు ఏదైనా కావాలంటే తాలూకా లెవెల్‌లో, జిల్లాలెవెల్‌లో, అచ్చటనుంచి మరోచోటికి పోయే పరిస్థితిలో కాకుండా, ఇంకా అధికమైన పంటలను రైతు పండించుటకు తగు సహాయము చేయుటకు మీరు ప్రయత్నము చేయాలని, రైతుకు తక్కువరేటుకు గిట్టుబాటు అయ్యేటట్లుగా ఈ 'కరంటు' ఇవ్వాలని కోరుతూ, విరమిస్తున్నాను.

శ్రీ ఎమ్. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :- అధ్యక్షా, ఈమధ్య మనకౌన్సిల్‌లో మంత్రిగారు ప్రసంగిస్తూ కరువు ప్రాంతాలలో 69-70 సంవత్సరంలో కరువు ఏర్పడిన చోట్లలో నూతులలో నీరులేక మినిమమ్ ఛార్జీలు కట్టలేనివారికి మినిమమ్ ఛార్జి రద్దుచేశామని ప్రకటించారు. చాలా సంతోషం. కాని 1968 సంవత్సరంలోకూడా బ్రహ్మాండమైన కరువు ఏర్పడింది. ఆ పరిస్థితులలో మా మెట్ట తాలూకాలలో అన్నీ నూతులున్నాయి. నూతులద్వారా పంపుసెట్లు పనిచేయకుండా ఉన్నందువల్ల డిపార్టుమెంటువారు మినిమమ్ ఛార్జీలు కలెక్టు చేయకుండా స్టేఇచ్చారు. స్టేయిచ్చి యిప్పుడు మరల కలెక్టు చేయాలంటున్నారు, చేస్తామంటున్నారు. లాండ్ రెవెన్యూకు పూర్తి రెమిషన్ యిచ్చారు. ఆపరిస్థితులలో 69-70 సంవత్సరానికి ప్రభుత్వం ఎట్లాగైతే మినిమమ్ ఛార్జీ రద్దుచేసిందో, అదేవిధంగా 68 సంవత్సరంలో కరువు యేర్పడినప్పుడు మినిమమ్ ఛార్జీలు కట్టకుండా స్టే యివ్వబడిన గ్రామాలకు లాండ్ రెవెన్యూ పూర్తి రెమిషన్ యిచ్చిన గ్రామాలకు అన్ని మెట్ట తాలూకాలకు కూడా యివ్వవలెనని మంత్రిగారిని కోరుతున్నాను. అది కాకనవానికి వీలు లేదు. ఎందుచేతనంటే 69-70 సంవత్సరంలో కొన్ని ప్రాంతాలకు కరువు ఉన్నప్పటికి 68 సంవత్సరములో మొత్తం దేశంలో 81 తాలూకాలకు కరువు వచ్చినప్పుడు బ్రహ్మాండ

మైన కాటకం యేర్పడినప్పుడు దానికి పూర్తి రెమిషన్ ఎందుకు యివ్వరో నాకు అర్థం కావడంలేదు. తప్పకుండా ఆ మినిమమ్ చార్జిని వరిచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, యిప్పుడు ఒకవాసం ఏమివచ్చిందంటే 5 హెచ్. పి. నుంచి 7 హెచ్. పి. లు, 9 హెచ్. పి. లు, 10 హెచ్. పి. లు చేస్తున్నారని విమర్శ వచ్చిందనేవాడు అయ్యవారి దండ్యాలు అయ్యవారికే ముప్పనట్లుగా మా తాడుతో మమ్ములను కట్టేపని మరొకటిచేసారు. ఒకమధ్యన యీ బోర్డు ఏమిచేసి నారంటే మీరంతా 7, 8 అంటున్నారు కనుక 3 హె. పి. లు కన్నా ఎక్కువ యివ్వవద్దు, ఎక్కువ కనుక యిచ్చినట్లయితే అక్కడ డి. ఇ. ఓ. ఇ. పోయి ఆ బావిలో నీరు సరిపడ్డది ఉందా ? అని సర్టిఫికెట్ యిస్తేతప్ప సాధ్యంకాదని యిప్పుడు కొత్తగా తయారయి, యిప్పుడు కొత్తగా యిచ్చేటటువంటి గ్రామాలకు నిబంధనలు పెడుతూ ఆర్డరు పంపారు. అది బాగానేవుంది. కాని 12½ పర్సెంటు రెమ్యూనరేషన్ అనేభాగం అలాగే పెట్టారు. దానివల్ల యీ సంవత్సరం ఎన్ని గ్రామాలను సర్వేచేశారో, కాని ఒక్కగ్రామానికి కూడా రెమ్యూనరేషన్ గాలేదు. ఎక్కువ హెచ్. పి. వద్దని మీరే అన్నారు గదా. అందువల్ల ఇచ్చేదిలేదు, అన్నారు. ఇదివరకు యిచ్చిన గ్రామాలలో ఎవరైనా ఎక్స్టెన్షన్ పెట్టుకుంటే - నీ బంధం నీ మెడకే, అక్కడ మీ ఎస్. ఎల్. ఏ లు అన్నారు. అందువల్ల 3 హెచ్. పి. లు పెట్టాము నీకు అక్కరుంటే తీసుకో లేకపోతే నీకు రావడానికి వీలులేదని అనడంవల్ల యీ విధంగా వారు నానా యిబ్బందులు పడుతున్నారు. కొత్తగా ఎవరు ఎలక్ట్రిసిటీ తీసుకునే సమస్య ఉత్పన్నంకాదు. ఈ ఎలక్ట్రిసిటీ తీసుకోవాలంటే ఆ 12 1/2 పర్సెంటు నుంచి 10 పర్సెంటు లేక 8 పర్సెంటు రెమ్యూనరేషన్ అయినా చేయాలి. లేదా హెచ్. టి. లైన్స్ అనేవి గవర్నమెంటు స్వయంగావేసి వాటిని ఎస్టిమేటులో లెక్కలు వేసుకోకుండా కేవలం ఎల్. టి. లైన్స్‌నే లెక్కవేసినట్లయితే ఆ విధంగా అయినా రెమ్యూనిరేటివ్ అవుతుంది కాని లేకపోతే యీ సమస్య పరిష్కారంకాదు, కాకపోతే, యిప్పుడు మనం కేవలం10 హెచ్. పి. అనే విమర్శ అటుఉంచి, మనల 8 నుంచి 8 హెచ్. పి. నుంచి 75 యో, 60 యో అటు వంటి పరిస్థితి వచ్చింది. తిరిగి ఆదేఅవుతుంది. నాగన్న నాగబొట్టు రాజన్న దేవుడా అనే దానికి వస్తుంది. అందుకని 3 హెచ్. పి అనేదానితోపాటు రెమ్యూనరేషన్ అనేటటు వంటి పర్సంటేజీను తగ్గించేటటువంటి చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. రెండవది ఇప్పుడు యీ కంట్రిబ్యూషన్ అనేది ఒకసమస్య ఉంది. వాళ్ళు వర్క్ చేసుకుంటున్నారు బాగానేవున్నది. కాని వర్కుతోబాటుగా వారింకా యేమివేస్తున్నారంటే యిప్పుడు పోల్టులు లేవు. గ్రాసారాలు లేవని, క్లాంప్‌లు లేవని యివన్నీ వాళ్ళనే తెమ్మ కోమంటే వందలకొలది రూపాయలు తిరిగి వాళ్ళు చెల్లించుకోవలసి ఉంటుంది. వారు గ్రామస్థులు, ప్రతి వాళ్ళే షుమారుగా తెమ్మంటుంటే పనిచేస్తున్నారు. పనిచేసిన తరువాత పోర్టుకు రాదు, ఎందుచేతనంటే బోర్డునుంచి కావలసిన డబ్బు-దారి చేస్తున్నారు. ఇక్కడ

రైతులచేత కొనేటట్లు చేస్తున్నారు. పోతే 15 1/2 పర్సెంటు పనిచేయిస్తున్నారు. ఈ విధంగా అటు బోర్డుకు చెందదు, యిటు రైతుకు చెందదు. కుండలో ఉన్నట్లులేదు కుక్క తిన్నట్లులేదు అన్నట్లుగా ఈ వ్యవహారం ఉంది అందుచేత అది సరైనపద్ధతిలో సప్లయిచేసే పద్ధతిలో ఉండాలి. మూడవది, ఇప్పుడు మినిమమ్ ఆ టటువంటి సమస్య ఏమైతేఉందో ఇప్పుడు 800 ప్రతి హెచ్. పి. కు ఎక్కువ ఎలక్ట్రిసిటీ కాలిస్తే ఇప్పుడే రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా ఎప్పుడూకూడా అమలు జరపటంలేదు. దానిని అమలు జరపవలసి ఉంటుంది. దీనికి ఇప్పుడు బిల్స్ యిచ్చేదానికి బిల్ కలెక్టరులేడు. ఈబిల్స్ పీరు పోస్టులో పంపుతున్నారు. గౌ. సభ్యులు :- అధ్యక్షా. దేశంలో మన ఎలక్ట్రిసిటి కన్సమ్షన్ విషయములో అయితేనేమి. యితర ప్రొడక్షన్ విషయంలో అయితేనేమి చాలా వెనకపడినామనే విషయం వాస్తవం. ప్రధానంగా వెనుకబడినటువంటి ప్రాంతాలు. కంటిన్యువల్‌గా డ్రాట్ కండిషన్‌కు గురియైన రాయలసీమ ప్రాంతాలలో ఎంత అందో ళనవస్తున్నదో మంత్రిగారు దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు ఈ 12 నయాపైసల రేటు పెంచడం చాలా అన్యాయం, వెనుకటి రేటుకిపైనల రేటునే పెట్టాలి. అందుకోసం వారు ఒకరేటు పెట్టారు. అది యేమంటే 800 రూపాయలకు పైన అయితే దానికి 8 పైసలతో క్రీట్ చేస్తామని చెప్పారు. ఆ రకంగా మొత్తం చెల్లించిన తర్వాత సంవత్సరం అయిన తర్వాత అడ్జెస్టు చేస్తాము అన్నారు. అవిధంగా కాకుండా వాళ్ళ దగ్గరే లెక్కలు ఉంటాయి కాబట్టి బిల్స్ యిచ్చేటప్పుడే 800 దాటిన తర్వాత రెమిషన్ యివ్వాలని కోరుతున్నాను. తర్వాత మినిమమ్ గారంటీకి సంబంధించినంతవరకు 25 హెచ్. పి 25 రూపాయలు మాత్రమే తీసుకునేటటువంటి రెపాసిక్స్ యిప్పుడది 60 రూపాయలు అయింది. అదికూడా చాలా ఎక్కువగానే ఉంటున్నది. 3 హెచ్. పి. ఎక్కువ వేసుకుంటే రాయలసీమలాంటి ప్రాంతంలో ఏ గ్రామానికీ ఎలక్ట్రిసిటీ వేయ డానికి అవకాశం ఉండదు. మీటర్ రెంట్‌కు సంబంధించి 1 1/2 రూపాయినుంచి 4 1/2 రూపాయవరకు పెంచారు. అది చాలా అన్యాయం. వెనుకటి పద్ధతినే ఉంచటానికి ప్రయ త్నం చేయాలి. క్షామానికి గురిఅయిన ప్రాంతంలో అక్కడ బావులలో 80 అడుగుల నుంచి నీరు తోడుతూవుండేవాటికి మినిమమ్ గారంటీ (స్తు రెమిషన్ యిచ్చినప్పుడు తొల గించివేస్తామని చెప్పారు. ఈ (స్తు రెమిషన్ రెవెన్యూ యాక్టుప్రకారం అంతసులభంగా రాదు. కలెక్టరు దగ్గరనుంచిగాని తహసీల్దార్ దగ్గరనుంచిగాని సర్టిఫికేట్ వస్తేనేగాని వీళ్ళు మినిమమ్ చార్జి తగ్గించే పరిస్థితిలేదు కాబట్టి రైతుదగ్గరనుంచి అప్లికేషన్ వచ్చిన వెంటనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారు ఆ బావులలో నీరు లేనప్పుడు వాటిని ఇన్‌స్పెక్టు చేసి. అప్పుడు కన్‌సెషన్ యివ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇప్పుడు మనకు మద్రాసు రాష్ట్రంనుంచి రావలసిన ఎలక్ట్రిసిటీ షేర్ నైవేలినుంచి రావలసింది ఎందుచేత షేర్ తీసుకోవడం

లేదో కారణం చెప్పవలసిందని కోరుతున్నాను. రెండవ విషయం, కాల్పకంలో సెంట్రల్ గవర్నమెంటు డబ్బు ఖర్చుపెట్టి అక్కడ పెట్టబోతున్నారు. దానిలో షేర్ ఇంతవరకు ఎంత అగ్రిమెంట్ అయింది? ఆ అగ్రిమెంట్ ఎంతవరకు రాలేదు. బలిమెల ప్రాజెక్టులో ఉన్నటువంటి అగ్రిమెంట్ లో మనం ఎక్కువడబ్బు ఖర్చుపెట్టనక్కరలేదని 12 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టడానికి మనము అంగీకరిస్తే దానిమీద యింకా అదనంగా ఖర్చుపెట్టాలని ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు? ఇప్పుడు కార్పొరేషన్‌వారు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ బోర్డు 100 కోట్లు రూ. యిచ్చారుకదా అనిపెట్టారు. చాలా సంతోషంగానే ఉంది. అది బాక్‌వర్డు ఏరియాస్‌కు పెట్టుదామని ఉద్దేశ్యం. ఇప్పుడు మన గవర్నమెంటువారు 12 1/2% రిటర్న్ వస్తేనేగాని పెట్టము అని వారు అంటూంటే. మనం భారం అని చస్తూవుంటే, వారు ఇంత డెవలప్‌మెంట్ అనిచెప్పి 4.2% అన్నారు. 4 2% అంటే చూడడానికి బాగానేఉంది. అది నెట్ రావాలి. అకౌంట్ చేస్తే ఫస్టుఇయర్‌లో నెట్ ఎంతవస్తుందంటే 22%: 22% రిటర్న్ వచ్చినట్లయితే ఆ ఏరియాస్ మేము తీసు కుంటామని అంగీకరిస్తున్నారు. అది బాగానేవుంది, కాని యీ ప్రోగ్రామ ప్రయోజనం కాదని సెంట్రల్ గవర్నమెంటు చెప్పి దానిని మార్చి, యీ 12% భారం భరించ లేకుండా రైతాంగం ఉంటే అది యెందుకుచేస్తున్నారని అడగాలి. ఇప్పుడున్నటువంటి ఎలక్ట్రికల్ చీఫ్ యింజనీర్ గారికి మూడు పర్యాయములు ఎక్స్‌టెన్షన్ యిచ్చినారు. మరల ఎక్స్‌టెన్షన్ యిచ్చారంటున్నారు. మనకు యింక ఎలక్ట్రికల్ చీఫ్ యింజనీర్స్ లేనేలేరా? యెందువల్ల యీ న్యూ కేడర్‌కు అవకాశం యివ్వకుండా యీ బాధలు పెడుతున్నారు? డబ్బు ఇచ్చేముందు - ఏమీ తెలియకుండా ముందే కటాప్‌చేసి చంపేస్తు న్నారు. చెడిపోయిందయ్యా బాబూ-అంటే, దానికి డబ్బుయిస్తేగాని నేనువచ్చి బాగు చేయను అని అంటున్నారు. అది చేయవలసిన బాధ్యత వారిది. అది చేయించాలని కోరు తున్నాను. ఎకౌంట్స్‌చూస్తే ఆశ్చర్యంగా ఉంది, ఎపెండిక్స్‌లో 8, 44, 13, 830 రు. చూపించారు. ఆ ఎకౌంట్ - సండ్రీ డెట్టర్స్ ఫర్ యెలక్ట్రిసిటీ సప్లయి, అంటేఏమిటి? ఇదివరకు యెవరికో సప్లయి చేసినవారికి పెట్టిన అప్పులు - అపెండిక్స్‌లో వేసుకొన్నారు. రిజర్వు ఫర్ బాడ్ అండ్ డౌట్‌ఫుల్‌డెట్స్ - 22 లక్షలు పెట్టారు. అసలు ఈ 8 లక్ష లకు డౌట్ ఉన్నదా? 8 కోట్లు మనం డౌట్‌ఫుల్‌గా చూపిస్తే ప్రమాదం వస్తుందని డౌట్‌ఫుల్‌గా ఉన్నాటివి కొన్ని చూపిస్తే సరిపోతుందనుకొన్నారా? ఇది యెందువల్ల యెపెట్‌గా చూపించవలసివచ్చింది?

డా. టి. వి. యస్. చలపతిరావు :- ఇప్పటికి యెలక్ట్రిసిటీబోర్డు ప్రారంభించి 11 సం.లు అయింది. మొదటి 3, 4 సం లలో గవర్నమెంటునుంచి-వారికి ఏ ప్రాజెక్టు ట్రాన్స్‌ఫర్ చేశారు అన్నది అతీగతీలేదు. ఆడిట్‌లేదు. 1967 లో నరసింహంగారు వచ్చేంతవరకు హెఫ్‌హాజర్డ్‌తో రన్ అయింది. 77 నుండి ఆర్థికంగా కొంత పటిష్టమై,

వర్కర్సుకు కొంత తృప్తికలిగించి, కన్‌జూమర్స్ ఇంటరెస్టుకూడా కొంత సేఫ్‌గార్డు చేస్తున్నారు అని ఆశించాము. కాని వీరు ఇచ్చినటువంటి రిపోర్టులో ఉన్నది చదువుతాను. Administrative Report for the year 1969-70 Page 120. The last paragraph : "Interest on Government loans, amounting to Rs 19 02 crores and Andhra Pradesh Rtate Electricity Board Bonds Redumption Fund, General Reserve etc. amounting to Rs. 4 27 crores, aggregating to Rs. 23 36 crores, could not be covered by the revenue earned upto 31st March 1972."

It is a deplorable state of the financial position of the Board and it would have helped the Members, had he mentioned what is the total net loss during the years. అది మంత్రిగారిని జవాబులో చెప్పించండి. అపుడు వర్కింగ్ ఎక్స్‌పెన్సెస్ చూస్తే - It has gone from 34 7 per cent of the gross working expenses to gross revenue, to 38,4per cent. ఈ సంవత్సరానికే 7 కోట్ల రు.లు వడ్డీ గవర్నమెంట్‌కు ఇచ్చారు. 2 కోట్లు ఇతరులకు ఇచ్చారు, బాంకులు జాతీయం అయినవి: చాలా అభివృద్ధి జరుగుతున్నది అన్నది వట్టి స్లోగన్ సిండికేట్‌బ్యాంకుకు వారు లోన్స్ పెడితే - వారికి హయ్యస్టురేట్ 8 టు 9 పర్సెంట్ ఇంటరెస్టు చార్జి వేశారు. అది రీడియమబుల్ కాదు. ఇపుడు మూడురకాల ప్లీడు ఇపుడు కడుతున్నారు. ఈ పరిస్థితి బాగుచేయటానికి ఒక యెక్స్‌పర్టు కమిటీవేస్తే, ఫైనాన్షియల్ పొజిషన్ ఇంప్రూవ్ అయితే అటు కన్‌జూమర్స్ ఇంటరెస్ట్స్ సేవ్ అవుతాయి, ఇటు వర్కర్సుకు కొంత సహాయం చేయవచ్చును. గుంటూరు జిల్లా వినుకొండలో అగ్నిగుండాల కాపర్‌మైన్స్ త్రవ్వకం ప్రారంభించారు, అక్కడకు హెచ్ లైన్, కె. వి. లైన్ వేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మైన్స్ జియాలజీ డిపార్టుమెంట్ వత్తిడిచేస్తున్నది. కాని యీనాటివరకు ఒక లైన్ వేయలేదు. స్తంభం పాతలేదు. దానికి కావలసిన మెటీరియల్ అంతా తెలంగాణాకు తరలించారు. విజయవాడ సర్కిల్‌నుంచి; రాజమండ్రి సర్కిల్‌నుంచి తరలించారు.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- తెలంగాణాకు తరలించలేదు.

డా. డి. వి. యస్. చలపతిరావు :- అది యెక్కడకు పోయిందో తెలియదు. కాని ఆ రెండు సర్కిల్స్‌లోమాత్రం లేదు. ఇవాళ 2 వేలమంది యన్. యం. ఆర్. వర్కర్సును రిట్రెంచ్ చేశారు, యల్. ఇ. ఇ. పాసైనటువంటి డిప్లొమా హోల్డర్స్ ఉన్నారు. వారు ఇవాళ నిరుద్యోగులుగా ఉన్నారు, వారు నాలుగైదు ఏండ్లు డిప్లొమా కోర్సు చదివి మర్యాద మానుకొని - ఇవాళ లైన్‌మెన్‌గా ఉన్నారు. 6, 7 సం.లు అయినా వారికి సెక్యూరిటీ ఆఫ్ సర్వీసులేదు. ఈ 11 సం.లలో బోర్డుకు యెన్నికోట్లు నష్టం వచ్చిందో చెప్పండి.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :- అధ్యక్షా, దాదాపు 18 మంది సభ్యులు మాట్లాడారు. యెక్కువమంది సభ్యులు మినిమమ్ గ్యారంటీ విషయంలో, 12న్నర పర్సెంట్

రిటరన్ విషయంలో, 800 కిలోవాట్స్ కావ్చినదగ్గర రావలసిన రిబేట్ విషయంలో అడిగివున్నారు. మినిమమ్ గ్యారంటీ విషయంలో చలాసార్లు సభ్యులకు మనవిచేసి ఉన్నాను. ఇపుడు మనకు వస్కుపున్ అవుతున్నది యావరేజ్ కన్‌సంప్షన్ ఆఫ్ హెచ్. పి. 50 రు.ల కంటె ఎక్కువగానే వుంది. కనుక 50 వేయటమన్నది ఎక్కువ ఏమి కాదు. దీనిలో ఫిల్ఫరేన్ ప్రెసెంట్ చేయాలండీ ఏదైనా మినిమమ్ లేకపోతే లాభం లేదు కొన్నిజిల్లాలలో టేపింగ్ డైరెక్టు ఫ్రమ్ ది కె. వి. లైన్ - ఫిల్ఫరేన్ ఉన్నది అంటే - ఇక ఎవరూకూడ చేయలేని పరిస్థితిలో ఉన్నాము. అందువల్ల మినిమమ్ గ్యారంటి పూర్తిగా వేవ్ చేయాలంటే సాధ్యంకాదు. మినిమమ్ గ్యారంటీ తగ్గించాలంటే కూడ కష్టము. ఇపుడు కాస్టు అఫ్ ప్రొడక్షన్ ఎక్కువవుతుంది. దానినిబట్టి 12 పై. పెట్టుకొన్నాము. వీటన్నింటిని మేము మీట్ కావాలంటే - మరం ఇక్కడ 2, 3 పైసలు పెంచుకొంటే - గౌ. సభ్యుల సలహా ప్రకారం మినిమమ్ గ్యారంటీ 50 రు.ల కన్నా తగ్గించడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. దానిని కర్ణాటక్ నుంచి కొంతవరకు ఫేవరబుల్‌గా ఉంది. కాని గౌ. సభ్యులనుంచి అందుకు రికమెండేషన్ రావటంలేదు. గౌ. సభ్యులు ఒప్పుకొన్నట్లయితే 3 పై.లు పెంచుకొని, దానిని తగ్గించటానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. మనకు హైడ్రో పొటెన్షియల్ ఉన్నప్పటికి ఎక్కువగా ఫీడింగ్‌బేస్ లోడ్ లేకపోవటంవల్ల మనం ఎక్కువగా థర్మల్‌పవర్‌మీద ఆధారపడ వలసి వస్తున్నది. థర్మల్‌పవర్‌లో కాస్టు అఫ్ ప్రొడక్షన్ 9. 6. హైడ్రోలో 2 పై.కు వచ్చినప్పటికీ మనకు సరాసరి వచ్చేటప్పటికి 6 పై. 6 పై. ఉంది. దీనిపైన ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఇవన్నీ చూసుకొంటే 12న్నర పై.ల కంటె తక్కువ ఇచ్చే అవకాశం ప్రస్తుతం బోర్డుకులేదు. సభ్యులు చెప్పినట్లు బోర్డుకాకుండా ప్రభుత్వం అయితే - ప్రభుత్వం నష్టకష్టాలు భరించి తక్కువ ఇవ్వటం అవసరం ఉంటుంది. అయితే బోర్డు ఉండటమా, పోవటమా అన్నది మనచేతిలోఉన్న విషయంకాదు. 1948 లో ఈ యాక్టు వచ్చినతర్వాత మనప్రభుత్వం 1959 వరకు మనస్టేటులో బోర్డు ప్రారంభించలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య :- ఇపుడు మన అనుభవంతో - ఈ బోర్డు ఎందుకు అని మనం సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాయవచ్చునుకదా.

శ్రీ పి. కృష్ణమూర్తినాయుడు :- అన్ని స్టేట్స్‌లో బోర్డు ఉన్నప్పుడు - మన ఆంధ్రప్రదేశ్‌లో బోర్డు లేనపుడు - సెంట్రల్ గవర్నమెంట్ నుండి ప్రెషర్ వచ్చిన తర్వాత మనంకూడా బోర్డు పెట్టుకోవడం జరిగింది. తీసివేయటం అంత సులభమైన పనికాదు.

శ్రీ ప్రగడ కోటయ్య :- మనది వెల్‌ఫేర్‌స్టేట్ కాబట్టి - రైతులకు సేద్యానికి సంబంధించినటువంటివాటికు సబ్సిడైజ్ చేయాలి. కొత్తగాపెట్టిన ఫ్యాక్టరీలకు మొదటి 4 సం.లు సబ్సిడీ ఇస్తున్నారుకదా.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- ఫాక్టరీలకు సబ్సిడీ ఇవ్వటము అన్నదిలేదు.

Sri P. Kotaiah :- You are allowing subsidy to all the Industrial Undertakings for the first six years. There is a specific G O.

Sri V. Krishnamurthy Naidu :- I will verify

Dr. T. V. S. Chalapathi Rao .- Why not you increase the tariff of heavy industries like the Coramandel Fertilizers? On the other hand, they have entered into separate agreement. Their rates are very low.

Sri V. Krishnamurthy Naidu :- There are several representation from the Industries also that the present tariff rate is not workable. నేను మనవిచేసినట్లుగా మినిమమ్ గ్యారంటీ విషయంలో గా. నర్సులు ఆలోచన చేసినట్లయితే - అందుకు బోర్డుకుగాని ప్రభుత్వానికిగాని ఎటువంటి అభ్యంతరం ఉండదు. 600 కిలోవాట్సుకంటె యెక్కువ కాల్చినపోట్ల (ఏదైనా ప్రొసీజరక్ డిపే ఉండవచ్చునుగాని) బోర్డు ఇంతకుముందే డైరెక్షన్ ఇవ్వటం, వాటిపైన లెక్కలు తీసుకొని, వారికి రిబేట్ ఇవ్వాలని చెప్పటం జరిగింది. యెక్కువ కాల్చినవారికి 12 పై. నుంచి 8 పై. రెమ్యూనరేషన్ 4 పై రిబేటుగా చూపించమని బోర్డు ఇంతకుముందే ఉత్తరువులిచ్చింది అని మనవిచేస్తున్నాను. అటువంటి కేస్ ఉన్నట్లయితే వెంటనే యాక్షన్ తీసుకొంటారు. 12½ పర్సెంట్ 6 సంవత్సరాలకు అనిగాని. 10 సంవత్సరాలకు అనిగాని లెక్క ఏమీలేదు. ఈ సంవత్సరం ఒక స్కీముపైన పెట్టిన పెట్టుబడిపైన రిటరన్ పన్నెండున్నర పర్సెంట్ రావాలని లెక్కవేసుకుంటే ఒకసారి రిటరన్ వస్తూనే వుంటుందిగాని దానికి 10 సంవత్సరాలు: 6 సంవత్సరాలు అని నిర్ణయం ఏమిలేదు, పన్నెండున్నర పర్సెంట్ కూడా మొట్టమొదటగానే మనవి చేస్తున్నాము. మనకు ఉన్నటువంటి 27 వేల గ్రామాలలో 7,800 గ్రామాలు మనం యిప్పటికే విద్యుత్ కరణ చేసుకున్నాము. మిగతా గ్రామాలు చేయాలంటే ఏదో ప్రత్యేకంగా నిర్ణయం చేసుకుంటే గాని జరిగేపనికాదు. అందుచేత నిర్ణయం చేసుకోవడంలో పన్నెండున్నర పర్సెంట్ ఏలోనిర్ణయం చేసుకోవాలి. పూర్తిగా చేసినందువల్ల దానికి ఏవో బ్రహ్మాండంగా పోతుందని చెప్పడంకాదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- బోర్డు తరఫున అయినా చేయాలి. పన్నెండున్నర పర్సెంట్ చేయకపోయినా యిచ్చేసమస్య లేదు. ఏ గ్రామానికి హార్స్‌పవర్ ఎక్కువ వేయాలి. ఈ మూడింటిలో ఏదోఒకటి జరగనిది సాధ్యంకాదు.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :- పన్నెండున్నర పర్సెంట్ వస్తే గాని పర్మిట్ కాదు ఒకవేళ ఎవరైనా కన్‌సిడర్ చేసినప్పటికి______

శ్రీ ఎ. హెచ్. రామేశ్వరరావు :- వర్కబుల్ అని యిప్పుడు అర్గ్యుమెంట్‌గా..